17-10Pg1exHMNWJQEKV.qxd OK OK:17-10Pg1exHMNWJQEKV.qxd 1/1/02 7:31 AM Page 1

: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

శ్రీకాకుళం
17-10-2025 శుక్రవారం
సంపుటి: 31 సంచిక: 256
పేజీలు: 16 వెల: 6.50



గురువారం శ్రీశైల మల్లన్న దేవస్థానంలో ధ్వజస్తంభం వద్ద మొక్కుతున్న ప్రధాని మోడీ

# స్వర్ణాంధ్రతోనే వికసిత్ భారత్



గురువారం కర్నూలులో జరిగిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్, అసంఖ్యాకంగా పాల్గొన్న ప్రజలు

## గూగుల్‌తో ప్రపంచమంతా ఎపివైపు చూస్తోంది..

### చంద్రబాబు, పవన్ నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి

### లోకేష్ సారధ్యంలో పండుగలా జిఎస్టీ సంస్కరణల ప్రచారం

## కర్నూలులో 'సూపర్ జిఎస్టీ-సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో ప్రధాని మోడీ

### రూ. 13,429 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన ప్రధాని

**కర్నూలు, అక్టోబర్ 16 ప్రభాతవార్త బ్యూరో:** వికసిత్ ఎపితోనే వికసిత్ భారత్ లక్ష ్యం సాకారం అవుతుందని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే జిఎస్టి సంస్కరణలకు సార్థకత చేకూరుతుందని స్పష్టం చేశారు. వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటివి సాకారం కావడంలో ఎపి కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. ఎపి యువత ఎంతో చైతన్య కలిగిన వారని.. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వంటి వారి నేతృత్వంలో ఎపి అభివృద్ధి పథంలో వెళ్తోందని.. కేంద్రం కూడా పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సహకరిస్తుందని ప్రధాని చెప్పారు. సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ గురువారం నన్నూరు చెక్ పోస్ట్ సమీపంలో జరిగింది. శ్రీశైలంలో మల్లిఖార్జున స్వామి వారిని, భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం అనంతరం ప్రధాని కర్నూలు చేరుకు న్నారు. కర్నూలులో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ జిఎస్టి బచత్ ఉత్సవ్‌పై ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదికకు చేరుకున్న ప్రధానికి మంత్రులు, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేస్తూ వేదికపైకి చేరుకున్నారు. ఓపెన్ టాప్ జీపులో ర్యాలీగా వచ్చిన ముగ్గురు నేతలకు భారత్ మాతాకీ జై అంటూ ముువ్వెన్నల >>2

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రానికి డబుల్ బెనిఫిట్

### సూపర్ సిక్స్ పథకాలతో వడివడిగా అభివృద్ధి: సిఎం చంద్రబాబు

**కర్నూలు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** కేంద్రంలో మరియు రాష్ట్రంలో ఎన్డీఏ డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల ఆంధ్రప్రదేశ్‌కు రెట్టింపు ప్రయోజనాలు లభిస్తున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. కర్నూలులో జరిగిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. 'ఒకే దేశం-ఒకే పన్ను-ఒకే మార్కెట్' విధానంతో అమలులోకి వచ్చిన జీఎస్టీ 2.0 ద్వారా 99 శాతం వస్తువులు సున్నా, 5 శాతం శ్లాబ్‌ల పరిధిలో ఉన్నాయని తెలిపారు. జీఎస్టీ పన్ను తగ్గింపుతో నిత్యావసరాల >>2



## కర్మయోగి మోడీ: డిసిఎం పవన్

**కర్నూలు, అక్టోబరు 16, ప్రభాత వార్త :** స్వార్థం లేని ప్రజా సేవకుడు నరేంద్ర మోడీ అని పవన్ కల్యాణ్ ప్రధానిని కొనియాడారు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో డి.సిఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, దేశ సేవే పరమావధిగా ప్రజలకు సేవ చేస్తున్న ప్రధాని మోడీ నిజమైన కర్మయోగి అని పేర్కొన్నారు. ఆయన కేవలం ప్రభుత్వాన్ని నడిపే నేతగానే కాకుండా, భవిష్యత్ రెండు మూడు తరాల ప్రజలకు దిశానిర్దేశం చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఆత్మనిర్భర్ భారత్ ద్వారా దేశాన్ని ప్రపంచ పటంలో గౌరవప్రదమైన స్థానంలో నిలబెట్టారని తెలిపారు. గూగుల్ వంటి అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్టులు దేశానికి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావడం మోడీ దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేదలు, సామాన్యులకు భారీగా ప్రయోజనం కలుగుతోందని, జీవిత, ఆరోగ్య భీమా సహా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గడం వల్ల ప్రజలు ఆదా చేసుకోగలుగుతున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కనీసం 15 సంవత్సరాలపాటు కొనసాగాలని, పెట్టుబడులు మరియు పరిశ్రమల నమ్మకాన్ని దెబ్బతీయకుండా స్థిరమైన ప్రభుత్వాన్ని కొనసాగించేందుకు కూటమి సంకల్పబద్ధంగా పని చేస్తుందని పవన్ స్పష్టం చేశారు.



### జిఎస్‌టి సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు

## రూ. 8వేల కోట్ల లబ్ధి

### ఎపికి అన్నివిధాలా ప్రధాని మోడీ సహకారం

2లో

డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు: మంత్రి లోకేష్




17-10pg2exHMNWJQE.qxd:17-10pg2exHMNWJQE.qxd 1/1/02 6:44 AM Page 1





గురువారం కర్నూలు సభలో ప్రధాని మోడీని సత్కరిస్తున్న సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్. చిత్రంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉన్నారు

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రధాని మోడీ

**'సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్' బహిరంగ సభ నుంచి వర్చువల్ గా ఐదు పనులకు శంకుస్థాపనలు, 8 ప్రాజెక్టుల ప్రారంభోత్సవం**

**రెండు ప్రాజెక్టులు జాతికి అంకితం**

**కర్నూలు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ వేదిక నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ విధానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మొత్తం రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి రూ.9,449 కోట్ల విలువైన ఐదు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయగా, రూ.1,704 కోట్ల విలువైన ఎనిమిది ప్రాజెక్టులను ప్రారంభించారు. అదనంగా రూ.2,276 కోట్ల విలువైన రెండు ప్రధాన ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. శంకుస్థాపనలు చేసిన ప్రాజెక్టులు: విద్యుత్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ - రూ.2,886 కోట్లు, ఓర్వకల్లు-కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ - రూ.4,922 కోట్లు, కొత్త వలస-విజయనగరం మధ్య 4వ లైన్ - రూ.493 కోట్లు, పెందుర్తి-సింహాచలం నార్త్ రైల్వే ఫ్లైఓవర్ లైన్ - రూ.184 కోట్లు, సబ్బవరం-షీలానగర్ జాతీయ రహదారి - రూ.964 కోట్లు. **ప్రారంభించిన ప్రాజెక్టులు:** రేణిగుంట-కడప-మదనపల్లె రోడ్డు - రూ.82 కోట్లు, కడప-నెల్లూరు-చునియంపల్లి రోడ్లు - రూ.286 కోట్లు, కనిగిరి బైపాస్ రోడ్డు - రూ.70 కోట్లు, గుడివాడ-నూజెండ్ల వద్ద నాలుగు లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జ్ - రూ.98 కోట్లు, కళ్యాణదుర్గం-రాయదుర్గం-మొలకలమూరు రోడ్డు - రూ.13 కోట్లు, పీలేరు-కలసూర్ నాలుగు లేన్ల రోడ్డు - రూ.593 కోట్లు, నిమ్మకూరు తీనిలిలో నైట్ విజన్ గ్లాసుల ఉత్పత్తి కేంద్రం - రూ.362 కోట్లు, చిత్తూరు ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ - రూ.200 కోట్లు. **జాతికి అంకితం చేసిన ప్రాజెక్టులు:** కొత్తవలస-కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులు - రూ.546 కోట్లు, శ్రీకాకుళం-అంగుల్ నేచురల్ గ్యాస్ పైప్‌లైన్ - రూ.1,730 కోట్లు. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, రవాణా, శక్తి రంగాల అభివృద్ధికి దోహదం చేస్తాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

# స్వర్ణాంధ్రతోనే వికసిత్ భారత్

>> జెండాలతో ప్రజలు స్వాగతం పలికారు.

బహిరంగ సభలో జిఎస్టి సంస్కరణలపై ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ..."ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతికంగా అభివృద్ధి చెందిన ప్రాంతం, యువత ఎంతో చైతన్యవంతులు. ఎపిలో విజన్ ఉన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ లాంటి నేతలు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా ఉంది. గత 16 నెలల్లో డబుల్ ఇంజన్ సర్కారు వల్ల ఎపిలో ప్రగతి వేగంగా జరుగుతోంది. ఢిల్లీ, అమరావతిలు రెండూ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు వెళ్తున్నాయి. దేశ ఆర్థిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ఓ కీలక ప్రాంతంగా ఉంది. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా నడుస్తోంది. భారత్ దేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రగతి వేగాన్ని ప్రపంచం గమనిస్తోంది. గూగుల్ లాంటి ఐటీ దిగ్గజం ఎపిలో అతిపెద్ద పెట్టుబడిని ప్రకటించింది. దేశపు తొలి అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రం విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అమెరికా వెలుపల భారీ పెట్టుబడితో ఎపిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ పెడుతున్నట్టు గూగుల్ సిఇఒ నాతో చెప్పారు. డేటా సెంటర్, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్ లాంటి అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఈ కేంద్రంలో ఏర్పాటు కాబోతున్నాయి. ప్రపంచ దేశాలను కలుపుతూ వేయనున్న సబ్ సీ కేబుల్ ద్వారా తూర్పు తీరం బలోపేతం అవుతుంది. విశాఖలో ఏర్పాటు కానున్న కనెక్టివిటీ హబ్ భారత్ కే కాదు ప్రపంచానికి సేవలందిస్తుంది. ఈ విషయంలో సిఎం చంద్రబాబు విజన్‌ను అభినందిస్తున్నాను. 21వ శతాబ్దపు మాన్యుఫాక్చరింగ్ కేంద్రంగా ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారత్ ఉత్పత్తి కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది. ఆత్మనిర్భర్ భారత్‌లో ఎపి కీలకంగా మారింది." అని ప్రధాని అన్నారు.

**ఆంధ్రప్రదేశ్ ప్రగతిని కాంగ్రెస్ నాశనం చేసింది**

కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రగతిని నాశనం చేశాయి. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఎపి ప్రగతి ద్వారాలు తెరుచుకుని వేగంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. దేశ ప్రగతికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చాలా కీలకం. రాయలసీమ అభివృద్ధితోనే ఎపి అభివృద్ధి ఉంది. కర్నూలులో ప్రారంభించిన ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంత ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయి. పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ఎపి వేగవంతమైన అభివృద్ధి కోసం కొప్పర్తి ఒర్వకల్ పారిశ్రామిక నోడ్‌ల ద్వారా వచ్చే పెట్టుబడులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. రాయలసీమలోని ప్రతి జిల్లాలోనూ ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి. ఆత్మనిర్భర్ భారత్‌కు సరికొత్త శక్తిగా ఎపి తయారవుతోంది. కృష్ణా జిల్లా నిమ్మకూరులో రక్షణ రంగానికి చెందిన నైట్ విజన్ గాగుల్స్, క్షి పణుల సెన్సార్లు, డ్రోన్ గార్డులను తయారు చేసే సంస్థ ఏర్పాటు కావడం ముదావహం. రక్షణ రంగ ఉత్పత్తుల ఎగుమతులు కూడా చేసేందుకు ఆస్కారం ఇస్తుంది. ఆపరేషన్ సింధూర్‌లో దేశంలో తయారైన ఉత్పత్తుల బలం ఏమిటో చూశాం. కర్నూలును భారత్ డ్రోన్ హబ్ తయారు చేయాలని ఎపి ప్రభుత్వం నిర్ణయించటం సంతోషం. ఆపరేషన్ సింధూర్ ద్వారా డ్రోన్ల పనితీరు ఏమిటో తెలియచెప్పింది. డ్రోన్ల తయారీ ద్వారా కర్నూలు భారత్‌కు ఓ గర్వకారణంగా నిలుస్తుంది." అని ప్రధాన మంత్రి చెప్పారు.

**ప్రారంభించిన ప్రాజెక్టులు ప్రగతికి మార్గాలు**

ఈ ప్రాజెక్టులన్నీ రాష్ట్రంలో కనెక్టివిటి బలోపేతం కావటంతో పాటు పరిశ్రమలను బలోపేతం చేస్తాయి. ఈ ప్రాజెక్టులతో కర్నూలుతో పాటు పరిసర ప్రాంతాలకు ప్రయోజనం కలుగుతుంది. దేశానికైనా, రాష్ట్రానికైనా ఇంధన భద్రత అవసరం. ప్రస్తుతం 3 వేల కోట్ల విలువైన ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులను ప్రారంభించాం. తద్వారా దేశ ఇంధన సామర్థం పెరుగుతుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బ్లాక్ అవుట్ లాంటి విద్యుత్ సంక్షోభాలు వచ్చాయి. తలసరి విద్యుత్ వినియోగం 1000 యూనిట్ల కంటే తక్కువే ఉంది. చాలా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు కూడా లేని పరిస్థితి. ఇప్పుడు క్లీన్ ఎనర్జీ నుంచి మన అవసరాలకు తగినంత ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తున్నాం. 1400 యూనిట్ల తలసరి విద్యుత్ వినియోగం ఇప్పుడు దేశంలో ఉంది. తగినంత విద్యుత్ దేశ ప్రజలకు లభ్యం అవుతోంది. శ్రీకాకుళం నుంచి ఆంగుల్ వరకూ గ్యాస్ పైప్ లైన్‌ను జాతికి అంకితం చేశాం. 20 వేల సిలెండర్ల సామర్థ్యంతో ఇండేన్ బాటిలింగ్ ప్లాంట్‌ను చిత్తూరులో ప్రారంభించాం. మల్టీమోడల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టులతో కనెక్టివిటీ పెంచుతున్నాం. సబ్బవరం నుంచి షీలా నగర్ వరకూ కొత్త హైవేతో కనెక్టివిటీ పెరిగింది. రైల్వే రంగంలో కొత్త యుగం ప్రారంభమైంది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందేలా ప్రాజెక్టులను ప్రారంభించుకున్నాం. స్వాతంత్రం సాధించి వందేళ్లు పూర్తైన 2047 నాటికి దేశం వికసిత్ భారత్‌గా తయారవుతుంది. వికసిత్ భారత్ 2047 సాధన సంకల్పానికి స్వర్ణాంధ్ర లక్ష్యం మరింత బలం అందిస్తుంది." అని మోడీ వెల్లడించారు.

**ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం**

పౌరులకు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలనేది ఎన్డీయే ప్రభుత్వ నినాదం. ఈజ్ ఆఫ్ లివింగ్ అనే అధ్యాయం దేశంలో ప్రారంభమైంది. ప్రజల జీవితాలను సులభతరం చేసే సంకల్పంతో ఎన్డీయే పని చేస్తోంది. 12 లక్షల ఆదాయం ఉన్న ప్రతీ ఒక్కరికి పన్ను లేకుండా చేశాం. వృద్ధుల కోసం ఆయుష్మాన్ భారత్ లాంటి సదుపాయాలు కల్పిస్తున్నాం. సరిగ్గా నవరాత్రి ముందు జిఎస్‌టి సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చాం. ప్రజలపై పన్నుల భారం తొలగించాం. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో జిఎస్‌టి పొదుపు ఉత్సవాన్ని పండుగలా చేసుకున్నారు. సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ పేరిట కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయం. ఈ జిఎస్‌టి సంస్కరణల వల్ల రూ.8 వేల కోట్ల మేర ప్రజలకు ఆదా అవటం సంతోషం. కానీ ఆ ప్రయోజనాలు అందరికీ అందాల్సి ఉంది... అప్పుడే అది సఫలమైనట్టు. 21వ శతాబ్దం భారత దేశానిది, 140 కోట్ల మంది భారతీయులది." అని ప్రధాని చెప్పారు.

**శ్రీశైల దర్శనం ఆనందాన్నిచ్చింది**

ఢిల్లీ నుంచి నుంచి నేరుగా కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకున్న ప్రధాని నరేంద్ర మోడీకి గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బిజెపి ఎపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ సహా... వివిధ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. కర్నూలు ఎయిర్ పోర్టు నుంచి సిఎం, డిప్యూటీ సిఎంలతో కలిసి శ్రీశైల దేవస్థానానికి హెలీకాప్టరులో వెళ్లారు. దేవస్థానంలో కొలువైన శ్రీశైల భ్రమరాంబిక, మల్లిఖార్జున స్వామి వార్లను ప్రధాని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశైల క్షేత్రం విశేషాలను ప్రధాని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రధానికి వేదశీర్వాచనాలిచ్చి... తీర్థ ప్రసాదాలు అందించారు. ఆ తర్వాత ఛత్రపతి శివాజీ ధ్యాన మందిరాన్ని ప్రధాని సహా సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సందర్శించారు. అక్కడున్న శిల్పాలను, చిత్రపటాల్లోని విశేషాలను ప్రధానికి నిర్వాహకులు వివరించారు. అనంతరం భ్రమరాంబిక గెస్ట్ హౌసులో ప్రధాని భోజన విరామం తీసుకున్నారు. ఆ తర్వాత హెలీకాప్టర్ ద్వారా కర్నూలులో సూపర్ సేవింగ్స్ సూపర్ జిఎస్‌టి బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకున్నారు. సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన స్కూలు విద్యార్థులు అందించిన చిత్రపటాన్ని ప్రధాని అందుకున్నారు. రాయలసీమ ప్రాంతంలో కొలువైన అహోబిలం నర్సింహస్వామి, మహా నందీశ్వరుడు, మంత్రాలయం రాఘవేంద్ర స్వామి ప్రాశస్త్యాన్ని ప్రధాని తన ప్రసంగంలో గుర్తు చేసుకున్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో తొలి జ్యోతిర్లింగం ఉన్న సోమనాథ్ ఆలయం ఉన్న గుజరాత్‌లో తాను జన్మించానని.. విశ్వనాధుడి భూమి వారణాసిలో సేవచేసే అవకాశం దక్కిందని అన్నారు. రెండో జ్యోతిర్లింగం శ్రీశైల మల్లిఖార్జున స్వామిదని.. ఇప్పుడు శ్రీశైలం వచ్చి మల్లిఖార్జున స్వామి వారి ఆశీర్వచనాలు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఛత్రపతి శివాజీ ధ్యాన మందిరాన్ని కూడా దర్శించానని ఛత్రపతి శివాజీ, అల్లమ్మ ప్రభు, అక్కమహాదేవి లాంటి శివభక్తులకు ప్రణామాలు తెలిపారు. ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి లాంటి ధీరులకు నమస్కారం చేస్తున్నానని ప్రధాని అన్నారు. ఈ సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సహా పలువురు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిఎస్‌టి సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు రూ. 8వేల కోట్ల లబ్ధి

**కర్నూలు సభలో మంత్రి నారా లోకేష్**



గురువారం కర్నూలు ఎయిర్‌పోర్టులో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న మంత్రి లోకేష్

**కర్నూలు, అక్టోబరు 16 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడి ప్రజలు అన్నా ప్రధాని మోడీకి అపారమైన ప్రేమ. 16నెలల్లో నాలుగుసార్లు రాష్ట్రానికి వచ్చారు, మనం అడిగిన అన్ని కోరికలు తీరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నంబర్ 1 కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్‌లో ప్రభుత్వ కొనసాగింపు వల్లే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ వేడుకల్లో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ... స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అనేది ముఖ్యం. ప్రధాని నరేంద్ర మోడీ వరుసగా మూడుసార్లు ప్రధాని కావడం వల్లే ప్రపంచంలో 10నుంచి 4వ అతి పెద్ద ఎకానమీగా అభివృద్ధి చెందింది. సంక్షేమం -అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండి లాంటివి, కూటమి ప్రభుత్వాన్ని కొనసాగిస్తే ఎపి అన్ని రంగాల్లో నంబర్ 1 కావడం గ్యారంటీ. పవర్ ఫుల్ పీపుల్ మేక్స్ పవర్ ప్లేసెస్. సూపర్ జిఎస్‌టి - సూపర్ సేవింగ్స్‌తో దసరా, దీపావళి కలిపి ఒకేసారి వచ్చినట్లుగా ఉంది. అలాంటి సూపర్ పండుగను 140 కోట్ల ప్రజలకు అందించారు మన ప్రధాని నమో. పేద, మధ్య తరగతి ప్రజలపై పన్నుల భారం తగ్గించారు. జీఎస్టీ తగ్గడంతో ప్రజలు పండగ చేసుకుంటున్నారు. పేద ప్రజల చిరునవ్వే మన నమోకి పండగ. జిఎస్‌టి తగ్గించాలని ప్రధాని నిర్ణయం తీసుకున్నతరువాత ఫైనాన్స్ మంత్రి కేశవ్‌వచ్చి దాదాపు 8 వేల కోట్లు నష్టపోతామని ముఖ్యమంత్రి చంద్రబాబుకి చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వా లేదు ... పేద ప్రజలకు 8 వేలకోట్ల లాభం జరుగుతుంది కదా అని సిఎం అన్నారు. నమో ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజల మంచి కోసమే, దానికి చంద్రబాబు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు.

కేంద్రంలో మన నమో ... రాష్ట్రంలో మన సిబిఎన్... ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్. ప్రధాని సహాయంతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. పోలవరం పనులు వేగవంతం అయ్యాయి. అమరావతి పనులు వేగంగా జరగడానికి, కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరిస్తున్నారు. నమో సహకారం వల్లే భారత్‌లో అతి పెద్ద స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చింది. గూగుల్, స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, కొప్పర్తి, ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోంది.నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం ప్రారంభించినా విజయమే. గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు. మన దేశ ప్రభుత్వాలు యూఎన్ దగ్గరకో, ఇతర దేశాల దగ్గరకో వెళ్లి సాయం కోరేవారు. మన నమో రూటే సెపరేటు. పెహల్గావ్‌లో నమో కొట్టిన దెబ్బకి పాకిస్థాన్ దిమ్మ తిరిగిపోయింది. అమెరికా ట్యాక్సులు పెంచితే పెద్ద పెద్ద దేశాలు కూడా వణికిపోయాయి. నమో ఆత్మనిర్బర్ భారత్ వంటి కార్యక్రమాలతో ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. నమోకి దేశ ప్రజలు అంటే నమ్మకం.. మనకి నమో అంటే నమ్మకం. ఆనమ్మకమే దేశాన్ని,రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తోందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## రాష్ట్రానికి డబుల్ బెనిఫిట్

>> వస్తువుల ధరలు తగ్గి పేద, మధ్యతరగతి వర్గాలకు పెద్ద ఉపశమనం కలిగిందని చెప్పారు. రైతులు, విద్యార్థులు, చిరువ్యాపారులు తదితర వర్గాలం దరికీ లబ్ధి చేకూరేలా సంస్కరణలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. జిఎస్టీ నెక్స్‌జెన్ సంస్కరణలతో ప్రతి కుటుంబానికీ సంవత్సరానికి రూ.15 వేల వరకు ఆదా అవుతోందని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రానికి 'డబుల్ బెనిఫిట్' లభించిందని ముఖ్యమంత్రి తెలిపారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో పాటు సూపర్ జిఎస్టీతో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు 'సూపర్ సేవింగ్స్' అందాయని పేర్కొన్నారు. మెగా డిఎస్సీ, పిఎం కిసాన్-అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, తల్లికివందనం, దీపం-2.0,పెన్షన్ పంపిణీ వంటి పథకాల ద్వారా రాష్ట్రం సంక్షేమ దిశగా దూసుకెళ్తోందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సూచించిన"స్వదేశీ' మంత్రం భారత ఆర్థికవ్యవస్థకు బ్రహ్మాస్త్రంగా మారిందని, 'గర్వ్ సే కహో, యే స్వదేశీ హై' నినాదాన్ని ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తిగా స్వీకరించిందని తెలిపారు. ప్రధానిమోడీ 25 యేళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా ఆయనను ప్రశంసిస్తూ,'21వ శతాబ్దపు నేత నరేంద్ర మోడీ దేశాన్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తున్నారు" అని సిఎం పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌ద్వారా భారత సైనిక సత్తాను ప్రపంచానికి చాటారని చెప్పారు. స్వదేశీ స్ఫూర్తితో దేశ అభివృద్ధికి ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని చంద్రబాబు అన్నారు. సెమి కండక్టర్ల నుంచి శాటిలైట్ల వరకు స్వదేశీ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. కేంద్రం సహకారంతో అమరావతిని నిలబెట్టామని, పోలవరాన్ని గాడిన పెట్టామని, విశాఖ ఉక్కును బలోపేతం చేశామని, విశాఖలో గూగుల్ ఎఐ డేటా హబ్‌తో పాటు సెమికండక్టర్ యూనిట్, క్వాంటంవ్యాలీ వంటి ప్రాజెక్టులు ఏర్పడుతున్నాయని తెలిపారు. రాయలసీమలో హైకోర్టు బెంచ్ త్వరలో ఏర్పాటు కానుందని, ప్రాంతం జలకళ సంతరించుకున్నదని, స్టీల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, సిమెంట్ పరిశ్రమలు రాయలసీమలో అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్యుత్, రైల్వే, హైవే, రక్షణ రంగాలకు చెందిన రూ.13,430 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసినట్లు తెలిపారు. అలాగే రూ.4,922 కోట్ల విలువైన కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్స్‌కు శంకుస్థాపన చేసినట్లు వివరించారు. దేశ ప్రగతికి ప్రధాని మోడీకి మరింత శక్తి లభించాలని శ్రీశైల భ్రమరాంబ మల్లిఖార్జున స్వామిని ప్రార్థిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. వికసిత భారత లక్ష్యం సాకారం కావాలని ఆకాంక్షిస్తూ, రాబోయే బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## వారం - వర్జ్యం

17-10-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
ఏకాదశి ఉ.11.14
మఖ మ.2.00
వర్జ్యం : రా.10.35-12.17
దు.ఉ.9.56-10.43, 2)మ.12.17-మ.1.04
శుభసమయం : ఉ.8.20-9.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఇంటి యందు శుభకార్యాలు దిగ్విజయంగా పూర్తి చేస్తారు.

**వృషభం:** నూతన విద్యావకాశాలు లాభిస్తాయి. భాగస్వామ్య వ్యాపారంలో అభివృద్ధి సాధిస్తారు.

**మిథునం:** ఇంటిలో ఒకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రయాణాలు.

**కర్కాటకం :** ఏపనిని చేపట్టినా ఆటంకాలు ఎదురై చికాకు కలిగిస్తాయి.

**సింహం:** దీర్ఘకాలిక ఋణాలు తీరి కొంత ఊపిరిపీల్చుకుంటారు.

**కన్య :** సాంకేతిక, పరిశోధన విషయాలపై ఆసక్తి చూపుతారు.

**తుల :** వ్యాపారాలలో స్వల్ప మార్పు చోటు చేసుకుంటాయి.

**వృశ్చికం:** క్రయ, విక్రయాలలో అనుకున్నంతగా లాభాలు పొందలేక పోవచ్చు.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి అందిన సమాచారం కొంత ఆందోళనకు గురిచేస్తుంది.

**మకరం:** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. ఉద్యోగ యత్నాలు సాగిస్తారు.

**కుంభం:** నూతన ఒప్పందాలు చేసుకుంటారు. బంధువులను కలుస్తారు.

**మీనం :** వివాదాలకు దూరంగా వుండండి. ఉద్యోగులకు స్థానచలనం ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## నవంబరు 2 నుంచి సిఎం చంద్రబాబు లండన్ పర్యటన

**విజయవాడ,అక్టోబరు 16,పభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మరో విదేశీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. వచ్చే నెల ఆయన లండన్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు అధికారికంగా ధృవీకరించారు.

నవంబర్ 2వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు లండన్‌కు బయల్దేరుతారు. ఈ పర్యటన మూడు రోజుల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా ఆయన పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులతో సమావేశం కానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న సానుకూల వాతావరణాన్ని, ప్రభుత్వ విధానాలను, అందుబాటులో ఉన్న అవకాశాలను వారికి వివరించనున్నారు.

వచ్చే నెల విశాఖపట్నంలో జరగబోయే సిఐఐ పారిశ్రామిక సదస్సు ద్వారా రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో, సదస్సుకు ముందే కీలకమైన పారిశ్రామికవేత్తలను కలిసి ఏపీకి ఆహ్వానించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. తన లండన్ పర్యటనలో భాగంగా అక్కడి పారిశ్రామిక దిగ్గజాలను విశాఖ సదస్సుకు ప్రత్యేకంగా ఆహ్వానించనున్నారు. ఈ ముందస్తు పర్యటన సీఐఐ సదస్సు విజయవంతం కావడానికి, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడానికి దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

## రాష్ట్రానికి కేంద్రం మరో నజరానా రూ.21,800 కోట్ల గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు ఆమోదం!

**విజయవాడ,అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం ప్రభుత్వం నుంచి మరో శుభవార్త చెప్పింది. ఏకంగా రూ.21,800 కోట్ల గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు కేంద్రం ఆమోదం తెలిపింది.కేంద్ర విద్యుత్ నియంత్రణ మండలి రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్-3 ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు కింద రూ.21,800 కోట్ల భారీ విద్యుత్ లైన్ల వ్యవస్థ ఏర్పాటు చేయబడనుంది. అనంతపురంనుంచి నెల్లూరు జిల్లా రామాయపట్నం వరకు ఈ లైన్లు విస్తరించనున్నాయి. దీని ద్వారా రాయలసీమలో ఉత్పత్తి అయ్యే సోలార్, విండ్ వంటి పునరుత్పాదక విద్యుత్‌ను ఉత్తరాంధ్ర ప్రాంతాలకు తరలించవచ్చు. ఇది రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును 'గ్రీన్ ఎనర్జీ కారిడార్-3' కింద కేంద్రానికి ప్రతిపాదించింది. మొత్తం రూ.28,000 కోట్ల అంచనాతో ప్రాజెక్టు సమర్పించగా, సిఇఆర్‌సి పరిశీలించి రూ.21,800 కోట్లకే ఆమోదంతెలిపింది. ఇందులో కేంద్రం 30శాతం గ్రాంట్ (సుమారు రూ.6,540 కోట్లు) కింద అందించనుంది. మిగిలిన వ్యయం అయిన రూ.15 వేల కోట్లను ఏపీ ట్రాన్స్‌కో భరించనుంది. ఈ పనులు 2026-27లో ప్రారంభమై రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రణాళిక సిద్ధమవుతోంది.

ఈ ప్రాజెక్టు కింద సుమారు 350 కిలోమీటర్ల మేర కొత్త విద్యుత్ పంపిణీ లైన్లు ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 72,000 మెగావాట్ల సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. వీటిలో అధిక భాగం రాయలసీమ ప్రాంతంలోనే ఉండటంతో, అక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను ఉత్తరాంధ్రకు తరలించడం ప్రధాన లక్ష్యంగా ఉంది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ లైన్లను ఉపయోగిస్తే అధిక ఛార్జీలు చెల్లించాల్సి వస్తుందని, ట్రాన్స్‌కో స్వంత నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే 'గ్రీన్ ఎనర్జీ కారిడార్-1' కింద అనంతపురం జిల్లాలో ట్రాన్స్‌కో నెట్‌వర్క్ అభివృద్ధి చేసింది. ఇప్పుడు ఆ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించి, జిఇసి-3 కింద కొత్త లైన్లు ఏర్పాటు చేయబోతున్నారు. ఇది పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచడమే కాకుండా, విద్యుత్ సరఫరా ఖర్చులను తగ్గించడంలోనూ సహాయపడుతుంది. రాష్ట్రంలోని కొత్త పరిశ్రమలు, ముఖ్యంగా రాయలసీమలో ఏర్పడే ఫ్యాక్టరీలు మరియు పరిశ్రమలు ఈ ప్రాజెక్టు ద్వారా పెద్ద స్థాయిలో లబ్ధి పొందుతాయి. ప్రధాని నరేంద్ర మోడీ గురువారం ఎపిలో పర్యటించిన సందర్భంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందంటున్నారు. ఇక రామాయపట్నం నుంచి కాకినాడ, విశాఖపట్నం వరకు ఈ నెట్‌వర్క్ విస్తరణ కొనసాగుతుంది. దీని ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా మరింత సులభతరం అవుతుంది. విశాఖలోని గూగుల్ డేటా సెంటర్, కర్నూలు జిల్లా రిలయన్స్ ఫుడ్ పార్క్, తిరుపతిలోని ఎలక్ట్రానిక్ కంపెనీలు ఈ కొత్త లైన్ ద్వారా విద్యుత్ పొందనున్నాయి.

## మల్లన్న సన్నిధిలో ప్రధాని మోడీ

**శ్రీశైలంలో ప్రత్యేక పూజలు**

**8 వేల మంది శివసేవకులతో ఘన స్వాగతం**

**ప్రధాని వెంట ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి**



శ్రీశైల మల్లన్న ఆలయంలో ప్రధాని మోడీకి తీర్థప్రసాదాలు అందజేస్తున్న అర్చక స్వాములు

**నంద్యాల, అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడీ శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్నారు. గురువారం ఉదయం శ్రీశైలం చేరుకున్న ఆయన భ్రమరాంబ గెస్ట్ హౌస్‌లో కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నారు. అక్కడ నుండి బయలుదేరిన ప్రధాని నంది మండపం సర్కిల్ ద్వారా దేవాలయ ప్రాంగణంలోని గంగాధర మండపం వైపు ముందుకు సాగారు. మార్గమంతా సుమారు 8,000 మంది శివసేవకులు కాషాయ వస్త్రధారణలో 'హరహర మహాదేవ' నినాదాలతో ప్రధానమంత్రికి ఘన స్వాగతం పలికారు. దేవస్థానం ప్రధాన ద్వారం వద్ద వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రధానమంత్రి, సిఎం, చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్‌లకు విభూతి, కుంకుమ ధరింపజేసి ఆలయ అంతర్భాగానికి ఆహ్వానించారు. మొదట ధ్వజస్తంభ నమస్కారం, శివ సంకల్పం అనంతరం రత్నగర్భ గణపతి పూజ నిర్వహించారు. అనంతరం శ్రీ మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగానికి రుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన, మహా మంగళహారతి, మంత్రపుష్పార్చనలు నిర్వహించి దర్శనం చేశారు. తరువాత నందీశ్వర దర్శనం చేసి అర్చకులచే తీర్థప్రసాదం స్వీకరించారు. తదుపరి మల్లికాగుండం వద్ద గర్భాలయ శిఖర దర్శనం అనంతరం శ్రీ భ్రమరాంబ అమ్మవారి ఆలయానికి చేరిన ప్రధానమంత్రి శ్రీ చక్రమునకు కుంకుమార్చన, షోడశోపచార పూజలు నిర్వహించి అమ్మవారి హారతి స్వీకరించారు. వేదాశీర్వచన మండపంలో వేదపండితులు చతుర్వేద ఆశీర్వచన నిర్వహించి తీర్థప్రసాదాలు సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీస్వామి, అమ్మవార్ల చిత్రపటాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు ప్రధానికి అందజేశారు. అనంతరం ప్రధాని మోడీ శ్రీశైలంలో గల శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ప్రధానితో పాటు సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఆలయ దర్శనంలో పాల్గొన్నారు.

17-10Pg3exHMNWJQEPCTK.qxd:17-10Pg3exHMNWJQEPCTK.qxd 1/1/02 6:48 AM Page 1



# పార్వతీపురం వైద్య కళాశాల నిర్మాణం జరుగుతున్నట్లు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

- నర్సీపట్నం పర్యటనలో జగన్ వ్యాఖ్యలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సవాల్
- లేకుంటే ముక్కు నేలకు రుద్ది జగన్ క్షమాపణలు చెప్పాలని మంత్రి డిమాండ్



**ప్రభాతవార్త విశాఖపట్నం** నూతన ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణాలకు సంబంధించి తన సహజ లక్షణమైన అసత్యాలను వల్లెవేసి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి మాజీ సీఎం జగన్‌రెడ్డి విఫలమైన కృషి చేశారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. నర్సీపట్నం పర్యటన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి తీవ్ర ఆక్షేపణ తెలిపారు. భూసేకరణే జరగలేదు...నిర్మాణ పనులెక్క?పార్వతీపురం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నట్లు, అందుకు సంబంధించిన ఫోటోలను పరిశీలిస్తే ఈ విషయం వెల్లడవుతుందని మాజీ సీఎం వ్యాఖ్యానించడాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఈ కాలేజీకి సంబంధించి అధికారంలో నుండి వైదొలగే దాకా జగన్‌రెడ్డి కనీసం భూసేకరణ కూడా చేయలేదని...ఈ వాస్తవాన్ని విస్మరించి ఆ కాలేజీ నిర్మాణంలో ఉన్నట్లు పట్టపగలు, బహిరంగంగా అబద్ధాలు చెప్పడం జగన్ కే సాధ్యమని మంత్రి నేదొక ప్రకటనలో ఎద్దేవా చేశారు. నేను రాజీనామాకు సిద్ధం...నీవు క్షమాపణలు చెప్పగలవా? పార్వతీపురం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి సంబంధించి వాస్తవాల్ని వెలుగులోకి తేవడానికి మాజీ సీఎం తనకు ఇష్టమైన వారితో నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. ఆ కమిటీ వాస్తవాల్ని పరిశీలించి భూసేకరణ జరిగి, నిర్మాణ పనులు జరుగుతున్నాయని నిర్ధారిస్తే...తాను వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని, లేకుంటే జగన్‌రెడ్డి తన ముక్కును నేలకు రుద్ది క్షమాపణలు తెలపాలని మంత్రి సూచించారు. ఈ సవాల్ ను స్వీకరించే నిజాయితీ, ధైర్యముంటే జగన్‌రెడ్డి వెంటనే స్పందించాలని మంత్రి డిమాండ్ చేశారు. ఈ ప్రతిపాదనపై ఆయన స్పందించకుంటే పార్వతీపురం కళాశాల విషయంలో జగన్‌రెడ్డి ఉద్దేశపూర్వకంగానే ప్రజలను తప్పుదోవ పట్టించడానికి పూనుకున్నారని భావించాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. పిపిపి విధానంలో కొన్ని వైద్య కళాశాలల నిర్మాణంపై మాజీ సీఎం జగన్‌రెడ్డి పూర్తిగా అసత్యాల పునాదులపై ప్రజలను తప్పుదోవ పట్టించడానికి అనుసరిస్తున్న కుట్ర పూరిత ధోరణికి పార్వతీపురం కాలేజీ నిర్మాణం గురించి ఆయన వ్యాఖ్యలు అద్దంపడుతున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ప్రజలందరినీ కొంత కాలం, కొంత మందిని పూర్తికాలం మోసగించవచ్చు కానీ....అందరినీ ఎల్లకాలం యామార్చలేమన్న విషయాన్ని జగన్‌రెడ్డి ఇప్పటికైనా గుర్తించాలని మంత్రి అన్నారు. నీవెంత ఖర్చు పెట్టావు.... జగన్‌రెడ్డీమొత్తం 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణ వ్యయం రూ.8,480 కోట్లలో...తాను అధికారంలోనుంచి వైదొలగేనాటికి రూ.3,000 కోట్లు ఖర్చు చేశానని,

కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.1,000 కోట్లు ఖర్చు చేసి మొత్తం నిర్మాణ పనులను పూర్తి చేయలేదా అని జగన్ ప్రశ్నించడంలోని అనౌచిత్యాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎత్తిచూపారు.

## విజయవాడలో భారీగా స్టెరాయిడ్స్ స్వాధీనం

**విజయవాడ,అక్టోబరు15,ప్రభాతవార్తప్రతినిధి:**నగరంలో భారీగా స్టెరాయిడ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎనీడైమ్ ఫిట్నెస్ సెంటర్‌లో స్టెరాయిడ్స్‌తో రసూల్ అనే యువకుడు పట్టుబడ్డాడు. జిమ్‌కి వచ్చే యువతకు స్టెరాయిడ్స్ సప్లై చేస్తున్నట్లు పోలీసులు గతుర్తించారు. ఈగల్,టాస్క్‌ఫోర్స్ బృందాలు సంయుక్తంగా దాడులు చేశాయి. నగరం లోని పలు జిమ్‌లకు కూడ రసూల్ స్టెరాయిడ్స్ సప్లై చేస్తున్నట్లు గుర్తించారు. సమీర్ అనే హెల్త్ సప్లిమెంట్స్ అమే్మ వ్యక్తితో కలిసి స్టెరాయిడ్స్ అమ్ముతున్నట్లు గుర్తించారు.

పరారీలో సమీర్ స్నేహితుడు సునీల్‌కోసం పోలీసులు గాలిస్తున్నారు. సునీల్,రసూల్ కలిసి స్టెరాయిడ్స్ అమ్మకాలు చేస్తున్నట్లు పోలీసులు నిర్ధారించారు.

## లిక్కరు స్కామ్‌లో నిందితులకు 24 వరకు రిమాండ్



**విజయవాడ,అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కరు స్కామ్‌లో నిందితులకు ఈనెల 24 వరకు రిమాండ్ పొడిగిస్తూ విజయవాడ ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. నిందితులకు నేటితో రిమాండ్ గడువు ముగియనుండటంతో నిందితులను కోర్టులో హాజరుపరిచింది. విచారణ జరిపిన న్యాయస్థానం నిందితులకు రిమాండ్ పొడిగించింది. ఈ కేసులో మొత్తం ఇప్పటివరకూ 12 మంది అరెస్ట్ కాగా ఐదుగురు బెయిల్‌పై విడుదలయ్యారు. ఏడుగురు నిందితులు విజయవాడ, గుంటూరు జిల్లా జైళ్లలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. బెయిల్ పొందిన నలుగురు నిందితులు ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, దిలీప్ కోర్టుకు హాజరుకాలేదు. వీరికి సంబంధించి వారి తరఫు న్యాయవాదులు ఆబ్‌సెంట్ పిటిషన్ దాఖలు చేశారు. మద్యం కుంభకోణం రిమాండ్ ఖైదీలను కోర్టుకు తరలించారు. మద్యం కుంభకోణం కేసులో రాజ్ కేసిరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, బూనేటి చాణక్య,

సజ్జల శ్రీధర్ రెడ్డిలు రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియడంతో విజయవాడ జిల్లా నుంచి ఐదుగురు నిందితులను కోర్టులో హాజరు పరిచేందుకు తరలించారు. మరో ఇద్దరు నిందితులు నవీన్ కృష్ణ ,

బాలాజీ కుమార్ యాదవ్ గుంటూరు జైలు నుంచి అధికారులు కోర్టుకు తరలించారు.

## నకిలీ మద్యం కేసులో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు : సజ్జల

- రాష్ట్ర మంతటా నకిలీ మద్యం ఉంది - ఎక్కడో ఒకచోట అయితే యాప్ పెట్టాల్సిన అవసరం ఏముంది?



**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో అడ్డంగా దొరికిపోయామనే భయం చంద్రబాబుకు పట్టుకుందని వైసీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షుల సమావేశం జరిగింది...సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లేళ్ళ అప్పిరెడ్డి,ఆలూరు సాంబశివారెడ్డి,పలువురు ఇతర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ...వైసీపీకి 18 నుంచి 20 లక్షల మంది క్రియాశీల క్షేత్రస్థాయి నాయకత్వం ఉంది....పార్టీ సంస్థాగత నిర్మాణంపై జగన్ ఆలోచనలు,బ్లూ ప్రింట్‌ను మనం అమలు చేయాలి...వైసీపీ అనుబంధ విభాగాలన్నీ చిత్తశుద్ధిగా పనిచేయాలి...ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న రచ్చబండ,కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలకు అనూహ్య స్పందన వస్తుందన్నారు. ఇక,ఏపీలో నకిలీ మద్యం ఏరులై పారుతోంది...జగన్ పాలనలో డెలివరీ సిస్టం,డిస్ట్రిబ్యూషన్ సిస్టంలను ఏర్పాటు చేసి సంక్షేమాన్ని ప్రజల ముంగిట్లోకి తీసుకెళ్తే...చంద్రబాబుది రివర్స్ పాలన అన్నారు సజ్జల...చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను గట్టిగా ఎదుర్కోవాలి. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వల్ల ఏపీ లోని అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసేలా చంద్రబాబు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. క్షేత్రస్థాయిలో కూడా మన అనుబంధ విభాగాలు ఫోకస్‌గా పనిచేయాలి. ప్రధానంగా 7 అనుబంధ విభాగాలు కీలకపాత్ర పోషించాలి.

పార్టీ లైన్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి అనుబంధ విభాగాలదే ప్రధాన పాత్ర అన్నారు. సొసైటీకి ఎలా మంచి చేయాలని తపన పడే నాయకుడు వైఎస్ జగన్ అన్నారు సజ్జల...మరోవైపు,నకిలీ మద్యం కేసులో అడ్డంగా దొరికిపోయామనే భయం చంద్రబాబుకు ఉంది...కల్తీ మద్యం కోసం యాప్ పెట్టారంటేనే అర్థం చేసుకోవాలి అన్నారు...రాష్ట్రమంతటా నకిలీ మద్యం ఉంది,ఎక్కడో ఒకచోట అయితే యాప్ పెట్టాల్సిన అవసరం ఏముంది? అని ప్రశ్నించారు. అంతే కాదు బెల్ట్ షాపులు ఉన్నాయని ఒప్పుకున్నారని...నకిలీ మద్యం బయటపడగానే ఒకరు ఆఫ్రికా నుంచి దిగుతారు..ఇతడికి రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతారు..జోగి రమేష్ మమ్మల్ని నడిపారని చెప్పారని సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు.

## టిడిపి నేతలు నకిలీ మద్యాన్ని కుటీర పరిశ్రమగా నడిపిస్తున్నారు : మాజీ మంత్రి జోగి రమేష్



**విజయవాడ,అక్టోబరు 16,పభాతవార్త ప్రతినిధి:**టిడిపి నేతల నకిలీ మద్యాన్ని ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారని...ఆ మకిలిని తనకు అంటగట్టాలని చూస్తున్నారని మాజీ మంత్రి జోగి రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం విజయవాడ లోని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు ఫేక్ న్యూస్‌తో రోజుకో అబద్దం ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తాను లై డిటెక్టర్ పరీక్షకు సిద్దంగా ఉన్నానని వెల్లడించారు. ఇబ్రహీంపట్నంలో పట్టినంత మాత్రాన జనార్ధన్‌రావుతో తనకు సంబంధం ఉన్నట్లేనా అని ప్రశ్నించారు. సిట్ అధికారులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని కోరారు.జనార్ధన్‌రావు వెనుక టిడిపి ఉందని ఆరోపించారు. నకిలీ మద్యం కేసు ప్రధాన నిందితుడు జనార్ధన్‌రావుతో తనకు సంబంధాలు ఉన్నట్లు నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్దమని మాజీ మంత్రి వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేష్ సిఎం చంద్రబాబునాయుడికి సవాల్ విసిరారు. ఈ విషయంలో చిత్తశుద్ది నిరూపించుకోవాల్సిన విసం తనకు లేదని...అయితే తీవ్ర ఆరోపణల నేపథ్యంలో లై డిటెక్టర్ పరీక్షలకు తకూడ తాను సిద్దమని అన్నారాయన.బుధవారం తాడేపల్లి లోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ...నారా వారి సారాను చంద్రబాబు ఏరులై పారిస్తున్నారు. టీడీపి నేతలు నకిలీ మద్యాన్ని కటీర పరిశ్రమలా నడిపిస్తున్నారు. టీడీపీ నేత జనార్ధన్‌రావుతో నేనను ఎలాంటి ఛాటింగ్ చేయలేదు.

# తిరుమల సమాచారం

## కొనసాగుతున్న పెరటాసి రద్దీ

- కాలినడకన భారీగా గోవిందమాల భక్తులు

**తిరుమల,అక్టోబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** భక్తులకు పవిత్రమైన పెరటాసి శనివారం చివరివారం రానుండటంతో గురువారం సాయంత్రానికి తిరుమలలో భక్తులు పెరిగారు. పెరటాసి మాసం చివరి వారం కావడంతో భక్తుల రద్దీ తిరుమలలో కొనసాగుతోంది. ముఖ్యంగా శనివారం మరింతమంది భక్తులు తమిళనాడు, కర్నాటక నుండి తరలివచ్చారు.. కొండపై దర్శనానికి రావచ్చనేది టిటిడి వర్గాల అంచనా. తిరుమలలో యాత్రికుల వసతి సముదాయం వెంకటాద్రినిలయం అందుబాటులోకి రావడంతో నాలుగువేలమంది సామాన్యభక్తులకు వసతి కల్పించేందుకు సులభమైంది. వైకుంఠం క్యూకాంప్లెక్స్-2లోకి ప్రవేశించే భక్తుల సంఖ్య ఎక్కువైంది. సాయంత్రంవరకు 41వేలమంది భక్తులు మహాలఘులో గోవిందుని దర్శనం చేసుకున్నారు.

## రవాణా విభాగంలో ఆయుధపూజ



**తిరుమల,అక్టోబర్ 16ప్రభాత౼వార్తప్రతినిధి:** టిటిడి రవాణ విభాగంలో తిరుపతి,తిరుమలలోని ఆ కార్యాలయాల్లో ఆయుధపూజ ఘనంగా నిర్వహించారు. తొలుత వర్కుషాపుల్లో యంత్రాలకు, అనంతరం టిటిడి అన్ని వాహనాలకు పూజలు చేసి పూలతో అలంకరించారు. ప్రతి ఏడాది దసరా తరువాత ఈ ఆయుదపూజ చేయడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో రవాణా జిఎం శేషారెడ్డి,డిఎంలక్ష్మీప్రసన్న, డిప్యూటీ ఇఇలు లోకనాథం, భాస్కర్, రాజేంద్ర, ఓఎస్‌డి సత్రానాయక్ పాల్గొన్నారు. టిటిడి రవాణావిభాగంలో 340 వాహనాలు, 90 ద్విచక్రవాహనాలుకు పూజలు చేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలి



**తిరుమల,అక్టోబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పెరటాసి మాసంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని,స్వామివారి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని పలువురు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం కె.ర్యాంప్ చిత్ర బృందం దర్శకుడు జైన్స్ నాని,నటుడు కిరణ్‌అబ్బవరం బృందం, పద్మశ్రీ అంజయ్య, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు చేరుకున్నారు.ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమల కొండపై వర్షం



**తిరుమల,అక్టోబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళా ఖాతంలో అల్పపీడనం ,ఈశాన్యరుతుపవనాల ప్రభావంతో గురువారం మధ్యాహ్నం ఉన్నఫళంగా అర్ధగంట తిరుమలలో వర్షం కురిసింది. ఒక్కసారిగా కురిసిన వర్షంతో తిరుమల ఆలయం ముందు, మాఢవీధులు వర్షపునీటితో నిండి పోయాయి. వర్షంతో తిరుమల పూర్తిగా వాతావరణం మారిపోయింది. ఆలయంలోనికి వెళ్ళే భక్తులు వర్షానికి తడుస్తూ స్వామివారి దర్శనానికి చేరుకోవాల్సి వచ్చింది. ఆలయం నుండి వెలుపలకు వచ్చిన భక్తులు తడిసి ముద్దయ్యారు. గదులకు చేరుకోవడానికి ఇబ్బందులు పడ్డారు.చిరుజల్లులతో, ఇటీవల కురుస్తున్న వర్షాలతో వాతావరణం పూర్తిగా మారిపోయి చల్లటిగాలులు వీస్తున్నాయి.భక్తులు సాయంత్రం 3గంటలనుండే గదుల నుండి బయటకు రావాలంటే వణుకుతున్నారు.

## చికెన్ దుకాణాలకు లైసెన్సులు

- ప్రతి కోడి ఏ ఫారం నుంచి వచ్చిందో ట్రాక్ చేసేలా ప్రయోగం
- రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ బోర్డు నిర్ణయాలు

**విజయవాడ,అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** చికెన్ వ్యాపారంలో అక్రమాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవడంతో పాటు,కొత్తగా లైసెన్సింగ్ విధానాన్ని తీసుకురావాలని రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ నిర్ణయించింది. ప్రతి చికెన్ దుకాణానికీ లైసెన్స్ ఇవ్వాలి. ఏ ఫారం(ఫౌల్ట్రీ) నుంచి కోళ్ళు వచ్చాయి. దుకాణదారుడు వాటిని ఎవరికి అమ్మారు...అనే అంశాలను ట్రాక్ చేసేలా పకడ్బందీ వ్యవస్థను తీసుకురావాలి'అని మాంసాభివృద్ధి సంస్థ బోర్డు నిర్ణయించింది. విజయవాడ లోని పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. వైకాపా హయాంలో జరిగిన మాంసం మాఫియా అక్రమాలను బయటకు తీసి, భాధ్యులపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. సంస్థ ఛైర్మన్ చంద్ర దండు ప్రకాష్ నాయుడు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డైరెక్టర్లు ప్రవీణ,అజ్మద్దీన్,పశు సంవర్ధక శాఖ సంచాలకులు టి.దామోదర్ నాయుడు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలివీ...చికెన్,మటన్ దుకాణాలను క్రమబద్ధీకరించడం,

మున్సిపాలిటీల్లో మాంసం దుకాణాలపై ఆకస్మిక దాడులు చేపట్టే అక్రమాలపై వెంటనే చర్యలు తీసుకోవడం. గుర్తింపు పొందిన చికెన్ షాపుల నుంచే హోటళ్ళ నిర్వాహకులు మాంసం కొనేలా ప్రోత్సాహించడం.స్టెరాయిడ్లు వాటిని కోళ్ళ అమ్మకాలను పూర్తిగా నియంత్రించడంచికెన్ దుకాణాల వ్యర్థాలను తీసుకువెళ్ళి చేపలకు ఆహారంగా వాడుతున్న మాఫియాను అరికట్టడంచికెన్ దుకాణాల వ్యర్థాలను సేకరించి ప్రజారోగ్యానికి ఇబ్బంది కల్గని రీతిలో డిస్పోజ్ చేయడం.

## తిరుమల తరహాలో వాడపల్లి వెంకన్న భక్తులకు కల్యాణం లడ్డు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 16,(ప్రభాత వార్త ):** తిరుమల తరహాలో కళ్యాణం లడ్డు భక్తులకు అందించాలని దేవస్థానం డిప్యూటీ కమీషనర్, ఈఓ నల్లం సూర్య చక్రదరరావు, ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు తలపెట్టిన 450 గ్రాముల బరువుతో ఉన్న కళ్యాణం లడ్డు రూ.100 లకు భక్తులకు అందించేవిధంగా గురువారం నుంచి దేవస్థానం అధికారులు అందుబాటులోకి తీసుకువచ్చారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.

కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ దేవి భూదేవి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామివార్ని దర్శించుకున్నారు. భక్తులకు దేవస్థానం నూతనంగా తీసుకువచ్చిన కళ్యాణం లడ్డూను ఆయన ఆవిష్కరించారు. గురువారం నుండి భక్తులకు అందుబాటులో ఉన్నాయని 450గ్రాముల లడ్డు రూ, 100లు గా రేటు నిర్ణయించినట్లు తెలిపారు.

### బిఎస్ఎన్ఎల్ దీపావళి కానుకగా ఉచిత సిమ్ - నెలపాటు రూ.1కే మొబైల్ సేవలు

విజయవాడ,అక్టోబరు 16,ప్రభాతవార్త ప్రతినిధి:కొత్త వినియోగదారులకు బీఎస్ఎన్ఎల్ దీపావళి కానుక ప్రకటించింది. ఉచితంగా సిమ్‌తో పాటు నెలరోజులు రూ.1కే 4జీ మొబైల్ సేవలు అందించనున్నట్లు వెల్లడించింది. ఈ సౌకర్యం నవంబరు 15 వరకు అందుబాటులో ఉంటుంది.

ఈ ప్యాకేజీలో ఉచితంగా సిమ్ ఇస్తామని...రూ.1కే అపరిమిత వాయిస్‌కాల్స్ రోజుకు 2జీబీ హైస్పీడ్ డేటా,100 ఎస్ఎంఎస్‌లు వినియోగించుకోవచ్చని ప్రకటించింది. సిమ్ కోసం బీఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్లకు వినియోగదారులు కెవైసీకి అవసరమైన ధృవీకరణలు తీసుకెళ్ళాలి. ఇతరత్రా సాయం కోసం 1800-180-1503 నెంబరుకు ఫోన్ చేయచ్చు.

## అటవీ అభివృద్ధి సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల నియామకం

**విజయవాడ,అక్టోబరు 16,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లును రాష్ట్ర ప్రభుత్వం పునర్నియమించింది. అటవీ అభివృద్ధి సంస్థ ఎండీ, అటవీశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్పత్తి విభాగం పీసీసీఎఫ్,ఆర్థిక శాఖ కార్యదర్శి,కేంద్ర పర్యావరణ,అటవీ మంత్రిత్వశాఖకు చెందిన డిప్యూటీ డైరెక్టర్ జనరల్‌ను దీనిలో అధికారిక డైరెక్టర్లుగా నియమించింది. పాతపట్నం నియోజకవర్గానికి చెందిన గేదెల చైతన్య,మంగళగిరి నియోజకవర్గానికి చెందిన జి.నాగేశ్వరరావు,పాలకొల్లుకు చెందిన మల్లా వెంకటమురళీ,రాయచోటికి చెందిన ఎర్రగొల్ల రెడ్డయ్య,విజయవాడ తూర్పు నియోజక వర్గానికి చెందిన గద్దె వెంకటేశ్వరప్రసాద్‌ను అధికారేతర డైరెక్టర్లుగా నియమించింది. ఈ మేరకు మొత్తం 10 మందితో బోర్డు ఏర్పాటు చేస్తూ అటవీశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## మద్యం షాపుల జియో కోఆర్డినేషన్ చేసే బాధ్యత గ్రామ సచివాలయాలకు !

**విజయవాడ,అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం షాపుల భౌగోళిక అక్షాంశం, రేఖాంశ స్థానాలను జియో కోఆర్డినేషన్ చేసే బాధ్యతల నిర్వహణపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయ శాఖకు ప్రభుత్వం అప్పజెప్పింది. ఈ నేపథ్యంలో డిజిఒ, డిడిఒ, ఎంపిడిఒ, మున్సిపల్ కమిషనర్లు అందరూ రాష్ట్రంలోని అన్ని మద్యం షాపుల జియో కోఆర్డినేషన్ పనిని వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని గ్రామ, వార్డు సచివాలయశాఖ డైరెక్టర్ శివప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఏపిలో ఒక్కసారిగా మారిన వాతావరణం

- 48గంటల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు

**విజయవాడ,అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు నిష్క్రమించినట్లు వాతావరణ శాఖ ప్రకటించింది.ఈ క్రమంలో ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాల్లోకి ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించినట్లు అధికారులు చెబుతున్నారు.. ఈ మార్పు ప్రభావంతో రాబోయే రెండు రోజులు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.ఇదే సందర్భంలో దక్షిణ భారతదేశం దాని ప్రక్కనే ఉన్న మధ్య బంగాళాఖాతంలో తూర్పు , ఈశాన్య గాలులు ప్రారంభమవడంతో పాటు, ఈశాన్య రుతుపవనాల వర్షపాతం అదే సమయంలో ఆగ్నేయ ద్వీపకల్ప ప్రాంతంలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ సమయంలో బంగాళాఖాతంలో తుఫానులు ఏర్పడే అవకాశం ఉంటుంది అన్నారు. ఈ సీజన్‌లో దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ , రాయలసీమ అధిక వర్షాలు ఉంటాయి అన్నారు. ఈశాన్య రుతుపవనాల రాకతో ఆంధ్రప్రదేశ్, యానాం మీదుగా తూర్పు, ఈశాన్య గాలులు వీస్తున్నాయి. ఈ ఈశాన్య రుతుపవనాలు సందర్భంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకూ ఆంధ్రప్రదేశ్, యానాంలలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం ఉందని విశాఖ వాతావరణ శాఖ అధికారి తెలుపుతున్నారు. భారీ వర్షాలు ఒకటి, రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. వాతావరణ శాఖ సూచనల ప్రకారం, రానున్న 48 గంటల్లో దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు పడనున్నాయి. ముఖ్యంగా ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అలాగే, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదవుతాయని పేర్కొంది. దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 35 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు అప్రమత్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేశారు. తమిళనాడు తీర ప్రాంతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా వాతావరణం ఒక్కసారిగా మారిపోతోందని తెలిపారు. ఈ ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురవనున్నాయని హెచ్చరించారు.వాతావరణ శాఖ అధికారుల వివరాల ప్రకారం, రానున్న నాలుగు రోజుల పాటు దక్షిణ కోస్తా ప్రాంతం నుంచి ఉత్తరాంధ్ర జిల్లాల వరకూ పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది.

### డిజిపి నియామకంలో కోర్టు ధిక్కరణ: ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు

**విజయవాడ,అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** డీజీపీ నియామకం విషయంలో దాఖలైన కోర్టు ధిక్కరణ కేసులో సుప్రీం కోర్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుతానికి నోటీసులు జారీ చేసింది. ప్రకాష్‌సింగ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్దంగా వ్యవహరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలని కోరుతూ కాకినాడలోని హెల్ప్ ది పీపుల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్,మేనేజింగ్ ట్రస్టీ కేతినీడి అఖిల్ శ్రీగురుతేజ దాఖలు చేసిన పిటీషన్పఐ వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్,జస్టిస్ వినోద్‌చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. డీజీపీల నియామకం రాష్ట్రాలు అనుసరించాల్సిన విధివిధానాలను నిర్ధేశిస్తూ సుప్రీం కోర్టు ఓ కేసులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేవలం రెండు నెలల సర్వీసు ఉన్న వ్యక్తిని డీజీపీగా నియమించినట్లు పిటీషనర్ తరపు న్యాయవాది సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు.

### చెవిరెడ్డి బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు స్పష్టత

- మెరిట్స్ ప్రాతిపదికన విచారణకు ట్రయల్ కోర్టుకు అనుమతి

**విజయవాడ,అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:**మద్యం కేసులో అరెస్ట్ అయిన వైసిపి మాజీ ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కరరెడ్డి బెయిలు పిటీషన్‌పై సుప్రీంకోర్టు స్పష్టతనిచ్చింది. ఆ పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డి బెయిల్‌ను రద్దుచేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ దాఖలు చేసిన పిటీషన్‌పై తుది నిర్ణయం వెలువరించేంతవరకూ ట్రయల్ కోర్టులో మిగతా నిందితుల బెయిలు పిటీషన్‌లపై విచారణ చేపట్టరాదన్నారు.

### అమరావతిలో పర్యాటక భవన్ కేటాయింపునకు కేంద్రం సానుకూలం : మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ,అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి** :ఏపీ రాజధాని అమరావతిలో పర్యాటక భవన్,తిరుపతిలో కలినరీ ఇనిస్టిట్యూట్, రాజమహేంద్రవరంలో నేషనల్ డ్రామా స్కూలు కేటాయించాలన్న ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ సానుకూలంగా స్పందించారని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.ఉదయపుర్‌లో నిర్వహించారు. వివిధ రాష్ట్రాల పర్యాటక శాఖల మంత్రుల సదస్సులో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రతిపాదనలను చేశారన్నారు.

17-10 pg4.qxd:17-10 pg4.qxd 1/1/02 6:31 AM Page 1



వార్త

కృషిపైనే అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. దానంతట అది ఏదీ మన దగ్గరకు రాదు.

-ఫ్రాంక్లిన్

# చట్టం అందరికి సమానమేనా?

'దొరతనంబునందు దొంగతనంబునందు భాగ్యవంతునికి ఏదైనా బాధలేదు' అన్నారు పెద్దలు. ఏ సందర్భంలో ఏ అనుభవంతో ఎవరిని ఉద్దేశించి ఈ లోకోక్తి పుట్టిందో కానీ ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే వారు చెప్పింది అక్షరాలా నిజమేనని పిస్తున్నది. కానీ మన రాజ్యాంగ నిర్మాతలు ఇవేమీ దృష్టిలో పెట్టుకోకుండా కుల, మత,వర్గ,లింగ బేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని భావించారు. కానీ దురదృష్టవశాత్తు అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో లేక దక్షిణ ప్రలోభంలో పడి చట్టాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారు. ఫలితంగా వందలాది కరుడుగట్టిన నేరస్తులు చట్టం నుంచి తప్పించుకోగలుగుతున్నారు. అన్నింటికంటే మించి ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బయటపడగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు చేసి పటిష్టమైన రికార్డులు తయారు చేసి అవసరమైన సాక్ష్యాలను సేకరించి న్యాయస్థానాల ముందు నిలబెట్టి రుజువు చేయడంలో సంబంధిత అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా జరగకపోతే మరికొన్ని సందర్భాల్లో ఆశ్చర్యకరంగా అధికారులే స్వయంగా కేసులు వీగిపోయే విధంగా రికార్డులు తయారు చేస్తున్నారు. అందుకు వారికి ఉన్న కారణాలు వారికి ఉన్నాయి. ఇంకొన్ని సందర్భాల్లో అధికారులుసకల అవస్థలు పడి కోర్టుల ముందు రుజువులు సర్వం సిద్ధం చేసినప్పుడు కొందరు పాలకులే ఏకంగా కేసులకు మోకాలొడ్డుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో సమర్థవంతంగా దర్యాప్తులు చేసే అధికారుల్లో నిస్పృహ నిరాశా పెంచుతున్నారు. దీనికితోడు ఏనాడో తయారు చేసిన చట్టాలు నిబంధనల్లో ఉన్న లొసుగులను నేరస్తులు ఉపయోగించుకోగలుగుతున్నారు. అందుకే అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఆనాటి బ్రిటిష్ ప్రభువులు తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలాగుణంగా సవరించాలనే పోలీసుల వాదన కూడా సమంజసమే. ఇటీవల మూడు చట్టాలను కూడా కేంద్రప్రభుత్వం సవరించింది. అయితే ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న. ధనిక, పేదతేడా లేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండా లేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. కిందిస్థాయి పోలీసు ఉద్యోగుల్లో ప్రవర్తనలో మార్పులు తీసుకువచ్చేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొంతమేరకు ఫలితాలు కన్పిస్తున్నా ఆశించిన స్థాయిలో ఇవి జరగడంలేదనే చెప్పొచ్చు. ఇందుకు కిందిస్థాయి అధికారులను నియమించేకంటే ఉన్నతస్థాయిలో ఉన్న అధికారుల్లో కొందరు రాజకీయ నాయకులు ఒత్తిడికి తలొగ్గడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం. ప్రధానంగా పోలీసుల్లో కొందరు ఉన్నతాధికారులు రాజకీయనేతలతో మమేకం కావడం వల్లనే కిందిస్థాయి ఉద్యోగులు పెదవి విప్పలేకపోతున్నారు. దేశవ్యాప్తంగా కానీ, తెలుగురాష్ట్రాల్లో కానీ ఈ బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి కోట్లాదిమంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలంపాటు సంపాదించుకున్న డబ్బుపోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదనఅరణ్యరోదనగా మారుతున్నది. కొందరు బాధితులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. ఇలా మోసపోయిన వారి సంఖ్య ఇటీవల కాలంలో పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. తెలుగురాష్ట్రాల్లో గత దశాబ్దంలో పరిశీలిస్తే అధికారికంగా, అనధి కారికంగా లెక్కలు చూసినా దాదాపు ఇరవై వేలకోట్లకుపైగా బోగస్ ఫైనాన్స్ కంపెనీలు, చిట్‌ఫండ్ కంపెనీలు ప్రజలను మోసం చేసి దోచుకున్నట్లు అంచనా. ఇందులో కొన్నింటిలో రికవరీ ఏదో కొద్దిశాతం ఉన్నా ఇలా నిలువునా ప్రజలను మోసం చేసిన దగాకోర్లపై నిర్దిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మరొకపక్క మోసపోయిన వారు బాధితుల సంఘాలంటూ ఏర్పడినిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు, తదితర ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇంకొకపక్క ఏదోరకంగా డబ్బుసంపాదించగలిగితే తమనుఎవరు ఏమీ చేయలేరనే భావన మోసగాళ్లల్లో పెరిగిపోతున్నది. ఈ విషయంలో కొందరు బాధితులు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలాఉన్నా అసలుకేసులు నమోదు చేసుకోవడానికి అధికారులు ఇష్టపడడంలేదు. మమ్మల్ని అడిగి ఇచ్చారా? ఇచ్చేటప్పుడు తెలివిలేదా? లాభం వస్తే మా వద్దకు వచ్చేవారా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించి మళ్లీ పోలీసు స్టేషన్‌కు రాకుండా చేసి పంపుతున్నారు. అంతేకాదు ఇది సివిల్ తగాదా అని జోక్యం చేసుకోవడానికి వీలులేదని, న్యాయస్థానాలకు వెళ్లి వసూలు చేసుకోమని సలహాలు ఇస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదు చేస్తే పోలీసులు వేరే పనిచేయలేరనే వాదనను తోసిపుచ్చలేం. పెరిగిన నేరాలతో పాటు పోలీసులకు బాధ్యత కూడా విపరీతంగా పెరిగిపోయిందనడంలో సందేహంలేదు. అయితే ఇలాంటిమోసాలు పెద్దఎత్తున జరగడం ప్రభుత్వ ప్రతిష్టను, పోలీసువ్యవస్థపై ప్రజలకు ఉన్న గౌరవాలను తగ్గిస్తున్నది. పాలకుల పట్ల వ్యతిరేకతను ఏర్పరుస్తున్నది. పాలకులు ఆ కోణంలో ఆలోచించాలి. ఈ దగా, భారీ మోసాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి.

వాడని ఇనుము తుప్పు పడుతుంది. కదలని నీరు స్వచ్ఛతను కోల్పోతుంది. బద్ధకం మెదడును నిస్తేజం చేస్తుంది.



దావిన్సి

విద్య లేకుండా ఊహలున్నవాడు, కాళ్లు లేకుండా రెక్కలున్న పక్షితో సమానం.



మహాత్మా గాంధీ

## ప్రజావాక్కు



### వెండి ధర బంగారాన్ని మించిపోనుందా!

ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం వెండి ధరలు వినియోగదారులనువ్యాపారులను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఈ ఏడాది ఆరంభంలో కిలో వెండి ధర సుమారు లక్ష రూపాయలు వుండగా, రాబోయే దీపావళి సమయానికి ఏకంగా 2,0,6000 రూపాయల మార్కును చేరుకుంది. అంటే కేవలం కొన్ని నెలల వ్యవధిలోనే వెండి విలువ దాదాపు90శాతంపెరిగింది.సామాన్యప్రజలు, ముఖ్యంగా మధ్యతరగతి వర్గాలు,బంగారం తర్వాత తమ సంపదను కాపాడుకోవడానికి, పెంచుకోవడానికిఎంచుకోవాల్సిన ఉత్తమ మార్గాలలో వెండికూడా ఒకటిగా ఇప్పుడు నిరూపితమవుతోంది.పెద్దపెద్ద సంస్థలుభవిష్యత్ అవసరాల కోసం పెద్దమొత్తంలో వెండినికొనుగోలు చేసినిల్వ చేసుకుంటున్నాయి. ఈ కారణాల వల్ల,వాస్తవ సరఫరా తగ్గి, ధరలు అమాంతంగా పెరుగుతున్నట్లు కథనాలు వస్తున్నాయి.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### చెత్త చెదారంతో కొత్తగూడెం పట్టణం

భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కేంద్రం అయిన కొత్త గూడెం జిల్లా దుమ్ము ధూళితో అపరిశుభ్రంగా ఉంది. బస్‌స్టాండ్ చుట్టూ ప్రధాన వీధుల గుండా ప్లాస్టిక్ కవర్స్ దుమ్ముతో నిండి వుండి అపరిశుభ్రంగా వుంది. నిత్యం కొత్త గూడెంకి ఎంతోమంది వివిధపనుల నిమిత్తం వస్తుంటారు బొగ్గు గనులు వుండడం చుట్టూ పక్కన వున్న ఇల్లందు భద్రాచలం ఖమ్మంల నుండి జన సంచారం వుండడం వల్ల కొత్తగూడెం వ్యాపార కేంద్రంగా వుంది. కొత్త వారు వివిధ పనుల నిమిత్తం వస్తే రోడ్స్ మీద ఉన్న చెత్త చెదారంతో ఇబ్బంది పడుతూ వున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కొత్త గూడెం పట్టణానికి క్లీన్ సిటీగా మార్చాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### బాధ్యత విస్మరించరాదు

తల్లిదండ్రులు మనకు జన్మనిచ్చి, పసితనంలో మనల్ని ప్రేమతో పెంచి, చదువులు నేర్పించి మన భవిష్యత్తును నిర్మించారు. మన జీవితంలో వారు మొదటి గురువులు, నిజమైన దేవుళ్లు. చిన్నప్పుడు వారు నిద్ర మానుకుని మన కోసం కష్టపడ్డారు. మన భవిష్యత్తుకోసం తమ సుఖాలను త్యాగం చేశారు. అలాంటి తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉన్నప్పుడు వారిని నిర్లక్ష్యం చేయడం పెద్దపాపం.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### చెత్త చెదారంతో కొత్తగూడెం పట్టణం

భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కేంద్రం అయిన కొత్త గూడెం జిల్లా దుమ్ము ధూళితోఅపరిశుభ్రంగాఉంది. బస్‌స్టాండ్ చుట్టూ ప్రధాన వీధుల గుండా ప్లాస్టిక్ కవర్స్ దుమ్ముతో నిండి వుండి అపరిశుభ్రంగా వుంది. నిత్యం కొత్త గూడెంకి ఎంతో మంది వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు బొగ్గ గనులు వుండడం చుట్టూ పక్కన వున్న ఇల్లందు భద్రాచలం ఖమ్మంల నుండి జన సంచారం వుండడం వల్ల కొత్త గూడెం వ్యాపార కేంద్రంగా వుంది. కొత్త వారు వివిధ పనుల నిమిత్తం వస్తే రోడ్స్ మీద ఉన్న చెత్త చెదారంతో ఇబ్బంది పడుతూ వున్నారు.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు ప్రతీ సంవత్సరం తగ్గుతున్నాయి. అన్ని విద్యార్హతలు ఉన్న ఉపాధ్యాయులు ప్రభుత్వపాఠశాలల్లో ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాలలో సైతంప్రైవేటు పాఠశాలలపట్ల ఆకర్షితులవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేటుకు దీటుగా అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నారు. పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగులు,యూనిఫామ్, బెల్ట్, షూ, ఉపకారవేతనాలు, మధ్యాహ్న భోజనపథకాన్ని ప్రభుత్వం అందిస్తోంది. గ్రామాల్లో తల్లిదండ్రులు ఎక్కువగా ప్రైవేటు పాఠశాలల పట్ల ఆకర్షితులవడంతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేరికలు ప్రతీ సంవత్సరం తగ్గుతున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగటా నికి కృషి చేయాల్సిన అవసరం ఉంది.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### ప్రజలు, స్వర్ణకారులు సతమతం

ఇటీవల కాలంలో బంగారం ధరలు గణనీయంగా పెరుగుతున్నాయి. దేశీయంగా, అంతర్జాతీయంగా ఆర్థికపరిస్థితులు మార్పుకు లోనవుతుండటమే దీనికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అమెరికా డాలర్ విలువ మార్పులు, అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరల పెరుగుదల, అలాగే భవిష్యత్తుపై ఉన్న అనిశ్చితి కారణంగా బంగారంవైపుమొగ్గు చూపుతున్నారు. భారతదేశంలో బంగారం కేవలం ఆభరణంగా కాకుండా పెట్టుబడి సాధనంగా భావించబడుతుంది. పండుగలు, పెళ్లిళ్లు వంటి సంద ర్భాల్లో అధిక డిమాండ్ కూడా ధరలను మరింతగా పెంచుతోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# సామాన్యులకు అధికార ఫలాలు దక్కేదెన్నడు?

**సమాజంలో కీలకంగా సేవలందించే నాయీబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, శాలివాహన(కుమ్మరి), రజక, మహేంద్ర (మేదర) వంటి వందకుపైగా బీసీ కులా లకు చెందిన వారు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా నేటి వరకు చట్టసభలలో ప్రవేశించలేకపోయారు. కనీసం వీరికి నామినేటెడ్ పదవులలో కూడా వీరికి తగిన స్థానం లభించడం లేదు. కీలకమైన నామినేటెడ్ పోస్టుల పంపిణీ కూడా ఏ కులానికి చెందినవారు అధికారంలో వుంటే ఆ కులానికి చెందినవారికే దక్కుతున్నాయి. అందుకు ఒక చిన్న ఉదాహరణ రాష్ట్రంలోని కనకదుర్గ గుడి, శ్రీశైలం, కాణిపాకం, అన్నవరం వంటి ప్రధాన దేవాలయాల ట్రస్టు బోర్డు ఛైర్మన్ పదవులన్నీ ఒకే సామాజికవర్గానికి దక్కాయి. కాకపోతే భార్యకు భోజనం పెట్టి సమాజాసేవ చేస్తున్నా మని చెప్పిన చందంగా ఇతర కులాలవారికి వంద రూపా యలు నిధులు కూడా లేని కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఆయా కులాలకు చెందిన వారిని ఆయా కార్పొరేషన్లకు అధ్యక్షులను, డైరక్టర్లను నియమిస్తున్నారు.**



అన్నవరపు బ్రహ్మయ్య

ప్రాచీన కాలం సంగతి ఎలా ఉన్నా స్వాతంత్ర్యం వచ్చిన 76 ఏళ్ల తర్వాత కూడా కులాలపై మాట్లాడవలసిరావడం బాధాకరం. 5జి నుంచి 6జికి పరుగులు పెడుతున్న రోజులలో మనుషులు ఏ మాత్రం శాస్త్రీయతలేని కులం కౌగిలి నుంచి బయటకు రాలేకపోవడానికి కారణం ఏమిటో ఎవరికి వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఎదుటి మనిషికే చెప్పేటందుకు నీతులు వున్నాయి అని ఒక సినిమా కవి అన్నట్టుగా ప్రస్తుతం ఎవరివారు కులం పోవాలని చెప్తున్నారు, కానీ తాము ఆచరించటం లేదు. అందుకు ఉదాహరణ ఇటీవల ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అనంతపురం శాసన సభ్యులు, సినీనటుడు బాలకృష్ణ చేసిన ప్రసంగం నేపథ్యంలో ప్రధానంగా సోషల్ మీడియా వేదికగా మూడు కులాల మధ్య జరుగుతున్న కుమ్ములాట. రాష్ట్రంలో కులాలంటే ఆ మూడు(రెడ్డి, కమ్మ, కాపు) కులాలే కులాలని, ఇతర కులాలేవి లేనట్టుగా, ఏ రాజకీయం చేయాలన్న తాముమాత్రమే చేయగలమనే అధిపత్య ధోరణి వారిలో కనిపిస్తోంది. సినీ నటుడు, శాసన సభ్యుడు బాలకృష్ణ అసెంబ్లీలో మెగాస్టార్ చిరంజీవిని అవమాన పర్చారంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ సోషల్ మీడియానే కాకుండా కాపు సామాజికవర్గానికి చెందిన నేతలు, కొంత మంది జనసేన పార్టీ కార్యకర్తలు తీవ్రంగా స్పందించారు. వాస్తవానికి కమ్మ, కాపు, సామాజికవర్గాల మధ్య రాజకీయంగా పోటీతత్వం ఎన్నోఏళ్లుగా కొనసాగుతోంది. అయినప్పటికీ గత ఎన్నికల్లో అనుకోని రీతిలో చంద్రబాబు,పవన్ కళ్యాన్ మధ్య బంధం ఏర్పడం, పవన్ కళ్యాన్ మధ్యవర్తిత్వంతో తెలుగుదేశంపార్టీ, బిజెపిల మధ్య పొత్తు కుదిరింది. పర్యావసానంగా తెలుగుదేశం, జనసేన, బిజెపిల మధ్య పొత్తుకుదిరి కూటమిగా ఏర్పడం వల్ల తిరుగులేని మెజారిటీని సాధించారన్నది వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతల భావన. ఈ నేపథ్యంలోనే పొత్తును దెబ్బతీయడానికి ఆ పార్టీ నేతలు ఏ చిన్న అవకాశాన్ని కూడా వదిలి పెట్టడంలేదు. అయితే రాజకీయంగా తలపండిన తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, బాలకృష్ణ కారణంగా తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల మధ్య బాలెన్స్ దెబ్బతినకుండా వుండేందుకు కృషిచేస్తున్నారు. ఆ కృషిలో భాగంగానే ఇటీవల చంద్రబాబు జనసేన నేత పవన్ కళ్యాన్ ఇంటికి వెళ్లారని అర్థం అవుతోంది. అయితే ఈ సందర్భంగా జనసేన నేత పవన్ కళ్యాన్ పరిణితితో వ్యవహారించారని చెప్పవచ్చు. ప్రతి రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కులం కూడు పెట్టదని, కుల నిర్మూలన జరగాలని అంటారు. రాజకీయ పార్టీలకు చెందిన నేతలైతే అధికారంలోకి రావాలంటే కేవలం ఒక కులంవారు ఓటు వేస్తే చాలదని, మిగిలిన కులాలకు చెందినవారు ఓట్ల మీదనే ఆధారపడాలని సన్నాయి నొక్కులు నొక్కుతారు. వాస్తవంలో కూడా రాష్ట్రంలో ఈ మూడు కులాల సంఖ్య నామమాత్రమే. గత ప్రభుత్వంలో అనధికారికంగా నిర్వహించిన సర్వే ప్రకారం ఆంధ్రప్రదేశ్ మొత్తం జనాభాలో రెడ్డి సామాజిక వర్గం 5శాతం కానీ, వారికి దక్కిన శాసన సభస్థానాలు 32. కమ్మ సామాజిక వర్గం 3.5 శాతం, కానీ వారికి దక్కిన శాసనసభ స్థానాలు 35. కాపుల సామాజికవర్గం 10శాతం, కానీ వారికి దక్కిన శాసన సభస్థానాలు 18. బీసీ సామాజిక వర్గాల జనాభా 45శాతం, కానీ వారికి దక్కిన సీట్లు కేవలం 40 స్థానాలు, అసెంబ్లీలోని మొత్తం175 స్థానాలలో జనాభా నిష్పత్తి ప్రకారం 5 శాతం వున్న రెడ్డి సామాజికవర్గానికి 8స్థానాలు మాత్రమే దక్కాలి, కానీ 35మంది శాసన సభ్యులు వున్నారు.



మొత్తం జనాభాలో 3శాతం వున్న కమ్మ సామాజిక వర్గానికి 5 స్థానాలు మాత్రమే దక్కాలి, కానీ 32 మంది శాసన సభ్యులు వున్నారు. ఇదే సమయంలో మొత్తం జనాభాలో45శాతం వున్న బీసీ సామాజిక వర్గాలకు 80 స్థానాలు దక్కాలి, కానీ కేవలం 40 మంది శాసన సభ్యులు మాత్రమే వున్నారు. సమాజంలో కీలకంగా సేవలందించే నాయీబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, శాలివాహన(కుమ్మరి), రజక, మహేంద్ర (మేదర) వంటి వందకుపైగా బీసీ కులాలకు చెందిన వారు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా నేటి వరకు చట్టసభలలో ప్రవేశించలేకపోయారు. కనీసం వీరికి నామినేటెడ్ పదవులలో కూడా వీరికి తగిన స్థానం లభించడం లేదు. కీలకమైన నామినేటెడ్ పోస్టుల పంపిణీ కూడా ఏ కులానికి చెందినవారు అధికారంలో వుంటే ఆ కులానికి చెందినవారికే దక్కుతున్నాయి. అందుకు ఒక చిన్న ఉదాహరణ రాష్ట్రంలోని కనకదుర్గ గుడి, శ్రీశైలం, కాణిపాకం, అన్నవరం వంటి ప్రధాన దేవాలయాల ట్రస్టు బోర్డు ఛైర్మన్ పదవులన్నీ ఒకే సామాజికవర్గానికి దక్కాయి. కాకపోతే భార్యకు భోజనం పెట్టి సమాజాసేవ చేస్తున్నామని చెప్పిన చందంగా ఇతర కులాలవారికి వంద రూపాయలు నిధులు కూడా లేని కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఆయా కులాలకు చెందిన వారిని ఆయా కార్పొరేషన్లకు అధ్యక్షులను, డైరక్టర్లను నియమిస్తున్నారు. కొంతమంది ఈ మూడు కులాలవారి గురించి మాట్లాడే సమయంలో పాలక వర్గాలని, అధిపత్య కులాలని ప్రస్తావిస్తారు. అసలు పాలక లేదా ఆధిపత్య కులాలుగా మారడానికి అర్హత ఏమిటి? నిజానికి ఈ మూడు కులాలకంటే ముందు బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన రాజాజీ, ప్రకాశం పంతులు, బూర్గుల రామకృష్ణయ్య పంతులు, పి.వి. నరసింహారావు వంటి వారు ముఖ్యమంత్రులుగా పనిచేసినా వారు పాలక వర్గంగా చెలామణి కాలేదు. బ్రాహ్మణ ముఖ్యమంత్రులకు, ఈ మూడు కులాల నాయకులకు మధ్య వున్న తేడాడబ్బు. దీనిని బట్టి పాలక లేదా అధిపత్య కులాలుగా మారడానికి డబ్బే ప్రధాన అర్హత అనిపిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో రాజకీయ పార్టీల సిద్ధాంతాలు, నాయకుల సామర్థ్యాన్ని బట్టి రాజకీయాలు నడిచేవి. కానీ ప్రస్తుతం డబ్బు చుట్టూ రాజకీయాలు తిరుగుతున్నాయి. ఎంఎల్‌ఎ టిక్కెట్ కావాలంటే ఎన్నికోట్లు ఖర్చుపెట్టగలవు? పార్టీకి ఎన్నికోట్లు చందా ఇవ్వగలవు అని ప్రశ్నిస్తున్నారు. ఈ కారణంగానే రాజకీయాలు, ఎన్నికలు అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారాయి అని చెప్పడం కంటే మార్చారు అని చెప్పాల్సి వుంటుంది. శాసన సభ్యునిగా లేదా పార్లమెంటు సభ్యునిగా సామాన్యులెవ్వరూ పోటీచేసే అవకాశం లేకుండా పోయింది. ఎన్నికలలో కోట్లు ఖర్చుపెట్టి, అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టిన ఖర్చుకు కొన్ని వందల రెట్లు అదనంగా సంపాదించడమే రాజకీయాలకు అర్హతగా మారింది. గతంలో తహశీల్దారు, సబ్ కలెక్టరు/ఆర్డిఓ కార్యాలయాలు అర్జిదారులతో కిటకిటలాడేవి. కానీ ప్రస్తుతం శాసన సభ్యుల, పార్లమెంటు సభ్యుల కార్యాలయాలు కిటకిటలాడుతున్నాయి. గతంలో కంట్రాక్టు పనులు, వ్యాపారాలు, పరిశ్రమలకు లైసెన్సులు పొందం వంటి సమయాలలో మాత్రమే శాసన సభ్యుల ప్రమేయం వుండేది. కానీ ప్రస్తుతం ఇంటి ప్లాన్ ఆమోదం నుంచి రోడ్డు పక్కన బడ్డీ షాపు పెట్టుకోవడం వంటి చిన్నచిన్న వ్యవహారాలకు కూడా శాసన సభ్యుల అనుమతి కాల్సివస్తోంది. ఇక నియోజకవర్గంలో ఏ ఉద్యోగి అయినా, అధికారి అయినా పనిచేయాలన్నా, బదిలీ కావాలన్నా శాసన సభ్యుని అనుమతి కావాల్సిందే. చివరికి ఉన్నతాధికారులు కూడా తమ కింద ఉద్యోగులను బదిలీ చేయడానికి స్థానిక శాసన సభ్యుల లేఖలు జతచేయాలని కోరుతున్నారు. రాష్ట్ర స్థాయిలో ఏదైన నిర్ణయం చేయాలంటే ముఖ్యమంత్రి కనీసం కేబినెట్ సమావేశంలో ఏర్పాటు చేయాల్సి వుంటుంది. శాసన సభ్యులకు తన నియోజకవర్గంలో ఎవరి అనుమతి అవసరం లేదు. తాను అనుకుంటే ఏదైన చేయగలడు. ఈ మూడు సామాజిక వర్గాల నేతలు అధికారం కోసం పరస్పరం విమర్శలు చేసుకొంటూనే మరో వైపు వైవాహిక సంబంధాలను కలుపుకుంటున్నారు. అధికార రాజకీయాలకోసం ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్న నాయకుల ఆధిపత్య ధోరణిని ఇతర సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు గమనిస్తున్నారు. ఉందిలే మంచి కాలం ముందు ముందునా..అందరూ సుఖపడాలి నంద నందనా అనిమహాకవి శ్రీశ్రీఅన్నట్టుగా ప్రజాచైతన్యంతో భవిష్యత్తులోఅందరికి అధికార ఫలాలు అందేరోజులు వస్తాయని ఆశిద్దాం.

# ప్రజలకు ప్రాణసంకటంగా మారిన కల్తీ మద్యం!

బుగ్గన మధుసూదనరెడ్డి

ఈ మధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా కూడా విచ్చలవిడిగా కల్తీ మద్యం ఏరులై పారుతూ ప్రజలప్రాణాలతో ఆటలాడుకుంటున్న విషయం మనందరికీ విధితమే. కేవలం స్పిరిట్, రసాయనాలతో తయారుచేసి, పాపులర్ బ్రాండ్‌లను తలపించేలా బాటిళ్లపై నకిలీలేబుల్స్ అతికించి మరీ యధేచ్ఛగా సరఫరా చేస్తూ కల్తీమద్యం తయారీదారులు ఈ మందు ప్రియులను బురిడీ కొట్టిస్తూ తమ వ్యాపారాన్ని మూడుపువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లేటట్లు చేసుకుంటున్నారు అనే మాట అక్షర సత్యం. అయితే ఇది కల్తీ మద్యం అని తెలియని అమాయక ప్రజలు వీటిని సేవించి తమ ఆరోగ్యాన్ని చేజేతులారా పాడుచేసుకుంటున్నారు. ముఖ్యంగా కల్తీ మద్యం సేవనం మూలాన వీటిని తీసుకున్న ప్రజలకు అవయవ వైకల్యం ప్రాప్తించడం, వారికి వినికిడి సమస్యలు తలేత్తడం, దృష్టిలోపం ఏర్పడటం, వారి మూత్రపిండాలు దారుణంగా దెబ్బతిని, చివరకు వారి కాలేయాలు సైతం వైఫల్యానికి గురిఅయ్యి, వారి ప్రాణాలకే ముప్పు ఏర్పడే దయనీయ పరిస్థితులు సైతం వారికి సంప్రాప్తించడం ఎంతైనా ఈసమాజానికి సంబంధించి అత్యంత ఆందోళన రేకెత్తించే విషయం. అయితే ఇంత జరుగుతున్న ఎందుకనో రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ కల్తీమద్యం తయారీకి అడ్డుకట్ట వేయడంలో మాత్రం ఘోర వైఫల్యం చెందుతూనే వున్నారు. అంతేకాదు ఈకల్తీ మద్యం కేసు నిగ్గు తెల్చేందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ కేసును సి.బి.ఐ వారికి అప్పగించాలని కూడా వైస్సార్సీపీ గట్టిగా డిమాండ్ చేశారు. ఏదిఏమైనా ఈ కల్తీ మద్యంలో మీథాయిల్, సీసం, ఇతర విష రసాయనాలు కలవడం మూలాన వీటిని సేవించిన మద్యం ప్రియులు తీవ్ర ఆనారోగ్యాల బారినపడి ఇటు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, అటు వారి కుటుంబాలను సైతం వారు ఈ మద్యం వ్యసనం మూలాన అధోగతిపాలు చేయడంతో పాటు వారిని రోడ్డు మీద పడేలాచేస్తున్నారు అనేమాట అక్షర సత్యం. ఇక మన రాష్ట్ర ప్రభుత్వం వారైతే 'ఆదాయమే ఏకైక పరమావదిగా భావిస్తూ ప్రజలు ఏమైపోతే మాకేంటి' అనే నిర్లక్ష్య ధోరణితో వ్యవహారించడం మూలాన మందు ప్రియుల జీవితాలు రోజురోజుకు నరకప్రాయంగా మారిపోతున్నాయి అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. ఏమైనా మన ప్రజలు ఇప్పటికయినా విచక్షణ జ్ఞానంతో వ్యవహారించి 'ఈ కల్తీ మద్యం వద్దు, తమకు తమప్రాణాలే ముద్దు' అనే నీతి నానుడికి పెద్దపీట వేసి, అంతిమంగా తమ కుటుంబాల బాగోగులు, శ్రేయస్సే తమకు ప్రధానమని తక్షణమే భావించి వారి ఆరోగ్యాలను సర్వనాశనం చేసే, గుల్ల గావించే ఈ మద్యం అనే పాడు, చెడు అలవాటుకు వీలైనంత త్వరగా గుడ్ బై చెప్పగలిగితే వారంతా ఎలాంటి ఇబ్బందుల పాలు కాకుండా వారు, వారిని నమ్ముకున్న వారి కుటుంబాలుసైతం అత్యంత సుఖ, సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించగలు గుతారు అనడంలో ఎలాంటి సందేహంలేదు. కాబట్టి ఒక్క సారి ఆలోచించుకోండి మీకు మీ ఆరోగ్యం, మీ కుటుంబ బాగుదల ముఖ్యమా ఈ మద్యం అనే దురలవాటు ముఖ్యమా? ఇక నిర్ణయం తీసుకోవడం మీ వంతు. అంటే మీరు మద్యం అనే చెడుఅలవాటుకు మంగళం పాడిమంచి మార్గంలో వెళ్లడమా లేకచెడుమార్గంలో పయనింపచేసుకోవడమా?

# పేదరిక నిర్మూలనకు ఏవీ చర్యలు?

డి. జయరాం

దారిద్రం అనేది కేవలం తగినంత డబ్బు లేకపోవడాన్ని సూచించదు. ఇది ఆరోగ్య సంరక్షణ, విద్య, శుభ్రమైన నీరు, నిర్ణయాత్మక స్వేచ్ఛ వంటి ప్రాథమిక మానవ హక్కులు, అవకాశాలకు దూరంగా ఉండటాన్ని సూచిస్తుంది. ఆర్థికవేత్త అమర్త్యసేన్ అభిప్రాయం ప్రకారం పేదరికం అనేది 'సామర్థ్యాల కొరత'. ఇది సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలు తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకోకుండా నిరోధించే ఒక సంక్లిష్టమైన సామాజిక ఆర్థిక రుగ్మత. దారిద్ర్యాన్ని స్థూలంగా నిరపేక్ష పేదరికం అంటే కనీస జీవనాధార అవసరాలు తీరనిస్థితి. సాపేక్ష పేదరికం అంటే సమాజం లోని సగటు స్థాయికంటే తక్కువ ఆదాయంగా వర్గీకరించవచ్చు. నేడు, ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలు వంటి అంశాలను కొలిచే బహుముఖ పేదరిక సూచిక ద్వారా సమస్య లోతును సమగ్రంగా అంచనా వేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పేదరిక నిర్మూలనకు కృషి జరుగుతున్నప్పటికీ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా 2030నాటికి అత్యంత పేదరికాన్ని నిర్మూలించాలనే లక్ష్యం కోవిడ్ 19మహమ్మారి, అంత ర్జాతీయ ఆర్థిక అనిశ్చితుల కారణంగా సవాలుగా మారింది. ప్రపంచబ్యాంకు దారిద్ర్యరేఖను రోజుకు 2.15 డాలర్ల కొను గోలు శక్తికంటే తక్కువ ఆదాయంగా నిర్ణయించింది. ప్రపం చ నివేదికల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 110 కోట్ల కు పైగా ప్రజలు నేటికీ ఆరోగ్య, విద్య, జీవన ప్రమాణాలకు సంబంధించిన బహుముఖ లోపాలను ఎదుర్కొంటున్నారు. మన దేశం గత దశాబ్దంలో పేదరిక నిర్మూలనలో అద్భుతమైన పురోగతిని సాధించింది. ప్రపంచ బ్యాంకు అంచనాల విశ్లేషణ ప్రకారం, 2011-12 నుండి 2022-23 మధ్య కాలంలో మనదేశంలో అత్యంత పేదరికం 27.1 శాతం నుండి 5.3 శాతానికి గణనీయంగా తగ్గింది. ఈ చారిత్రక కాలంలో సుమారు 27కోట్ల మంది ప్రజలు తీవ్ర పేదరికం నుండి బయటపడ్డారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పేదరికం తగ్గడం ప్రభుత్వ మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల ప్రభావవంతమైన అమలును సూచిస్తుంది. నీతిఆయోగ్ జాతీయ బహుమితీయ పేదరిక సూచిక నివేదిక కూడా ఇదే విషయాన్ని ధృవీకరిస్తూ విద్యుత్, వంట ఇంధనం, పారిశుధ్యం, గృహ వసతి వంటి అంశాలలో మెరుగుదల కారణంగా కోట్లాది మంది ప్రజలు పేదరికం నుండి బయట వ్యవస్థాపరమైన అంశాల కలయిక. దారిద్ర్యానికి ప్రధాన కారణాలలో ఒకటి సంపద, ఆదాయ అసమాన పంపిణీ. ఆర్థిక వృద్ధి జరుగుతున్నప్పటికీ, దాని ఫలాలు సమాజంలోని సంపన్న వర్గాలకు మాత్రమే చేరడం వలన అసమానతలు పెరుగుతున్నాయి. ఈ అసమానతలు నిరుద్యోగం, ఉపాధి అవకాశాల కొరతతో మరింత తీవ్రమవుతాయి.



ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంపై అధికంగా ఆధారపడటం, పట్టణాల్లో అసంఘటిత రంగంలో తక్కువ వేతనాలు, సామాజిక భద్రత లేని ఉద్యోగాలు పేదరిక వలయాన్ని కొనసాగిస్తున్నాయి. అంతేకాకుండా నాణ్యమైన విద్య, ఆరోగ్య సంరక్షణ లేకపోవడం దారిద్ర్యానికి వ్యవస్థాపరమైన మూలాలుగా నిలుస్తాయి. నిరక్షరాస్యత, అసంపూర్ణ విద్య వలన శ్రామికులు అధిక వేతన ఉద్యోగాలు పొందలేరు. అదే సమయంలో, పేద కుటుంబాలు అనారోగ్యం పాలైనప్పుడు, చికిత్సకోసం అధికంగా అప్పు చేయవలసి వస్తుంది. ఇది వారిని మరింత అప్పుఊబిలోకి నెట్టివేస్తుంది. వీటితోపాటు, అధిక జనాభా పెరుగుదల, సామాజిక, లింగ వివక్ష, ప్రభుత్వసంక్షేమ పథకాల అమలులో అవినీతి, లీకేజీలు కూడా పేదరికాన్ని సుస్థిరంచేస్తాయి. పేదరిక నిర్మూలన ప్రక్రియలో అనేక నిర్మాణాత్మక సవాళ్లు ఎదురవుతున్నాయి. వాటిలో అత్యంత ముఖ్యమైనది 'పేదరిక వలయం'ను ఛేదించడం. ఈ వలయంలో, తక్కువ ఆదాయం, పేలవమైన ఆరోగ్యం, తక్కువ విద్య తరాల నుండి కొనసాగుతూ, కుటుంబం ఎప్పటికీ మెరుగుపడకుండా నిరోధించబడతాయి. రెండవ ప్రధాన సవాలు వాతావరణ మార్పుల ప్రభావం. అకాల వర్షాలు, కరువులు వంటి ప్రకృతి వైపరీత్యాలు వ్యవసాయాధారిత పేదవారి జీవనోపాధిని నాశనం చేసి, వారిని తిరిగి అత్యంత పేదరికంలోకి నెట్టేస్తాయి. మూడవది, సాంకేతిక పరిజ్ఞాన వేగవంతమైన మార్పు వలన నైపుణ్యం లేని శ్రామికులు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ మార్పులకు అనుగుణంగా నైపుణ్యాలను మెరుగుపరచుకోలేని పేదలు పోటీ ప్రపంచంలో వెనుకబడిపోతారు. నాలుగవ సవాలు గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు పెరుగుతున్న వలసలు కారణంగా పట్టణ మురికివాడల్లో పేదరికం, వనరుల కొరత కేంద్రీకృతం కావడం. ఈ సవాళ్లు పేదరిక నిర్మూలనకు ఉద్దేశించిన ఏకపక్ష విధానాల అమలును సంక్లిష్టం చేస్తాయి. మొదటిగా ప్రతి పౌరుడికి నాణ్యమైన సార్వత్రిక విద్యఆరోగ్యం అందించడం అత్యవసరం. ఎందుకంటే ఇవి పేదరిక వలయాన్ని ఛేదించే అంశాలలో ప్రధానమైనది. రెండవది వ్యవసాయేతర రంగాలలో, ముఖ్యంగా తయారీ, సేవారంగంలో ఉత్పాదక స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించడం. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మద్దతుఇవ్వడం ద్వారా ఉద్యోగాలుసృష్టించవచ్చు. ఈలక్ష్యాల కోసం కేంద్రప్రభుత్వం అనేక విధానాలను అమలు చేస్తోంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేదలకు కనీసవేతన ఉపాధి హక్కును కల్పిస్తుంది. దీన్ దయాళ్ అంత్యోదయ యోజన స్వయం సహాయక బృందాలద్వారా ఆర్థికసహాయం అందించి గ్రామీణ పేదలకు స్థిరమైన జీవనోపాధిని సృష్టిస్తుంది. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన ద్వారా ఆర్థికచేరికను సాధించి, ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా పథకాల ప్రయోజనాలను లీకేజీలు లేకుండా నేరుగా బదిలీ చేయడం జరుగుతోంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ఉజ్వలయోజన వంటి పథకాలు గృహవసతి, శుభ్రమైన ఇంధనాన్ని అందించి బహుముఖ పేదరికాన్ని తగ్గించడంలో ముఖ్యపాత్ర వహిస్తు న్నాయి. పేదరికం అనేది కేవలం ఒక ఆర్థికసూచిక మాత్రమేకాదు. అన్యాయం, అసమానతలకు అద్దంపట్టే మానవీయ సంక్షోభం. భారతదేశం ఇటీవల సాధించిన పేదరిక తగ్గింపు విజయాలు, లక్షిత విధానాలు, సాంకేతికత ఆధారిత పాలన శక్తిని స్పష్టంగా నిరూపిస్తున్నాయి. ఈపురోగతిని నిలకడగా కొనసాగించడం, మిగిలిన పేదరికాన్ని నిర్మూలించడం, ముఖ్యంగా గ్రామీణ, పట్టణ అసమానతలను తగ్గించడం ద్వారానే మనదేశం నిజమైన ఆర్థికసామాజిక న్యాయాన్ని సాధించి, అభివృద్ధి చెందిన

17-10Pg5.qxd:17-10Pg5.qxd 1/1/02 6:17 AM Page 1



# ఈసారి గోవాలో ప్రధాని దీపావళి వేడుకలు



**పనాజి, అక్టోబరు 16:** ప్రతి సంవత్సరం దీపావళి వేడుకలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సరిహద్దుల్లోని జవాన్లతో కలిసి జరుపుకుంటున్న విషయం తెలిసిందే. సైనిక దుస్తులు ధరించి ప్రతి ఏటా ఒక ప్రదేశంలో మోదీ ఈ వేడుకలను జరుపుకుంటూ వస్తున్నారు. జవాన్లకు స్వయంగా స్వీట్లు తినిపించి జాలీగా గుడుపుతుంటారు. అయితే, ఈ సారి గోవాలో దివాళి సెలబ్రేషన్స్ చేసుకోనున్నట్లు తెలిసింది. గోవాలోని నౌకాదళ సిబ్బంది తో ప్రధాని దీపావళి వేడుకలు జరుపుకోనున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. పహల్గాం దాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో భారత్ సాధించిన విజయాన్ని నౌకాదళ సిబ్బందితో జరుపుకోనున్నట్లు పేర్కొన్నాయి. 2014లో ప్రధానిక పదవి చేపట్టినప్పటి నుంచి మోదీ సాయుధ దళాల సిబ్బందితో దీపావళిని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. 2014లో ఆయన లడఖ్‌లోని సియాచిన్ హిమానీనదానికి వెళ్లి అక్కడ గస్తీలో ఉన్న జవాన్లతో వేడుకలు జరుపుకున్నారు. 2015లో పంజాబ్‌లోని అమృత్‌సర్‌లోని డోగ్రాయ్ యుద్ధ స్మారక చిహ్నాన్ని సందర్శించారు. అక్కడ 1965 ఇండోపాక్ యుద్ధంలో అమరులైన జవాన్లకు నివాళులర్పించారు. 2016లో హిమాచల్ ప్రదేశ్‌లోని సుమ్డోలోగల భారత్‌చైనా సరిహద్దు సమీపంలో భద్రతా దళం, సైనిక సిబ్బందిని కలిశారు. 2017లో జమ్ము కశ్మీర్‌లోని గురెజ్ సెక్టార్‌లో, 2018లో ఉత్తరాఖండ్‌లోని ఇండోటిబెటన్ బోర్డర్ పోలీసు సిబ్బందితోను, 2019లో జమ్ము కశ్మీర్‌లోని రాజౌరిలో గల సైనికులతోను దీపావళి వేడుకలు జరుపుకున్న మోదీ 2020లో రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లోను, 2021లో జమ్ము కశ్మీర్‌లోని నౌషెరాలోను, 2022లో కార్గిల్, 2023లో చైనా సరిహద్దులోని లేప్చా (హిమాచల్‌ప్రదేశ్) సైనిక శిబిరంలో వేడుకలు చేసుకున్నారు. 2024లో కచ్‌లోని సర్ క్రీక్ ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న సరిహద్దు భద్రతా దళం, ఆర్మీ, నేవీ, వాయుసేన సిబ్బందిని కలిసి వారితో వేడుకలు చేసుకున్నారు.

# గుజరాత్ రాజకీయాల్లో భారీ కుదుపు



## కేబినెట్ మొత్తం రాజీనామా.. ఆమోదించిన గవర్నర్

## నేడు రాజ్‌భవన్‌లో కొత్త మంత్రివర్గం ప్రమాణస్వీకారం

## తాజా కేబినెట్‌లో క్రికెటర్ జడేజా భార్యకు ప్రమోషన్!

**అహ్మదాబాద్, అక్టోబరు 16:** గుజరాత్ రాష్ట్ర రాజకీయాల్లో అనూహ్యపరిణామాలు. రాష్ట్రంలో కొత్త కేబినెట్ శుక్రవారం కొలువు దీరనుంది. ఈ క్రమంలో గురువారం ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా మిగిలిన 16 మంది మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. కేబినెట్ పునర్వ్యవస్థీకరణకు మార్గం సులువు చేసేందుకు మంత్రులు రాజీనామాలుచేసారు. గత కొన్ని రోజులుగా కేబినెట్ విస్తరణ ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలోనే గురువారం ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ నివాసంలో మంత్రులు సమావేశం అయ్యారు. బీజేపీ రాష్ట్ర, జాతీయ నాయకత్వం ఆదేశాల మేరకు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఈ రాజీనామాలు అంగీకరించారు. అనంతరం గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాజీనామాలు అందజేయగా ఆయన ఆమోదం తెలిపారు. దీంతో శుక్రవారం కొత్త కేబినెట్ కొలువుదీరనుంది . గుజరాత్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా మిగిలిన మంత్రులు అంతా తమ పదవులకు రాజీనామా చేశారు. గత కొంతకాలంగా గుజరాత్‌లో కేబినెట్ విస్తరణ ఉంటుంది అని అంతా భావించారు. అయితే దీపావళి పండుగకు ముందే ఈ విస్తరణ ఉంటుందని ఊహించ లేదు. ఈ విస్తరణలో కొత్త ము ఖాలు, యువ నాయకులు, ప్రాంతీయసామాజిక సమతుల్యతకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అలాగే ఓబిసి పాటిదార్ సమతుల్యత, సౌరాష్ట్రఉత్తర గుజరాత్ ప్రాంతాలకు ప్రాధాన్యం ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు రవీంద్ర జడేజా భార్య, జామ్‌నగర్ ఎమ్ఎల్ఏ రీవా జడేజాకు కేబినెట్ ర్యాంక్ ప్రమోషన్ ఇవ్వనున్నారనే ప్రచారం జరుగుతుంది. అలాగే ప్రస్తుతం రాజీనామా చేసిన మంత్రుల్లో కొందరికి కొత్త కేబినెట్‌లో ఛాన్స్ ఉండే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. 2027 అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా ఈ విస్తరణ జరుగుతోంది. ఎందుకంటే 2027లో గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మధ్యలో మున్సిపల్ కార్పొరేషన్లు, పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జగదీష్ విశ్వకర్మ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 2027 అసెంబ్లీ ఎన్నికలు, లోకల్ బాడీ పోల్స్‌కు ముందుగా పార్టీ బలాన్ని పెంచే ఉద్దేశ్యంతో ఈ కేబినెట్ విస్తరణ జరుగుతుంది అని తెలుస్తోంది.ప్రస్తుత మంత్రివర్గం ముఖ్యమంత్రి సహా 17 మందితో ఉన్నారు. గుజరాత్ చరిత్రలో అతి చిన్న మంత్రివర్గం ఇదే కావడం విశేషం. 182 సభ్యుల శాసనసభ పరిధిలో 27 మంది వరకు మంత్రులు ఉండవచ్చు.కానీ 17 మందితోనే మంత్రివర్గం ఏర్పడింది. మంత్రివర్గంలో ఈసారి దాదాపు 10 మంది కొత్త వారికి అవకాశం లభించవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో దాదాపు సగం మందిని మార్చే అవకాశం ఉందని సమాచారం.ప్రస్తుతం గుజరాత్ మంత్రివర్గంలో ముఖ్యమంత్రితో సహా మొత్తం 17 మంది మంత్రులు ఉన్నారు. వీరిలో ఎనిమిది మంది క్యాబినెట్ ర్యాంకు మంత్రులు కాగా మిగిలిన వారు సహాయ మంత్రులుగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ సారి 22 నుంచి 27 మందికి మంత్రులకు అవకాశం కల్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాజ్ భవన్‌లో శుక్రవారం నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది.

ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మంత్రివర్గాన్ని శుక్రవారం విస్తరించనున్నారు. మంత్రివర్గ విస్తరణకు అధ్యక్షుడు జెపీ నడ్డా, అమిత్ షా, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సీ.ఆర్. పాటిల్, ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ వంటి సీనియర్ నేతలు హాజరవుతారు.

# యెమెన్‌లో నిమిషప్రియ హత్యకేసులో స్టే కొనసాగుతోంది

## సుప్రీంకోర్టుకు నివేదించిన కేంద్రం



**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** యెమెన్ మరణశిక్షను ఎదుర్కొంటున్న భారత నర్సు నిమిష ప్రియకు శిక్ష అమలుపై స్టే కొనసాగుతున్నదని గురువారం కేంద్రం సుప్రీంకోర్టుకు నివేదించింది. ఈ కేసులో ఇప్పటివరకు ఎలాంటి తీవ్ర పరి ణామాలు చోటుచేసుకోకపోవడం గమనార్హమని పేర్కొంది. భారతీయ నర్సు నిమిష ప్రియను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం దౌత్యమార్గాలను ఉపయోగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారిస్తోంది. తాజాగా ఆ మరణశిక్ష గురించి ప్రశ్నించింది. ఆమెకు చట్టపరమైన సహకారం అందిస్తున్న 'సేవ్ నిమిషప్రియ ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్' తరఫు న్యాయవాది స్పందిస్తూ శిక్ష అమలుపై స్టే కొనసాగుతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ వెంకట రమణి మాట్లాడుతూ ప్రస్తుతం ఈ కేసులోకి కొత్త మధ్యవర్తి వచ్చారని, ఇప్పటివరకు ఈ కేసులో తీవ్రమైన పరిణామాలు చోటుచేసుకోక పోవడం మంచి విషయమని అన్నారు. వాదనలు విన్న అత్యున్నత న్యాయస్థానం కేసును జనవరికి వాయిదా వేసింది. అయితే ఏవైనా అత్యవసర పరిస్థితులు ఉంటే ముందస్తు లిస్టింగ్ కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించింది. కాగా నిమిష ప్రియ నర్సింగ్ కోర్సు పూర్తిచేసిన తర్వాత 2008లో యెమెన్ వెళ్లి అక్కడే ఉద్యోగంలో చేరారు. ఆ దేశ నిబంధనల ప్రకారం స్థానిక వ్యక్తి తలాల్ అదిబ్ మెహది భాగస్వామ్యంతో అల్‌అమన్ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను ప్రారంభించారు. తర్వాత ఆ వ్యక్తి ప్రియను వేధించి, పాస్‌పోర్ట్, ఇతర పత్రాలను లాక్కొన్నాడన్న ఆరోప ణలు ఉన్నాయి. 20 16లో అతడిపై ప్రియ పోలీసులకు కూడా ఫిర్యాదు చేసింది. వారు ఆమెను పట్టించుకోలేదు. దాంతో 2017లో మెహదికి మత్తుమందు ఇచ్చి అతడి వద్ద ఉన్న తన పాస్‌పోర్టును స్వాధీనం చేసుకోవాలని భావించింది. కానీ ఆ డోస్ ఎక్కువకావడంతో అతడు చనిపోయాడు. ఆ తర్వాత మృతదేహాన్ని ఓ వాటర్ ట్యాంక్‌లో పారేసింది. చివరికి అక్కడినుంచి సౌదీకి వెళ్లిపోతుండగా సరిహద్దుల్లో ఆమెను అరెస్టు చేసి మరణశిక్ష విధించారు. భారత ప్రభుత్వం, మత పెద్దల ప్రయత్నాలతో ప్రస్తుతం ఆమె ఉరిశిక్ష స్టే కొనసాగుతోంది.

# కోర్టు హాలులో ఆన్‌లైన్‌లోనే మహిళకు కిస్ ఇచ్చిన లాయర్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** న్యాయస్థానంలో వృత్తిగత హుందాతనాన్ని ప్రదర్శించాల్సిన ఓ న్యాయవాది అనుచితంగా ప్రవర్తించిన ఘటన తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఢిల్లీ హైకోర్టులో ఓ కేసు వర్చువల్ విచారణ సందర్భంగా కెమెరా ఆన్‌లో ఉండగానే ఆయన ఓ మహిళను ముద్దుపెట్టుకోవడం కలకలం రేపింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, సదరు లాయర్ తీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఆన్‌లైన్ విచారణ కోసం అందరూ లాగిన్ అయి న్యాయమూర్తి రాక కోసం ఎదురుచూస్తున్న సమయంలో కోర్టు దుస్తుల్లో ఉన్న ఆ లాయర్, తన కెమెరాకు కొద్దిగా పక్కకు కూర్చుని ఉన్నారు. ఆ సమయంలోముందు నిల్చుని ఉన్న మహిళ చేతిని ముద్దుపెట్టడం వీడియోలో స్పష్టంగా రికార్డయింది.

# మత్తుమందిచ్చి డాక్టర్ భార్యను హత్యచేసిన వైద్యుడు



**బెంగళూరు, అక్టోబరు 16:** వైద్య వృత్తిని అడ్డం పెట్టుకుని, కట్టుకున్న భార్యను హతమార్చిన ఓ వైద్యుడి కిరాతకం బెంగళూరులో వెలుగులోకి వచ్చింది. అనారోగ్యంతో చనిపోయిందని అందరినీ నమ్మించినా, ఆరు నెలల తర్వాత ఫోరెన్సిక్ నివేదిక అసలు నిజాన్ని బయటపెట్టడంతో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. బెంగళూరులోని విక్టోరియా ఆస్పత్రిలో జనరల్ సర్జన్‌గా పనిచేస్తున్న డాక్టర్ మహేంద్ర రెడ్డి, డెర్మటాలజిస్ట్ అయిన డాక్టర్ కృతిక రెడ్డి భార్యాభర్తలు. వీరికి గత ఏడాది మే 26న వివాహం జరిగింది. అయితే, ఈ ఏడాది ఏప్రిల్ 21న మున్నెకొల్లాల్‌లోని వారి నివాసంలో కృతిక అస్వస్థతకు గురయ్యారని చెబుతూ ఆమె భర్త మహేంద్ర రెడ్డే దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు అక్కడి వైద్యులు ధ్రువీకరించారు. దీంతో మరాఠహళ్లి పోలీసులు తొలుత అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఘటనా స్థలంలో క్రైమ్ ఆఫీసర్లు తనిఖీ చేయగా, ఓ కానిలా సెట్, ఇంజెక్షన్ ట్యూబ్ వంటి వైద్య పరికరాలు లభించాయి. వాటిని ఫోరెన్సిక్ విశ్లేషణ కోసం పంపించారు. మృతురాలి అంతర్గత అవయవాల నమూనాలను కూడా ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీకి (ఎఫ్ఎస్ఎల్) పంపగా, అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఎఫ్ఎస్ఎల్ నివేదికలో కృతిక శరీరంలో ప్రోపోఫాల్ అనే శక్తిమంతమైన అనస్థీషియా (మత్తు) మందు ఆనవాళ్లు ఉన్నట్లు తేలింది. దీంతో ఇది హత్యేనని నిర్ధారణ కావడంతో మృతురాలి తండ్రి అక్టోబర్ 13న తన అల్లుడే మత్తుమందు ఇచ్చి కూతురిని చంపాడని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు వేగంగా స్పందించి, అక్టోబర్ 14న కర్ణాటకలోని మణిపాల్‌లో ఉన్న నిందితుడు మహేంద్ర రెడ్డిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై బెంగళూరు పోలీస్ కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భార్యను ఆసుపత్రికి తీసుకొచ్చిన భర్త, ఆమెకు మత్తు మందు ఇచ్చిన విషయాన్ని దాచిపెట్టాడు. ఆమె ఆరోగ్యం బాగోలేదని మాత్రమే చెప్పాడు. ఇప్పుడు ఆమె శరీరంలో మత్తుమందు ఆనవాళ్లు బయటపడటంతో, ఇందులో దురుద్దేశం ఉన్నట్లు స్పష్టమైంది. ఈ కోణంలో లోతుగా దర్యాప్తు చేస్తున్నాం అని తెలిపారు. ప్రస్తుతం నిందితుడు పోలీస్ కస్టడీలో ఉన్నాడు. వైద్య పరిజ్ఞానాన్ని ఉపయోగించి హత్యను సహజ మరణంగా చిత్రీకరించేందుకు నిందితుడు ప్రయత్నించాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటన వైద్య వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది.

# చిన్నారుల యాంటిబయాటిక్ సిరప్‌లో పురుగులు



**భోపాల్, అక్టోబరు 16:** ప్రభుత్వ ఆసుపత్రిలో ఇచ్చిన పిల్లల యాంటీబయాటిక్ సిరప్‌లో పురుగులు కనిపించాయి. ఇది చూసి ఒక చిన్నారి తల్లి షాక్ అయ్యింది. ఆ యాంటీబయాటిక్ సిరప్ బాటిల్‌ను ఆసుపత్రికి తీసుకువచ్చి ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఆ సిరప్ స్టాక్‌ను సీజ్ చేశారు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న ఒక చిన్నారిని మోరార్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తల్లి తీసుకెళ్లింది. పరీక్షించిన డాక్టర్, అజిత్రోమైసిన్ యాంటీబయాటిక్ సిరప్ సూచించగా ఆసుపత్రి సిబ్బంది ఆ మందు ఇచ్చారు. ఇంటికి చేరుకున్న తర్వాత చిన్నారికి మందు వేసేందుకు అజిత్రోమైసిన్ సిరప్ మూతను ఆ మహిళ తెరిచింది. ఆ యాంటీబయాటిక్ సిరప్‌లో పురుగులు కనిపించడంతో ఆమె షాక్ అయ్యింది. వెంటనే ఆ సిరప్ బాటిల్ తీసుకుని మోరార్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లింది. తెరిచిన అజిత్రోమైసిన్ సిరప్ బాటిల్‌ను ఆసుపత్రికి సిబ్బందికి చూపించింది. ఈ సంఘటన కలకలం రేపింది. మరోవైపు ఈ విషయం తెలిసిన వెంటనే డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అనుభూతి శర్మ స్పందించారు. మధ్యప్రదేశ్‌లోని ఒక ఔషధ కంపెనీ ఆ అజిత్రోమైసిన్ సిరప్ తయారు చేసినట్లు తెలిపారు. మోరార్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి సరఫరా చేసిన ఆ యాంటీబయాటిక్ సిరప్ బాటిల్స్‌లో స్టాక్ ఉన్న 306 బాటిళ్లను రీకాల్ చేసినట్లు చెప్పారు. కొన్ని సిరప్ బాటిల్స్ పరిశీలించగా వాటిలో పురుగు అవశేషాలు లేవని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అనుభూతి శర్మ తెలిపారు. అయితే టెస్టింగ్ కోసం కొన్ని మందు సీసాలను భోపాల్‌లోని ల్యాబ్‌కు పంపినట్లు చెప్పారు. ఈ ఔషధం నమూనాలను కోల్‌కతాలోని సెంట్రల్ డ్రగ్ లాబొరేటరీకి కూడా పంపనున్నట్లు ఆమె వెల్లడించారు. మరోవైపు మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో కోల్డ్‌రిఫ్ దగ్గు సిరప్ వల్ల కిడ్నీలు పాడైన కారణంగా 24 మంది పిల్లలు మరణించారు. మరింత మంది అనారోగ్యం పాలయ్యారు. ఈ సంఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ నేపథ్యంలో తాజాగా పిల్లల యాంటీబయాటిక్ సిరప్‌లో పురుగులు కనిపించిన సంఘటన ఆందోళన కలిగిస్తున్నది.

# పాక్ సైనిక దుస్తులను బహిరంగ ప్రదర్శనకు పెట్టిన తాలిబన్లు!




**కాబూల్, అక్టోబరు 16:** పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. సరిహద్దుల్లో భీకర ఘర్షణల నేపథ్యంలో, పట్టుబడిన పాకిస్థాన్ సైనికుల ప్యాంట్లు, రైఫిళ్లను ఆఫ్ఘన్ సైనికులు, తాలిబన్ అనుబంధ మిలీషియా సభ్యులు ఆఫ్ఘన్ నగర వీధుల్లో ప్రదర్శిస్తూ అవమానపరిచారు. కార్ల మీద నిలబడి, స్వాధీనం చేసుకున్న వస్తువులను ప్రదర్శిస్తున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా తూర్పు నంగర్‌హార్ ప్రావిన్స్‌లో ఈ ప్రదర్శన జరిగినట్లు ఆఫ్ఘన్ జర్నలిస్ట్ దావూద్ జున్‌బిష్ 'ఎక్స్' వేదికగా ఒక ఫొటోను పంచుకున్నారు. "డ్యూరాండ్ లైన్ వద్ద పాకిస్థాన్ సైన్యం విడిచిపెట్టిన సైనిక పోస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఖాళీ ప్యాంట్లను ప్రదర్శించారని ఆయన ఆ ఫొటోకు క్యాప్షన్ జతచేశారు. ఈ వీడియోల ప్రామాణికతను స్వతంత్రంగా ధ్రువీకరించలేనప్పటికీ, ఇవి ఇరు దేశాల మధ్య నెలకొన్న తీవ్రమైన వైషమ్యాలకు అద్దం పడుతున్నాయి. ఆశ్చర్యకరంగా, ఇరు దేశాల మధ్య బుధవారం నుంచి 48 గంటల కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినప్పటికీ ఈ ప్రదర్శనలు జరగడం గమనార్హం. సరిహద్దుల్లో జరిగిన ఘర్షణల్లో ఇరువైపులా డజన్ల కొద్దీ సైనికులు, పౌరులు మరణించడంతో ఈ ఒప్పందం కుదిరింది. అయితే కాల్పుల విరమణకు ఎవరు ముందు ప్రతిపాదించారనే దానిపై కూడా ఇరు దేశాలు పరస్పరం భిన్నమైన ప్రకటనలు చేశాయి. తహ్రీక్‌ఎతాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) నాయకుడిని లక్ష్యంగా చేసుకుని కాబూల్‌లో పాకిస్థాన్ వైమానిక దాడులు చేయడంతో ఇటీవలి ఘర్షణలు మొదలయ్యాయి. టీటీపీకి ఆఫ్ఘనిస్థాన్ ఆశ్రయం ఇస్తోందని పాక్ ఆరోపిస్తోంది. దీనికి ప్రతీకారంగా, ఆఫ్ఘన్ దళాలు డ్యూరాండ్ లైన్ వెంబడి పాక్ సరిహద్దు పోస్టులపై దాడులు చేశాయి. మరోవైపు, ఇస్లామిక్ స్టేట్ ఖొరాసన్ గ్రూప్ (ఐఎస్‌కే) దాడులకు పాక్ సైన్యం సహకరిస్తోందని ఆఫ్ఘనిస్థాన్ ఎదురుదాడి చేస్తోంది. ఈ ఘర్షణల్లో డజన్ల కొద్దీ శత్రు సైనికులను మట్టుబెట్టినట్లు ఇరుపక్షాలు ప్రకటించుకున్నాయి. పాక్ దాడుల్లో ఆఫ్ఘన్ పౌరులు లక్ష్యంగా మారారని తాలిబన్లు ఆరోపించారు. తమ దేశం ఉగ్రవాద బాధితురాలని, దాడుల సమయంలో పౌర నష్టం జరగవచ్చని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖావాజా ఆసిఫ్ గతంలోనే హెచ్చరించారు. 58 మందికి పైగా పాక్ సైనికులు మరణించారని, వందల మందిని బందీలుగా పట్టుకున్నామన్నారు.

# సంక్షిప్తంగా..

## వెనుజులాలో సిఐఎ రహస్య ఆపరేషన్‌కు ట్రంప్ గ్రీన్ సిగ్నల్



**వాషింగ్టన్, అక్టోబరు 16:** అమెరికాలోకి అక్రమంగా మాదకద్రవ్యాలు రావడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కరేబియన్ సముద్రంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా పడవలపై ఇటీవల అమెరికా సైన్యం పలుమార్లు దాడులు చేసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ కీలక విషయం బయటపెట్టారు. వెనుజులాలో రహస్య కార్యకలాపాలు నిర్వహించేందుకు తాను సిఐఎకు అధికారికంగా అనుమతిచ్చినట్లు తెలిపారు. బుధవారం ఓవెల్ కార్యాలయంలో మాట్లాడుతూ ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారనే దానిపై స్పష్టతనిచ్చారు. వెనుజులా నుంచి పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలు వస్తున్నాయన్నారు. సముద్రం ద్వారా వస్తున్న వాటిని అడ్డుకోవడంతోపాటు ఆ దేశ ప్రజలు ఇక్కడ నేరాలకు పాల్పడి యు ఎస్ జైళ్లలో ఉంటున్నారన్నారు. ఈ క్రమంలో వారు మరిన్ని దాడులకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు.

## సిఎం పదవి ఇస్తానన్నా వద్దన్నా: రామ్‌దేవ్‌బాబా



**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** యోగా గురు బాబా రాందేవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు ముఖ్యమంత్రి పదవిని చేపట్టే అవకాశం వచ్చినా, పదవులపై ఆసక్తి లేకపోవడంతో దానిని సున్నితంగా తిరస్కరించానని వెల్లడించారు. దేశానికి సేవ చేయడమే తన ఏకైక లక్ష్యమని, అధికారం, కీర్తి ప్రతిష్ఠలపై తనకు ఏమాత్రం వ్యామోహం లేదని స్పష్టం చేశారు. రిపబ్లిక్ మీడియా నెట్‌వర్క్ నిర్వహించిన రాష్ట్ర సర్వోపరి సమ్మేళన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాకు ముఖ్యమంత్రి పదవి ఇస్తామని ఆఫర్ చేశారు. నా వాళ్లను రాజ్యసభకు పంపమని, సొంతంగా పార్టీ పెట్టమని కూడా చాలామంది అడిగారు. కానీ నాకు అధికారంపై ఆశ లేదు. నా జీవితంలో ఒకే ఒక్క లక్ష్యం ఉంది, అది భరతమాతకు సేవ చేయడమేనని రాందేవ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీని ఆయన ఉదాహరణగా చూపారు. ఏదో ఒకటి అవ్వాలని కాకుండా, దేశం కోసం ఏదైనా చేయాలని ఆలోచించండి.

## కర్ణాటకలో టెన్త్‌పాస్‌కు 33 మార్కులే!

**బెంగళూరు, అక్టోబరు 16:** పదో తరగతి విద్యార్థులకు కర్ణాటక ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. పబ్లిక్ పరీక్షలో పాస్ మార్కులు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇకపై ప్రతీ సబ్జెక్ట్ లో 33 మార్కులు తెచ్చుకుంటే పాస్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఒకటీ అరా మార్కులతో పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని, దీనిని నివారించేందుకే ఈ నిర్ణయం తీసు కున్నామని కర్ణాటక మంత్రి మధు బంగారప్ప పేర్కొన్నారు. గతేడాది వరకు పదో తరగతిలో పాస్ కావాలంటే ప్రతి సబ్జెక్ట్‌లో తప్పనిసరిగా 35 శాతం మార్కులు తెచ్చుకోవాల్సిందే. ఒకటీ అరా మార్కులతో ఫెయిలైన విద్యార్థి తిరిగి సప్లిమెంటరీ పరీక్షల కోసం వేచి ఉండాలి. ఈ గ్యాప్‌లో విద్యార్థులను వారి తల్లి దండ్రులు పనికి పంపించడం, ఆడపిల్లలైతే పెళ్లి చేసి పంపించడం చేస్తున్నారని ప్రాథమిక విద్యాశాఖ మంత్రి బంగారప్ప చెప్పారు. ఆ తర్వాత పిల్లలు చదువుకు శాశ్వతంగా దూరమవుతున్నారని తెలిపారు. దీనిని తప్పించేందుకు పాస్ మార్కులను 33 కు తగ్గిస్తున్నట్లు పేర్కొన్నారు.

## చైనా కరెన్సీలో భారత్ చెల్లింపులు: రష్యా డిప్యూటీ పిఎం



**మాస్కో, అక్టోబరు 16:** రష్యా చమురు కొనుగోళ్లకు చైనా కరెన్సీ యువాన్‌లో భారత్ చెల్లింపులు చేస్తోంది. ఈ విషయాన్ని రష్యా ఉప ప్రధాని అలెగ్జాండర్ నొవాక్ వెల్లడించారు. అయితే అది స్వల్ప మొత్తంలోనేనని, ఎక్కువ శాతం లావాదేవీలు రూబుల్స్‌లోనే జరుగుతున్నాయని స్థానిక మీడియా సంస్థతో మాట్లాడారు. రష్యా చమురుకు భారత్ రెండో అతిపెద్ద కొనుగోలుదారుగా ఉన్న సంగతి తెలిసిందే. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభించిన తర్వాత ఈ చమురు కొనుగోళ్లు భారీగా పెరిగాయి. దాంతో రష్యాపై పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి వ్యాపారలావా దేవీల కోసం ప్రత్యామ్నాయ కరెన్సీలు యువాన్, యుఎఇ, దిరమ్ వాడకం పెరిగింది. ఇదిలా ఉంటే.. సెప్టెం బరులో రష్యా నుంచి చమురు కోసం భారత్ 2.5 బిలియన్ యూరోలను వెచ్చించింది. అంతకుముందు నెలతో పోలిస్తే అది 14 శాతం తక్కువ కావడం గమనార్హం.

# ఇంకా కొలిక్కిరాని 'సర్దుబాట్లు'!

## - లాలూకు రాహుల్ ఫోన్ - 61 సీట్లిచ్చేందుకు ఆర్‌జెడి ఓకే? - మహాకూటమి నేడు ఆధికారిక ప్రకటన

## - 16మందితో కాంగ్రెస్ తొలి జాబితా - బిజెపి - జెడియు అభ్యర్థులు ఫైనల్ - 40మంది బిజెపి స్టార్ క్యాంపెయినర్లు



**పాట్నా, అక్టోబరు 16:** బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్‌జెడి అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ గురువారం ఉదయం ఫోన్ చేశారు. మహా కూటమిలో సీట్ల సర్దుబాటు అంశంపై ఇరువురు సమాలోచనలు జరిపినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ బీహార్ శాఖ కోరినట్లు 70-75 సీట్లు ఇచ్చేందుకు ఆర్‌జెడి సుముఖంగా లేదని, కాదు కూడదంటే 60-16 స్థానాలు కేటా యిస్తామని ఆ పార్టీ అగ్రనేతలు లాలూ, తేజస్వి తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో లాలూకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఫోన్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. మొత్తమ్మీద సీట్ల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు తుదిదశకు చేరుకున్నాయని, శుక్రవారం అధికారికంగా ప్రకటన చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. ఇండియా కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా స్పష్టం చేశారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ 16 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. ఇందులో సిట్టింగ్ స్థానాలే అధికంగా ఉన్నాయి. ఇక లాలూ తనయుడు, జన్‌శక్తి జనతా దళ్ అధ్యక్షుడు తేజ్ ప్రతాప్ యాదవ్ మహువ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఈ మేరకు గురువారంనాడు నామినేషన్ దాఖలు చేశారు. తేజ్‌ప్రతాప్‌కు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొంటూ సోదరి రోహిణి ఆచార్య సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. అటు ఎన్‌డియేలోని ప్రధాన భాగస్వామ్య పార్టీలు బిజెపి-జెడియు తమకు కేటాయించిన చెరో 101 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించేశాయి. బిజెపి తొలి జాబితాలో 71, రెండో జాబితాలో 12 మంది అభ్యర్థుల పేర్లు ప్రకటించగా, మూడో జాబితాలో మిగిలిన 18 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. అలాగే జెడియు గురువారంనాడు మిగిలిన 44 స్థానాలకు తమ పార్టీ అభ్యర్థుల పేర్లతో జాబితా విడుదల చేసింది. మొత్తమ్మీద జెడియు ఒబిసి-37, ఇబిసి-22, జనరల్-22, ఎస్‌సి-15, ఎస్‌టి-1, ముస్లిం 4 స్థానాలకు కేటాయించింది. సిఎం నితీశ్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించారు. గురువారంనాడు పలు నియోజకవర్గాలలో ర్యాలీలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. అలాగే రాష్ట్రీయ లోక్‌మోర్చా తమకు కేటాయించిన ఆరు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి సంబంధించి భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ఆ పార్టీ అగ్రనేతలు అమిత్ షా, జెపి నడ్డా సహా 40 మందితో స్టార్ క్యాంపెయినర్ల జాబితాను ఎన్నికల అధికారులకు అందజేసింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో థర్డ్ ఫ్రంట్ ఏర్పాటైంది. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ నేతృత్వంలో కొత్త కూటమి ఏర్పాటైంది.

మూడో కూటమిలో ఎంఐ ఎంతో పాటు ఆజాద్ సమాజ్ పార్టీ, రాష్ట్రీయ లోక్ జన్‌శక్తి పార్టీ, తేజ్‌ప్రతాప్ నేతృత్వంలోని జెజెడిలతో కూటమిగా ఏర్పడ్డాయి.

### మిథున్‌రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతిపై

# ఏసిబి కోర్టు తీర్పు నేడు

విజయవాడ, అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: మద్యం కేసులో నిందితుడు, వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతించాలని దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టులో గురువారం వాదనలు ముగిశాయి. ఈ పిటిషన్‌పై తీర్పును శుక్రవారం వెలువరిస్తామని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ప్రకటించారు. మద్యం కేసులో నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డి ఇటీవల బెయిల్‌పై రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు. అక్టోబర్ 26వ తేదీన అమెరికా వెళ్ళే పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో మిథున్ రెడ్డి పేరు ఉన్న విషయం విదితమే. అయితే అక్టోబర్ 20వ తేదీన న్యూయార్క్ వెళ్లేందుకు తనను అనుమతించాలని కోరుతూ ఏసీబీ కోర్టులో మిథున్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. మద్యం కేసులో అరెస్టయిన సందర్భంగా ఆయన పాస్ పోర్టును సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో తనకు పాస్ పోర్ట్‌ను తిరిగి ఇప్పించాలని కోరుతూ.. ఇటీవల ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మిథున్ రెడ్డికి పాస్‌పోర్ట్ అందజేయాలంటూ సిట్ అధికారులను కోర్టు ఆదేశించింది. అలాగే తనపై ఉన్న లుక్ ఔట్ సర్క్యులర్ రద్దు చేయాలని కోరుతూ కోర్టులో మిథున్ రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు.

# రాష్ట్రంలో మొదటి సారిగా పాలియేటివ్ కేర్‌లో పీజీ డిగ్రీ

### విశాఖ హోమీబాబా క్యాన్సర్ సెంటర్‌కు అనుమతి

**విశాఖపట్నం, అక్టోబరు 16 ప్రభాతవార్త:** దీర్ఘకాలిక చికిత్సతో పాటు రోగికి బాగా నొప్పి కలిగించే వ్యాధులు సంక్రమించినప్పుడు అటువంటి రోగులకు కలిగే తీవ్రమైన నొప్పి నుంచి ఉపశమనం కల్పించడం చాలా అవసరమవుతుంది. ఆ నొప్పిని తగ్గించే ప్రత్యేక చికిత్సా విధానాన్ని ఉపశమన సంరక్షణ(ప్యాలియేటివ్ కేర్) అంటారు. ప్రత్యేక చికిత్సా విధానం మరియు నైపుణ్యతలతో కూడిన ఈ చికిత్సకు సంబంధించి పీజీ డిగ్రీ కోర్సును ప్రవేశపెట్ట డానికి విశాఖపట్నంలోని హోమీ బాబా క్యాన్సర్ ఆస్పత్రి, చికిత్సా కేంద్రానికి వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అనుమతించారు. దీంతో రాష్ట్రంలో మొదట సారిగా ఈ పీజీ కోర్సు ప్రారంభంకానుంది. 4 పీజీ సీట్లలో ప్రవేశాలు జరుగుతాయి. ఉపశమన చికిత్స, క్యాన్సర్ వంటి కొన్ని దీర్ఘకాలిక వ్యాధులు సంక్రమించి నప్పుడు రోగులు విపరీతమైన నొప్పితో బాధపడడం వల్ల వారి జీవన నాణ్యత తగ్గిపోతుంది. అటువంటి నొప్పి నుండి ఉపశమనం కల్పించి రోగుల జీవన నాణ్యతను పెంచేందుకు తగిన మందుల వినియోగం, మానసిక సలహాలు, కుటుంబ సభ్యుల సహాయం, ఫిజియోథెరపీ ఉపయోగపడతాయి. నొప్పి తరంగాలు (సిగ్నల్స్) ప్రసరించకుండా చేయడం ఈ ఉపశమన సంరక్షణలో అంతర్భాగం. ఉపశమన సంరక్షణలో అందుబాటులో కొస్తున్న ఆధునిక సమగ్ర చికిత్సా విధానాలను పీజీ కోర్సు ద్వారా విస్తరింపచేయడానికి ముందుకొచ్చిన హోమీ బాబా క్యాన్సర్ ఆస్పత్రి నిర్వాహకులను మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. ఇటీవలే గైనికాలజికల్ అంకాలజీ, సర్జికల్ అంకాలజీ, మెడికల్ అంకాలజీల్లో నాలుగేసి సీట్లతో సూపర్ స్పెషాలిటీ విద్యను ప్రవేశపెట్టడానికి హోమీ బాబా ఆస్పత్రికి మంత్రి అనుమతించారు.





### తిరుమల పరకామణి కేసు

# హైకోర్టు నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ!

### నేడు ధర్మాసనం ముందుకు సిఐడి వివరాలు

● విచారణకు ఆదేశిస్తే ఏం జరగనుందో? ● రవికుమార్ మౌనం దేనికి సంకేతమో?

**తిరుమల, అక్టోబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** మూడు సంవత్సరాల క్రిందట తిరుమల పరకామణిలో వెలుగు చూసిన 920 అమెరికన్ డాలర్ల చోరీ కేసు ఉదంతంలో లోక్‌అదాలత్ ద్వారా మధ్యవర్తిత్వం జరిపి రాజీచేయడం వెనుక ఉన్న మతలబుపై హైకోర్టు ధర్మాసనం పునర్విచారణకు ఆదేశిస్తే ఏం జరగనుందనేది అటు పోలీసుశాఖలో ఇటు టిటిడి వర్గాల్లో సంచలనంగా మారింది. నిందితుడుగా పట్టుబడిన సివి రవికుమార్ రెండు దశాబ్దాల పాటు పరకామణి విధుల్లో ఉంటూ ఏకంగా 140 కోట్ల రూపాయలు మేరకు అక్రమాస్తులు కూడగట్టారనేది ప్రధాన ఆరోపణలు. ఈ ఆస్తుల్లో కేవలం 14 కోట్ల రూపాయలు మాత్రమే అతని పేరున, భార్య పేరున ఉన్నవాటిని వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి విరాళంగా ఇచ్చారనేది అప్పటి టిటిడి పాలకమండలి పెద్దలు బోర్డులు తీర్మానించిన విషయం. అయితే క్రిమినల్ చర్యగా భావించే ఈ కేసులో చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన అప్పటి టిటిడి బోర్డు పెద్దలు, కొందరు పోలీస్ అధికారులు లోక్‌అదాలత్ ద్వారా రాజీకుదర్చడం దేవుని సొమ్ముకు శఠగోపం పెట్టేశారా అనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై 2023లోనే అప్పట్లోనే పెద్ద దుమారం రేపినా పట్టించుకోలేదు. గత కొంతకాలంగా ఈ పాత కేసుపై దుమారం రేగడం, ఏకంగా ప్రస్తుత టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఆధారాలతో సిఎం చంద్రబాబుకు విన్నవించారు. శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేయడంతో విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం తదుపరి ఈ కేసుకు సంబంధించి 2023లో నమోదైన ఎఫ్ఐఆర్, సిడిఫైళ్ళు, దర్యాప్తు రికార్డులు, సిసిపుటేజీలు సమర్పించాలని ఆదేశించింది. పోలీసు వర్గాలు జాప్యం చేయడంపై ఇటీవల హైకోర్టు ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విదితమే. తదనంతరం పరిణామాలతో సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ మంగళవారం తిరుమలకు చేరుకుని పరకామణి భవనాన్ని పరిశీలించడం, పరకామణి లెక్కింపు, భద్రత, సిసిటివి నిఘా వంటివి కీలకంగా గమనించారు. తిరుమల వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో 2023 మార్చి నెలలో నమోదైన కేసు వివరాలు, రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. వీటిని నేడు హైకోర్టు ధర్మాసనంకు సమర్పించనున్నారు. వీటన్నిటినీ పరిశీలించిన తరువాత హైకోర్టు ఏం నిర్ణయం తీసుకుంటుందో, తిరిగి సిఐడి పునర్విచారణకు ఆదేశిస్తే 2023 మార్చినెలలో జరిగిన చోరీ కేసు, తదనంతరం చోటుచేసుకున్న పరిణామాలు, దర్యాప్తు, లోక్‌అదాలత్ ద్వారా మధ్యవర్తిత్వం జరిపి రాజీచేయడం వెనుక ఎవరి పాత్ర ఏమేరకు ఉందనే సంచలన విషయాలు వెలుగుచూసే అవకాశం ఉందనేటి టిటిడి వర్గాల్లో చర్చమొదలైంది.

ఇదిలా ఉండగా తిరుమలలోని పెద్దజీయంగార్ మఠంలో ఉండే రవికుమార్ పరకామణిలో విధుల్లో లెక్కలు రాసే ఉద్యోగిగా ఉండట, అమెరికాన్ డాలర్లు చోరీచేసి విజిలెన్స్‌కు అక్కడికక్కడే పట్టుబడటం, తదుపరి తిరుమల వన్‌టౌన్ పోలీసులు అరెస్టుచేయడం జరిగిపోయింది. ఈ ఘటనపై అప్పట్లోనే టిటిడి పూర్తిస్థాయి విచారణ చేయలేదనేది ఇప్పటికీ ఆరోపణలు. అంతేగాక సిసిటివి పుటేజీ ఆధారాలు మాయం చేసిన విజిలెన్స్ అధికారులపై కూడా చర్యలు తీసుకునే దిశగా సిఐడి ముందుకు కదలనుందా అనేది హాట్‌టాఫిక్‌గా మారింది. అసలు నిందితుడైన రవికుమార్ ఆచూకీ కూడా తెలియాలని తాజాగా బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి మీడియా ముందుకు వచ్చాడు. ఆయన ఆచూకీ తెలియాలని పట్టుబడటం ఉత్కంఠ పరిణామాలే. ఈ కేసు ఇప్పుడు తిరిగి సిఐడి చేతికి వెళ్ళడం, హైకోర్టు ఆదేశాలతో సిఐడి విచారణ ప్రారంభిస్తే రవికుమార్ ఎక్కడనున్నాడో తెలుసుకోవడం ప్రధానంగా మారింది.

నేడు హైకోర్టుకు సిఐడి అధికారులు సమర్పించే కీలక ఆధారాలపై తదుపరి ఏం జరగనుందనే మాత్రం టిటిడిలో, గత బోర్డు పెద్దల్లో ఉత్కంఠ రేపుతోంది. వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు తమ మొక్కుబడుల రూపంలో హుండీకి సమర్పించిన విదేశీ కరెన్సీ చోరీలో పాత్రధారుడైన రవికుమార్‌ను తప్పించిన ఘటనలో కీలక సూత్రధారులు ఎవరనేది తేల్చనుందనే భయం పోలీస్‌వర్గాల్లో సంచలన పరిణామాలు చోటుచేసుకోనున్నాయి.



# అమరావతిలో దసపల్లా హోటల్

### ప్రోత్సాహకాలతో ఏపీ ప్రభుత్వం అనుమతి

**విజయవాడ, అక్టోబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో 4 స్టార్ దసపల్లా హోటల్ నిర్మాణానికి ప్రోత్సాహకాలతో ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రూ.200 కోట్లతో 4 స్టార్ హోటల్‌ని దసపల్లా అమరావతి హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మించనుంది. దసపల్లా హోటల్ నిర్మాణంతో 400 మంది స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. పదేళ్ల పాటు రాష్ట్ర పన్నులు, స్టాంప్ డ్యూటీ వందశాతం తిరిగి చెల్లించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పరిశ్రమల తరహాలో విద్యుత్ చార్జీలు విధింపు, ఐదేళ్లకు విద్యుత్ సుంకం తిరిగి చెల్లించాలని నిర్ణయించింది. టూరిజం పాలసీ 2024 నుంచి 2029 ప్రకారం పలు రాయితీలు ఇస్తూ ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజైయ్ జైన్ ఆదేశాలు జారీ చేశారు.

## ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య



**కొడవలూరు (నెల్లూరు), అక్టోబరు 16 ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలో ఉన్న ఇంజనీరింగ్ డిప్లమా కళాశాల విద్యార్థి బుధవారం రాత్రి శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల మూడవ అంతస్తులో ఉరి వేసుకుని మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కడప జిల్లా పోరుమామిళ్ల మండలానికి చెందిన ఉదయ్ కిరణ్ (17) ఇంజనీరింగ్ డిప్లమా మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఏమైందో ఏమో కాలేజీలో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విషయాన్ని కాలేజీ యాజమాన్యం, మృతుడి కుటుంబీకులకు, పోలీసులకు తెలియజేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థి మృతిదేహాన్ని వెలికితీశారు. మృత్యువాత పడ్డ ఉదయ్ కిరణ్ చూసి కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోయారు. దీంతో విద్యార్థి యూనియన్ సంఘాలు కళాశాల వద్దకు చేరుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు. సమస్య ఉద్రికతక కావడంతో రూరల్ డిఎస్పీ మక్కినేని వెంకటేశ్వరరావు రంగంలోకి దిగి పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. డి.ఎస్.పి కుటుంబ సభ్యులతో జరిగిన సంఘటనపై విచారణ చేపట్టి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాల తరలించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కొడవలూరు సీఐ సురేంద్రబాబు, స్థానిక ఎస్సై కోటిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేటి నుంచి మరిన్ని పండుగ ప్రత్యేక రైళ్లు



**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 16 ప్రభాతవార్త:** ప్రస్తుత పండుగల సమయంలో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో రైల్వేశాఖ పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్ళే నెంబర్ 07497 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 17న తిరుపతి నుంచి బయలుదేరుతుంది. మార్గమధ్యంలో ఈ రైలు రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, బాపట్ల, తెనాలి, గుంటూరు, సత్తెనపల్లి, నడికూడి, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లలో నిలుస్తుంది. అలాగే సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్ళే నెంబర్ 07498 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 18న శనివారం సికింద్రాబాద్ నుంచి బయలు దేరుతుంది. మార్గమధ్యంలో ఈ రైలు బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు, సేడం, సూలేహళ్ళి, యాద్గీర్, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, గుత్తి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో నిలువనుంది. ధర్మవరం నుంచి షోలాపూర్ వెళ్ళే నెంబర్ 01438 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 18న శనివారం ధర్మవరం నుంచి బయలుదేరుతుంది. ఈరైలు మార్గమధ్యంలో కదిరి, మొలకలచెరువు, మదనపల్లె, పీలేరు, పాకాల, తిరుపతి, రేణిగుంట, రాజంపేట, కడప, ఎర్రగుంట్ల, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా, యాద్గీర్, వాడి స్టేషన్లలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్‌లలో నిలుస్తుంది. అలాగే దర్భాంగ నుంచి యశ్వంతపూర్ వెళ్ళే నెంబర్ 05541 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 20 నుంచి నవంబర్ 17 వరకు ప్రతి సోమవారం దర్భాంగ నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి దర్భాంగ వెళ్ళే నెంబర్ 05542 ఎక్స్‌ప్రెస్ ఈనెల 23 నుంచి నవంబర్ 20 వరకు ప్రతి గురువారం యశ్వంతపూర్ నుంచి బయలు దేరుతుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో తెలుగు రాష్ట్రాల్లో రామగుండం, కాజీపేట్, కాచిగూడ, మహబూబ్ నగర్, డోన్, ధర్మవరం, హిందూపురం స్టేషన్లతోపాటు బీహార్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్‌లలో నిలుస్తాయి.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డుల్లోకి తాడిపత్రి శ్రీశివసాయి మందిరం

● ఏకశిలా సాయిబాబా విగ్రహంగా పేరు ప్రఖ్యాతలు ● సర్టిఫికెట్ అందుకున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌వి రవీంద్రరెడ్డి



శ్రీషిరిడి సాయిబాబా మూలవిరాట్టు

**తాడిపత్రి టౌన్, అక్టోబరు 16 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లాలోని తాడిపత్రి పట్టణం సంజీవనగర్ 5వ రోడ్డులో వెలసిన శ్రీశివసాయి మందిరంలో శ్రీషిరిడిసాయిబాబా విగ్రహం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకుంది. రాజస్థాన్‌లోని జైపూర్ నుండి ప్రత్యేకంగా ఏకశిలతో 9.5 అడుగులు ఎత్తు, 7 టన్నులు బరువు కలిగి ఉండటం ఈ సాయిబాబా విగ్రహం ప్రత్యేకత. అహ్మదాబాద్‌కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు చెందిన అధికారి పవన్ సోలంకి తాడిపత్రికి చేరుకుని విగ్రహం ఎలా ఉంది ఏకశిలనా, విగ్రహం ప్రత్యేకత ఏంటో క్షుణ్ణంగా తెలుసుకుని వెళ్లారు. అనంతరం రికార్డులు పరిశీలించి భారతదేశంలోనే ఎక్కడ కూడా ఇలాంటి ఏకశిలా విగ్రహం ఇంత పరిమాణంలో లేదని ధ్రువీకరించారు. అనంతరం గురువారం తాడిపత్రికి చేరుకుని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్, మెడల్స్‌ను తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌వి రవీంద్రారెడ్డిలు అందుకున్నారు. తాడిపత్రికి ఆధ్యాత్మికలో అవార్డులు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాడిపత్రిని ది టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమ చేసే ప్రయత్నంలోనే ఇలాంటి అవార్డులు రావడం ఎంతో శుభపరిణామమని మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు.






## డివైడర్‌ను ఢీకొన్న బస్సు

**దగదర్తి (నెల్లూరు), అక్టోబరు 16 ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా దగదర్తి మండలం అల్లూరు రోడ్డు రైల్వే బ్రిడ్జి దగ్గర వర్షానికి బస్సు సింగల్ రోడ్డు అవ్వటంతో రోడ్డు పక్కన ఉన్న డివైడర్ ఢీకొని రోడ్డుకి అడ్డం తిరిగింది. దాని వలన కిలోమీటర్ల కొద్ది వాహనాలు ఆగిపోయాయి. అయితే ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. సమాచారం అందుకున్న ఎస్సై జంపని కుమార్ వెంటనే స్పందించి పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని క్రేన్ల సాయంతో బస్సును పక్కకు తీసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు. ఎస్సై జంపని కుమార్ మాట్లాడుతూ ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయట పడ్డాడని, ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని బస్సులో ఉన్న వారందరూ సురక్షితంగా ఉన్నారని చెప్పారు.

## బ్రహ్మోత్సవాలకు పోటెత్తిన భక్తజనం

### గజవాహనంపై రాజాధిరాజా అలంకరణలో శ్రీవారు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 16, ప్రభాతవార్త:** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారు రాజాధి రాజా అలంకరణలో గజ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మశ్రీ ఖండవల్లి వరప్రసాద చార్యులు నేతృత్వంలో అర్చకులు, వేద పండితులు స్వస్తి వచనము, ప్రధానహోమములు, దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, వైభవ పేతంగా జరిపారు. అశేష భక్తజనం నడుమ అంగరంగ వైభవంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆలయ పరిసరాలు గోవింద నామ స్మరణతో మర్మోగాయి. రాజాధి రాజ అలంకరణలో స్వామివారు గజ వాహనంపై మాడ వీధుల్లో విహరించారు. భక్తులకు నాయనానంద కరంగా భక్తులకు శ్రీదేవి భూదేవి సమేతంగా దర్శనమిచ్చారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, కనకదుర్గ దంపతులు, చైర్మన్ ముదునూరి వెంకటరాజు, శ్రావణి దంపతులు గజవాహన సేవలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో ముదునూరి రామభద్రరాజు, ఏపుగంటి వెంకటేష్, సూపెరెడెంట్ పులపర్తి రాంబాబు, రాపాక శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వై, శ్రీనివాస్, నందిశ్వరుడు, వర్మ, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కవుల కామధేనువు 'ఎక్స్‌రే' కొల్లూరి ఇకలేరు



**విజయవాడ, అక్టోబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** కవుల కామధేనువు, తెలుగునాట మిని కవిత ఉద్యమ రథసారథుల్లో ఒకరు "ఎక్స్‌రే" కొల్లూరి(72) ఇక లేరు. ఆయన విజయవాడలో ఓ కార్పొరేట్ ఆస్పత్రిలో హృద్రోగ సమస్య తలెత్తడంతో అక్షర ఐక్యమయ్యారు. తెలుగునాట యువతరం కవుల నుంచి లబ్ధప్రతిష్టుల వరకు కొల్లూరి అంటే అందునా "ఎక్స్‌రే" కొల్లూరి అంటే తెలియని వారు లేరు. ఆయనది వ్యవస్థపై ధిక్కాస్వరం, వ్యవస్థలో లోలోతుల నిగ్గుదిశలో "ఎక్స్‌రే" పత్రికను స్థాపించి కేవలం అర్ద రూపాయికే అందించిన కవుల వేదిక అతను. ఆయన ఎక్స్‌రే పత్రిక ద్వారా సాహిత్య సేవ చేయడంతో పాటు ఎందరో ప్రతిభావంతులైన కవులకు, విమర్శలకు ఏటా అవార్డులు ఇచ్చి సత్కరించారు. చలనచిత్రంతోను ప్రవేశం ఉన్న కొల్లూరు మెగాస్టార్ చిరంజీవి పేరు టైటిల్‌గా ప్రతికకు సంపాదకత్వం వహించారు. ఎక్స్‌రే అవార్డు అంటే జాతీయ స్థాయిలో అదో అత్యంత గౌరవనీయ పురస్కారంగా ఇప్పటికి కవులు భావిస్తారు. లయన్స్‌క్లబ్బు ద్వారా సామాజిక సేవలు, వాకర్స్ అసోషియేషన్ ద్వారా ఎన్నో దానాలు, వేసవి వచ్చిందంటే మూడు నెలల నిరంతరాయ మజ్జిగ పంపిణీ, కొల్లూరి తెలుగు సాహిత్యానికి అందించిన కవులు, కళాకారులు. స్వచ్ఛంద సేవకులు లేక్కలేనంత మంది. ఏ అంశంపైనైనా వినేవారికి విసుగు రాకుండా అనర్ఘళంగా మాట్లాడే కొల్లూరి ఏ నాడు పొగడ్తలను, తెగడ్తలను ఒకే విధంగా తీసుకునే వారు. కృష్ణ, నారాయణమూర్తి, రావు బాలసరస్వతి, కృష్ణరాజు ఇలా చెప్పుకుంటే పోతే ఆయన చేత అవార్డు అందుకోని వారు లేరు.

ఆయనకు ఏపీ ప్రభుత్వం అనేక పర్యాయాలు ఉగాది పురస్కారాలు ప్రకటించిన తిరస్కరించారు. గత ఉగాదికి మిత్రులందరి బలవంతంపై ఉగాది పురస్కారం స్వీకరించారు. కొల్లూరు రచనలు సామాజిక చైతన్య గీతికలు, ఆయన రాసిన "స్త్రీ" దీర్ఘకావ్యం పెనుసంచలనం. కొల్లూరి ఆకస్మికక మృతి పట్ల సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి కందుల దుర్గేష్, అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమా, మెగాస్టార్ చిరంజీవి, ఎంఎల్‌సీ నాగబాబు, మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్, మల్లెతీగ కలిమిశ్రీ, ప్రజాసాహితీ గౌరవ సంపాదకులు, విరసం రాష్ట్ర అధ్యక్షుడు అరసవిల్లి కృష్ణ, అభ్యుదయ రచయితల సంఘం జాతీయ నేత పెనుగొండ లక్ష్మీనారాయణ, గోరేటి వెంకన్న, ఏపీ తెలుగు, సంస్కృత అకాడమీ అధ్యక్షుడు శరత్‌చంద్ర(విల్సన్‌రావు), తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ సంచాలకు డాక్టర్ ఎస్వీ సత్యనారాయణ, శమంతక మణి, మందరపు హైమావతి కవులు కళాకారులు, సామాజిక సేవకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.

## జిఎస్‌టి 2.0తో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు

### కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి (నెల్లూరు), అక్టోబరు 16 ప్రభాతవార్త:** జిఎస్‌టి 2.0 సంస్కరణలతో వస్తు రవాణాలో కీలక పాత్ర పోషించే వాహనాల కోనుగోలు, మెయింటెన్స్ కాస్టు తగ్గడంతో సరుకుల రవాణా ఖర్చులు తగ్గి నిత్యావసర సరుకుల ధరలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని కెవిఆర్ కళ్యాణ మండపంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిఎస్‌టి అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వినియోగ వస్తువుల ధరలు పెరగడం తగ్గడంలో రవాణా రంగ పాత్ర గురించి ఆమె గణాంకాలతో సహా వివరించారు. జిఎస్‌టి 2.0 సంస్కరణలు లాజిస్టిక్ రంగానికి వరం లాంటివన్నారు. జిఎస్‌టి 2.0 సంస్కరణలతో ట్రాక్టర్లు తగ్గడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రెండవ ట్రాక్టర్ కొనేందుకు ఆసక్తి చూపుతున్నారని స్పష్టం చేశారు. ట్రాన్స్‌పోర్టు వాహనాల ఇన్సూరెన్స్‌పై గతంలో ఉన్న 18% శాతం జిఎస్‌టిని 05% శాతానికి తగ్గించడం శుభపరిణామమని అన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, కమర్షియల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమీషనర్ సుజాత, జిల్లా రవాణాశాఖ అధికారి కార్తీక్, బ్రేక్ ఇన్‌స్పెక్టర్ సంధ్య, బ్రేక్ ఇన్‌స్పెక్టర్ స్వప్నిల్‌రెడ్డి, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ, బుచ్చి రూరల్ బ్యాంకు చైర్మన్ ఏటూరు శివరామకృష్ణారెడ్డి, నగర అధ్యక్షుడు గుత్తా శ్రీనివాసులు, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, రూరల్ అధ్యక్షుడు జగదీష్, వింజం రామానాయుడు, తాళ్ళ నరసింహస్వామి, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, మైనార్టీ నాయకులు పఠాన్ మహబూబాషా, షబ్బీర్, షేక్, ఫర్వీనా, వల్లూరు రాఘవరెడ్డి, వల్లూరు శ్రీనివాసులు, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, రహమత్, జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులురెడ్డి, మాధవ్, బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

17- 10pg 9 Cheli.qxd:17- 10pg 9 Cheli.qxd 1/1/02 7:10 AM Page 1



# లలిత సంగీత సరస్వతి



**లలిత సంగీత సామ్రాజ్ఞి.. తేనెలూరే గళం, కోకిల స్వరంతో ఆణిముత్యా ల్లాంటి పాటలను ఆలపించిన తొలితరం సినీ నేపథ్యగాయని.. రావు బాల సరస్వతీదేవి (97) ఇక లేరు. లలిత సంగీత సామ్రాజ్ఞి.. తేనెలూరే గళం, కోకిల స్వరంతో ఆణిముత్యా ల్లాంటి పాటలను ఆలపించిన తొలితరం సినీ నేపథ్యగాయని. .**

ఆమె అసలు పేరు సరస్వతీదేవి. 1937లో వచ్చిన 'బాలయోగిని' చిత్రంలో ఆమె పేరును 'బాల సరస్వతీ దేవి'గా వేశారు. అప్పటి నుంచీ అదే పేరు ఆమెకు స్థిరపడిపోయింది. సరస్వతీ దేవీ తన నాల్గవ ఏటనే స్వస్థలం గుంటూరులో రత్నమహల్ థియేటర్ స్టేజీ మీద పాటలు పాడారు. ఆరో ఏట హెచ్‌ఎంవీ గ్రామ్‌ఫోన్ రికార్డు కంపెనీ ద్వారా సోలోగా పాడి సంగీత ప్రియులను రంజింప జేశారు! దరిమిలా సినిమాల్లో తన అమృత గానంతో తెలుగు సినీ, సంగీత అభిమానుల హృదయాలలో చిరస్థానం సంపాదించుకున్నారు. కోలంక రాజాతో వివాహానంతరం 'రావు బాల సరస్వతి'గా మారారు. సరస్వతీ దేవి 1929 ఆగస్టు 29న మద్రాసులో.. తన అమ్మమ్మగారింట జన్మించారు. ఆమె తల్లిదండ్రులు విశాలాక్షి , పార్థసారధి దంపతులు. తండ్రి సొంతూరు గుంటూరు. సుప్రసిద్ధ సినీ నటి, దర్శకురాలు, నిర్మాత.. అయిన విజయ నిర్మల బాలసరస్వతికి స్వయానా మేనమామ కూతురు. రావు బాల సరస్వతీ దేవి తన తండ్రి ప్రోత్సాహంతో ఆలత్తూర్ సుబ్బయ్య వద్ద కర్ణాటక సంగీతం, ముంబైలోని వసంత దేశాయ్ దగ్గర హిందుస్థానీ సంగీతం నేర్చుకు న్నారు. హెచ్‌ఎంవీ వారి రికార్డులు విన్న దర్శకుడు సి.పుల్లయ్య ఆమెకు 'సతీ అనసూయ' సినిమాలో అవకాశం ఇచ్చారు. తెలుగు సినిమాలతో పాటు తమిళ, కన్నడ., సింహళ భాషల్లో రెండువేలకుపైగా పాటలు పాడారు.

**ఆమె పాటతోనే ప్రారంభం..** మద్రాసు ఆకాశవాణి కేంద్రంలో 1940లో లలిత సంగీతం బాలసరస్వతి పాటతోనే ప్రారంభమైంది. తర్వాత 1948లో విజయవాడ ఆకాశవాణి కేంద్రం కూడా ఆమె గాత్రంతోనే శ్రోతలకు పరిచయమైంది. 1940-50లమధ్య కాలంలో ఎస్.రాజేశ్వరరావుతో కలసి ఆమె ఆలపించిన లలిత గీతాలు రేడియో, గ్రామ్‌ఫోన్ రికార్డుల ద్వారా తెలుగునాట మారు మోగాయి. కాని ఆమె ఆర్థిక ఇబ్బదులుఎన్నో. ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీఆర్‌ను కలసి తన కష్టాలను వివరించడంతో, హైదరాబాద్‌కు తరలి రావాల్సిందిగా ఆమెకు సూచించారు. ప్రభుత్వం నుంచి తగిన సహాయసహకారాలు అందిస్తానని మాటిచ్చారు. అలా 1995లో సరస్వతి కుటుంబంతో సహా బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు మారారు. కానీ.. ఆమె వచ్చిన మూడు నెలలకే ఎన్టీఆర్ మరణించడంతో తమకు సాయం చేసేవారు లేక చాలా అవస్థ పడినట్లు ఓ సందర్భంలో బాలసరస్వతి చెప్పారు. తర్వాత జయలలిత సిఎంగా ఉన్నప్పుడు 'అన్నా' అవార్డుతో సత్కరించడంతో పాటు చెన్నైలో మూడు గదుల ఫ్లాటు, పదిలక్షల రూపాయల నగదును అందించారు. అలాగే ఏపీలోని గత ప్రభుత్వం పది లక్షల రూపాయల నగదుతో లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డును ప్రదానం చేసింది. ఇంకా మరెన్నో అవార్డులు, సత్కారాలు ఆమె అందుకున్నారు. ▫

# దేశంలోనే అగ్రశ్రేణి సంపన్నురాలు



**ప్రపంచ వ్యాప్తంగా చర్చ ఉండే ధనవంతుల గురించి ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది. ఆదాయల పరంగా ఆస్తులు ఎవరు ఏ స్థానంలో ఉన్నారో తెలుసుకోవాలనే ఆసక్తి చాలామందికి ఉంటుంది. ఈ విధంగానే పలు సంస్థలు ఏటా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కుబేరుల జాబితాను విడుదల చేస్తాయి. తాజాగా హురున్ సంస్థ 'ఎం3ఎం హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2025'ను విడుదల చేసింది. ఇందులో హెచ్‌సీఎల్ అధినేత్రి రోష్నీ నాడార్ మల్హోత్రా దేశంలోనే ధనవంతురాలైన మహిళగా నిలిచారు. ఈ జాబితాలో ఒక మహిళ టాప్-3లో చోటు దక్కించుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం! అంతేకాదు.. టాప్10లోనూ రోష్ని ఒక్కర్తే మహిళ కావడం మరో విశేషం! సుమారు రూ.2.84 లక్షల కోట్ల సంపదతో ఈ జాబితాలో మహిళల అగ్రస్థానంలో నిలిచిన రోష్ని గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం..**

సలహాదారుగా... హెచ్‌సిఎల్ వ్యవస్థాపకుడు శివ్ నాడార్, కిరణ్ నాడార్ల గారాలపట్టి రోష్ని (43). ఆమె 1982లో జన్మించారు. ఢిల్లీలోని వసంత్ వ్యాలీ స్కూల్లో పాఠశాల విద్యను పూర్తి చేశారు. ఆ తర్వాత ఉన్నత విద్యను అభ్యసించడానికి అమెరికాకు వెళ్లిన ఆమె నార్త్‌వెస్ట్రన్ యూనివర్సిటీలో కమ్యూనికేషన్స్ డిగ్రీ పట్టా పొందారు. అదే యూనివర్సిటీకి చెందిన కెల్లాగ్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ పూర్తి చేశారు. రోష్ని పలు ప్రతిష్టాత్మక గ్లోబల్ అడ్వైజరీ బోర్డుల్లో సభ్యురాలిగానూ కొనసాగుతున్నారు. ఇందులో ఎంఐటి స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్‌కు సంబంధించిన డీన్స్ అడ్వైజరీ కౌన్సిల్, అమెరికా-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరమ్ , ది నేచర్ కన్జర్వెన్సీలూ ఉన్నాయి.

**అనుభవం వచ్చాకే..!** కుటుంబ పరంగా వ్యాపార సామ్రాజ్యం కొనసాగింపు చదువు పూర్తికాగానే తమ సంస్థల్లో భాగమవ్వాలనుకోలేదు. ఈ రంగంలో సొంతంగా అనుభవం గడించాకే కుటుంబ సంస్థలో చేరాలనుకున్నారు. అందుకు తండ్రి శివ్ నాడార్ కూడా మద్దతు తెలపడంతో మొదటగా సిఎన్‌బిసి, సిఎన్‌ఎన్ వంటి అంతర్జాతీయ మీడియా సంస్థల్లో ఇంటర్‌గా పనిచేశారు. ఆ తర్వాత లండన్‌లో స్కైన్యూస్‌లో న్యూస్ ప్రొడ్యూసర్‌గా విధులు నిర్వర్తించారు. కొంత అనుభవం గడించిన తర్వాత 2009లో హెచ్‌సీఎల్‌లో భాగమయ్యారు. ఏడాది కాలంలోనే తన ప్రతిభాపాటవాలతో ఎదిగిన ఆమె.. 27 ఏళ్ల వయసులో సంస్థకు సీఈవోగా నియమితులయ్యారు.

**నాన్న ఇచ్చిన బహుమతి..!**

2020లో సంస్థ చైర్మన్ పదవి నుంచి శివ్ నాడార్ వైదొలగడంతో ఆ బాధ్యతను రోష్ని స్వీకరించారు. ఈ భారత్‌లో ఒక ఐటీ సంస్థకు అత్యున్నత స్థాయిలో బాధ్యతలు నిర్వర్తించే మొదటి మహిళగా ఘనత సాధించారు. తనదైన వ్యూహ రచనతో హెచ్‌సీఎల్ సంస్థను లాభాల బాట పట్టిస్తూ.. దేశంలోనే ధనిక మహిళల్లో ఒకరిగా ఎదిగారు. ఈ ఏడాది 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగా శివ్ నాడార్ హెచ్‌సీఎల్‌లోని తన 47 శాతం వాటాను రోష్నికి బహుమతిగా ఇచ్చి.. అటు తన కూతురిపై ఉన్న ప్రేమను, ఇటు స్త్రీశక్తిని చాటారు. ఈ సమయంలో విడుదల చేసిన హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ 2025 జాబితాలో 40 బిలియన్ డాలర్ల సంపదతో రోష్నికి 5వ స్థానం దక్కింది. ఇక తాజాగా విడుదల చేసిన 'ఎండిఎం హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2025' జాబితాలో ఏకంగా అగ్రస్థానానికి ఎగబాకిన ఆమె.. సుమారు రూ.2.84 కోట్ల సంపదతో దేశంలోనే శ్రీమంతురాలిగా నిలిచారు. ఇలా ఈ జాబితాలో ఒక టాప్3లో చోటు దక్కించుకోవడం ఇదే తొలిసారి కావడం



విశేషం! అంతకాదు.. టాప్10లోనూ రోష్ని ఒక్కర్తే మహిళ కావడం మరో విశేషం! అలాగే గత కొన్నేళ్లుగా ఫోర్బ్స్, ఫార్చ్యూన్.. వంటి ప్రతిష్టాత్మక జాబితాలో చోటు దక్కించుకుంటూ ముందుకు దూసుకెళ్తున్న ఆమె.. ఫ్రాన్స్. అత్యున్నత పౌర పురస్కారం 'షెవెలియర్ డె లా లీజియన్ డి హానర్' ను అందుకున్నారు.

**..సామాజిక సేవలోనూ..!** రోష్ని సామాజిక సేవలోనూ ముందుంటారు. 'శివ్ నాడార్ ఫౌండేషన్' ద్వారా నెలకొల్పిన పలు విద్యాసంస్థల్లో ఎంతోమంది పిల్లలకు ఉచితంగా విద్యనందిస్తున్నారు. వ్యాపారంలో ఎంత ఉన్నా సమయం దొరికితే ఫౌండేషన్ పనులను చూసుకుంటారామె. ఈ అవసరమైన పిల్లల అవసరాలు తెలుసుకోవడంతో పాటు వాళ్ల కోసం ఇంకా ఏమి చేయాలో ప్రణాళికలు వేసుకుంటారట. రోష్ని పర్యావరణ ప్రేమికురాలు కూడా. 2018లో 'ది హాబిటాట్స్ ట్రస్ట్'ను ఏర్పాటు చేసి వన్యప్రాణులను, వాటి ఆవాసాలను పరిరక్షించడానికి కృషి చేస్తున్నారు. అలాగే వన్యప్రాణి సంస్థలతోనూ కలిసి పనిచేస్తున్నారు. కోట్ల ఆస్తులు ఉన్నా రోష్ని మాత్రం ఎప్పుడూ సింపుల్గానే కనిపిస్తారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని తన తండ్రి చెప్పిన సిద్ధాంతాన్నే పాటిస్తున్నానంటున్నారీ బిజినెస్ లేడీ. రోష్ని తన సోల్మేట్ శిఖర్ మల్హోత్రాను 2010లో పెళ్లి చేసుకున్నారు. వీరిద్దరూ ఏడేళ్ల స్నేహం చేసి ఒకరినొకరు అర్థం చేసుకున్నాక పెళ్లి చేసుకున్నారట. ప్రస్తుతం శిఖర్ మల్హోత్రా సంస్థలకు వైస్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. ఈ దంపతులకు అర్మాన్, జహాన్ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇక ఈ 'ఎం3ఎం హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2025'లో నైకా వ్యవస్థాపకురాలు ఫల్గుణీ నాయర్, బయోకాన్ ఫౌండర్ కిరణ్ మజుందార్ షా, అరిస్టా నెట్‌వర్క్ సిఇఓ-అధ్యక్షురాలు జయశ్రీ ఉల్లాల్, జోహో సహ-వ్యవస్థాపకురాలు రాధా వెంబు.. చోటు దకినకంచుకున్నారు. ఓవైపు తమదైన వ్యాపార దక్షతతో తమ సంస్థల్ని లాభాల దిశగా పరుగులు పెట్టిస్తూనే.. మరోవైపు దేశ ఆర్థికాభివృద్ధిలోనూ తమ వంతు పాత్ర పోసిస్తున్నారు. ▫

# అందానికి యాలకులు !

**మిఠాయిలకు సువాసనలిచ్చే యాలకులు నోటి ఇన్ఫెక్షన్లను దూరం చేస్తున్నారు. ఆహారం జీర్ణమయ్యేలా చేయడంతోపాటు ఎన్నో అనారోగ్య సమస్యలకూ చెక్ పెడతాయనీ తెలుసు. అందాన్నీ పెంచుతాయనీ తెలుసా?**

స్పూను చొప్పున యాలకుల పొడి, పంచదార, తేనె తీసుకుని బాగా కలపాలి. దీన్ని ముఖానికి మృదువుగా రుద్ది, పదినిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి. ఈ స్క్రాబ్ మృతకణాలను తొలగించడంతోపాటు చర్మానికి కావాల్సిన తేమని అందిస్తుంది.



మాస్క్ ప్రయత్నించాలంటే స్పూను యాలకుల పొడికి చిటికెడు పసుపు, కొన్ని చుక్కల నిమ్మరసం కలిపితే సరి. దీన్ని పావుగంటసేపు ముఖానికి రాసి, కడిగేయాలి. కప్పు రోజ్‌వాటర్‌ను స్పూను యాలకుల పొడి కలిపి, అరగంటసేపు నానబెట్టాలి. తరవాత వడకట్టి, స్ప్రే బాటిల్లో పోసు కోవాలి. దీన్ని ఫ్రిజ్‌లో ఉంచుకుంటే టోనర్లా పనిచేస్తుంది. యాలకుల్లో అక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్‌లో పోరాడి వృద్ధాప్యచాయలు త్వరగా దరిచేరకుండా చూడటమే కాదు... అనేక చర్మసమస్యల నుంచీ కాపాడతాయి. రక్తప్రసరణ మెరుగయ్యేలా చూస్తూనే చర్మకణాలకు న్యూట్రియంట్లు, ఆక్సిజన్ సరఫరా మెరుగయ్యేలా చేస్తుంది. తద్వారా యవ్వనవంతమైన చర్మం సొంతమయ్యేలా చూస్తాయి. ఎన్ని సుగుణాలో కదా... అలాగని చకచకా పూయడం మొదలు పెట్టేయొద్దు. ఇతర ఉత్పత్తుల్లాగే దీన్ని ముందు స్కిన్ టెస్ట్ చేసుకోండి. ఎర్రబడటం, దద్దుర్లు లేకపోతే... చక్కగా కొనసాగించండి. ▫

# పోట్లాటలు వీటిపైనే..

వాదనలు, పోట్లాటలు... దాదాపు ప్రతి ఇంట్లోనూ ఉంటాయి. ఇవి ఆలూమగల మధ్యనే కాదు, తల్లిదండ్రులూ, పిల్లల మధ్యా వస్తుంటాయి. ఇవి దేని గురించి ఉంటాయనేదానిపై అమెరికాలో ఓ పరిశోధన చేశారు. ఇంట్లో 4-17 ఏళ్ల మధ్య వయసు పిల్లలు ఒక్కరైనా ఉన్న 593 మంది తల్లిదండ్రులపైన ఈ అధ్యయనం చేశారు. కమ్యూనికేషన్ సరిగ్గా లేకపోవడమే ఆలూమగల మధ్య వాదనలకు ప్రధాన కారణమట. ఆపై వారి భావోద్వేగాలు, పిల్లల పెంపకం, ఇంటి పనులు, ఆర్థిక అంశాలు.. దోహద పడుతున్నాయి. గత యాభయ్యేళ్లలో ఎన్నో సంస్కృతీ సంప్రదాయాలు, సాంకేతికంగా మార్పులు వచ్చినా దంపతుల మధ్య పోట్లాటలకు కారణాలు మాత్రం మారలేదట.



దీన్నిబట్టి భార్యాభర్తల అన్యోన్యతకు అవసరమయ్యే ప్రాథమిక అంశాలను అర్థం చేసుకోవచ్చని చెబుతున్నారు. అధ్యయనకర్తలు. తల్లిదండ్రులుటీనేజర్ల మధ్య చూస్తే... ఇంటి పనులు, గది శుభ్రత, సాంకేతిక అంశాలు, ఫోన్ వినియోగంపై వాదనలు ఉంటాయట. త్వరగా నిద్రకు ఉప క్రమించకపోవడం, నచ్చవంటూ ఆహారంలో కొన్నింటిని వదిలేయడం.. లాంటివి చిన్న పిల్లలతో వాదనలకు దారి తీస్తున్నాయట. చదువు, ఆర్థిక పరిస్థితి, వయసు.. లాంటివాటితో సంబంధం లేకుండా అన్ని ఇళ్లలోనూ ఇవి సాధారణంగా కనిపిస్తాయంటున్నారు. కుటుంబాలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుంటే, ఇంట్లో పోట్లాటలు తగ్గి, బంధాలు మరింత దృఢమవుతాయంటున్నారు పరిశోధకులు. ▫

**24 గంటల్లో రెండు దఫాలుగా నిద్రపోవడం...** పని ఒత్తిడీ, ఆందోళన, అలసట, మార్పులూ మహిళల్లో నిద్రలేమికి మూలకారణం. రాత్రి పదికి ముందే నిద్రకు ఉపక్రమించినా... నిద్ర పట్టేది మాత్రం ఏ పదకొండుకో, పన్నెండుకో... దీనివల్ల మహిళ అనారోగ్య సమస్యలు నానాటికీ చాపకింద నీరులా విస్తరిస్తున్నాయి. వీటినుంచి 'బైఫేజిక్ పరిష్కారం

# బైఫేజిక్ స్లీప్ తెలుసా ?

స్లీప్' విధానం అంటున్నారు నిపుణులు. సాధారణంగా మనం స్లీప్ మీద ఎక్కువగా ఆధారపడుతాం కదా... అంటే 7-8 గంటలు నిద్రపోవడం కాకుండా బైఫేజిక్ స్లీప్ లో రెండు సార్లు నిద్రపోవాలి. కుదరకో, నిద్ర పట్టకో రాత్రి 5మాత్రమే నిద్ర పోతే మిగిలిన నిద్రను వీలున్న సమయంలో



పూర్తిచేయాలని చెప్పడమే అంటే మధ్యాహ్నమో, ప్రయాణాల్లోనో, పని విరామాల్లోనో చిన్నగా కునుకు తీయాలి వీలున్నవాళ్లని 60 నుంచి 90 నిమిషాలు నిద్రకు కేటాయించమంటున్నారు. వీలులే నుంచి 20 నిమిషాలపాటు పవర్‌న్యాప్ ప్రయత్నించమంటున్నారు. దీంతో ఒత్తిడి, అలసట తగ్గి... మానసిక సమస్యలు దరిచేరవట. చాలామంది ఇలా నిద్రపోయే వీలున్నా..నిద్రపట్టదు, చుట్టూ ఉన్న వారు ఏమనుకుంటారో, యజమాని తిడతారు లాంటి పనుల మీదకి ధ్యాస మళ్లించుకుంటారు. దీనివల్ల అలసట మరింత ఎక్కువ, చేసే నాణ్యత, ఉత్పాదకత తగ్గుతాయి. అతిగా కాకుండా ఇలా 60 నుంచి 90 నిమిషలు న్యాప్‌లు వేయడం మంచిదేనని నిపుణులు చెబుతున్నారు. ▫

# 'మారథాన్'కు సిద్ధమవుతున్నారా?

**ఈ రోజుల్లో చాలామంది ఆరోగ్యానికే మొదటి ప్రాధాన్యమిస్తున్నారు. ఇందులో భాగంగానే వయసుతో సంబంధం లేకుండా జాగింగ్, రన్నింగ్.. ప్రస్తుతం చేస్తున్నారు. మరో అడుగు ముందుకేసి మారథాన్లలోనూ పాల్గొంటున్నారు. వీరిలో మహిళల సంఖ్య ఎక్కువగా ఉంటుంది.** పరుగు వల్ల కేవలం శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఎన్నో ప్రయోజనాలున్నాయంటున్నారు నిపుణులు, అయితే మొదటిసారి మారథాన్‌లలో పాల్గొనే వారు మాత్రం కొన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఫలితంగా గాయాలు పడకుండా ఉండొచ్చు. మరి ఆ జాగ్రత్తలేంటో తెలుసుకుందామా...?



**ఆరోగ్యంగా ఉన్నారా?** మారథాన్‌లో పాల్గొనే ముందు ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు లేకుండా ముఖం ముందు ఓసారి హెల్త్ చెకప్ చేయించుకొని, డాక్టర్ సలహాలు తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. ఇలా శారీరకంగా సిద్ధపడినప్పుడే గాయాలు పాలయ్యే ప్రమాదం తగ్గుతుందని అంటున్నారు.

**లక్ష్యన్ని పెంచుకుంటూ..!** మొదటిసారి రన్నింగ్ చేసేవారు వేగంగా, తొందరగా లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రయత్నిస్తారు. ఫలితంగా మోకాళ్ల నొప్పులు, కండరాలు పట్టేయడం, కీళ్ల నొప్పులు.. వంటి సమస్యలు ఎదురవుతాయి. ఇలా జరగకుండా ఉండాలంటే ముందు నుంచే మారథాన్కు సిద్ధం కావాలి. ఈ కోరికనే ప్రాక్టీస్ చేసేటప్పుడు.. ఒకేసారి లక్ష్యనికి గురిపెట్టకుండా.. కొద్దికొద్దిగా లక్ష్యన్ని చేరుకునేలా సాధన చేయాలి. ఉదాహరణకు.. మొదటి వారమంతా కిలోమీటర్ రన్నింగ్ సాధన చేస్తే.. రెండో వారం పాటు మరో కిలోమీటర్ కలుపుకొని రెండు కార్లు పరిగెత్తేలా ప్రాక్టీస్ చేయాలి. ఇలా వేగం పెంచుకుంటూ పోయినప్పుడు లక్ష్యసాధన సులభమవుతుందంటున్నారు.



నిపుణులు ఈ గాయాలు బారిన పడే అవకాశాలు తగ్గుతాయంటున్నారు.

**మారథాన్ సాధనలో భాగంగా..** రన్నింగ్ చేయడం వల్ల శరీరంలో ఎక్కువ క్యాలరీలు ఖర్చవుతాయి. అందుకు తగ్గట్టుగా ఆహారం తీసుకుంటేనే శరీరం తిరిగి దృఢంగా, ఉత్సాహంగా మారుతుంది. కాబట్టి తీసుకునే ఆహారంలో మార్పులు చేర్పులు చేసుకోవడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. ఈ కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, ఫైబర్.. వంటి పోషకాలు ఎక్కువగా ఉండేలా ప్లాన్ చేసుకోవాలంటున్నారు. అలాగే డీహైడ్రేషన్కి గురి కాకుండా ఉండేందుకు. సరిపడినన్ని నీళ్లు తాగడం కూడా ముఖ్యమే!

**యోగా, ధ్యానం!** రన్నింగ్ చేసేటప్పుడు కేవలం శారీరకంగానే కాదు.. మానసికంగా దృఢంగా ఉండటం ముఖ్యం. ఈ అనుకూల మనసులో ప్రతికూల ఆలోచనలు రాకుండా జాగ్రత్తపడాలి. యోగా, వ్యాసం మేలు చేస్తుంది. అలాగే ఇతరులతో మాట్లాడేటప్పుడు కూడా సానుకూల అంశాలకే ప్రాధాన్యమివ్వాలి. అన్నీ మిమ్మల్ని మారథాన్కు అన్ని విధాలుగా సంసిద్ధం చేస్తాయి. ▫

# ఎవరి కర్మకు వారే బాధ్యులు

తన ఒక్కగానొక్క కుమారుడు పాము కాటుతో చనిపోవడంతో గౌతమి కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. అప్పుడే ఒక బోయ వాడు అక్కడికి వచ్చాడు. అచేత నుడైన బాలుణ్ణి, ఆ మాతృమూర్తి దుఃఖాన్ని చూసి కదిలిపోయాడు. పొదల్లో దూరిన పామును తీసుకొచ్చి తల్లీ! నీ వేదనకు కారణమైన ఈ సర్పాన్ని చంపుతాను అన్నాడు. అంత బాధలోనూ పామును చంపటానికి గౌతమి అంగీకరించలేదు. ఆ మూగజీవిని సంహరించినంతలో తన పుత్రుడు తిరిగిరాడు కదాని వదిలేయమంది. కానీ బోయ పట్టువదలకుండా 'ఈరోజు నీ కుమారుణ్ణి పొట్టన పెట్టుకున్న ఈ పాము రేపు ఇంకొకరిని కాటేస్తుంది. చంపాల్సిందే!' అన్నాడు. ఇంతలో ఆ పాము నేను కాటేసిన మాట నిజమే! కానీ అది నా సంకల్పం కాదు. మృత్యువు నన్ను అలా ప్రేరేపించింది. బాలుడి మరణానికి నేను కారణం కాదు అంది. కానీ మృత్యువు చేతిలో ఉపకరణం అయ్యావు! నిన్ను 'చంపాల్సిందే' అన్నాడు బోయ. ఆ క్షణం మృత్యుదేవత ప్రత్యక్షమై ఈ బాలుడి అకాల మరణానికి పాము కాదు, నేను కాదు. కాలపురుషుడే కారణం అంది. అప్పుడు కాలపురుషుడు ప్రత్యక్షమై "నాయనా! లోకంలో ఎవరి దుఃఖానికీ మరొకరు కారణం కాదు. సుఖదుఃఖాలనేవి వారు చేసుకున్న కర్మల ఫలితాలు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా అందుకు వారే బాధ్యులు. ఎవరినీ నిందించాల్సిన అవసరం లేదు అని అదృశ్యమయ్యాడు. ఇది మహాభారతంలోని కథ. ▫



ఆధ్యాత్మికం

# గుమ్మడి హల్వా



**కావలసిన పదార్థాలు**

ఎర్ర గుమ్మడి తురుము: ఒక కప్పు, నెయ్యి: పావు కప్పు, పాలు: అర కప్పు, చక్కెర: అర కప్పు, యాలకుల పొడి: చిటికెడు, తరిగిన బాదం, కాజు: పావు కప్పు.

**తయారీ విధానం:** స్టవ్ మీద పాన్ పెట్టి ఒక టేబుల్ స్పూన్ నెయ్యి వేసి, బాగా వేడయ్యాక గుమ్మడి తురుమును జోడించాలి. దాన్ని సన్నటి మంటపై ఐదు నిమిషాలపాటు వేయించాలి. వేగిన గుమ్మడి మిశ్రమంలో పాలు పోసి మూత పెట్టి మరో రెండు నిమిషాలు ఉడికించాలి. చక్కెర, యాలకుల పొడి కలుపుతూ దగ్గర పడనివ్వాలి. స్టవ్ మీద మరోపాన్ పెట్టుకుని మిగతా నెయ్యి వేసి కాజు, బాదం వేయించి నెయ్యితో సహా గుమ్మడి మిశ్రమంలో వేయాలి. నెయ్యి పైకి తేలే వరకు వేయించి దించుకుంటే కమ్మని గుమ్మడి హల్వా సిద్ధం. ▫

**పిల్లలు కొందరు తెగ గోళ్లు కొరుకుతుంటారు.** వారించినా వినరు. బెదిరిస్తే చాటుమాటుగా అయినా కొరికేస్తుంటారు. ఈ అలవాటును మాన్పించిన వారిలో కొందరి అనుసరణీయ చిట్కాలివీ... చేదు రాసి, తినేవి ఇచ్చి... ఎలాగో తెలియదు కానీ మా పాపకి ఏడాదిన్నరకే గోళ్లు కొరకడం అలవాటైంది. గోరుచుట్టూ చర్మాన్నీ వదిలేది కాదు.

# పిల్లలు గోళ్లు తెగ కొరుకుతున్నారా..

ఎంత వారించినా వినదే! అందుకని కాకరకాయ, వేపాకు, కరక్కాయ రసాలు తీసి చేతులకు రాయడం మొదలు పెట్టా. ఆ చేదుకి వేళ్లు నోట్లో పెట్టుకోవడానికి వీలవ్వట్లేదని తెగ ఏడ్చేది. తరువాత మిల్లెట్స్, నువ్వులు, రాగులు, బెల్లం వంటివాటితో చేసిన చక్రాలు లాంటివి ఏదో ఒకటి చేతిలో ఉంచడం మొదలు పెట్టా. అప్రయత్నంగా అయితే వాటిని నోట్లో పెట్టుకునేది. చక్రాలు లాంటివైతే తినేది కానీ చేత్తో అన్నం తినడానికే భయపడేది... ఎక్కడ చేదు తగులనని! దీంతో స్పూను ఇచ్చి తినేలా చేశాం. ఎలాగైతేనేం ఆ చేదు భయంతో వేళ్లు పెట్టుకోవడం, గోళ్లు కొరకడం మాత్రం తగ్గాయి. ▫

సుల్తాన్ ఆఫ్ జోహోర్ కప్‌లో

# భారత్ ఓటమి

## 2-4 తేడాతో ఆస్ట్రేలియా విజయం




**న్యూఢిల్లీ:** సుల్తాన్ ఆఫ్ జోహోర్ కప్-2025లో ఆస్ట్రేలియాపై భారత్ 2-4తేడాతో ఓటమి పాలైంది. మలేషియాలోని జోహోర్‌లో జరుగుతున్న జోహోర్ కప్‌లో భాగంగా గురువారం జరిగిన నాల్గవ పూల్‌స్టేజ్ మ్యాచ్‌లో భారత జూనియర్ పురుషుల హాకీ జట్టు వైఫల్యం చెందింది. బ్లూ కోల్ట్స్ తరఫున భారత కెప్టెన్ రోహిత్ (22వ నిముషం), అర్ష్‌దీప్ సింగ్ (60) గోల్స్ చేయగా, ఆస్ట్రేలియా తరఫున ఆస్కార్ క్రొపెల్ (39, 42), ఆండ్రూ పాట్రిక్ (40), కెప్టెన్ డిలాన్ డౌనీ (51) గోల్స్ చేశారు. మొదటి క్వార్టర్‌లో ఇరు జట్ల మధ్య గట్టి పోటీ నెలకొంది. రెండవ క్వార్టర్‌లో భారత్ 17వ నిమిషంలో తొలి పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది, కానీ అన్మోల్ ఎక్కా ఫ్లిక్ గోల్ చేసి పోస్ట్‌ను దాటించాడు. 22వ నిమిషంలో భారత్ మరో పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకున్నా కెప్టెన్ రోహిత్ (22) తక్కువ స్ట్రైక్‌తో నెట్ లోకి వెళ్ళేలా విజయవంతంగా దానిని మలిచాడు. 25వ నిమిషంలో అమీర్ అలీ ఎడమ వైపు నుండి బలమైన సోలో పరుగు చేసి దూరం నుండి షాట్ తీయడంతో ఆధిక్యాన్ని పెంచే దశకు చేరుకున్నాడు. మూడో క్వార్టర్‌లో ఆస్ట్రేలియా వరుసగా మూడు గోల్స్ చేసి మ్యాచ్‌లో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. 39వ నిమిషంలో మొదటిగోల్‌రాగా, ఆస్కార్ క్రొపెల్ (39) గోల్ చేసి స్కోరును సమం చేశాడు. తర్వాత పెనాల్టీ కార్నర్ సమయంలో ఆండ్రూ పాట్రిక్ (40) గోల్ చేయడంతో ఆధిక్యంలోకి వెళ్లారు. ఆస్కార్ క్రొపెల్ (42) రెండవ గోల్ చేయగా, బ్యాక్‌హ్యాండ్ స్ట్రైక్‌తో 49వ నిమిషంలో భారత్ పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది, తర్వాత ఆస్ట్రేలియా ఐదవ పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుని డిలన్ డౌనీ గోల్‌గా చేసి ఆధిక్యాన్ని మరింత పెంచాడు. పోటీ చివరి నిమిషంలో, అర్ష్‌దీప్ సింగ్ గోల్‌లోకి నైపుణ్యంగా దూసుకెళ్లి భారత్ తరపున సాయంత్రం రెండవ గోల్ సాధించి మ్యాచ్‌ను ముగించాడు.

## డెన్మార్క్ ఓపెన్‌లో దూసుకెళ్లిన సాత్విక్, లక్ష్య



**న్యూఢిల్లీ:** డెన్మార్క్ ఓపెన్ 2025లో భారత్ షట్లర్స్ సాత్విక్ చిరాగ్, లక్ష్య సేన్ రెండో రౌండ్‌కు చేరుకున్నారు. ఒడెన్స్‌లో జరిగిన వరల్డ్ టూర్ సూపర్ 750 ఈవెంట్ అయిన డెన్మార్క్ ఓపెన్ లో భారత పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి మరియు చిరాగ్ శెట్టి బలమైన పునరాగమనం చేసి రెండో రౌండ్‌కు దూసుకెళ్లారు. ఆరో సీడ్ ఆటగాడు ఒక సెట్ పరాజయం నుండి కోలుకుని స్కాట్లాండ్‌కు చెందిన క్రిస్టోఫర్ గ్రిమ్లీ మరియు మాథ్యూ గ్రిమ్లీలను 17-21, 21-11, 21-17 తేడాతో ఓడించి ఒక గంటా నాలుగు నిమిషాల పాటు కొనసాగాడు. తొలి సెట్‌ను 17-21 తేడాతో కోల్పోయిన భారత జంట, రెండో సెట్‌లో 8-4తో నాలుగు పాయింట్ల ఆధిక్యాన్ని సాధించి, 21-11 స్కోరుతో ఆధిక్యాన్ని సంపాదించింది. మూడో సెట్ నిర్ణయాత్మకంగా మారింది. రెండు జట్లు 10 ఆల్‌తో సమానంగా తలపడ్డాయి. తర్వాత సాత్విక్-చిరాగ్ 18 -12 ఆధిక్యంలోకి దూసుకెళ్లారు. స్కాటిష్ జంట ఆలస్యంగా తిరిగి పోరాడినా, భారత ధీటుగా ఎదుర్కొని 21-17తో ముగించింది. కేవలం ఒక గంటలోనే పోటీని ముగించింది.



ఆసియా పారా ఛాంపియన్‌షిప్..

# భవీనా ఓటమి

## పురుషుల సింగిల్స్‌లో 2 కాంస్యాలు




**న్యూఢిల్లీ:** ఆసియాపారా టిటి ఛాంపియన్‌షిప్-2025లో ఎనిమిది సార్లు పారాలింపిక్ ఛాంపియన్‌షిప్ చేతిలో భవీనా పటేల్ ఓడిపోయింది. చైనాలోని బీజింగ్‌లో గురువారం జరిగిన ఆసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారత స్టార్ ప్యాడ్లర్ భావినా పటేల్ క్వార్టర్ ఫైనల్‌లో నిష్క్రమించి నిరాశపరిచింది. మహిళల సింగిల్స్ 4-5 విభాగంలో ఆమె 8 సార్లు పారాలింపిక్ ఛాంపియన్ చైనాకు చెందిన జాంగ్ బియాన్‌పై 11-8, 3-11, 8-11, 9-11 తేడాతో నాలుగు గేమ్‌ల పోటీలో ఓటమి పాలైంది. క్లాస్ 4 క్రీడాకారిణి అయిన భావినా, ఈ పోటీలో ఎంట్రీలు లేకపోవడంతో క్లాస్ 5 కేటగిరీతో కలపాల్సి వచ్చింది. ఆమె క్లాస్ 4 విభాగంలో టాప్‌సీడ్ అయినప్పటికీ, 5వ కేటగిరిలో పారిస్ పారాలింపిక్ ఛాంపియన్ అయిన జాంగ్ అనే కఠినమైన ప్రత్యర్థితో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌ను ఎదుర్కొంది. మరోవైపు, జెహాన్ మదన్, సందీప్ డాంగి ఇద్దరూ సెమీఫైనల్‌కు చేరుకోవడంతో, పురుషుల సింగిల్స్ క్లాస్ 1 విభాగంలో భారత్ డబుల్ పోడియంను సాధించింది. వారు తమ గ్రూప్‌లో రెండవ స్థానంలో నిలిచి సెమీఫైనల్‌కు చేరుకున్నారు. అయితే, వారు కొరియా ప్రత్యర్థుల చేతిలో సెమీఫైనల్స్‌లో ఓడిపోయారు, కానీ భారత్‌కు రెండు కాంస్య పతకాలను సాధించిపెట్టారు.




## డబ్ల్యుటిసి ఫైనల్స్‌లో పాక్‌తో భారత్

# మరోసారి బిగ్ ఫైట్

## మారుతున్న సమీకరణాలు

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో (డబ్ల్యూటిసి) పాయింట్ల పట్టికలో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. దీంతో ఫైనల్స్‌కు ఎవరు చేరుతారనేది ఉత్కంఠంగా మారింది. ఈసారి టైటిల్ మ్యాచ్‌లో భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య కీలక పోరుకు దారితీసే ఆసక్తికరమైన సమీకరణాలు చోటు చేసుకున్నాయి. 2025-27 డబ్ల్యూటిసిలో పాక్ దక్షిణాఫ్రికాతో తన తొలి విజయాన్ని నమోదు చేసింది. ఫలితంగా పాయింట్ల పట్టికలో పాకిస్తాన్ టీమ్ ఇండియాను అధిగమించి రెండవ స్థానానికి చేరుకుంది.

పట్టికలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో, శ్రీలంక మూడవ, భారత్ నాల్గవ స్థానంలో ఉన్నాయి. ఇంగ్లాండ్ ఐదవ స్థానానికి పడిపోయింది. వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో విజయం సాధించిన తర్వాత, టీమ్ ఇండియా ఇప్పుడు స్వదేశంలో దక్షిణాఫ్రికా సవాలును ఎదుర్కోనుంది. భారత్ డబ్ల్యూటిసిలో ఆడటానికి ప్రస్తుతం 11 టెస్ట్ మ్యాచ్‌లు ఉన్నాయి. వీటిలో ఏడు స్వదేశంలో ఆడనుంది. దక్షిణాఫ్రికాతో రెండు టెస్ట్‌ల సిరీస్ నవంబర్ 14న ప్రారంభమవుతుంది. తర్వాత, రెండు టెస్ట్ ల కోసం ఆగస్టు 2026లో శ్రీలంక, అక్టోబర్, నవంబర్‌లో న్యూజిలాండ్‌లో పర్యటిస్తుంది. తదుపరి 2027 జనవరి, ఫిబ్రవరిలో స్వదేశంలో ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల సిరీస్ ఆడుతుంది. ఇలా టీం ఇండియా స్వదేశంలో ఏడు టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతుంది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లే టీం ఇండియా ఫైనల్‌కు చేరుకోవడానికి ఒక అవకాశంగా మారనున్నాయి. పాకిస్తాన్‌కు సంబంధించి దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ మ్యాచ్ గెలిచిన తర్వాత, 12 టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. వీటిలో 5 మ్యాచ్‌లు స్వదేశంలో, 7 విదేశీ గడ్డపై జరుగుతాయి. అక్టోబర్ 20న దక్షిణాఫ్రికాతో రెండవ టెస్ట్ తర్వాత, పాక్ నవంబర్ 2026లో స్వదేశంలో శ్రీలంకతో రెండు టెస్ట్‌లు, మార్చి 2027లో న్యూజిలాండ్‌తోను, ఇక మార్చి 2026లో బంగ్లాదేశ్, జూలై, ఆగస్టులో వెస్టిండీస్‌కు, సెప్టెంబర్ లో మూడు టెస్ట్ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటిస్తుంది. బంగ్లాదేశ్, వెస్టిండీస్‌లతో పాకిస్తాన్ సిరీస్ సులభం కావచ్చు. అయితే, స్వదేశంలో, పాకిస్తాన్ అన్ని ఐదు టెస్ట్ మ్యాచ్‌లను ఎలాగైనా గెలవాలని లక్ష్యంగా పెట్టుకుంటుంది. ఈ పరిస్థితుల్లో ఈసారి డబ్ల్యూటిసి చివరి మ్యాచ్ భారత్, పాకిస్తాన్ మధ్య జరుగుతుందని భావిస్తున్నారు.

## టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మెరుగుపడ్డ జైస్వాల్, కుల్దీప్

**న్యూఢిల్లీ:** రెడ్‌బాల్ క్రికెట్‌లో భారత్ ఆధిపత్యం తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో ప్రతిబింబిస్తూనే ఉంది, వెస్టిండీస్‌పై 2-0 టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన తర్వాత యశస్వి జైస్వాల్, కుల్దీప్ యాదవ్ గణనీయమైన లాభాలను సాధించారు. టెస్ట్ బ్యాట్స్‌మెన్ జాబితాలో జైస్వాల్ రెండు స్థానాలు మెరుగుపడి ఇంగ్లాండ్‌కు చెందిన జో రూట్ తర్వాత ఐదవ స్థానానికి చేరుకున్నాడు, కరేబియన్ జట్టుపై బంతితో తన అద్భుత ప్రదర్శన కారణంగా కుల్దీప్ ఏడు స్థానాలు మెరుగుపడి టెస్ట్ బౌలర్లలో 14వ స్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ 34 స్థానాలు దాటి 66కు, సెంచరీ మేకర్ జాన్ కాంప్‌బెల్ టెస్ట్ బ్యాటింగ్ జాబితాలో ఆరు ఎగబాకి 68వ స్థానానికి చేరుకున్నాడు. ఇక బౌలర్లలో జోమెల్ వారికన్ రెండు పైకి ఎక్కి 30వ స్థానానికి చేరుకున్నాడు. బంగ్లాదేశ్‌పై 3-0 సిరీస్‌ను ఆఫ్ఘనిస్తాన్ కైవసం చేసుకున్న తర్వాత రషీద్ ఖాన్, అజ్మతుల్లా ఒమర్జాయ్ ఇద్దరూ తమ తమ విభాగాలలో నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఒమర్జాయ్ ఒక స్థానం మెరుగుపరుచుకుని జింబాబ్వేకు చెందిన సికందర్ రాజాను నంబర్ 1 వన్డే ఆల్ రౌండర్‌గా నిలబెట్టాడు. రషీద్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో రెండు ఎగబాకి నాల్గవ స్థానానికి చేరుకున్నాడు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికైన ఇబ్రహీం జాద్రాన్, ఆఫ్ఘనిస్తాన్ తరపున బ్యాటింగ్ చార్టులలో ఎనిమిది ఎగబాకి రెండవ స్థానానికి చేరుకున్నాడు. ఇప్పుడు నంబర్ 1 స్థానంలో కొనసాగుతున్న భారత్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ కంటే కేవలం 20 రేటింగ్ పాయింట్లు వెనుకబడి ఉన్నాడు.

## ఇన్ఫోసిస్ నికరలాభం రూ.7364 కోట్లు!




**బెంగళూరు, అక్టోబరు 16:** ఐటిసేవల దిగ్గజ కంపెనీ ఇన్ఫోసిస్ రెండోత్రైమాసికంలో నికరలాభం 13శాతంపెరిగి 7364 కోట్లు నమోదుచేసింది. దీనితో కంపెనీ కూడా ప్రతి షేరుకు రూ.23 డివిడెండ్‌ను ప్రకటించింది. ఈనెల 27వ తేదీ రికార్డు తేదీగాను, చెల్లింపులతేదీ నవంబరు ఏడోతేదీ గానుప్రకటించింది. ఈత్రైమాసికంలో రాబడులు 8.6శాతం పెరిగి 44,490 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు త్రైమాసికంలో 40,986 కోట్లనుంచి గణనీయంగా పెంచుకోగలిగింది. కంపెనీనుంచి ఉద్యోగులు వీడిపోవడం మాత్రం కొంతపెరిగింది.

గత ఏడాది ఇదే త్రైమాసికంలో 12.9శాతం ఉంటేఈ ఏడాది రెండోత్రైమాసికంలో 14.3శాతంగా ఉన్నట్లు కంపెనీ ప్రకటించింది. కంపెనీ భారీ డీల్స్ 3.1 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. రెండో త్రైమాసికంలో భారీ డీల్స్ సాధించామని, 67శాతం కొత్త కాంట్రాక్టులే ఉన్నాయని సిఇఒ సలీల్‌పరేఖ్ అన్నారు. క్లయింట్ల ప్రాధాన్యతలకు అనుగుణంగా కృత్రిమ మేథ వాతావరణంలో గణనీయమైన సేవలు అందించినట్లు చెప్పారు. కంపెనీ ప్రనతి షేరుకు రాబడులు 17.76 రూపాయలుగా ఉంది. స్వేచ్ఛాయుత నగదు ఈ త్రైమాసికంలో 9677 కోట్లుగా ఉంది. సెప్టెంబరులోనే కంపెనీ 18 వేల కోట్ల షేర్ బైబాక్‌ను కూడా ప్రకటించింది. బిఎస్ఇలో ఇన్ఫోసిస్ షేర్లు స్వల్పంగా క్షీణించాయి. 0.08శాతంగా నమోదయి 1472.75గా ట్రేడ్ అయింది.

# ఆకాశాన్ని తాకుతున్న బంగారం, వెండి



**ముంబయి, అక్టోబరు 16:** బంగారం, వెండి ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నాయి. గురువారం ట్రేడింగ్‌లో పసిడి, వెండి ధరలు సరికొత్త ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరాయి. అంతర్జాతీయంగా నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి కారణంగా పెట్టుబడిదారులు సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు పరుగులు తీస్తున్నారు. దీంతో పసిడికి డిమాండ్ అమాంతం పెరిగి ధరలు చుక్కలనంటాయి. దేశీయ మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో బంగారం డిసెంబర్ ఫ్యూచర్స్ ధర ఏకంగా రూ. 1,200 మేర పెరిగి, 10 గ్రాములు రూ. 1,28,395 వద్ద సరికొత్త జీవనకాల గరిష్టాన్ని నమోదు చేసింది. వెండి కూడా బంగారం బాటలోనే పయనించింది. ఎంసీఎక్స్ సిల్వర్ డిసెంబర్ ఫ్యూచర్స్ ధర కెజికి రూ. 1,900కు పైగా పెరిగి, రూ. 1,64,150 వద్ద కొత్త రికార్డు సృష్టించింది. ఉదయం ట్రేడింగ్‌లో 10 గ్రాముల బంగారం ధర 0.60 శాతం లాభంతో రూ. 1,27,960 వద్ద, కేజీ వెండి ధర 1 శాతం లాభంతో రూ. 1,63,812 వద్ద ట్రేడ్ అయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్తపరిస్థితులు, అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గుతాయన్న అంచనాలు, డాలర్ బలహీనపడటం వంటి అంశాలు బంగారం, వెండి ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

ముఖ్యంగా, చైనా ఇటీవల రేర్‌ఎర్త్ మెటీరియల్స్ ఎగుమతులపై ఆంక్షలను మరింత కఠినతరం చేసింది. చైనా చర్యలను అమెరికా అధికారులు తీవ్రంగా విమర్శించడమే కాకుండా, ప్రతీకార చర్యలు ఉంటాయని సంకేతాలిచ్చారు. ఈ పరిణామాలు ప్రపంచ సరఫరా వ్యవస్థకు ముప్పుగా మారడంతో పెట్టుబడిదారులు బంగారం కొనుగోళ్లకు మొగ్గు చూపుతున్నారు. అమెరికా డాలర్ ఇండెక్స్ 0.1 శాతం తగ్గి, వారం రోజుల కనిష్టానికి చేరడం కూడా పసిడికి కలిసొచ్చింది. డాలర్ బలహీనపడటంతో ఇతర కరెన్సీలలో బంగారం ధరలు చౌకగా మారతాయి. దీంతో విదేశీ ఇన్వెస్టర్ల నుంచి డిమాండ్ పెరుగుతుంది. ఈ ఏడాది ఇప్పటివరకు బంగారం ధర ఏకంగా 61 శాతం పెరగడం గమనార్హం. అమెరికాలో షట్‌డౌన్ కొనసాగితే ఈ వారం విడుదల కావాల్సిన ద్రవ్యోల్బణం, రిటైల్ అమ్మకాల వంటి కీలకమైన ఆర్థిక డేటా వాయిదా పడవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# 16వేల మందికి నెస్లే ఉద్వాసన




**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** ప్రపంచంలోనే అతిపెద్ద ప్యాకేజ్డ్ ఫుడ్ సంస్థ నెస్లే ఊహించని షాక్ ఇచ్చింది. ఈ ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ కంపెనీ ఉద్యోగుల తొలగింపులు ప్రకటించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఒకేసారి ఏకంగా 16000 మంది ఉద్యోగులను తొలగించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు ఉద్యోగాల కోతలపై నెస్లే సిఇఒ ఫిలిప్ నవ్రాటిల్ గురువారం స్పందిస్తూ వచ్చే రెండేళ్ల కాలానికి ఈ తొలగింపులు ఉంటాయన్నారు. మొత్తంగా 16 వేల మందికి ఉద్వాసన పలుకుతున్నట్లు పేర్కొన్నారు. ఆ వివరాలు తెలుసుకుందాం. ప్రపంచం మారుతోంది. అందుకు తగినట్లుగా నెస్లే కంపెనీ వేగంగా మారాల్సి ఉంది. ఇది కఠినమైన నిర్ణయమే అయినా ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోవడం అనేది ఆ మార్పులో ఒక భాగమే అని ఒక ప్రకటనలో సిఇఒ ఫిలిప్ నవ్రాటిల్ ప్రకటించారు. ఉత్పత్తి, సరఫరా విభాగాల్లో ఇప్పటికే 4 వేల మందిని తొలగించే ప్రాసెస్ మొదలైనట్లు చెప్పారు. వారితో పాటుగా మరో 12000 మంది వైట్ కాలర్ ఉద్యోగులను ఈలేఆఫ్స్‌లో భాగంగా తొలగిస్తామన్నారు. ఈ లేఆఫ్స్ వల్ల కంపెనీకి ఒక బిలియన్ స్విస్ ఫ్రాంక్స్ ఆదా అవుతాయని చెప్పారు. 2027 సంవత్సరం నాటికి నెస్లే తమ పొదుపు లక్ష్యాన్ని 3 బిలియన్ స్విస్ ఫ్రాంక్స్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఎఫ్ఎంసీజీ సెక్టార్‌లోని ఈ స్విస్ కంపెనీ 2000 బ్రాండ్లను కలిగి ఉంది. ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో నాయకత్వ అస్థిరత సమస్యను ఎదుర్కొంది. తన సబార్డినేట్‌తో ప్రేమ వ్యవహారం నడిపించిన ఆరోపణలతో లారెంట్ ఫ్రీక్సే సిఇఒ పదవి కోల్పోయిన విషయం తెలిసిందే. ఇది కంపెనీ రూల్స్‌కి విరుద్ధమని నెస్లే కంపెనీ ఓ ప్రకటనలో వెల్లడించింది. దీంతో ఆయన్ను తక్షణం ఉద్యోగం నుంచి తొలగించామని తెలిపింది. తమ విలువలు కంపెనీకి బలమైన పునాదులుగా ఆ సంస్థ ఛైర్మన్ పాల్ బుల్కే ఈ సందర్భంగా తెలిపారు. తర్వాత పాల్ సైతం తన పదవి నుంచి తప్పుకున్నారు. తన పదవీ కాలం ముగియక ముందే ఆయన రాజీనామా చేయాల్సి వచ్చింది.

# రెండోరోజు లాభాల్లోనే ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

## మార్కెట్లకు బ్యాంకింగ్, ఎన్బీఎఫ్‌సిల మద్దతు

**ముంబయి, అక్టోబరు 16:** ఈక్విటీసూచీలు వరుసగా రెండోరోజు కూడా లాభాల్లోనే ముగిసాయి. ఎంపిక చేసిన స్టాక్స్‌లో భారీ కొనుగోళ్లకుతోడు రెండోత్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్లకు మద్దతిచ్చాయి. వీటికితోడు విదేశీ ఫండ్‌లరాక మరింతగా పెరిగింది. బ్యాంకింగ్; ఎఫ్ఎంసిజి కౌంటర్లలో కొనుగోళ్లు భారీగా ఉన్నాయి. ముడిచమురుదరలు కూడా కొంతమేర సడలింపులు కనిపించాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ మెంట్లలో కూడా వృద్ధినమోదయింది. బిఎస్ఇ స్మాల్‌క్యాప్ 0.47శాతం, మిడ్‌క్యాప్‌సూచీ 0.29శాతం పెరిగాయి. మార్కెట్లపరంగా బిఎస్ఇలో 2378 కంపెనీలషేర్లు పెరిగితే 1809 కంపెనీల షేర్లు క్షీణించాయి. 151 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. రిలయన్స్ 1.69శాతం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.54శాతం, ఐసిఐసిఐబ్యాంకు 1.34శాతం మేరపెరిగాయి. భారత్ పదేళ్ల బాండ్లపేపర్ 0.17 శాతం పెరిగి 6.495గా నిలిచింది. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో రూపాయి కొంతమేర పెరిగింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 87.85గా నడిచింది. ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ డిసెంబరు ఐదు నాటికి 0.78శాతంగా ఉంది.



## అమెరికా మార్కెట్‌లో కుప్పకూలిన

# భారత్ ఎగుమతులు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** అమెరికా మార్కెట్‌లో భారత ఎగుమతులు పెనుసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. వాషింగ్టన్ ప్రభుత్వం భారత వస్తువులపై 50 శాతం మేర భారీ సుంకాలను విధించడంతో కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే అమెరికాకు మన ఎగుమతులు 37.5 శాతం మేర కుప్పకూలాయి. ఈ ఆందోళనకర విషయాన్ని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీషియేటివ్ తన తాజా నివేదికలో వెల్లడించింది. జీటీఆర్ఐ గణాంకాల ప్రకారం ఈ ఏడాది మే 2025 నుంచి సెప్టెంబర్ 2025 మధ్య కాలంలో అమెరికాకు భారత ఎగుమతులు తీవ్రంగా పడిపోయాయి. మేనెలలో 8.8 బిలియన్ డాలర్లుగా ఉన్న ఎగుమతులు, సెప్టెంబర్ నాటికి 5.5 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఈ నాలుగు నెలల్లోనే నెలవారీ ఎగుమతుల విలువలో భారత్ ఏకంగా 3.3 బిలియన్ డాలర్లను కోల్పోయింది. వరుసగా నాలుగు నెలల పాటు ఎగుమతులు క్షీణించడం ఇదే తొలిసారి. అమెరికా విధించిన 50 శాతం సుంకాలు పూర్తిగాఅమల్లోకి వచ్చిన తర్వాత, సెప్టెంబర్ నెలలో అత్యంత తీవ్రమైన ప్రభావం కనిపించింది. ఆగస్టులో 6.87 బిలియన్ డాలర్లుగా ఉన్న ఎగుమతులు, సెప్టెంబర్‌లో ఏకంగా 20.3 శాతంతగ్గి 5.5 బిలియన్ డాలర్లకు చేరాయి. 2025లో ఒకే నెలలో ఇంతటి భారీ పతనం నమోదు కావడం ఇదే మొదటిసారి అని నివేదిక స్పష్టం చేసింది. ఈ సుంకాల ప్రభావం ముఖ్యంగా టెక్స్‌టైల్, జెమ్స్ అండ్ జువెలరీ,ఇంజినీరింగ్ వస్తువులు, రసాయనాలవంటి కీలక రంగాలపై పడింది. ఈ రంగాల నుంచి ఎగుమతులు భారీగా పడిపోవడంతో మొత్తంఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, అమెరికా వంటి అతిపెద్ద మార్కెట్‌లో భారత తయారీ, ఎగుమతిరంగాల పోటీతత్వం దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాషింగ్టన్ విధించినసుంకాలే ఈ పతనానికి ప్రత్యక్ష కారణమని స్పష్టంచేసిన జిటిఆర్ఐ, భారత వాణిజ్య ప్రయోజనాలను కాపాడుకోవడానికి తక్షణమే విధానపరమైన సమీక్ష చేపట్టాలని సూచించింది.

# ధరల పెరుగుదలతో గోల్డ్‌బాండ్లకు భారీ రిటర్నులు!




**ముంబయి,అక్టోబరు 16:** బంగారం ధరలు పెరుగుతున్న కొద్దీ వాటిపై లాభాలు కూడా భారీగానే వస్తున్నాయి. డిజిటల్ గోల్డ్, గోల్డ్ ఇటిఎఫ్, గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ వంటి వాటిల్లో పెట్టుబడులు పెడుతున్నారు. తద్వారా మంచి లాభాలు పొందుతున్నారని చెప్పొచ్చు. ఇక బంగారంపై పెట్టుబడులు చేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గతంలో సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవల రుణ భారం నేపథ్యంలో కొత్తగా పలు విడతలను జారీ చేయట్లేదు. గతంలో ఇష్యూ చేసిన వాటికి సంబంధించి టెన్యూర్ ముగిసే వరకు కొనసాగించనుంది. సాధారణంగా గోల్డ్ బాండ్ల పరిమితి 8 సంవత్సరాలుగా ఉంటుంది.

ఇక్కడ ఐదేళ్లు దాటిన తర్వాత ముందుగా విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఇక్కడ ఒక్కో యూనిట్‌ను ఒక్కో గ్రాముగా పేర్కొంటారు. కనీసం గ్రాము నుంచి గరిష్టంగా 4 కిలోల వరకు కొనుగోలు చేయొచ్చు. బంగారం ధర పెరుగుతున్న కొద్దీ.. నేరుగా లాభం వస్తుందని చెప్పొచ్చు. ఇంకా వడ్డీ కూడా చెల్లిస్తుంది. కేంద్ర ప్రభుత్వం తరఫున ఆర్బీఐ ఈ గోల్డ్ బాండ్లను జారీ చేసింది. ఇండియన్ బులియన్ జువెల్లర్స్ అసోసియేషన్ ఇష్యూ డేట్, రిడెంప్షన్ డేట్ ముందు 3 రోజుల సగటు ధర ఆధారంగా ఇష్యూ ధర, రిడెంప్షన్ ధర ప్రకటిస్తుంటుంది.ఇప్పుడు 2017-18 సిరీస్ గోల్డ్ బాండ్ స్కీమ్ రిడెంప్షన్ ధరను ఆర్బీఐ ప్రకటించింది. ఈనెల 16 నుంచే రిడీమ్ చేసుకోవచ్చని ఆర్బీఐ ఒక సర్క్యులర్ విడుదల చేసింది. దీనిని 2017, అక్టోబర్ 16న ఇష్యూ చేయగా సరిగ్గా 8 ఏళ్లకు రిడెంప్షన్ డేట్‌గా ప్రకటించింది. ఇక్కడ బంగారం ధర పెరుగుదలకు అదనంగా 2.50 శాతం చొప్పున వడ్డీ కూడా చెల్లిస్తుంది. ఈ గోల్డ్ బాండ్ల ఇష్యూ ధర గ్రాముకు అప్పట్లో రూ. 2,866 గా ప్రకటించింది. ఇక్కడ ఆన్‌లైన్‌లో అప్లై చేసి డిజిటల్ పేమెంట్ చేస్తే రూ. 50 డిస్కౌంట్ వస్తుంది. అప్పుడు ఇష్యూ ధర రూ. 2,816గానే ఉంటుంది. ఇప్పుడు చూస్తే రిడెంప్షన్ ధర ఏకంగా రూ. 12,567 గా ఉంది. ఇక్కడ చూస్తే గ్రాముకే రూ. 9,751 చొప్పున లాభం వచ్చింది. ఇంకా వడ్డీ అదనం అని చెప్పొచ్చు. దీంతో ఏకంగా 346 శాతం రిటర్న్లు రావడం విశేషం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

Main tab page 7_Main tab page 7.qxd 10/17/2025 12:31 AM Page 1



## శ్రీ ఎరుకుమాంబ అమ్మవారి వార్షిక మహోత్సవంలో పాల్గొన్న

# దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

నగర పరిధి దొండపర్తిలో వున్న శ్రీ ఎరుకుమాంబ అమ్మవారి వార్షిక మహోత్సవం సందర్భంగా గురువారం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కౌంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ భక్తులకు అన్నప్రసాదాన్ని కాసేపు స్వయంగా వడ్డించారు. అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 42, 27వ కార్పొరేటర్లు ప్రియా ఆళ్ల లీలావతి శ్రీనివాస్, గొల గాని వీర రావు, కూటమి వార్డు అధ్యక్షులు చంటి, సత్యనారాయణ రెడ్డి, పార్టీ పెద్దలు సీనియర్ నాయకులు జగదీష్, శివ, రెడ్డి, ఆలయ ఈవో సురేష్ బాబా పాల్గొన్నారు.





విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త

### బాణ సంచా నిల్వలు, దుకాణాల ఏర్పాటు, అమ్మకాలలో

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలే

- నగరంలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ముమ్మర తనిఖీలు
- విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



దీపావళి పండుగ నేపథ్యంలో బాణ సంచా నిల్వలు, దుకాణాల ఏర్పాటు, అమ్మకాలలో నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయనీ విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. బాణాసంచా అమ్మకం దారులు లైసెన్స్ కొరకు ధరఖాస్తు చేయు ముందు పాటించాల్సిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి పటాకుల నిల్వ , అమ్మకం కోసం లైసెన్స్ పొందిన ఒక దుకాణం నుండి మరొక దుకాణం వరకు కనీసం 15 మీటర్ల భద్రతా దూరాన్ని నిర్వహించాలి. ఈ భద్రతా దూరం అటువంటి ఇతర ప్రాంగణాల నుండి లేదా ఇలాంటి పేలుడు పదార్థాలు, మండే లేదా ప్రమాదకర పదార్థాల నిల్వ కోసం ఉపయోగించే మరే ఇతర ప్రాంగణం నుండి అయినా ఉండాలి. ప్లాన్ లొకేషన్ వివరాలు, బాణసంచా స్వాధీనం , అమ్మకం కోసం ప్రతిపాదిత షెడ్ యొక్క మ్యాప్‌ను సంబంధిత విద్యుత్, అగ్నిమాపక అండ్ జీవీఎంసీ అధికారులు గ్రీన్ క్రాకర్ల కొనుగోలు మరియు అమ్మకం కోసం ఆమోదించాలి. ఎలక్ట్రికల్, ఫైర్ , జివిఎంసి విభాగాల నుండి ఎన్‌ఓసి పొందాలి. దుకాణం ఏర్పాటు చేయాలనుకునే వ్యక్తి వయస్సు 18 సంవత్సరాలు పైబడి ఉండాలి. మత్తు పదార్థాలకు బానిసలైన వ్యక్తులు, మానసిక స్థితి సరిగా లేని వ్యక్తులకు లైసెన్స్ మంజూరు చేయబడదు. దరఖాస్తుదారు వాణిజ్య పన్ను శాఖ జారీ చేసిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (జీఎస్టీ చట్టం కింద) సమర్పించాలి. షెడ్‌లో లేదా షెడ్‌ల సురక్షిత దూరంలో లైటింగ్ కోసం ఆయిల్ ల్యాంప్, గ్యాస్ ల్యాంప్ లేదా నేక్డ్ లైట్‌ను ఉపయోగించకూడదు. ఏదైనా విద్యుత్ లైట్‌ను ఉపయోగిస్తే, దానిని సురక్షితంగా బిగించాలి మరియు ఫ్లెక్సిబుల్ వైర్ ద్వారా వేలాడదీయకూడదు. స్విచ్‌లను దృఢంగా బిగించాలి. లైసెన్స్ పొందిన ప్రీమిసెస్‌లను తనిఖీ చేసే లేదా నమూనా సేకరించే అధికారికి అన్ని సమయాల్లో ఉచితంగా యాక్సెస్ ఇవ్వబడుతుంది మరియు పేలుడు పదార్థాల చట్టం లేదా పేలుడు పదార్థాల నియమాలు మరియు భద్రతా పరిస్థితులను సక్రమంగా పాటించారని నిర్ధారించుకోవడానికి అధికారికి ప్రతి సౌకర్యం అందించాలి. దుకాణం ఉన్న ప్రదేశం అగ్నిమాపక కేంద్రాలకు అందుబాటులో ఉండాలి మరియు దుకాణం ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, ప్రాథమిక మరియు జిల్లా ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు, విద్యా సంస్థలు మరియు మతపరమైన ప్రదేశాల నుండి కనీసం 100 మీటర్ల దూరంలో ఉండాలి. ప్రతి దుకాణం వద్ద తగినంత ఇసుక బకెట్లు మరియు నీరు ఉంచుకోవాలి. వస్తువులను ప్రదర్శించడానికి ఉపయోగించే దుకాణ కిటికీలో బాణసంచా ఉంచకూడదు/ఉంచకూడదు. అగ్నిప్రమాదం లేదా పేలుడు ప్రమాదాలు మరియు నష్టాలు, కొరత లేదా దొంగతనం వలన సంభవించే పేలుడు పదార్థాలను వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్ మరియు లైసెన్సింగ్ అథారిటీ మరియు లైసెన్సింగ్ అథారిటీ యొక్క స్థానిక కార్యాలయానికి నివేదించాలి. ఆవరణలో ఏదైనా అత్యవసర పరిస్థితి సంభవించినప్పుడు తీసుకోవలసిన విధానాల గురించి లైసెన్సుదారుడు మరియు ఉద్యోగులు అవగాహన కలిగి ఉండాలి. పేపర్ క్యాప్స్ లేదా అమెర్సెస్ లేదా కలర్ మ్యాచ్ లేదా చీఫ్ కంట్రోలర్ ఆమోదించిన బాణసంచా తప్ప క్లోరేట్ కలిగిన బాణసంచా ఆవరణలో ఉంచకూడదు. లైసెన్స్ పొందిన ఫ్యాక్టరీ లేదా కంపెనీ నుండి అధీకృత పేలుడు పదార్థాల జాబితాలో పేర్కొన్న విధంగా అధీకృత బాణసంచా కొనుగోలు చేసి, దుకాణం నుండి స్వాధీనం చేసుకోవడానికి మరియు అమ్మడానికి లైసెన్స్

మిగతా 10..లో

# టాస్క్‌ఫోర్స్ దూకుడు..!

- బాణాసంచా తయారీ కేంద్రాలపై మెరుపు దాడులు ఇద్దరు అరెస్ట్ ..
- బాణసంచా సామాగ్రి, ముడి సరుకు స్వాధీనం
- నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలే
- విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి



**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**

దీపావళి పండుగ సందర్భంగా బాణా సంచా నిల్వలు దుకాణాల ఏర్పాటు అమ్మకాలలో నిబంధనలను అతిక్రమిస్తున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఉక్కు పాదం మోపారు. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు విశాఖ నగర వ్యాప్తంగా బాణాసంచా తయారీ కేంద్రాలపై సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు దూకుడు పెంచి మెరుపు దాడులు నిర్వహించారు.. దీంతో రంగంలోకి దిగిన సిటిఎఫ్ బృందాలు విశాఖలోని పలు చోట్ల అనాదికారికంగా నడుస్తున్న మందుగుండు

మిగతా 10..లో

# వీఎంఆర్డీఏను సందర్శించిన కే ఎల్ యూనివర్సిటీ బీఏ - ఐఏఎస్ విద్యార్థులు

**విశాఖపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



కే ఎల్ యూనివర్సిటీ బీఏ -ఐఏఎస్ విద్యార్థులు వారు దేశీయ టూర్‌లో భాగంగా గురువారం వీ ఎం ఆర్డీ ఎ కార్యాలయాన్ని సందర్శించి.. ఛైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ని కలుసుకున్నారు. విద్యార్థులు నగర యోజన, అభివృద్ధి, ప్రజా సదుపాయాలు, పర్యాటక అభివృద్ధి, సదుపాయాల కల్పన వంటి విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఎం వి ప్రణవ్ గోపాల్ సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా వీ ఎం ఆర్డీ ఎ ఛైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలి, దాన్ని సాధించేందుకు కష్టపడాలని సూచించారు. సమాజ అభివృద్ధి కోసం మన వంతు ప్రయత్నం చేయాలని చెప్పారు. అనంతరం వివిధ శాఖలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో కే ఎల్ యూనివర్సిటీ బీఏ -ఐఏఎస్ విభాగాధిపతి డా. కె. అముల్ కుమార్, విభాగ అధ్యాపకులు డా. జి. హేమచంద్ర, జ్యోతి, జనసేన నాయకులు డాక్టర్ మర్రివేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మొదటిసారిగా ప్యాలియేటివ్ కేర్‌లో పీజీ డిగ్రీ

- విశాఖలోని హోమీబాబా క్యాన్సర్ సెంటర్‌కు అనుమతి



**ప్రభాతవార్త, విశాఖపట్నం**

దీర్ఘకాలిక చికిత్సతో పాటు రోగికి బాగానొప్పి కలిగించే వ్యాధులు సంక్రమించినప్పుడు అటువంటి రోగులకు కలిగే తీవ్రమైన నొప్పి నుంచి ఉపశమనం కల్పించడం చాలా అవసరమవుతుంది. ఆ నొప్పిని తగ్గించే ప్రత్యేక చికిత్సా విధానాన్ని ఉపశమన సంరక్షణ(ప్యాలియేటివ్ కేర్) అంటారు. ప్రత్యేక చికిత్సా విధానం మరియు నైపుణ్యతలతో కూడిన ఈ చికిత్సకు సంబంధించి పీజీ డిగ్రీ కోర్సును ప్రవేశపెట్టడానికి విశాఖపట్నంలోని హోమీ బాబా క్యాన్సర్ ఆసుపత్రి మరియు చికిత్సా కేంద్రానికి వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అనుమతించారు. దీంతో రాష్ట్రంలో మొదటిసారిగా ఈ పీజీ కోర్సు ప్రారంభం కానుంది. 4 పీజీ సీట్లలో ప్రవేశాలు జరుగుతాయి. ఉపశమన చికిత్స క్యాన్సర్ వంటి కొన్ని దీర్ఘకాలిక వ్యాధులు సంక్రమించినప్పుడు రోగులు విపరీతమైన నొప్పితో బాధపడడం వల్ల వారి జీవన నాణ్యత తగ్గిపోతుంది. అటువంటి నొప్పి నుండి ఉపశమనం కల్పించి రోగుల జీవన నాణ్యతను పెంచేందుకు తగిన మందుల వినియోగం, మానసిక సలహాలు, కుటుంబ సభ్యుల సహాయం, ఫిజియోథెరపీ ఉపయోగపడతాయి. నొప్పి తరంగాలు (సిగ్నల్స్) ప్రసరించకుండా చేయడం కూడా ఈ ఉపశమన సంరక్షణలో అంతర్భాగం. ఉపశమన సంరక్షణలో అందుబాటులోకొస్తున్న ఆధునిక సమగ్ర చికిత్సా విధానాలను పీజీ కోర్సు ద్వారా విస్తరింపచేయడానికి ముందుకొచ్చిన హోమీ బాబా క్యాన్సర్ ఆసుపత్రి మరియు చికిత్సా కేంద్ర నిర్వాహకులను మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అభినందించారు. కొద్ది నెలల క్రితం గైనికాలజికల్ అంకాలజీ, సర్జికల్ అంకాలజీ మరియు మెడికల్ అంకాలజీల్లో నాలుగేసి సీట్లతో సూపర్ స్పెషాలిటీ విద్యను ప్రవేశపెట్టడానికి హోమీ బాబా ఆసుపత్రికి మంత్రి అనుమతించారు.

# పార్టనర్ షిప్ సమ్మిట్ పనులను వేగవంతం చేయాలి

- జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం సమీక్షలో జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్



**విశాఖపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

నగరంలో చేపడుతున్న పార్టనర్ షిప్ సమ్మిట్ పనులను, ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత సమయానికే పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధానకార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం పై అదనపు కమిషనర్ ఎస్.ఎస్ వర్మ, ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు , ఇతర అధికారులతో కలిసి సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విశాఖ వేదికగా నవంబర్ నెలలో జరుగనున్న పార్ట్నర్షిప్ సమ్మిట్ ఎంతోకాలం లేదని, సమ్మిట్ కు ఎంతోమంది ప్రముఖులు నగరానికి వస్తారని, అందుకు విశాఖ నగరాన్ని ఆకర్షణీయమైన సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అందుకు చేపడుతున్న రోడ్లు, ఫుట్ పాత్‌ల నిర్మాణం, మరమ్మత్తులు, సెంటర్ మీడియన్, ఐలాండ్ లలో ఆకర్షణమైన మొక్కలు, పెయింటింగ్, విద్యుత్ కాంతులు మొదలైన పనులు నాణ్యతలో రాజీ లేకుండా నిర్ణీత సమయానికి పూర్తయ్యేలా చూడాలని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరును ఆదేశించారు. పార్ట్నర్షిప్ సమ్మిట్ కు సమయం తక్కువగా ఉన్నందున, ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా ఉన్న సమయంలో అభివృద్ధి పనులు క్వాలిటీ కంట్రోల్ చేపడుతూ నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని, ఏర్పాటులలో ఎటువంటి లోటుపాట్లు, అడ్డంకులు లేకుండా

మిగతా 10..లో

# స్వర్ణాంధ్ర సాధనలో జీఎస్టీ 2.0 ఒక గేమ్ ఛేంజర్

- ది గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్ ఒక మంచి ఫ్లాట్ ఫామ్‌గా నిలుస్తుందని విశ్వసిస్తున్నా
- ఏయూలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

పేదల జీవితాల్లో వెలుగులు నింపటంలో.. స్వర్ణాంధ్ర సాధనలో జీఎస్టీ 2.0 ఒక గేమ్ ఛేంజర్ కానుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఉద్ఘాటించారు. ఈ శుభపరిణామం ఫలితంగా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ పై అవగాహనలో భాగంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో గురువారం సాయంత్రం అట్టహాసంగా ప్రారంభమైన ది గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జీఎస్టీ అదనపు కమిషనర్ సీతారాం శేఖర్, జిల్లా పర్యాటక శాఖ అధికారిణి జె. మాధవి, యూసీడీ పీడీ సత్యవేణి, డీర్డీఏ పీడీ లక్ష్మీపతి,

మిగతా 10..లో



### పార్వతీపురం వైద్య కళాశాల నిర్మాణం జరుగుతున్నట్లు..

# నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

- నర్సీపట్నం పర్యటనలో జగన్ వ్యాఖ్యలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సవాల్
- లేకుంటే ముక్కు నేలకు రుద్ది జగన్ క్షమాపణలు చెప్పాలని మంత్రి డిమాండ్



**ప్రభాతవార్త విశాఖపట్నం**

నూతన ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణాలకు సంబంధించి తన సహజ లక్షణమైన అసత్యాలను వల్లెవేసి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి మాజీ సీఎం జగన్‌రెడ్డి విఫలమైన కృషి చేశారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. నర్సీపట్నం పర్యటన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి తీవ్ర ఆక్షేపణ తెలిపారు. భూసేకరణే జరగలేదు...నిర్మాణ పనులెక్కడ?పార్వతీపురం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నట్లు, అందుకు సంబంధించిన ఫోటోలను పరిశీలిస్తే ఈ విషయం వెల్లడవుతుందని మాజీ సిఎం వ్యాఖ్యానించడాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఈ కాలేజీకి సంబంధించి అధికారంలో నుండి వైదొలగే దాకా జగన్‌రెడ్డి కనీసం భూసేకరణ కూడా చేయలేదని...ఈ వాస్తవాన్ని విస్మరించి ఆ కాలేజీ నిర్మాణంలో ఉన్నట్లు పట్టపగలు, బహిరంగంగా అబద్దాలు చెప్పడం జగన్ కే సాధ్యమని మంత్రి నేడొక ప్రకటనలో ఎద్దేవా చేశారు. నేను రాజీనామాకు సిద్ధం...నీవు క్షమాపణలు చెప్పగలవా?పార్వతీపురం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి సంబంధించి వాస్తవాల్ని వెలుగులోకి తేవడానికి మాజీ సిఎం తనకు ఇష్టమైన వారితో నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. ఆ కమిటీ వాస్తవాల్ని పరిశీలించి భూసేకరణ జరిగి, నిర్మాణ పనులు జరుగుతున్నాయని నిర్ధారిస్తే...తాను వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని, లేకుంటే జగన్‌రెడ్డి తన ముక్కును నేలకు రుద్ది క్షమాపణలు తెలపాలని మంత్రి సూచించారు. ఈ సవాల్ ను స్వీకరించే నిజాయితీ, ధైర్యముంటే జగన్‌రెడ్డి వెంటనే స్పందించాలని మంత్రి డిమాండ్ చేశారు. ఈ ప్రతిపాదనపై ఆయన స్పందించకుంటే పార్వతీపురం కళాశాల విషయంలో జగన్‌రెడ్డి ఉద్దేశపూర్వకంగానే ప్రజలను తప్పుదోవ పట్టించడానికి పూనుకున్నారని భావించాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. పిపిపి విధానంలో కొన్ని వైద్య కళాశాలల నిర్మాణంపై మాజీ సిఎం జగన్‌రెడ్డి పూర్తిగా

మిగతా 10..లో

# విశాఖలో గూగుల్ ఫీవర్

## ప్రధాన జంక్షన్లలో హోర్డింగ్‌ల హల్‌చల్

**విశాఖపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

దేశంలో ఎన్నడూ లేనంత భారీ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడితో ప్రతిపాదించిన గూగుల్ డేటా సెంటర్ ఒప్పందంతో విశాఖ నగరమంతా పండుగ వాతావరణం నెలకొంది. నిన్నంతా స్వీట్లు, బాణాసంచా, పాలాభిషేకాలతో సంబరాలు చేసుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇప్పుడు హోర్డింగ్‌లతో ఆనందాన్ని పంచుకుంటున్నారు.




మద్దిలపాలెం, సిరిపురం, వెంకోజీపాలెం, పీఎం పాలెం క్రికెట్ స్టేడియం తదితర ముఖ్యమైన ప్రాంతాల్లో భారీ హోర్డింగులు ఏర్పాటు చేశారు. నాడు తండ్రి చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన మైక్రో సాఫ్ట్ హైదరాబాద్ గతిని మార్చగా.. నేడు కొడుకు నారా లోకేష్ కృషితో రానున్న గూగుల్ విశాఖ అభివృద్ధిని

మిగతా 10..లో




Main tab page 8_Main tab page 8.qxd 10/17/2025 12:31 AM Page 1



మొదటిపేజీ తరువాయలు

## విశాఖలో గూగుల్ ఫీవర్

## ప్రధాన జంక్షన్లో హోర్డింగ్‌ల హల్‌చల్




పరుగులు తీయిస్తుండటం డిజైన్ చేసిన హోర్డింగ్ లు ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. తన నియోజక వర్గానికి ప్రపంచ ప్రఖ్యాతి చెందిన గూగుల్ సంస్థను తీసుకు వచ్చినందుకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభిమానంతో తండ్రి, కొడుకులిద్దర్ని గేమ్ ఛేంజర్లుగా అభివర్ణిస్తూ... ఈ హోర్డింగ్ లు ఏర్పాటు చేయించారని ఆయన అనుచరులు చెబుతున్నారు. ఏదేమైనా విశాఖలో గూగుల్ ఫీవర్ మామూలుగా లేదు.

## నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

అసత్యాల పునాదులపై ప్రజలను తప్పుదోవ పట్టించడానికి అనుసరిస్తున్న కుట్ర పూరిత ధోరణికి పార్వతీపురం కాలేజీ నిర్మాణం గురించి ఆయన వ్యాఖ్యలు అద్దంపడుతున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ప్రజలందరినీ కొంత కాలం, కొంత మందిని పూర్తికాలం మోసగించవచ్చు కానీ....అందరినీ ఎల్లకాలం యామార్చలేమన్న విషయాన్ని జగన్‌రెడ్డి ఇప్పటికైనా గుర్తించాలని మంత్రి అన్నారు. నీవెంత ఖర్చు పెట్టావు....జగన్‌రెడ్డి మొత్తం 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణ వ్యయం రూ.8,480 కోట్లలో...తాను అధికారంలో ఉండగా రూ.3,000 కోట్లు ఖర్చు చేశానని, కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.1,000 కోట్లు ఖర్చు చేసే మొత్తం నిర్మాణ పనులను పూర్తి చేయడానికి అని జగన్ ప్రశ్నించడంలోని అనౌచిత్యాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎత్తిచూపారు. ఈ విషయంలో కూడా మాజీ సిఎం అబద్ధాల బాటనే ఎంచుకున్నారని మంత్రి ధ్వజమెత్తారు. నూతన కాలేజీల నిర్మాణ ప్రతిపాదనలను ప్రకటించిన అనంతరం మాజీ సిఎం నాలుగేళ్లలో కేవలం రూ.1,550 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి వెల్లడించారు. ఈ వాస్తవాల ప్రకారం జగన్‌రెడ్డి సగటున ప్రతి ఏడాది చేసిన ఖర్చు కేవలం రూ.387 కోట్లు మాత్రమేనని మంత్రి వివరించారు. వాస్తవాలు ఈ విధంగా ఉంటే....కూటమి ప్రభుత్వం దీనికి మూడు రెట్లు ఖర్చు చేయాలని ఏముఖంతో జగన్‌రెడ్డి అడిగారని మంత్రి నిలదీశారు. నర్సీపట్నం కాలేజీ నిర్మాణ వ్యయం రూ.500 కోట్లలో మాజీ సిఎం కేవలం రూ.10.70 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు, ఆ పెద్దమనిషి పార్వతీపురం కాలేజీకి సంబంధించి కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా...ఉత్తరాంధ్ర ప్రజల పట్ల తన నిర్లక్ష్యం, వివక్షలను తనకుతానే బహిరంగపర్చుకుని, తగుదునమ్మా అంటూ నర్సీపట్నానికి జగన్‌రెడ్డి నీతివాక్యాలు పలుకుతూ పర్యటన చెయ్యడం ప్రజలను విస్మయానికి గురిచేసిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. జన్మతః వచ్చిన లోపాల కారణంగా మాజీ సిఎంకు నిజాన్ని మాట్లాడడం, వాస్తవాల్ని గ్రహించడం, ప్రజల వివేక, విచక్షణలను గౌరవించడం గిట్టదని, ఈ వాస్తవాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికల్లో తగిన గుణపాఠాన్ని నేర్పారని, అయినా జగన్‌రెడ్డికి కనువిప్పు కలగడంలేదని, దీనికి తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

## స్వర్ణాంధ్ర సాధనలో జీఎస్టీ 2.0 ఒక గేమ్ ఛేంజర్




జిల్లా రెవిన్యూ శాఖ అధికారి ఆర్.సి.హెచ్. శ్రీనివాసరావులతో కలిసి బెలూన్లు ఎగురవేసి షాపింగ్ ఫెస్టివల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీఎస్టీ 2.0లో భాగంగా ఏయూ వేదికగా నిర్వహిస్తున్న షాపింగ్ ఫెస్టివల్ చక్కటి కార్యక్రమని, ప్రజలంతా వినియోగం చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్ ఒక మంచి ప్లాట్ ఫామ్ గా నిలుస్తుందని పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలు, చేకూరే లబ్ధి గురించి ప్రజలందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రజలకు చేరువగా ఎగ్జిబిషన్ కమ్ సేల్ నిర్వహిస్తున్నామని చెప్పారు. నాలుగు స్లాబ్ ల నుంచి రెండు స్లాబ్ లకు జీఎస్టీ తగ్గటం హర్షణీయమని, శుభపరిణామని పేర్కొన్నారు. ఇదొక చరిత్రాత్మక నిర్ణయంగా అభివర్ణించారు. 1990లలో ఎల్.పి.జి. (లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్) లా ఇది అనూహ్య ఫలితాలను ఇస్తుందన్నారు. దీని వల్ల ప్రజల ఆర్థిక శక్తి పెరుగుతుందన్నారు. రాబోయే కాలంలో మూడో ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. 2047 లక్ష్యాలు సాధిస్తాం... నం.1 స్థానంలో ఉంటామని ఉద్ఘాటించారు. స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించడంలో జీఎస్టీ 2.0 చుక్కానిలా దోహదపడుతుందని కలెక్టర్ అన్నారు. విశాఖను మరింత మెరుగైన నగరంగా తీర్చి దిద్దడంలో ది గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్ మైలు రాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 66 స్టాళ్లను సందర్శించిన కలెక్టర్.. నిర్వాహకులతో మాట్లాడారు. ఆయా ఉత్పత్తుల విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.

## పార్టనర్ షిప్ సమ్మిట్ పనులను వేగవంతం చేయాలి

ముందస్తు ప్రణాళికలతో సంబంధిత విభాగాల సంయుక్త కార్యాచరణతో సూచించిన పనులను పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆపరేషన్ లంగ్స్ 2.0 లో భాగంగా రోడ్లను ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారి ఆక్రమణలను తొలగించిన నేపథ్యంలో అర్హులుగా గుర్తించిన వీధివిక్రయదారుల కొరకు టౌన్ ప్లానింగ్ విభాగం సూచించిన స్ట్రీట్ వెండింగ్ జోన్లను పరిశీలించి మోలిక సదుపాయాలతో కూడిన మంచి ఆకృతులతో, ఆకర్షణీయంగా వెండింగ్ జోన్లు ఏర్పాటుకు అంచనాలతో కూడిన ప్రతిపాదనలను త్వరితగతిన సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. హార్టికల్చర్ విభాగం సమ్మిట్ కొరకు పచ్చదనంతో, అందమైన మొక్కలతో చేపడుతున్న సెంటర్ మీడియన్, ఐలాండ్స్ అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని డిడిహెచ్ దామోదర రావు కు కమిషనర్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్లు రాయల్ బాబు, సంపత్ కుమార్, గోవిందరావు, జివిఎంసి కార్యనిర్వహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్‌ఫోర్స్ దూకుడు..!

తయారీ కేంద్రాలపై మెరుపు దాడులు చేసారు. టాస్క్ ఫోర్స్ సిఐ లు భాస్కరరావు, అప్పలనాయుడుల నేతృత్వంలో ఎస్సై భరత్ తమ సిబ్బందితో కలిసి గురువారం మధ్యాహ్నం 1 గంట నుండి ఆనందపురం, గాజువాక పోలీసు స్టేషన్ల పరిధిలో దాడులు నిర్వహించారు. ఈ మేరకు ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో సొంట్యాం గ్రామానికి చెందిన చల్లా గుర్రమ్మ (40) ను అదుపులోనికి తీసుకొనీ 6 కేజీల మందు మందు గుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలోని పిండి శివప్రసాద్ అనే వ్యక్తిని అదుపులోనికి తీసుకొన్నారు.. అతని నుండి రూ.50 రూపాయలు విలువచేసే బాణాసంచా సరుకును స్వాధీనం చేస్తున్నారు. అనంతరం వారిని సంభందిత పోలీస్ స్టేషన్ లకు అప్పగించారు. బాణసంచా సామాగ్రి అమ్ముతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసారు.

### నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలే:

బాణ సంచా నిల్వలు, దుకాణాల ఏర్పాటు, అమ్మకాలలో నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయనీ ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత బాగ్చి హెచ్చరించారు. నగరంలోని అన్ని పోలీసు స్టేషన్లు పరిధిలో ముమ్మర తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా అనధికారిక బాణాసంచా నిల్వ చేస్తున్నారనే సమాచారం ఉంటే నేరుగా డయల్ 100/112 కు గాని, సీపీ ఫోన్ నెంబర్ 7995095799 గాని లేదా దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్ కి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచి, అనధికారిక బాణాసంచా నిల్వ చేస్తున్నవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు,స్టేషనరీ పంపిణీ

**ఆనందపురం, అక్టోబర్ 16,ప్రభాతవార్త**



మండలంలోని గొట్టిపల్లి ఎంపీపీ స్కూల్( మోడల్ స్కూల్) విద్యార్థులకు గురువారం దాత సౌజన్యంతో ఉచిత నోటు పుస్తకాలను, ఇతర స్టేషనరీని పంపిణీ చేశారు. దాత దుబాయ్‌కి చెందిన లక్కోజు శేషాద్రి కుమారుడు రిషిరామ జన్మదినాన్ని పురస్కరించుకొని 70 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, కాపీ రైటింగ్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ లు చాక్లెట్లు బిస్కెట్లు లను పాఠశాల హెచ్‌ఎం గోవింద్ కుమార్ కి అందజేయగా వాటిని మాజీ సర్పంచ్ కోరాడ నాయుడు బాబు, టిడిపి యువ నాయకుడు ఎర్ర బంగారు నాయుడు (బన్నీ), శ్రీ సత్యసాయి ఆదర్శ గ్రామం కోఆర్డినేటర్ డబ్బీరు విజయ్ కుమార్, కన్వీనర్ కోరాడ తమ్ము నాయుడు, కో కన్వీనర్ డిపి రాజు చేతుల మీదుగా పంపించేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం గోవింద్ కుమార్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బుత్తల కుమారి , ఉపాధ్యాయులు, రాజు పాల్గొన్నారు.

## మహిళ హత్య కేసులో నిందితుడు అరెస్టు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



విశాఖ నగరంలోని అక్కయ్యపాలెం,నందగిరి నగర్ లో సంచలనం సృష్టించిన మహిళా హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు గురువారం మధ్యాహ్నం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈస్ట్ ఏసీపీ కే లక్షణా మూర్తి కేసు వివరాలు వెల్లడించారు. అక్కయ్య పాలెం, నందగిరి నగర్ కు చెందిన కావల శ్రావణ సంధ్య(33) అలియాస్ సోనీకి భర్త మణికంఠతో 9 సంవత్సరాల క్రితం వివాహం అయింది. వారికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావడం వలన శ్రావణ సంధ్య గత ఏడు సంవత్సరాలుగా భర్తకు దూరంగా ఉంటుంది. ప్రస్తుతానికి ఆమె భర్త మణికంఠ రాయగడలో ఉంటున్నాడు. ఈ తరుణంలో బుధవారం సాయంత్రం శ్రావణ సంధ్యను అదే వీధిలో ఉంటున్న కార్పెంటర్ శ్రీను పదునైన కత్తితో దాడి చేసి మెడ పైన కోసి వేయడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే ఆమె మృతి చెందింది. అనంతరం నిందితుడు సంఘటనా స్థలం నుండి పారిపోగా కొద్ది గంటల వ్యవధిలోనే పోలీసులు శ్రీనును అదుపులోకి తీసుకున్నారు. మృతురాలు అక్క దేవి సంతోషి కుమారి ఫిర్యాదు మేరకు పోలీసులు మర్డర్ కేస్ నమోదు చేశారు. మృతురాలు శ్రావణ సంధ్య, నిందితుడు శ్రీనుకి గత ఎనిమిది నెలలుగా బైక్ పార్కింగ్ విషయంలో గొడవలు ఉన్నట్టు ఏసిపి లక్షణామూర్తి వెల్లడించారు. అందులో భాగంగా మృతురాలు బైక్ సీట్ కవర్ను నిందితుడు కోసివేయడం, ఇద్దరి మధ్య గొడవ ప్రారంభమైందని ఆయన చెప్పారు. అప్పటినుండి ఇద్దరికి తరచూ గొడవలు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం తన జేబులో ఉన్న షార్ప్ (పదునైన) కత్తితో మృతురాలి పీక కోసి శ్రీను హత్య చేసినట్టు వివరించారు.ఈ సమావేశంలో సీఐ ఉమాకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ముందుగానే పోలీసులు చర్యలు తీసుకుని ఉంటే నిండు ప్రాణం బలయ్యేది కాదు కొద్ది నెలలుగా తనతో శ్రీను గొడవ పడుతూ, అసభ్యకరంగా మాట్లాడుతున్నాడని మృతురాలు శ్రావణి సంధ్య ఫోర్త్ టౌన్ పోలీసులను పలుమార్లు ఆశ్రయించి గోడు చెప్పుకుందని స్థానికులు చెబుతున్నారు. సకాలంలో ఫోర్త్ టౌన్ పోలీసులు స్పందించి నిందితుడు శ్రీనును అదుపులోకి తీసుకొని చర్యలు తీసుకుని ఉంటే ఓ నిండు ప్రాణం బలయ్యేది కాదని కుటుంబ సభ్యులు వాపోతున్నారు.. మహిళలపై జరుగుతున్న అత్యాచారయత్నాలు, కిడ్నాపులు, దాడులు, వేధింపులు, ఈవ్ టీజింగ్ తదితర కేసుల విషయంలో పోలీసులు నేరస్తులపై ముందుగానే చర్యలు చేపట్టినట్లయితే శ్రావణి సంధ్య లాంటి మహిళ నిండు ప్రాణం పోయి ఉండేది కాదని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

*బాణ సంచా నిల్వలు, దుకాణాల ఏర్పాటు, అమ్మకాలలో*

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలే

*పొందిన ఫ్యాక్టరీ లేదా కంపెనీ నుండి అనుమతి పొందాలి.పటాకుల విక్రేతలు "గ్రీన్ క్రాకర్స్ " మాత్రమే కొనుగోలు చేసి అమ్మాలి. గ్రీన్ క్రాకర్స్ అమ్మే అన్ని దుకాణాలు ప్రతి దుకాణం మధ్య 10 అడుగుల దూరం పాటించాలి.కొనుగోలుదారులు దుకాణాల ముందు నిర్వహించే క్యూలో సరైన దూరం పాటించాలి. దీపావళి రోజున క్రాకర్స్ వాడకం , పేల్చడం 2 గంటలకు మాత్రమే పరిమితం చేయబడిందనీ కొనుగోలుదారులకు స్పష్టంగా చెప్పాలి, అంటే రాత్రి 8 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు. దీపావళి వేడుకల సమయంలో కొనుగోలుదారులు హ్యాండ్ శానిటైజర్లను ఉపయోగించకూడదని, శానిటైజర్లకు బదులుగా సాధారణ సబ్బులను ఉపయోగించాలని కూడా సూచించాలి. పేలుడు పదార్థాల నిబంధనలు, 2008లోని నిబంధన 86(3) ప్రకారం, ప్రస్తుత బాణసంచా ప్రాంగణాలకు 15 మీటర్ల లోపు కొత్త లైసెన్సులు మంజూరు చేయకూడదు.ప్రతిపాదిత బాణసంచా దుకాణాన్ని లైసెన్స్ మంజూరు చేసే ముందు తనిఖీ చేయవచ్చు మరియు పేలుడు పదార్థాల నియమాలు, 2008లోని నియమం 128లో వివరించిన విధంగా సమర్థ అధికారం ద్వారా కాలానుగుణంగా తనిఖీ చేయవచ్చు. 22.ప్రజా భద్రత దృష్ట్యా, భారతదేశ ప్రభుత్వంలోని చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్ప్లోజివ్, పెట్రోలియం అండ్ ఎక్స్ క్లూజివ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ నాగ్పూర్ వారిచే జారీ చేయబడిన ఖిహెచ్చరికలుఖి చేయదగినవి, చేయకూడనివి లతో కూడిన, బాణసంచాను నిర్వహించేటప్పుడు తీసుకోవలసిన భద్రతా చర్యల కాపీని తాత్కాలిక లైసెన్సుల దరఖాస్తుదారులందరికీ పంపిణీ చేయడం జరుగుతుంది. బాణాసంచా అమ్మకందారులు దుకాణాలలో తీసుకోవలసిన పద్ధతులు:లైసెన్స్ నిబంధనల ప్రకారం అధికార పరిధిలోనే అమ్మకం జరుగవలెను.భవనం యొక్క గ్రౌండ్ ఫ్లోర్లో దుకాణాలు ఇతర భాగాల నుండి పూర్తిగా వేరుచేయబడి ఉండాలి మరియు దుకాణానికి బహిరంగ ప్రాంతం నుండి ప్రత్యేక ప్రవేశ మార్గం మరియు నిష్క్రమణ మార్గం ఉండాలి, మరియు తలుపులు బయటికి తెరుచుకోవాలి.పేలుడు పదార్థాలు నిల్వ చేయడానికి మరియు విక్రయించడానికి లైసెన్స్ పొందిన దుకాణం, పేలుడు పదార్థాల నిబంధనలు2008లోని నియమం 86 ప్రకారం, అటువంటి ప్రాంగణం నుండి లేదా ఏదైనా ప్రాంగణం నుండి కనీసం 15 మీటర్ల దూరాన్ని నిర్వహించాలి.అగ్నిమాపక సేవలకు దుకాణం అందుబాటులో ఉండాలి.ఏర్పాటు చేయబడిన అవుట్‌లెట్‌లు సరైన విశాలమైన మార్గాలతో, ప్రత్యేక ప్రవేశ , నిష్క్రమణ మార్గాలను కలిగి ఉండాలి. నిష్క్రమణ ప్రత్యక్షంగా, అడ్డంకులు లేకుండా మరియు ప్రతి ఒక్కరూ సురక్షితంగా నిష్క్రమించేంత వెడల్పుగా ఉండాలి.దుకాణంలో విద్యుత్ ఉపకరణం లేదా బ్యాటరీ లేదా నూనె దీపాలు లేదా స్పార్క్‌లను ఉత్పత్తి చేయగల సారూప్య పరికరాలు ఉండకూడదు.లైసెన్స్ పొందిన ఫ్యాక్టరీ నుండి అధీకృత పేలుడు పదార్థాల జాబితాలో పేర్కొన్న విధంగా అధీకృత బాణసంచా కొనుగోలు చేయాలి.బాణసంచా అమ్మకం లైసెన్స్ ప్రకారం ఉండాలి. ఆవరణలో అత్యవసర సమయంలో తీసుకోవలసిన విధానాల గురించి లైసెన్సు దారుడు , ఉద్యోగి అవగాహన కలిగి ఉండాలి.వెంటిలేషన్, అగ్నిమాపక యంత్రాలు, ఇసుక సంచులు, నీటి తొట్టెలు తగినన్ని అమర్చాలి.అవుట్‌లెట్‌లు వేడి ఎండ, వేలాడుతున్న విద్యుత్ వైర్లు, మండే వస్తువులు మొదలైన వాటికి దూరంగా ఉండాలి.పటాకులను వేర్వేరు షెల్ఫ్ లలో ఉంచాలి.ప్రతి దుకాణంలో జాగ్రత్తలు మరియు హెచ్చరిక సూచనలను ప్రదర్శించాలి మరియు వినియోగదారులకు హెచ్చరిక సూచనల ప్రతిని పంపిణీ చేయాలి.వయస్సు 18 సంవత్సరాల కంటే తక్కువ ఉన్న వ్యక్తులకు క్రాకర్ల అమ్మకం చేయకూడదు.బాణసంచా మండని పదార్థాలతో తయారు చేయబడిన షెడ్‌లో ఉంచాలి, అనధికార వ్యక్తులు దానిలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి దానిని మూసివేసి భద్రపరచాలి. బాణసంచా నిల్వ మరియు అమ్మకం కోసం షెడ్లు ఒకదానికొకటి కనీసం మూడు మీటర్ల దూరంలో మరియు ఏదైనా రక్షిత పని నుండి యాభై మీటర్ల దూరంలో ఉండాలి. షెడ్లు ఒకదానికొకటి ఎదురుగా ఉండకూడదు. షెడ్‌లో లేదా షెడ్‌ల సురక్షిత దూరంలో ఆయిల్ బర్నింగ్ లాంప్‌లు, గ్యాస్ ల్యాంప్‌లు లేదా నేకెడ్ లైట్లు ఉపయోగించకూడదు. విద్యుత్ లైట్లు ఉపయోగిస్తే, గోడకు లేదా సీలింగ్ కు బిగించాలి, ఫ్లెక్సిబుల్ వైర్ ద్వారా వేలాడదీయకూడదు. ప్రతి దుకాణానికి స్విచ్ బోర్డు ను గోడకు గట్టిగా బిగించాలి మరియు మొత్తం దుకాణనికి ఒక మాస్టర్ స్విచ్ ఉంచాలి.ఏ షెడ్ నుండి అయినా కనీసం యాభై మీటర్ల దూరంలోపు బాణసంచా ప్రదర్శనను అనుమతించకూడదు.ఒక క్లస్టర్‌లో నిర్దిష్ట సంఖ్యలో కంటే ఎక్కువ దుకాణాలను అనుమతించకూడదు.పెద్ద కమ్యూనిటీ హాళ్లు లేదా కల్యాణ మండపం లేదా సామూహిక సమావేశ స్థలాలలో బాణసంచా ప్రదర్శన అమ్మకాలకు ఎన్‌ఓసి జారీ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి.అవుట్‌లెట్‌లు వేడి ఎండలకు గురికాకుండా, వేలాడుతున్న విద్యుత్ వైర్లు, మండే వస్తువులు మొదలైన వాటికి దూరంగా ఉండాలి. సంబంధిత అధికారులు పేర్కొన్న నియమాలు మరియు నిబంధనలను తప్పకుండా పాటించాలి. ఎలాంటి మార్పులు చేయరాదు.అమ్మకం లైసెన్స్ నిబంధనల ప్రకారం అధికార పరిధిలోనే జరుగుతుంది.అవుట్‌లెట్‌లో అమ్మకపు పనులు నిర్వహించే అగ్నిమాపక వర్క్‌షాప్‌లలో నలుగురికి మించి అనుమతించబడదు. బాణసంచా దుకాణాలు ఉన్న ప్రాంతాలలో, వాటి యజమానులతో కలిసి బాణసంచా దుకాణాలు ఉన్న ప్రాంతాలలో జనసమూహాన్ని నియంత్రించాలి.బాణసంచా దుకాణం నిరంతరం కాపలాలో ఉండాలి.దుకాణంలో ఎప్పుడూ లైసెన్స్ పొందిన పరిమాణం కంటే ఎక్కువ టపాసులు (ఫైర్‌వర్క్స్) ఉండరాదు. బహిరంగంగా బాణసంచా ప్రదర్శన సమయంలో తీసుకోవలసిన పద్ధతులు : లైసెన్సుదారుడు బాణసంచా ప్రదర్శన నిర్వహించడానికి ముందు కనీసం ఏడు రోజుల ముందుగానే లైసెన్సింగ్ అధికారికి తెలియజేయాలి. స్థానిక అధికారులు, యజమాని లేదా వారి ఏజెంట్ నుండి సమ్మతి పొందకపోతే ఆసుపత్రి, నర్సింగ్ హోమ్, పాఠశాలల నుండి 250 మీటర్ల పరిధిలో ఎటువంటి బాణసంచా కాల్చకూడదు.అగ్నిమాపక అధికారులతో సంప్రదించి తగినంత అగ్నిమాపక పరికరాలు, సౌకర్యాలు మరియు ప్రథమ చికిత్స అందుబాటులో ఉంచాలి ప్రేక్షకులకు మరియు ప్రదర్శన జరిగే ప్రాంతానికి మధ్య కనీసం 100 మీటర్ల దూరం ఉండాలి. అధీకృత బాణసంచా మాత్రమే ఉపయోగించాలి. అటువంటి బాణసంచా చెల్లుబాటు అయ్యే లైసెన్స్ కలిగి ఉన్న వ్యక్తుల నుండి నేరుగా కొనుగోలు చేయాలి. 6.బాణసంచా కాల్చే ప్రదేశంలో ప్రత్యేక ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లను కేటాయించాలి. తగినంత ఇసుక బకెట్లు, నీరు, అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలి. అనధికారిక బాణాసంచా నిల్వ చేస్తున్నారనే అనుమానం ఉంటే సమాచారం ఇవ్వండి: సీపీ శంఖబ్రత బాగ్చి నగరవాసులు వారివారి పరిసరప్రాంతాలలో అనధికారిక బాణాసంచా నిల్వ చేస్తున్నారనే అనుమానం ఉంటే నేరుగా డయల్ 100/112 కు గాని, సీపీ ఫోన్ నెంబర్ 7995095799 గాని లేదా దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్ కి సమాచారం అందించాలని అలా సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచి ,అనధికారిక బాణాసంచా నిల్వ చేస్తున్నవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయనీ సీపీ శంఖబ్రత బాగ్చి విజ్ఞప్తి చేశారు.*

## ఇంటింటి చెత్త సేకరణలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి

- గృహాలు, అపార్ట్మెంట్ల నివాసితులు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి
- జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్‌వి నరేష్ కుమార్

**విశాఖపట్నం అక్టోబర్ 15, ప్రభాతవార్త**



మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో ప్రతి గృహము, అపార్ట్మెంట్ల నివాసితులు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, ఇంటింటి చెత్త సేకరణలో ప్రజలు అవగాహన కలిగి భాగస్వామ్యంతో విశాఖ నగర అభివృద్ధికి, పరిసరాల పరిశుభ్రత కు ,పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్ ప్రజలకు బుధవారం పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ప్రధాన వైద్యాధికారి మాట్లాడుతూ నిత్యం జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులు ప్రతి ఇంటి నుండి వ్యర్థాలను సేకరిస్తూ క్లాప్ వాహనాల ద్వారా తరలించడం జరుగుతున్నదని , ఈ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నూరు శాతం నిర్వహించేందుకు జీవీఎంసీ నిరంతర చర్యలు చేపట్టిందన్నారు. నగరంలో నిత్యం 610 క్లాప్ వాహనాలు, 65 ఈ ఆటోల ద్వారా ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించడంతోపాటు 1100 డంపర్, కాంపాక్టర్ బిన్స్ సేకరణ తరలింపు ప్రక్రియ నిత్యం జీవీఎంసీ జరుపుతోందన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి నిత్యం తమ ఇంటికి వచ్చే క్లాప్ వాహనాలకు సేకరించిన వ్యర్థాలను అందించాలని, లేదా దగ్గర్లో ఉన్న డంపర్ బిన్ను, కాంపాక్టర్ బిన్ లలో వ్యర్థాలను వేసి విశాఖ నగర పరిశుభ్రతకు సహకరించాలని ప్రధాన వైద్యాధికారి తెలిపారు.

## బోయపాలెం హైస్కూల్లో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ దినోత్సవం

**ఆనందపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



ఆనందపురం మండలం బోయపాలెం హైస్కూల్లో మ్యాజిక్ బస్సు ఆధ్వర్యంలో గురువారం పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కొండబాబు మాట్లాడుతూ ఏదైనా తినే ముందు, తిన్న తర్వాత, మలవిసర్జన తర్వాత, ఆటలాడిన తర్వాత, పెంపుడు జంతువులను పట్టుకున్న తర్వాత, చిన్న పిల్లల్ని ఎత్తుకునే ముందు సబ్బుతో చేతులను కడుక్కోవాలని తెలిపారు. అలాగే పిల్లలకు ఏడు పద్ధతులులో హ్యాండ్ వాష్ చేయించి వాళ్లకు మెడిమిక్స్ సబ్బులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ కందిపల్లి ఆనంద్ రావు, మ్యాజిక్ బస్సు సిబ్బంది కక్కల రమణమ్మ, మాది బోయిన సాయికుమారి,సిబ్బంది పాల్గొన్నారు.

## మద్దిగ్రామంలో ఘనంగా గౌరమ్మతల్లి అనుపోత్సవం

**పద్మనాభం, అక్టోబరు 16, ప్రభాతవార్త**

మండలంలో మద్దిగ్రామంలో కనకల వారి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి గౌరమ్మతల్లి అనుపోత్సవంను ప్రజలు ఘనంగా నిర్వహించారు.గత తొమ్మిది రోజుల క్రితం కనకల వారి వీధిలో ఉన్న దేవుడింటిలో ప్రతిష్ఠించిన గౌరమ్మతల్లి, నందీశ్వరులను పలు సాంస్కృతిక కార్యక్రమాలు, జానపదపాటలతో తీసుకెళ్లి గ్రామ పడమరన ఉన్న రాజు వెంకటపతిరాజు చెరువులో నిమజ్జనం చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గౌరీ కళ్యాణం ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME సూర్యబాగ్ బ్రాంచ్ (కోడ్ - 63647), సూర్యబాగ్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. Email: sbi.63647@sbi.co.in

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 6(2) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది. (చరాస్తి కొరకు)

టు,
ఋణగ్రహీత'ల చిరునామా: 1. మెస్సర్స్ షిఫా హెల్త్ కేర్, ప్రొప్రయిటర్ : జెబా పర్వీన్, డి.నెం.10-4-1, శ్రీ శ్రీనివాస టవర్స్, ఫ్లాట్ నెం.101, జివిఎమ్‌సి ఎదురుగా, రామ్ నగర్, విశాఖపట్నం - 530002. 2. శ్రీమతి జెబా పర్వీన్, తండ్రి : వారిస్ మొహమ్మద్ అబ్దుల్, ఫ్లాట్ నెం.302, 4వ అంతస్తు, సీషెల్ అపార్ట్‌మెంట్స్, ఆఫీషియల్ కాలనీ, 2వ లైన్, సిఎస్ఆర్ హాస్పిటల్, మహారాణిపేట, విశాఖపట్నం - 530002. హామీదారు: శ్రీమతి జెబా పర్వీన్, తండ్రి : వారిస్ మొహమ్మద్ అబ్దుల్, ఫ్లాట్ నెం.501, 5వ అంతస్తు, ఆరమ్ అపార్ట్‌మెంట్, చిన వాల్తేరు, విశాఖపట్నం (Term Loan Account No: 42476887984)
డియర్ సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సూర్యబాగ్ బ్రాంచ్ (కోడ్ - 63647), విశాఖపట్నం జిల్లా యొక్క అధీకృత అధికారి తేది.30-09-2024న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.24-09-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.52,96,280/- (అక్షరాల యాభై రెండు లక్షల తొంభై ఆరు వేల రెండు వందల ఎనభై రూపాయలు మాత్రమే) + తేది.25.09.2024 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.05.12.2024న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.11-12-2024న (వార్త (తెలుగు) మరియు టైమ్స్ ఆఫ్ ఇండియా (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.30-09-2024 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

చరాస్తి వివరములు
హైపోథికేషన్‌లో ఉన్న మెషినరీ మరియు మెడికల్ ల్యాబ్ ఎక్విప్‌మెంట్.
మెషినరీ వివరములు: 1. Fully automated biochemistry analyser unicorn 230 tests through put complete systems - 1 No's, 2. TMT with soft ware systems with defiprellator 1 No's, 3. 100 MA X-Ray plant with care streem digital X-Ray1 No's, 4. 12 Ch ECG Connect - 2 No's.

తేది: 26-12-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

इंडियन बैंक ఇండియన్ బ్యాంక్
మిథిలపురి ఉడా కాలనీ బ్రాంచ్
ఇం.నెం.హెచ్‌ఐజి - 414, 100 అ.ల మెయిన్ రోడ్డు, మిథిలపురి ఉడా కాలనీ, మధురవాడ, విశాఖపట్నం - 530041. ఫోన్. 0891-2715566

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, మిథిలపురి ఉడా కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై డి.19-11-2025న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, మిథిలపురి ఉడా కాలనీ బ్రాంచ్, విశాఖపట్నంకు బకాయి మొత్తం డి.14-10-2025 నాటికి రూ.32,74,936/- (అక్షరాల ముప్పై రెండు లక్షల డెబ్బై నాలుగు వేల తొమ్మిద వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) + తేది.15.10.2025 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీతలు: శ్రీమతి గండెం కరుణ, భర్త : శ్రీ గండెం కిరణ్ ఫణిరాజ్, డి.నెం.16-23-8, పిఎన్ కాలనీ, 10వ లైన్, శ్రీకాకుళం - 532005. శ్రీ గండెం కిరణ్ ఫణి రాజ్, తండ్రి : శ్రీ వెంకట రమణ మూర్తి, డి.నెం.16-23-8, పిఎన్ కాలనీ, 10వ లైన్, శ్రీకాకుళం - 532005.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| [illegible] 177/9, 177/7 పార్ట్ మరియు 177/11 లోని 2952.72 చ.గజాలు లేదా 2468.86 చ.మీ.ల మొత్తం విస్తీర్ణంలో 271.5 చ.గజాలు లేదా 227 చ.మీ.ల ... 39.5 చ.గజాలు లేదా 33.02 చ.మీ.ల ... 985 చ.అ.లు ... 80 చ.అ.ల కార్ పార్కింగ్ ... సర్వీస్ కనెక్షన్ నెం.116515C011 003799 గల ఫ్లాట్ నెం.312 ... ఫ్లాట్ నెం.313 [illegible] ఆస్తి ఐడి నెం.: IDIB30260992061 | రూ. 34,11,000/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల పదకొండు వేల రూపాయలు మాత్రమే) | రూ. 3,41,100/- (అక్షరాల మూడు లక్షల నలభై ఒక్క వేల ఒక వంద రూపాయలు మాత్రమే) | 19-11-2025 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : డి.18.11.2025 & సాయంత్రం గం.5:00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారి వెబ్‌సైట్ (www.psballiance.com) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు M/s PSB Alliance హెల్ప్‌డెస్క్ నెం. 8291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి psba@psballiance.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి https://ebkray.in/eauction-psb/bidder-registration సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ebkray.in ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 నందు సంప్రదించండి. https://ebkray.in/eauction-psb/bidder-registration లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.
గమనిక : ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీ, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరాలు మరియు చట్టపరమైన/నాన్ స్టాట్యూటరి బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరాలు కొనుగోలు దారే భరించవలెను.
ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి,
తేది : 15-10-2025 ఇండియన్ బ్యాంక్

Main tab page 6_Main tab page 6.qxd 10/17/2025 12:31 AM Page 1



## రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో.. చెత్త వేస్తే కఠిన చర్యలు..

**- నివాసితులు, వ్యాపారులు వ్యర్థాలను డస్ట్ బిన్లలో వేరుచేయాలి**

**- క్లాప్ వాహనాలకు మాత్రమే అందించి సహకరించాలి: జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

**విశాఖపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



రోడ్లపై లేదా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. ప్రతి ఇంటి నుంచి రోజువారీ చెత్తను క్లాప్ వాహనాలకు మాత్రమే అప్పగించి, నగర పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలన్నారు. గురువారం తన పర్యటనలో కమిషనర్ 3, 4 జోన్ల పరిధిలోని 17, 20, 22, 29 వార్డుల్లో పారిశుద్ధం,పరిశుభ్రత పనులను పరిశీలించారు. రోడ్లు, బహిరంగ ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. జోన్-3 పరిధిలో మద్దిలపాలెం జంక్షన్ నుండి స్పెన్సర్స్ జంక్షన్ వరకు రోడ్డుకు కిరువైపులా పరిశుభ్రత పనులను ఆయన పరిశీలించారు. స్పెన్సర్స్ జంక్షన్ వద్ద పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న టిఫిన్ సెంటర్ వద్ద రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయినట్టు గమనించిన కమిషనర్, అసంతృప్తి వ్యక్తం చేసి వెంటనే చెత్తను తొలగింపు చేయించి, బాధ్యులైన షాప్ యజమానులపై జరిమానా విధించాలని శానిటరీ ఇన్స్పెక్టర్కు ఆదేశించారు. శుభ్రత పాటించకపోవడం, దుకాణం ముందు చెత్త బుట్టలు పెట్టకపోవడం పై ఆయన షాపు యజమానిని ప్రశ్నించారు. ఇలాంటి నిర్లక్ష్యం మరలా కనుక జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం 17, 20 వార్డుల పర్యటనలో భాగంగా పెదవాల్తేరు గాంధీ సెంటర్ వద్ద రోడ్డు పక్కన కూరగాయల చెత్త వేస్తూ, పశువులకు ఆహారం పెడుతున్న వ్యక్తిని గమనించిన కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే ఆ చెత్త తొలగించి ప్రదేశాన్ని శుభ్రపరచాలని ఆదేశించారు. నివాసితులు, వ్యాపారులు తమ చెత్తను క్లాప్ వాహనాలకు మాత్రమే ఇవ్వాలని, వాడి పారేసిన కప్పులు, లేదా ఇతర వ్యర్థాలు రోడ్లపై వేయరాదని సూచించారు. చెత్తను నిర్లక్ష్యంగా వేస్తున్న వారిపై జరిమానాలు వసూలు చేయాలని, ఆ ప్రదేశాలను వెంటనే శుభ్రం చేయాలని శా నిటరీ ఇన్స్పెక్టర్కు ఆదేశించారు.అనంతరం జోన్-4లోని 29వ వార్డులో దండు బజార్ వద్ద జీవీఎంసీ వార్డ్ కార్యాలయాన్ని సందర్శించి, పారిశుద్ధ్య సిబ్బంది హాజరును పరిశీలించారు. సిబ్బంది బాధ్యతగా తమ పనులు నిర్వర్తించి నగర పరిశుభ్రతకు నిరంతరం సహకరించాలని ఆయన సూచించారు.

## సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ

**- కలెక్టరేట్ వద్ద జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్**

**విశాఖపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలకు ఊరట కలిగిస్తూ తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలపై అవగాహన కల్పిస్తూ గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద నుంచి సాగిన ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 100 వరకు పాల్గొన్న వాహనాలు ఆర్కే బీచ్, ది పార్క్ హోటల్ మీదుగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానానికి చేరుకున్నాయి. యువత ఉత్సాహంగా బైక్ లు నడుపుతూ సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై ప్రజల్లో అవగాహన కల్పించారు. జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్.సి.హెచ్. శ్రీనివాస రావు, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ దుష్యంత్, రవాణా శాఖ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దళారుల చేతిలో బాణాసంచా దుకాణాలు

**- అన్ని అనుమతులు ఇప్పిస్తామని రూ.30వేలు, రూ.60వేలు**

**- అనధికారిక వసూళ్లు..! - చోద్యం చూస్తున్న అధికారులు**

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



దీపావళి పండగ వచ్చిందంటే కొందరు బ్రోకర్లకు కాసుల పండగే. ఆయా స్టేషన్ల పరిధిలోని ప్రాంతాల్లో బాణాసంచా దుకాణాలు ఇప్పిస్తామంటూ దుకాణదారుల నుండి రూ.30 వేలు నుండి రూ.60 వేల వరకు అనధికారిక వసూలు చేస్తూ ఉంటారు. ఇప్పటికే అక్రమ వసూళ్లను ఈ దళారులు ప్రారంభించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. అన్ని అనుమతులు ఇప్పిస్తామని రూ.30వేలు, రూ.60వేలు అనధికారిక వసూళ్లు చేపడుతున్న అధికారులు చోద్యం చూస్తూ ఉండడం అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది. ఎప్పటిలాగే మూడో పట్టణ పరిధిలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ గ్రౌండ్స్, ఎయిర్పోర్టు పరిధిలోని శాంతినగర్ బి ఆర్ టి ఎస్ రోడ్డు పక్కన, గోపాలపట్నంలోని డి మార్ట్ పక్కన, పెందుర్తి గ్రౌండ్, కంచరపాలెం పరిధిలోని ఐటిఐ జంక్షన్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ కూడలి, తదితర ప్రాంతాల్లో దీపావళి పండగకు బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ దుకాణాలకు సంబంధించి జీవీఎంసీ, అగ్నిమాపక సిబ్బంది, పర్యావరణ, పోలీస్, తదితర శాఖల నుండి అనుమతులు తీసుకోవలసి ఉంటుంది. అయితే కొందరు దళారులు పై అనుమతులను కానుంది దుకాణాలు ఏర్పాటు వరకు అన్నీ తామే చేస్తామని ఆయా పరిధిలోని చోట నాయకులు ఇప్పటికే అక్రమ వసూళ్లు ప్రారంభించారు. స్వతహాగా అనుమతులు తీసుకొని బాణాసంచా దుకాణాలు పెట్టుకుందామన్నా, దళారులను సంప్రదించకపోతే, వారికి దుకాణాలు రాకుండా కూడా చేస్తారు. దీంతో చేసేది లేక ఆ చోట నాయకులను బాణాసంచా దుకాణదారులుఅందరూ ప్రసన్నం చేసుకుంటున్నారు. వాస్తవానికి పాఠశాలలు, విద్యాసంస్థలు, ఆలయాలు, పెట్రోల్ బంకులు, రెసిడెన్షియల్ ప్రాంతాలలో బాణాసంచా దుకాణాలకు అనుమతులు ఇవ్వరాదని ఇటీవల జీవో జారీ అయింది. ఈ దుకాణాల వద్ద పొరపాటున ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినా సరే తమదైన శైలిలో పూర్తి అనుమతులు లేకపోయినా స్థానిక అధికారులను ప్రసన్నం చేసుకొని బాణాసంచా దుకాణాలు ఏర్పాట్లలో మునిగిపోయారు. ఈ అనాధికారిక వసూళ్ల ఫలితం బాణాసంచా విక్రయదారులపై పడే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. బాణాసంచా దుకాణదారులు ఎవరికి ఎటువంటి అనధికారిక డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని పోలీస్, జీవీఎంసీ ఉన్నత అధికారులు చెబుతున్నప్పటికి నరా మామూలే అన్న చందంగా దళారుల (చోటా నాయకుల) హవా కొనసాగుతుంది.

## పెద్దాసుపత్రిలో నీటి కష్టాలు

**- మోటార్ మరమ్మతుల కారణంగానే సమస్య**

**- వార్డుల్లో ఇబ్బందులు పడిన రోగులు, సహాయకులు**

**విశాఖసిటీ, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయినిగా సేవలందిస్తున్న కింగ్ జార్జ్ ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులకు నీటి ఇబ్బంది దులు తప్పలేదు. ఆసుపత్రి లోని ప్రధాన ట్యాంకర్ నీటి సరఫరా చేసే మోటార్లో సమస్య తలెత్తడంతో వార్డుల్లోని రోగులు నానా అవస్థలు పడ్డారు. మంగళవారం సాయంత్రం మోటార్ మరమ్మత్తులకు గురికావడంతో బుధవారం ఉదయం వరకూ వార్డుల్లో నీటి సరఫరా లేకపోవడంతో రోగులు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా సేవాశ్రమం, భావనగర్ బిహెచ్పీ6 వార్డులకు నీరు అందలేదు. దీంతో రోగులంతా మరుగుదొడ్ల సైతం వినియోగించుకునేందుకు నానా ఇబ్బందులు పడ్డారు. అయితే వాస్తవానికి 500 కెఎల్ నీరు జీవీఎంసీ నుంచి సరఫరాగా, స్థానికంగా ఉన్న మోటార్లు, ఇతర వాటి ద్వారా మరో 300కెఎల్ నీరు వినియోగిస్తారు. అయితే ఈ సమస్య పరిష్కారించే విషయంలో ఆసుపత్రి అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని రోగులు, వారి సహాయకులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. అయితే కేజీహెచ్ అధికారులు మరమ్మత్తులకు గురైన మోటార్ స్థానంలో మరో మోటార్ ఏర్పాటు అందుబాటులోకి తీసుకువచ్చినప్పటికీ అది సరిపోకపోవడంతో, బుధవారం ఉదయం మరో మోటార్ అమర్చారు.అప్పటి నుంచి మోటార్ పూర్తిగా వినియోగంలోకి రావడంతో కాస్త ఇబ్బందులు తగ్గుముఖం పట్టాయి.వాటర్ ట్యాంక్ లేకపోవడమే అసలు సమస్యవుడేళ్ల చరిత్ర కలిగిన కేజీహెచ్కు ఇప్పటివరకూ నీటిని నిల్వచేసేందుకు అవసరమైనా వాటర్ ట్యాంక్ లేకపోవడం ప్రధాన సమస్యగా చెప్పవచ్చు. అయితే ఆసుపత్రికివాల్చిన పనుతులు, ఇతర సదుపాయాల ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ కోరడంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, అడ్మినిస్ట్రేటర్, డిప్యూటీ కలెక్టర్ బీవీ రమణలు రూ.3.5కోట్లతో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి కలెక్టర్కు పంపారు. సిఎస్ఆర్ నిధుల వెచ్చించి ఆయా ట్యాంక్ నిర్మాణం చేపడితే రోగుల కష్టాలు తప్పే అవకాశం ఉంది. చిన్నపాటి మరమ్మత్తులు ఏర్పడిన ఒకటి, రెండు రోజుల పాటు తాగునీరు, ఇతర అవసరాలకు నీటి కోసం ఎదురుచూసే అవకాశం లేకుండా అన్ని వర్గాలు ఉపయోగపడే అవకాశం ఉంది. మరో వైపు ఇప్పటికే ఆసుపత్రిలోని చిన్నపాటి మరమ్మత్తులకు గురైన మోటర్లను సైతం సిద్ధం చేసి యుద్ధప్రాతిపదికన అమర్చే విధంగా తగు చర్యలు తీసుకున్నట్లు అడ్మినిస్ట్రేటర్ బీవీ రమణ తెలిపారు. ప్రస్తుతం బుధవారం ఉదయం నాటికి రోగులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## పద్మనాభం గ్రామంలో ప్రారంభమైన స్వామివారి పవిత్రోత్సవాలు

**పద్మనాభం, అక్టోబరు 16, ప్రభాతవార్త**





పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి పవిత్రోత్సవాలు గురువారం రాత్రి ఆలయ ఈ ఒపిఎల్ఎన్ రాజు ఆధ్వర్యం లో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కుంతీ మాధవస్వామి ఆలయం నుండి వకుళా దేవిని పల్లకీలో పూర్వ సాంప్రదాయ ప్రకారం సంతబయలు వద్దకు తీసుకెళ్లి ,అక్కడ పుట్టమన్నునుతో మేథినీదేవి చిత్రపటంను అలంకరించి అర్చకులు విష్వక్సేనపూజ, పుణ్యాహ వచనం నిర్వహించారు. అనంతరం పుట్టమన్నును ఆలయానికి తీసుకెళ్లి పాలికలలో అంకురాలను వేసారు. ముందుగా స్వామివారికి అర్చుకులు ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమం నాయకులు టి పద్మనాభం, ఎర్రినాయుడు, పైడిరాజు, నర్సింహనాయుడు, అన్నమయ్య, భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బృందం గ్రామ సందర్శన

**ఆనందపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



ప్రభుత్వ ఆదేశాలు మేరకు మండలం లోని గొట్టిపల్లి ఉన్నత పాఠశాల అధ్యాపక బృందం గురువారం సాయంత్రం గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధాయులు పి. కనకేశ్వర రావు అధ్యక్షతన ఉపాధ్యాయులందరూ గ్రామంలోని పదవ తరగతి చదువుతున్న పిల్లల ఇళ్ళకు వెళ్ళి వారికి అందుతున్న విద్యాసదుపాయాలు, విద్యాభ్యాసనం, పిల్లల హాజరు శాతం, విద్యార్థులు సాధించిన ప్రగతి గురించి తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థుల భవిష్యత్ విద్యాభ్యాసనం గురించి తగు సూచనలు, సలహాలు పిల్లల తల్లిదండ్రులకు తెలియజేసారు. పదవ తరగతిలో పిల్లలు శతశాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తల్లి దండ్రులకు హామీ ఇచ్చారు.

## 10వ తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధనకు ఆర్ వి పురంలో గ్రామ సందర్శన

**పద్మనాభం, అక్టోబరు 16,ప్రభాతవార్త**



పదివ తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించడానికి రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్, డి ఈ ఒ ఆదేశాల మేరకు గురువారం రాత్రి ఆర్వి పురంలో స్ధానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు గ్రామ సందర్శన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఒ రమణ, పాఠశాల హెచ్ ఎం శంకరరావు, ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి పది చదువుతున్న విద్యార్థులు తల్లిదండ్రులను కలిసి ఇటీవల జరిగిన పరీక్ష ఫలితాలను వివరించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు కృష్ణారావు, ఎర్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## దామోదర వ్రతంతో భక్తులకు ముక్తి మార్గం

**ఆనందపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



దామోదర వ్రతాన్ని ఆచరిస్తే భక్తులకు ముక్తి మార్గం లభిస్తుందని హరే కృష్ణ మూవ్మెంట్ అధ్యక్షుడు అంబరీష దాస తెలిపారు. హరే కృష్ణ మూవ్మెంట్ ఆధ్వర్యంలో మండలంలోని గంభీరంలో ఉన్న శ్రీ రాధా మధన మోహన్ మందిరం, హరే కృష్ణ వైకుంఠంలో దామోదర దీపోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దామోదర యశోద కృష్ణ విగ్రహాలకు సంకీర్తనల నడుమ హారతి కార్యక్రమంనిర్వహించారు. యదురాజా దాస ఉపన్యసిస్తూ ప్రతిరోజు శ్రీకృష్ణుని ఆలయాన్ని సందర్శించి నెయ్యి దీపం అర్పించాలన్నారు. వ్యాసమహర్షి రచించిన పద్మ పురాణం లోని దామోదర అష్టకాన్ని ప్రతి రోజు ఆలపించి దానం చేయడంతో పాటు తులసి మాతకు పూజ చేయడం వలన ముక్తి లభిస్తుందని చెప్పారు.

## జాతీయ విశ్వ కళాభూషణ్ పురస్కారం అందుకున్న దుర్గాప్రసాద్ పాండా

**ఆరిలోవ, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



శ్రీకాకుళం జిల్లా జొన్నలపాడు గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ పండాకు హైదరాబాద్ త్యాగరాయగాన సభలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ చైర్మన్ వకలా భరణం కృష్ణమోహన్ చేతుల మీదగా జాతీయ విశ్వ కళా భూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. పదేళ్ల ఎంతో సాధన చేసి ప్రతి దైవ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఎన్నో కార్యక్రమాలు చేస్తూ తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు సాధించి డివోషనల్ సింగర్ గా, యూట్యూబ్ ఫేమస్ గాయకుడిగా ప్రజల ఆదరభిమానాలు పొందడంతో ఈ పురస్కారం లభించింది. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు రాష్ట్ర చైర్మన్ పోలోజు రాజకుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ పాండా, బ్రహ్మశ్రీ డాక్టర్ దైవిజ్ఞ శర్మ, రాష్ట్ర జాతీయ గౌరవ అధ్యక్షులు డాక్టర్ రంగిశెట్టి రమేష్, బ్రహ్మశ్రీ డాక్టర్ వంగాల శాంతి కృష్ణ ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని కర్నూలు బహిరంగ సభ విజయవంతం


**విశాపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



కేఎన్ఆర్ సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పేరుతో సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గురువారం ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న కర్నూలు బహిరంగ సభ విజయవంతం అయ్యిందని బీజేపీ రాష్ట్ర మీడియా పేనలిస్టు గాజువాక ఇంచార్జి కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందుగా శ్రీశైలం మల్లన్న సేవలో పాల్గొన్న ప్రధాని మోదీ ,మహారాజా చత్రపతి శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారని తెలిపారు. 13430 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభించారని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. జిఎస్టి సరళీకృతం చేసి దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఆర్థికంగా ఎంతో మేలు చేసిన ప్రధాని మోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి ధన్యవాదాలు తెలిపారు. బహిరంగ సభలో పాల్గొన్న బీజేపి కేంద్ర ఉక్కు శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మకి,బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి లోకేష్ బాబుకి, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకి, రాష్ట్ర మంత్రులకు, ఎంపిలకు, శాసనసభ్యులకు కూటమి నాయకులకు, భారీగా పాల్గొన్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యారంగంలో ఎంవి రావు కు అరుదైన గౌరవం

**ఆరిలోవ,అక్టోబర్16, ప్రభాతవార్త**



భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ప్రపంచ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న సామాజిక సేవాభం కలిగిన విశాఖ ఆరిలోవకు చెందిన భారతి విద్యా సంస్థ అధినేత ఎమ్ వి రావుకు అరుదైన గౌరవం లభించింది. విజయనగరం జిల్లా గజపతినగరంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీ సత్య సాయి దివ్యమృతము ఆధ్వర్యంలో బాలాజీ విద్యాసంస్థలలో అధికవి నన్నయ్య విశ్వవిద్యాలయము మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ ముత్యాల నాయుడు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ కరస్పాండెంట్ పురస్కార అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి సూర్యప్రకాశరావు, గౌరవ అతిథి టీచర్స్ ఎమ్మెల్సీ గాది శ్రీనివాస నాయుడు పాఠశాల విద్యాశాఖ ఆర్ జేడి బి.విజయభాస్కర్ పాల్గుని వారి చేతుల మీదుగా ఎంవి రావుకు పురస్కార పత్రమును అందచేసినట్లు తెలిపారు. ఈ పురస్కార ప్రధానోత్సవం లో బాలాజీ విద్యాసంస్థల అధినేత పావని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవతా చాటిన పెందుర్తి సీఐ సతీష్ కుమార్

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



మానసిక సమస్యలతో బాధపడుతున్న యువకుడికి ఆశ్రయం కల్పిస్తూ పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ మానవతా చాటారు.విశాఖపట్నం, హెచ్.బి. కాలనీ, సింహాద్రిపురం ప్రాంతానికి చెందిన చింతల ప్రేమ్‌కుమార్ (35) చిన్నప్పటి నుంచే మతిస్థిమితిమి కోల్పోయి జీవనం సాగిస్తున్నాడు. తండ్రి ఇరవై ఏళ్ల క్రితమే అనారోగ్యంతో చనిపోగా, తల్లి ఇటీవల కిడ్నీ వ్యాధితో మరణించడంతో అతను ఏకాకిగా మిగిలిపోయాడు.ప్రేమ్‌కుమార్ పరిస్థితిని గమనించిన పెందుర్తి, సాయి హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు దాడిశ్రీను, ఈ విషయాన్ని పెందుర్తి ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఇన్స్పెక్టర్, పెందుర్తి లోయలో ఓల్డ్ ఏజ్ హోం నిర్వాహకుడు దొడ్డి ప్రకాశ్‌తో మాట్లాడి, ఆ యువకుడికి అచట సురక్షితమైన ఆశ్రయం కల్పించారు.పేద, నిరాధారులు, మానసిక సమస్యలతో బాధపడుతున్న వారిపట్ల ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ చూపిన మానవతా చొరవను స్థానిక ప్రజలు ప్రశంసిస్తున్నారు. పోలీస్ విధులతో పాటు మానవతా విలువలను ఆచరిస్తున్న ఆయన చర్య సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

## లోకేష్‌కి అభినందనల వెల్లువ

**గాజువాక,అక్టోబర్16,ప్రభాతవార్త**



గూగుల్ విశాఖ కి రావడం శుభ పరిణామం అని లోకేష్ ప్రజా శక్తి ఫౌండేషన్ అధ్యక్షులు తులసిరామ్ పేర్కొన్నారు. గాజువాక లో బుధవారం లోకేష్ ప్రజా శక్తి ఫౌండేషన్ అధ్యక్షులు తులసిరామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్ల కార్డులతో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అభినందనలుతెలియజేసారు. ఈ సందర్భంగా తులసిరామ్ మాట్లాడుతూ ఇలాంటి సంస్థలు మరిన్ని తీసుకురావాలని అన్నారు.నిరుద్యోగ యువతీ యువకులకు ఎంప్లాయిమెంట్ వచ్చేలాగా,ఐటీ సెక్టర్లో ఐదు లక్షల మందికి ఉపాధి కల్పించేలాగా ఏర్పాటు చేసిన నారా లోకేష్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ,లోకేష్ అభిమానులుగా లోకేష్ ప్రజా శక్తి ఫౌండేషన్ తరపున ఆయనకి శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నామని అధ్యక్షులు చదరం తులసిరాం తెలిపారు.ఈ కార్యక్రమంలో లోకేష్ ప్రజా శక్తి ఫౌండేషన్ ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

## తల్లుల ఆరోగ్యంతోనే ప్రయోజకలైన బిడ్డలు

**పద్మనాభం, అక్టోబరు16, ప్రభాతవార్త**



ప్రతి తల్లి అరోగ్యంగా ఉంటేనే సమాజానికి ప్రయోజకలైన బిడ్డలను అందిస్తారని మండ విద్యాశాఖ అధికారి పొన్నగంటి రమణ అన్నారు. గురువారం వెలుగు కార్యాలయం లో ఐ సి డి ఎస్ పి ఒ ఎం శ్రీదేవి ఆధ్వర్యంలో 8 వ పోషణ మాసం వేడుకలు ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రమణ మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు పోషక విలువల గల ఆహారం తీసుకోవడమే కాకుండ ఆధ్యాత్మిక పుస్తకాలను చదవాలని అన్నారు.ఈ తల్లుల అవగాహన కొరకు పలు రకాల ఆహార పదార్థాలతో ఏర్పాటు చేసిన ఆహార ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అలాగే 12 మంది గర్భిణిలకు శీమంతం చేసారు. ఈ కార్యక్రమం లో టీడీపీ అధ్యక్షుడు కె.రమణ, ఎంపీటీసీ కె.లక్ష్మి,నాయకులు దామోదరరావు,ఎర్రినాయుడు, సురేష్, నాగు, సూపరవైజర్లు పార్వతీ, జెనీలియా బేగం, అంగనవాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత ప్రత్యేక లక్ష్యంతో ముందుకు సాగాలి

**- యువజనోత్స కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**విశాపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



యువత ప్రత్యేక లక్ష్యంతో ముందుకు సాగాలని, అలా కాని పక్షంలో జీవితంలో ఏమీ సాధించలేమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసద్ అన్నారు. నీతి, నిజాయితీగా, మంచి పౌరుడుగా ఉండాలని, సమాజానికి భారం కాకుండా బ్రతకాలని హితవు పలికారు. జీవితంలో ఎదిగేందుకు నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. కష్టపడకుండా ఏదీ రాదని, ఒకవేళ వచ్చినా ఎక్కువ కాలం నిలవదని అన్నారు. ఏదొక ప్రత్యేక లక్ష్యం పెట్టుకొని దాని సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. సెట్విస్, ఎన్.వై.కె. ఆధ్వర్యంలో కృష్ణా కాలేజీలో గురువారం జరిగిన యువజనోత్సవాల్లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని యువతకు సందేశం అందించారు. చదువుతో పాటు కళలపై కూడా యువత దృష్టి సారించాలని, జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు శ్రమించాలని సూచించారు. తాత్కాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలు పెట్టుకోవాలని, సింగిల్ పాయింట్ నినాదంతో పని చేయాలని హితవు పలికారు. మనం పెట్టుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏయే పనులు చేయాలో నిర్ణయించుకోవాలన్నారు. నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. పత్రికలు, పుస్తకాలు చదవాలని, మంచి చేతిరాతను అలవర్చుకోవాలని చెప్పారు. సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, మంచికి ఉపయోగించుకోవాలని, బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన వివిధ పోటీల్లో, కార్యక్రమాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.కార్యక్రమంలో సెట్విస్ సీఈవో కవిత, యూత్ ఆఫీసర్ మహేశ్వరరావు, కృష్ణా కాలేజీ ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గుదలపై ప్రజలకు అవగాహ మాధవధార

**విశాపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



అక్టోబర్ 16సూపర్ జీఎస్టీ 2.0 సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం 50వ వార్డు సాయిరాం నగర్ లో ప్రజలకు జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించారు.50వ వార్డు టీడీపీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ పాల్గొని కరపత్రాల పంపిణీతో పాటు ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు.వరప్రసాద్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ వ్యాప్తంగా ప్రజలకు మేలు జరిగిందన్నారు.మధ్య తరగతి కుటుంబంకు జి ఎస్ టి సంస్కరణలతో ఎంతో మేలు జరిగిందన్నారు. కార్యక్రమంలో సి ఓ ఉదయ భాస్కర్,50వ వార్డు వార్డు బీజేపీ అధ్యక్షులు కూన వెంకటరావు,50 వార్డు బిజెపి నాయకురాలు బగాది శ్యామల మూర్తి, బంగారయ్య, శేఖరు, శంకరు, మేరి, శ్రీను, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు అందరూ కలిసి పెద్ద సంఖ్యలో ఇంటింటికి వెళ్లి జీఎస్టీ మీద అవగాహన కల్పించారు.

## సీహెచ్ సీని తనిఖీ చేసిన డీసీహెచ్ఎస్

## జిల్లా అధికారిని పర్యటన గోప్యం ఎందుకో?

**ముంచంగిపుట్టు అక్టోబర్ 16, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేం ద్రం (సీహెచ్సీ)ని డీసీహెచ్ఎస్ డాక్టర్ నీలవేణి గురువారం తనిఖీ చేశారు. ఆమె సీహెచ్సీకి వచ్చిన విషయాన్ని స్థానిక పాత్రికేయులకు కనీస సమాచారం ఇవ్వలేదు. ఆమె సందర్శన వైద్య విధాన్ పరిషత్ అధికారులు రహస్యంగా ఉంచడం పలు విమర్శలకు తావిస్తుంది. ఆమె సందర్శనకు సంబంధించి అందిన వివరాలు ఇలా ఉన్నాయి. వార్డులలోకి వెళ్లి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అలాగే ఆదినారాయణ అనే గిరిజనుడు సకాలంలో వైద్య సేవలు అంద కసీహెచ్సీలో బుధవారం మృతి చెందాడనే విషయం వివిధ పత్రికల్లో రావడంతో దానిపై ఆమె ఆరా తీసినట్లు తెలిసింది. సీహెచ్సీలో ఆదినారాయణ మృతిపై వైద్యులు, వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశంలో వివరాలు సేకరించి, కొంత మం ది వైద్య సిబ్బంది నుంచి వారి అభిప్రాయాలను లెటర్ రూపంలో తీసుకున్నారు. అలాగే ప్రస్తుతం అంబులెన్స్ పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. రోగులకు సకాలం లో వైద్య సేవలు అందించాలని నీలవేణి సూచించారు. జిల్లా స్థాయి అధికారిణి సీహెచ్సీ తనిఖీ రహస్యంగా ఉంచడం వలు విమర్శలకు తావిస్తుంది.

Main tab page 12_Main tab page 12.qxd 10/17/2025 12:32 AM Page 1






# మా గ్రామానికి రహదారి వంతెన నిర్మించండి

**- రహదారి మరియు వంతెన సౌకర్యం లేక జర్రెల కొత్తూరు గ్రామస్తుల ఆవేదన**

**గూడెం కొత్తవీధి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

గూడెం కొత్తవీధి మండలం జర్రెల కొత్తూరు గ్రామానికి రహదారి సౌకర్యం లేదని అధికారులపై గ్రామస్తులు మండిపడ్డారు. మా గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించండి అంటూ పలుమార్లు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తెలియజేయడం జరిగిందని కానీ ఇప్పటివరకు ఎటువంటి స్పందన అధికారుల నుండి రాలేదని గ్రామస్తులు అన్నారు. ప్రభుత్వాలు పాలకులు మారుతున్న మా గ్రామానికి రహదారి సౌకర్యం కోసం పట్టించుకోలేదని పలుమార్లు పత్రికా ప్రకటనలు చేసిన ఏ అధికారి స్పందించలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి లేక గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించాలంటే డోలీమోతలు పరిస్థితి నెలకొందన్నారు. వంతెన లేకపోవడంతో పొరుగు గ్రామాలకు వెళ్లాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వాగు దాటాలని, స్కూలు పిల్లలు సైతం ఇబ్బంది పడుతూ వెళ్లవలసి వస్తుందని మరియు గృహనిర్మాణ పనులు చాలావరకు ఆగిపోయాయని ఇలాంటి సమస్యలు రహదారి పంపిన లేకపోవడంతో గ్రామస్తులు ఎదుర్కొంటున్నారని , ఈ



సమస్య కోసం పంచాయతీలో తీర్మానం చేసి తాత్కాలికంగా వాహనాలు నడపటానికి పంచాయతీ నిధులతో దూరలు వేసి వాటిపై మట్టి పోసి నడవడానికి దారి కల్పించుకోవడం జరిగిందని ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి మరియు వంతెన సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో



సర్పంచ్ వీరోజ్ నాగరాజు, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరి విష్ణుమూర్తి, పంచాయతీ అధ్యక్షులు చిక్కుడు అశోక్ ,కూటమి నాయకులు సంతోష్, రామచంద్రరావు, చిన్నతల్లి, వైసిపి నాయకులు చిన్నబ్బాయి, స్వామినాథం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కోర్సులు : కొత్త నైపుణ్యాలపై అవగాహన

**పాడేరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**




పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్లో గురువారం ఈ ఏడాది నూతనంగా అడ్మిషన్ పొందిన ప్రథమ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులకు " డిగ్రీ కోర్సులపై మరియు కొత్త నైపుణ్యాలపై " అవగాహ కార్యక్రమంను నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి సెల్ ఫోన్ కి దూరంగా ఉండి, ప్రతిరోజు కొత్త కొత్త టెక్నిక్స్ ను, నైపుణ్యాలను నేర్చుకోవాలని సూచించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన అరుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటర్ పూర్తి చేసి, ఇప్పుడు మీ పేరు ప్రక్కన ఒక డిగ్రీ ఉంటుందని, సోషల్ మీడియాకు దూరంగా ఉండి, ఇప్పటి నుంచే కెరియర్ పై దృష్టి సారించాలని తెలియజేశారు. మరొక ముఖ్య అతిథి నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థినీ, విద్యార్థి ప్రతిరోజు కొత్త కొత్త విషయాలను తెలుసుకోవడానికి ప్రయత్నం చేయాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్కిల్స్ హబ్స్ ను నిరంతరము ఉపయోగించుకోవాలని, యువతీ యువకులు చదువుపై దృష్టి కేంద్రీకరించాలని, బాగా చదువుకుంటే చదువు మాత్రమే మీ యొక్క దిశా దశను మార్చగల సత్తా ఉందని, కాలము వృథా చేయకుండా నైపుణ్యాలు ను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి ఎన్ రసూల్, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్, ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి గౌరీ శంకర్రావు, కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ., 3 లక్షల విలువైన ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభం

**పాడేరు,అక్టోబర్16, ప్రభాతవార్త**



గిరి కైలాస క్షేత్రం పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఏర్పాటు చేసిన ఆలయ అభివృద్ధి పనులను ఘనంగా ప్రారంభించారు. సత్యవరపు రామచంద్రరావు,సునీత, వాసవి హార్డ్వేర్, ఉప్పల వెంకటరత్నం, వైదేహి గుప్తా హార్డ్వేర్ షాప్ అరకు, వెంకటస్వామి ప్రభావతి దంపతులు (నాని ట్రైల్స్) పాడేరు వారి సహాయంతో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసవి డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ శ్రీనాథ్ శ్రీను, సీనియర్ ప్రెసిడెంట్ ఉడా త్రినాధరావు, దోకోవర్తి నాగ అప్పలరాజు, నాని, నానాజీ, వాసవి క్లబ్, వాసవి సభ్యులు వాసవి వనిత క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు, పాడేరు,గిరి కైలాస క్షేత్ర ఆలయ ప్రధాన కార్యదర్శి, ఉప్పల వెంకటరత్నం, ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు కొట్టగుల్లి రమాదేవి, కొట్టగుల్లి రామారావు, సిద్దాబాతి కొండలరావు, బెహర నాని, పాల్గొన్నారు.

## చెకుముకి పోటీల ద్వారా విద్యార్థులు తమ మేధస్సు పెంచుకోవచ్చు

**- యు.టి.ఎఫ్ నేత సోడె.నాగేశ్వరరావు**

**వి.ఆర్.పురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



చెకుముకి పోటీల ద్వారా విద్యార్థులు తమ మేధస్సు పెంచుకోవచ్చని, యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి సోడె.నాగేశ్వరరావు స్పష్టం చేశారు. జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో 18 వ తేదీన నిర్వహించనున్న చెకుముకి సైన్స్ పోటీలను యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి సోడె.నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని రేఖపల్లి కస్తూర్ భా గాంధీ గురుకుల పాఠశాల, సున్నంవారిగూడెం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, సోములగూడెం గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాల, వి.ఆర్.పురం జిల్లా పరిషత్ పాఠశాలలలో యు.టి.ఎఫ్ నాయకులు పర్యటించారు. 18వ తేదీన నిర్వహించనున్న చెకుముకి పోటీలకు సంబంధించిన ప్రశ్న పత్రాలను వారు విద్యార్థిని, విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా యు.టి.ఎఫ్ నేతలు నాగేశ్వరరావు, పాయం. కన్నారావు లు మాట్లాడారు. 2025 సైన్స్ సంబరాల్లో భాగంగా నిర్వహించబోతున్న పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలు, పరీక్షల పట్ల విద్యార్థుల్లో ఉండే భయాన్ని తొలగించి, రానున్న రోజుల్లో జరిగే అన్ని రకాల పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయుటకుని ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థిని, విద్యార్థులు చెకుముకి సైన్స్ పరీక్షల్లో పాల్గొని తమ తమ ప్రతిభను చాటుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో యు.టి.ఎఫ్ వి.ఆర్.పురం మండల అధ్యక్షులు వి.వి.చారి, ఆ సంఘం ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పీఎం జన్మన్ గృహాల నిర్మాణాలపై ఎంపీడీవో సమీక్ష

**గూడెం కొత్త వీధి అక్టోబర్ 16, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండలంలోని ప్రధానమంత్రి జన్మాన్ పథకం కింద నిర్మాణం జరుగుతున్న గృహాలు డిసెంబర్ 31 లోగా పూర్తి చేయాలని గూడెం కొత్త వీధి ఎంపీడీవో రమణబాబు కోరారు గూడెం కొత్త వీధి మండల అభివృద్ధి కార్యాలయంలో జరిగిన హౌసింగ్ సమీక్ష సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని పీఎం జన్మకు సంబంధించి ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా గృహాల నిర్మాణాన్ని చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే హౌసింగ్ ఏఈని సంప్రదించాలని సకాలంలో ఇల్లు పూర్తి చేసుకోవాలని పిఎం జన్మన్ పథకాన్ని లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ పసుపులేటి లక్ష్మీ విమల జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీఓ రాంప్రసాద్ వర్క్ ఇన్స్పెక్టర్లు సూరిబాబు,పడాలు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బాణ సంచా షాపులకు అనుమతులు పొందాలి

**- అడిషనల్ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా**

**చింతూరు /మోతుగూడెం, అక్టోబరు 16, ప్రభాతవార్త**



దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా విక్రయం కోసం అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని చింతూరు అడిషనల్ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా తెలిపారు. అక్రమంగా అనుమతులు లేకుండా బాణ సంచా విక్రయం జరిపితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బాణసంచా అమ్మకం దారులు ముందుగానే అనుమతులు పొందడం ద్వారా ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా చట్టబద్ధంగా విక్రయాలు జరపవచ్చునని అడిషనల్ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా పేర్కొన్నారు.

## నేటి నుండి సర్పంచులకు, కార్యదర్శులకు రెండు రోజుల శిక్ష

**కొయ్యూరు అక్టోబర్ 16 ప్రభాతవార్త**



ఈనెల 17, 18 తేదీలలో రెండు రోజులపాటు మండలంలోని పంచాయతీ సర్పంచులకు, పంచాయతీ కార్యద ర్శులకు పంచాయితీ ఆదాయ వనరుల మార్గాలపై శిక్షణ ఇవ్వనున్నట్టు ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావు గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని నూతన మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించ నున్న ఈ రెండు రోజుల శిక్షణా కార్యక్రమానికి మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు విధిగా హాజరుకావాలని ఆయన ఈ ప్రకటనలో వెల్లడించారు.

## మాతృమూర్తికి ఘన నివాళి.. మొక్కలు పంపిణీ చేసిన తనయుడు..!

**కొయ్యూరు అక్టోబర్16 ప్రభాతవార్త**



మరణించిన మాతృమూర్తికి ఘనంగా నివాళులర్పించడంలో భాగంగా తన తల్లి పెద్దకర్మ సందర్భంగా మండల టిడిపి నేత అనిశెట్టి చిరంజీవి పలువురికి మొక్కలు పంపిణీ చేశారు. ఈనెల 6న మండల టిడిపి నేత అనిశెట్టి చిరంజీవి తల్లి అనిశెట్టి సత్యవతి ఆకస్మికంగా మృతి చెందగా గురువారం కొయ్యూరు గ్రామంలో పెద్దకర్మ ఏర్పాటు చేసి పలువురికి మొక్కలు పంపిణీ చేయడంతో తన తల్లి పట్ల ఉన్న ప్రేమాభిమానాలను చాటుకున్నారు. ఇందులో అనిశెట్టి కుటుంబ సభ్యులతో పాటు ఎంపీపీ బడుగు రమేష్ బాబు, నేతలు మేడిబోయిన చక్రరావు, లోతా భీమరాజు, గాడి సత్యనారాయణ, కొర్రు రామమూర్తి అన్ని రాజకీయ పార్టీల నేతలు , ఉద్యోగులు, వ్యాపారులు పాల్గొని కీ శే. అనిశెట్టి సత్యవతికి ఘన నివాళులర్పించారు.

## జాయింట్ కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్‌కు ఘన వీడ్కోలు

**- అంకితభావంతో విధులు నిర్వహించి మెరుగైన పాలన అందించారు: కలెక్టర్**

**పాడేరు,అక్టోబర్16, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ్‌కు హృదయపూర్వక వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ, జాయింట్ కలెక్టర్‌గా ఒక సంవత్సరం, పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా ఏడు నెలలు రెండు పదవులను ఒకేసారి నిర్వహించిన డాక్టర్ అభిషేక్ గౌడ్ అనుభవం భవిష్యత్తులో ప్రజలకు మరింత సమర్థవంతమైన పాలన అందించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. నర్సీపట్నం నియోజకవర్గం, కోటవురట్ల మండలంలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన 89 మంది పిల్లల ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడానికి ఆయన అహోరాత్రులు అంకితభావంతో యుద్ధ ప్రాతిపదికన కృషి చేశారని గుర్తు చేశారు. ఇటువంటి సమర్థవంతమైన అధికారులను జిల్లాకు కేటాయించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ, జాయింట్ కలెక్టర్ ఏదైనా ఒక విషయంపై పూర్తిస్థాయిలో అవగాహన తెలుసుకునే వరకు వదిలిపెట్టే వారు కాదని, ఆయన గొప్ప మార్గదర్శకత్వం మరియు అపారమైన సహాయం అందించారని కొనియాడారు. అసిస్టెంట్ కలెక్టర్ కే. సాహిత్ మాట్లాడుతూ, శిక్షణ తర్వాత ఏఎస్ఆర్ జిల్లాకు పోస్టింగ్ వచ్చినప్పుడు టెన్షన్ పడ్డానని, కానీ సీనియార్టీతో సంబంధం లేకుండా స్నేహపూర్వక వాతావరణంలో జాయింట్ కలెక్టర్ వారితో పనిచేయడం ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగంతో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని, ఆకాంక్ష జిల్లా అయిన అల్లూరి సీతారామరాజు జిల్లాలో పనిచేయడం వల్ల చాలా నేర్చుకున్నానని అన్నారు. పాలనాపరంగా సహాయ సహకారాలు అందించిన జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ పి.వి. సందీప్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ కే. సాహిత్, జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలతతో పాటు పలువురు జిల్లా అధికారులు జాయింట్ కలెక్టర్‌ను శాలువాతో సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, పాడేరు ఐటీడీఏ సిబ్బంది మరియు పలు మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం

**కొయ్యూరు అక్టోబర్ 16 ప్రభాతవార్త**



మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మర్రిపాలెం గురువారం వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.సుధ మాట్లాడుతూ ఆహారాన్ని వృథా చేయరాదని మితంగా ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థునులకు తెలియజేశారు. వృక్షశాస్త్ర అధ్యాపకులు బి. కుమారి మాట్లాడుతూ ఆహార దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థునులకు తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.వికెటి మహాలక్ష్మీ మాట్లాడుతూ ఆహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు, పాల్గొన్నారు.

## చిలకలగెడ్డ ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆటసామాగ్రి వితరణ

**అనంతగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



మండలంలోని చిలకలగెడ్డ ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయుడు నరాజి మల్లేశ్వరరావు సొంత నిధులతో క్యారమ్స్, రింగ్, చెస్, వాలీబాల్, స్కిప్పింగ్, లూడో మరియు నోట్ పుస్తకాలు పెన్సిల్స్, ఎరైజర్స్, కలర్ పెన్సిల్స్ సమకూర్చి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరాజి మల్లేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులను విద్యాభివృద్ధి చేయడంలో పాఠశాల క్రమంగా విద్యార్థులు రావడానికి, విద్యపై ఆసక్తి చూపడానికి.. ఈ సామగ్రి దోహదపడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిల్లో నోకుల్ దాస్ పాల్గొన్నారు

## వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం

**ముంచంగిపుట్టు, అక్టోబరు 16, ప్రభాతవార్త**

గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎన్ఆర్ఈ జీఎస్) ద్వారా అందిస్తున్న చిన్నపాటి సిల్వర్ మొక్కలు వలన ఎటువంటి ఉపయోగం లేదని, వాటిని ఎందుకు సరఫరా చేస్తున్నారని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఎం వెంకటేశ్వర్లును వైస్ ఎంపీపీలు పి.సత్యనారాయణ, ఎస్. భాగ్యవతి లతో పాటు, పలు పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు సర్వసభ్య సమావేశంలో నిలదీశారు. నాణ్యమైన, ఎత్తైన మె ఎక్కలను సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎంపీపీ ఎ.సీతమ్మ అధ్య క్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. పలు సమస్యలపై సభ్యులు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పంపిణీ చేస్తున్న సిల్వర్ మొక్కలు పలు పంచాయతీలకు కేవలం ఐదు సెంటీమీర్లు ఎత్తు దాటడంలేదని, కనీసం 50 సెంటీమీటర్లు ఎత్తు దాటిన, నాణ్యమైన మొక్కలను, సకాలంలో పం పిణీ చేయాలని సభ్యులు అన్నారు. చిన్నపాటి మొక్కలు సరఫరా చేయడం వల నవెయ్యి మొక్కలు నాటితే కేవలం రెండు వందల మొక్కలు బ్రతకడం కష్టంగా ఉంటుందని తెలిపారు. అలాగే గిరిజన ప్రాంతంలో బ్రతికే మొక్కల రకాలను, కాలానికి అనుగుణంగా పంపిణీ చేయాలని, పెన్సింగ్ ఇవ్వాలని, స్థానికంగా నర్సరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కడియం నుంచి రప్పిస్తున్న మొక్కలు కొన్ని రకాలు ఈ ప్రాంత వాతావరణంకు బ్రతకడంలేదని తెలి పారు. దీంతో స్పందించిన ఎపీఎం గతంలో సిల్వర్ మొక్కలు చిన్నవి వచ్చాయని, వాటి స్థానంలో పెద్ద మొక్కలు రప్పించి ఇవ్వడం జరిగిందని అన్నారు.

## గృహాల్లోకి చేరుతున్న మురుగునీరు..

**- పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని పంచాయతీ అధికారులు. రామాలయం వీధిలో సమస్య**

**గూడెం/చింతపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త**



చింతపల్లి మండల కేంద్రం రామాలయం వీధిలో పైపులైను లీకై మురుగునీరు ఇళ్లల్లోకి వస్తుందని కాలనీవాసులు వ్యక్తం చేస్తున్నారు. రామాలయం వీధి చల్లంగి లక్ష్మణరావు ఇంటి సమీపంలో పైపులైను లీక్ అయిందని, దీంతో వృధాగా పోతున్న నీరు రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం వల్ల గృహాల్లోకి చేరుతుందన్నారు. అలాగే వర్షాలు కురిసే సమయంలో నీరు మొత్తం గృహాల్లోకి చేరి నిలువ ఉండి పోతుందని తెలిపారు. ఇలా నీరు ఉండడం వల్ల దోమలు పెరిగి మలేరియా వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇదే సమస్యపై అప్పటి పిఓ దృష్టికి తీసుకు వెళ్లినప్పుడు ఇంకుడు గొయ్యిని తీసి నీరంతా అందులోకి వెళ్లేలా చర్యలు చేపట్టారని, అయితే ఆ ఇంకుడు గొయ్యి ప్రస్తుతం చెత్తాచెదారంతో నిండిపోయింది అన్నారు. నీరు నిలువ ఉండడం వల్ల ఊర పందులు సంచారం ఎక్కువైపోయిందన్నారు. ఈ విషయమై పలుమార్లు చింతపల్లి పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ, అధికారులు గానీ పంచాయతీ సిబ్బంది గాని ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు. వెంటనే పంచాయతీ సిబ్బంది మరియు అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని రామాలయం వీధి వాసులు కోరుతున్నారు.

## జిల్లాలో పంచాయితీలు రూ. 2.50కోట్లు విద్యుత్ బకాయిలు

**- జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్**

**రాజవొమ్మంగి, అక్టోబరు 16, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా లో గల 253 పంచాయితీల్లో విద్యుత్ బకాయిలు రూ. 2 కోట్ల 50 లక్షలు విద్యుత్ బకాయిలు చెల్లించాలని జిల్లా పంచాయితీ అధికారి కె. పి. చంద్రశేఖర్ అన్నారు. గురువారం రాజవొమ్మంగి పంచాయితీ కార్యాలయంలో 19 పంచాయితీలకు చెందిన పంచాయితీ కార్యదర్శులుతో సమావేశం జరిగింది. విద్యుత్ బకాయిలు చెల్లింపులు, ఇంటి పన్నులు వసూళ్లపై ప్రతీ గ్రామంలో విస్తృతంగా గ్రామాల్లో ప్రచారం చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. ప్రభుత్వం నుండి ప్రజలకు పథకాలపై వచ్చే ఫోన్లపై ప్రజలకు అవగాహన కల్పించా లన్నారు. అనంతరం ప్రభాతవార్తతో అయన మాట్లాడుతూ జిల్లా విద్యుత్ బకాయిలు రూ. 79 లక్షలు చెల్లించారని అన్నారు. జిల్లాలో చింతూరు, మోతుగూడెం పంచాయితీల్లో ముగ్గురు పంచాయితీ కార్యదర్శులకు గ్రేడ్.. 1 ప్రమోషన్ ను దీపావళి కానుకగా పొందానున్నారని అన్నారు. జిల్లాలో 900 మంది చెత్త సేకరణకు పనిచేస్తున్నట్లు తెలిపారు. రాజవొమ్మంగి పంచాయితీలో ఐదుగురు క్లాప్ మిత్రలను డ్రైవర్ను డిపిఓ సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ విజయ్ కుమార్, డి. ఎల్. పి. ఓ ఆఫీస్ దొర, పంచాయితీ కార్యదర్శులు సంధ్యారాణి, శిరీష, బాలురెడ్డి, నాగేశ్వరరావు, వరప్రసాద్, రవికుమార్, వెంకటేశ్వరరావు సన్నీ వర హాలు, శివ,మురళీ, కిషోర్, విజయలక్ష్మీ,శ్యామ్,శ్రీనివాస్,హేమశ్రీ,మహాలక్ష్మీ, గంగాధర్ పాల్గొన్నారు.

## ప్రతీ నెలా ఆరు పంచాయితీల కార్యదర్శులు జీతం సమస్యను తీర్చండి

**రాజవొమ్మంగి, అక్టోబరు 16, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో ఆరు పంచాయితీల్లో గ్రేడ్ 5 కార్యదర్శులు ప్రతీ నెలా జీతం సమస్యను ఎదుర్కొంటున్నామని జిల్లా పంచాయితీ అధికారి కె. పి.చంద్రశేఖర్ కు గురువారం రాజవొమ్మంగి సచివాలయం వద్ద అర్జీని ఇచ్చారు. రాజవొమ్మంగి మండలంలో గల 19 పంచాయితీల కార్యదర్శులతో సమావేశం జరిగింది. అనంతరం వాతంగి, అమినాబాద్, వంచంగి, కిర్రాబు, తంటికొండ, లాగరాయి పంచాయితీలో గ్రేడ్.. 5 కార్యదర్శులు విధులను నిర్వహిస్తున్నారు. ప్రతీ నెలా జీతం అరియర్స్ కాలంలో మాత్రమే రావడంతో ఇబ్బందులు పడుతున్నట్లు అర్జీలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డిపిఓ చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపిడిఓ విజయ్ కుమార్,వెంకటేశ్వరావు, మురళీ, శ్యామ్ కుమార్, శ్రీనివాస్, కిషోర్ పాల్గొన్నారు.

## పోషకాహారంతో తల్లి బిడ్డ ఆరోగ్యం...

**రాజవొమ్మంగి, అక్టోబరు 16, ప్రభాతవార్త**



పోషకాహారంతో తల్లి బిడ్డ ఆరోగ్యకరమని రాజవొమ్మంగి జడ్పీటీసీ వడుగుల జ్యోతి అన్నారు. గురువారం జడ్డంగి సచివాలయం వద్ద జడ్డంగి ఐసీడిఎస్ సెక్టార్ సూపర్ వైజర్ అమ్మిరాజు అధ్యక్షతన పోషణ్ మహ్ కార్యక్రమం జరిగింది. సచివాలయ మహిళా పోలీస్ వీర లక్ష్మీ మాట్లాడుతూ గర్భిణీలు మానసిక ఒత్తిడికి గురికావద్దని అన్నారు. ప్రసావానికి ముందే ప్రభుత్వ ఆసుపత్రిలో చేరివైద్య సేవలను పొందాలని హెచ్. వి. నీలాద్రి లక్ష్మీ అన్నారు. అనంతరం శ్రీమంతం కార్యక్రమాల్లో గర్భిణీలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఐసీడిఎస్ సూపర్ వైజర్ బి. అమ్మిరాజు, జడ్పీటీసీ జ్యోతి, తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్, వాసంశెట్టి గంగాధర్, బారంగి అనుదీప్, చెక్కా పండుబాబు, ఎలిశెట్టి అప్పన్న, జడ్డంగి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కంఠపురెడ్డి వీరబాబు,జడ్డంగి పీసా వైస్ ప్రెసిడెంట్ దబ్బా దివాకర్, హెల్త్ డిపార్ట్మెంట్ హెచ్.వి ఎన్.లక్ష్మి,. ఎ.ఎన్.ఎమ్ డి.మంజు,మహిళాపోలీస్‌కె.వీరలక్ష్మి,అంగన్వాడి టీచర్స్ బి.కనకరత్నం, ఈ.జానకమ్మ, ముంగారి చిన్నమ్ములు, కె.చిన్నారి, బి.కుమారి, ఎమ్.ముసల మ్మ, ఆశావర్కర్లు జి.వసంతకుమారి, సి.హెచ్.అరుణకుమారి,గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## కాఫీ రైతులకు న్యాయం జరగకపోతే పోరాటానికి సిద్ధం

**గూడెం కొత్త వీధి అక్టోబర్ 16 ప్రభాతవార్త**



మండలంలో పెదవలస చాపరాతిపాలెం కాఫీ రైతులు చేపడుతున్న నిరాహారదీక్షకు మద్దతుగా భారత ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్య క్షుడు మొట్టడం రాజుబాబు పాల్గొన్నారు. జాతీయ రహదారి 516 ఈ నిర్మాణంలో పెదవలస పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలో రైతులకు నష్టపరిహారం చెల్లించకుండానే రహదారి పనులు మొదలు పెట్టడంతో కాఫీ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ గత 11 రోజుల నుండి పెదవలస దేవరపల్లి జంక్షన్ వద్ద దీక్ష చేస్తున్న విషయం తెలుసుకొని రైతులు చేపట్టిన దీక్ష వద్ద రాజుబాబు భారత ఆదివాసి పారీ, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ తరఫున సంపూర్ణమైన మద్దతు ఇస్తున్నామని కాఫీ రైతులకు వివరించారు. కాఫీ రైతులకు ఏ పి ఎఫ్ డి సి ప్రకటించిన నష్టపరిహారం కన్నా తక్కువ నష్టపరిహారం ప్రభుత్వం ఇస్తామని చెప్పడం దారుణమని, ఒకవేళ ఇదే జరిగితే న్యాయపోరాటానికి సిద్ధంగా ఉండాలని కాఫీ రైతులకు పిలుపునిచ్చారు. జాతీయ రహదారి నిర్మాణంలో పిసాచట్ట ప్రకారం గ్రామసభ ఆమోదం పొందలేదని, అలాగే భూబదలాయింపు నిషేధ చట్టాన్ని కూడా ఉల్లంఘించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంకిపాటి శరభన్నపడాల్, కంకిపాటి శ్రీనివాస్, కంకిపాటి మోహన్ గాంధీ, లంబసింగి రమేష్ ,గడుతూరి వెంకటరమణ, రాట కన్నబాబు, జోరంగి దేవుడు కాఫీ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 10/17/2025 12:32 AM Page 1






# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ మంచి పద్ధతి కాదు

**- మాజీ ఎమ్మెల్యే అసెంబ్లీ ఇంచార్జ్ కంబాల జోగులు**
**- కోటి సంతకాల ప్రజా ఉద్యమం**

**పాయకరావుపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని పేద విద్యార్థుల కోసం గత వైసిపి ప్రభుత్వం మెడికల్ కళాశాలలు నిర్మిస్తే నేడు వాటిని సక్రమంగా నడపలేక ప్రైవేటీకరణ చేయడం మంచి పద్ధతి కాదని మాజీ ఎమ్మెల్యే అసెంబ్లీ ఇంచార్జ్ కంబాల జోగులు హితవు పలికారు.మాజీ సీఎం,రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వైసీపీ కార్యదర్శి చిక్కాల రామారావు ఆధ్వర్యంలో మండలంలోని సీతారామపురంలో గురువారం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అసెంబ్లీ ఇంచార్జ్ కంబాల జోగులు, రాష్ట్ర వైసీపీ నేత చిక్కాల రామారావు లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని తమ వైసిపి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు నిర్మించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఆడలేక మద్దెల వోడు





అన్న చందంగా అధికార ఎన్డిఏ ప్రభుత్వం నేడు వాటిని నిర్వహించలేక ప్రవేటీకరణ చేస్తామనడం సమంజసం కాదన్నారు.పేదల కోసం సంక్షేమ పథకాలు చేపట్టే తీరు ఇదేనా అని ప్రశ్నించారు. అట్టడుగున ఉన్న బడుగు బలహీన వర్గాలు కూడా మెడికల్ విద్యార్థులు కావాలన్న ఉద్దేశంతో నిర్మించి నమెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం కాకుండా ఉండటానికి ప్రతీ ఒక్కరూ తమ వంతుగా కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో పాల్గొనాలనిమాజీ ఎమ్మెల్యే అసెంబ్లీ ఇంచార్జ్ కంబాల జోగులు,రాష్ట్ర వైసీపీ నేత చిక్కాల రామారావులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, మండల వైస్సార్సీపీ అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాస్ రావు,జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, సీనియర్ నాయకులు ధనిశెట్టి బాబురావు, దేవవరపు వెంకటేశ్వరరావు, జగత శ్రీనివాస్, సర్పంచ్ పన్నీరు పాపారావు, ఎంపీటీసీ పల్యాల లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులు రామాల శ్రీనివాస్, యజ్జల సత్య నారాయణ,పట్టణ శాఖ ధనిశెట్టి మహేష్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ దేవవరపు రాజేష్ కన్నా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడపాటి గోవింద్,ఆ పార్టీ శ్రేణులు పక్కుర్తి లోవకుమార్, గదుల లోవరాజు, కాకడ కృష్ణ,బొడ్డ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ధర్మవరం అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010-2011లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ కలిసి సరస్వతి దేవి అమ్మవారి విగ్రహం ప్రతిష్ఠాపన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి అమ్మ వారికి పూజలో పెట్టిన పట్టుచీరను 2010-2011లో ధర్మవరం హై స్కూల్లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని,విద్యార్థులు ప్రస్తుత ప్రధానోపాధ్యాయులకు బహూకరించారు. ఇంత మంచి కార్యక్రమం చేసిన పూర్వ విద్యార్థులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలిగట్ల రత్నం,ఉప సర్పంచ్ మాణిక్యం,"మాజీ ఉప సర్పంచ్ సియ్యాదుల అమృత్ కుమార్(నాని)" గ్రామ పెద్దలు వెలుక్ష బంగారి, శ్రీపాధుల శ్రీను,కర్రి శ్రీను,విజయలక్ష్మి పాల్గొన్నారు.

## విద్య,ఆరోగ్యం పట్ల బాలికలు శ్రద్ధ తీసుకోవాలి

**మాకవరపాలెం అక్టోబర్ 16 ప్రభాతవార్త**



బాలికలు విద్యతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించినప్పుడే సాధికారిక సాధ్యమని ఎంపీడీవో సాయి సుధా అన్నారు. ఈ మేరకు గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ, యూనిసెఫ్ సహకారంతో అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. సర్పేపల్లి సిడిపిఒ జి. వి. రమణి అధ్యక్షతన కేజీబీవీ పాఠశాలలో వివిధ రంగాల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సిడిపిఒ రమణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కిషోర్ బాలికలలో బాల్యవివాహాలను అరికట్టాలని, ప్రతి బాలిక ఉన్నత విద్యను అభ్యసించి, ఉపాధి పొందే వరకు విద్యను అభ్యసించాలన్నారు. ఎంఈఓ 1 ఉద్యుక్తరావు, ఎం ఈ ఓ 2 మూర్తి, మాట్లాడుతూ బాల్య వివాహ వ్యవస్థను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు అందరూ సహకరించాలన్నారు. ప్రతి బాలిక ఉన్నత విద్యను అభ్యసించి ఉపాధి అవకాశాలు వచ్చేవరకు విద్యను విస్మరించరాదని బాలికలకు సూచించారు. కార్యక్రమంలో భీమబోయినపాలెం సచివాలయ ఎం.ఎల్.హెచ్.పి సుధా విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కల్పించారు. దీనివలన విద్యార్థిని బల్లపై ఉంచి అత్యవసర పరిస్థితుల్లో గుండె నొప్పి వచ్చి పడిపోయిన వారికి ఏ రకంగా ప్రాథమిక చికిత్సను అందించాలో సుధా ప్రయోగాత్మకంగా విద్యార్థులకు చూపించారు. కార్యక్రమంలో భాగంగా కిషోర్ బాలికలకు నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపీడీవో సాయి సుధా సిడిపిఒ రమణి చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి త్రివేణి, మండల విద్యాశాఖ అధికారి 1 అమృత రావు, ఎం ఈ ఓ 2 మూర్తి, డిప్యూటీ ఎంపీడీవో మేరీ జోన్స్, మాకవరపాలెం మండలం కేజీబీవీ ప్రత్యేక అధికారి త్రివేణి, సూపర్వైజర్లు సరస్వతి, రమణ, సరోజినీ, అంగనవాడి కార్యకర్తలు మండలంలోని అన్ని కేంద్రాల అంగన్వాడీ కార్యకర్తలు, కేజీబీవీ విద్యార్థులు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ధ్యానంపై అవగాహన కార్యక్రమం

**యలమంచిలి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



స్థానిక గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఏపీ బ్రాంచ్, విద్యార్థులకు ధ్యానం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా క్లీన్ ఎయిర్ నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రేమ చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు చిత్తిబాబు, అర్జున అప్పారావు, రెడ్ క్రాస్ విద్యార్థి తుంపల దుర్గా ప్రసాద్, ముత్తుస్వామి, హరీష్, సాయి కుమార్, అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

**అనకాపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



ఆర్టీసీ సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని ట్రాఫిక్ సీఐ ఎం. వెంకట నారాయణ అన్నారు. గురువారం అనకాపల్లి ఆర్టీసీ డీఎం సమక్షంలో అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ బస్సు డ్రైవర్లకు, కండక్టర్లకు, ఆర్టీసీ సెక్యూరిటీ స్టాప్ వాళ్లకు సూచనలు ఇస్తూ, బస్ లను ఎక్కడ పడితే అక్కడ నిలుపుదల చేయవద్దు అని అన్నారు. ప్రయాణికులను వేలాడే విధంగా ఎక్కించుకోవద్దని తెలియజేస్తూ, ఇటీవల అనకాపల్లి నాలుగు రోడ్ల కూడలి వద్ద రోడ్డు ప్రమాదం జరిగి ఒక వ్యక్తి మరణించాడని, కేసు నమోదు చేశామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు మరలా జరగకుండా చూడాలని అన్నారు. సామాజిక బాధ్యత లో ఆర్టీసీ సిబ్బందిది కీలక బాధ్యత అని అన్నారు.

## 33 రోజులకు చేరిన రాజయ్యపేట బల్క్ పార్క్ వ్యతిరేక ఉద్యమం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రాజయ్యపేట వ ద్దబల్క్ డ్రగ్ పార్క్ ప్రక్రియ రద్దు చేయాలని కోరుతూ మత్స్యకారులు వారికి మద్దతు తెలుపుతున్న వివిధ ప్రజా సంఘాలు చేపట్టిన శాంతియుత ధర్నా గురువారం నాటికి 33వ రోజుకు చేరుతుంది. ఈ సందర్భంగా ఉద్యమకారులు గత పరిశ్రమల కారణంగా వ్యాధులు సంభవించి క్యాన్సర్ తో మృతి చెందిన వారి ఫోటోలను దీక్ష శిబిరములో ప్రదర్శనగా ఉంచారు. ఆ ఫోటోలు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యమానికి మద్దతు తెలియజేస్తున్న వారిపై కేసులు పెట్టడం సరైన విధానం కాదన్నారు. బల్క్ డ్రగ్ పార్క్ వ్యతిరేక ఉద్యమం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం నిర్వహిస్తామని ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో ఉద్యమాలు ప్రారంభమయ్యే అని ఇప్పటికైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి బల్క్ పార్క్ రద్దు కోసం చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, జడ్పిటిసి గోసల కాసులమ్మ మాజీ ఎంపిటిసి పిక్కి తాతయ్యలు, సిపిఐ అనకాపల్లి జిల్లా సమితి సభ్యులు బి. బాబ్జి ,ఎంపిటిసి సత్తయ్య ,మత్స్యకార నాయకులు పిక్కి స్వామి కాశీ,మదవ ,వెంకటేష్, కోటయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బండారు వీరభద్రరావుకు పదవీ ఉన్నతి

**గొలుగొండ అక్టోబర్ 16 ప్రభాతవార్త**



కృష్ణదేవిపేట గిరిజన కార్పొరేషన్ పెట్రోల్ బంక్ ఇంచార్జ్ సూపర నెండెంట్ గా పని చేస్తున్న బండారు వీరభద్రరావు పదవి ఉన్నతి పొందారు. ఈ మేరకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జిసిసి ఎండి కల్పనా కుమారి చేతుల మీదుగా పదవీ ఉన్నతి పత్రాన్ని అందుకున్నారు. కృష్ణదేవిపేట జిసిసికి ఇంచార్జ్ సూపర్డెంట్ గా పని చేస్తూ, గూడెం కొత్త వీధిలో బీసీసీ ఇన్చార్జ్ సూపరిండెంట్ గా బాధ్యతలు, ప్రస్తుతం వీరభద్రరావు కృష్ణాదేవిపేట ఈసీసీ పెట్రోల్ బంక్ ఇన్చార్జ్ సూపరిండెంట్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వీరభద్రరావుకు జిసిసి సీనియర్ అసిస్టెంట్ గా పదవి ఉన్నత పొందడంపై తోటి ఉద్యోగులు, జీసిసి లో పనిచేస్తున్న హమాలీలు తదితరులు వీరభద్ర రావుకు అభినందినలు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో ప్రారంభమైన అయ్యప్ప మాలధారణ పూజలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కార్తీకమాసం సమీపిస్తున్న వేళలో 41రోజులు పాటు అయ్యప్ప స్వామి మాలధారణ దీక్షలు భక్తిశ్రద్ధలతో పాయకరావుపేట నియోజకవర్గం లో పలుచోట్ల ప్రారంభించారు. ఇందుకోసం ప్రత్యేక పూజ స్థలాన్ని ఏర్పాటు చేసుకొని పూజలు ప్రారంభించారు. ఈ మేరకు కోటవురట్ల మండలం తంగేడి గ్రామంలో నక్కపల్లి ఎంపీడీవో (గురు స్వామి) దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో వందలాది మంది గురువారం అయ్యప్ప స్వామి దీక్ష మాలధారణ ధరించారు. ఇది ఇలా ఉండగా నక్కపల్లి లో కోసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాలధారణ పలువురు ధరించారు. అయ్యప్ప మాల ధారణ ధరించిన భక్తులు పూజా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. మాల ధారణ ధరించిన స్వాములకు ఏ విధంగా దేవుని పూజా కార్యక్రమం నిర్వహించాలి అనేది సీతారామరాజు తెలియజేశారు. 28 వ ఏడాది మాలధారణ ధరించేందుకు అయ్యప్ప స్వామి అవకాశాలు కల్పించడం సంతోషంగా ఉందని సీతారామరాజు అన్నారు.

## విధుల్లో చేరిన ఉపాధ్యాయులతో ముఖాముఖి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని చిన దొడ్డిగళ్ళు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో డీఎస్సీ ద్వారా ఉద్యోగం పొందిన ఉపాధ్యాయు లు విధుల్లో చేరారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి బాలాజీ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వర రావు , గ్రామ మాజీ సర్పంచ్, వేంపాడు పిఎసిఎస్ చైర్ పర్సన్ వెలగ శ్రీనివాసరావు, నక్కపల్లి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు వెలగ సుధాకర్ రావు, హై స్కూల్ విద్యా కమిటీ చైర్ పర్సన్ అమలకంటి శ్రీను, గ్రామ పెద్దలు బుద్ధరాజు వేణుగోపాల్ రాజు (మీసాల రాజు), ప్రాథమిక పాఠశాల 1 ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్, ప్రాథమిక పాఠశాల2 నాగేశ్వరరావు, తదితర ఉపాధ్యాయులు కలసి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ అందజేశారు.

## జనవిజ్ఞానవేదిక ప్రచురించిన పుస్తకాలు ఆవిష్కరణ

**నర్సీపట్నం,అక్టోబర్ 16,ప్రభాతవార్త**



హైస్కూల్ విద్యార్థులకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్ఎంఎంఎస్ పరీక్షకు, మెంటల్ఎబిలిటీకి సంబంధించిన జనవిజ్ఞాన వేదిక ప్రచురించిన పుస్తకాలను నర్సీపట్నం మండల విద్యాశాఖాధికారి సిహెచ్. తలుపులు గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ఎంతో ఉపయుక్తమైన మెటీరియల్ను విద్యార్థులకు అందించిన జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్. లక్ష్మణరావుకు, ఇతర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ పుస్తకాన్ని ఉపయోగించుకొని విజేతలు కావాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కె.త్రిమూర్తులరెడ్డి, జిల్లా నాయకులు కురచా జోగినాయుడు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఉమ్రా యాత్రకు బయలుదేర వెళుతున్న మండలంలోని పెద్ద బోధిగలం గ్రామ శివారు అప్పల పాయకరావుపేట గ్రామానికి చెందిన ఇలియాస్ కుమార్తె నసీమా లను గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ కలిసా చిన్న బోధిగల్లం గ్రామ యువత తో పాటు షేక్ మదీనా బాయ్ నువ్వు కలసి పూలమాలతో ఘనంగా సత్కరించారు. క్షేమంగా చేరుకోవాలని ఆశీర్వదించారు.

## మండల పరిషత్లో రెండు రోజులు శిక్షణ తరగతులు

**గొలుగొండ అక్టోబర్ 16, ప్రభాతవార్త**



గ్రామ పంచాయతీల సర్పంచ్ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణా తరగతులు ఏర్పాటు చేసినట్లు ఇంచార్జ్ ఎంపీడీవో ఉలబాల శ్రీనివాస రావు తెలిపారు. 17,18 తేదీల్లో శుక్రవారం, శనివారం మండల పరి షత్ కార్యాలయంలో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పంచాయతీల అభివృద్ధి ఇందుకు అవసరమయ్యే నిధుల సమీకరణ పై శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. 27 గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు హాజరుకావాలని అన్నారు.

## ప్రధాని మోదీ రుణం తీర్చుకోలేము: జనసేన నేత "బోడపాటి"

**నక్కపల్లి,ప్రభాతవార్త**



సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమంలో భాగంగా కర్నూల్లో జరిగిన భారత ప్రధాని మోదీ కార్యక్రమం విజయవంతమైందని ఆంధ్ర రాష్ట్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర రథసారథి మాధవ్ల ఆధ్వర్యంలో కురిపించిన వరాల జల్లుకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని సభకు హాజరైన జనసేన రాష్ట్ర కార్యదర్శి, సివిల్ సప్లై కార్పొరేషన్ రాష్ట్ర శాఖ డైరెక్టర్ బోడపాటి శివ దత్ అన్నారు. ఈ సభకు హాజరవ్వడం ఎంతో సంతోషంగా ఉందని, ఇటువంటి సభ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఎంతో ధైర్యాన్ని కల్పించిందని అన్నారు. భారతదేశానికి ఇటువంటి ప్రధాని దొరకడం మనందరి అదృష్టమని అన్నారు.

## కర్నూలు మోడీ సభకు తరలి వెళ్లిన అభిమానులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**

సూపర్ జీఎస్టీ సూపర్ సక్సెస్ కార్యక్రమంలో భాగంగా కర్నూల్ లో జరిగే భారత ప్రధాని మోడీ సభకు పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి నుంచి బస్సులో కర్నూలుకు పలువురు తరలి వెళ్లారు. దూలపల్లి నాగేశ్వరరావు ,గెట్టం నానాజీ తదితరులు ఉన్నారు.




## ఏ బిచారిటబు ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు

**ఎలమంచిలి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



అహల్యబాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమాజంలో పేద ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ ఎమ్మెస్ సరూప్ అన్నారు. గురువారం వాగ్దేవి కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శాంతి స్వరూప్ మాట్లాడుతూ ఏబి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈనెల 22వ తారీఖున పట్టణములోని మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమగు వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, ఎవరికైనా ఆపరేషన్లు ఉంటే వారికి ఉచితంగా సంస్థ ద్వారా ఆపరేషన్లు కూడా చేయిస్తామని తెలిపారు.రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు అవసరమైన ఖర్చు, విద్యార్థుల్లో ప్రతిభ వెలికి తీసేందుకు టాలెంట్ టెస్ట్ నిర్వహించి ప్రోత్సాహకాలు ఇవ్వటం, రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు, సేవలు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఈ నెలలో వాగ్దేవి కళాశాలలో నిర్వహించిన విద్యార్థుల ప్రతిభ పాటవాలను తెలుసుకునేందుకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో విజేతలకు ట్రస్ట్ చైర్మన్ బహుమతులు అందజేశారు. ఈ టాలెంట్ టెస్ట్ లో సీనియర్ల విభాగంలో ప్రథమ బహుమతి వాగ్దేవి కాలేజీకి చెందిన బి శ్యామ్ నూకేష్ కు 25 వేలు నగదు బహుమతి, ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ కి చెందిన పి తేజస్విని ద్వితీయ స్థానం పొందిన విద్యార్థికి 15 వేలు రూపాయలు బహుమతి, శ్రీ గురజాడ అప్పారావు డిగ్రీ కళాశాలకు చెందిన ముప్పిన శిరీష కు మూడో స్థానానికి 10వేల రూపాయలు నగదు అందజేశారు. జూనియర్ శాభాగంలో అచ్యుతాపురం శ్రీ భవాని విద్యానికేతన్ కు చెందిన సాయి గణేష్ కు ప్రథమ బహుమతిగా 20 వేల రూపాయలు నగదు బహుమతి, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ కి చెందిన ఎస్ యోచన కు ద్వితీయ బహుమతిగా పదివేల రూపాయలు, చైతన్య టెక్నో స్కూల్ కి చెందిన జిల్లా జ్యోతిక కు 5000 నగదు బహుమతి అందజేశారు. ఎంపిక పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహాన్ని ఘనపరిచి తన పిల్లల ప్రతిభను తెలుసుకునేందుకు ఏ బి చారిటబుల్ ట్రస్ట్ మంచి ప్రయత్నం చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ బి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తుట్ట నాగ శ్రీను, కళాశాల ప్రిన్సిపల్ శేషగిరి,అప్పలరాజు, శ్రీను, దుర్గాప్రసాద్, రామ్ కుమార్, అప్పల శెట్టి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి

**అనకాపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



నేడు 17వ తేదీ శుక్రవారం కలెక్టరేట్ లో ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని ఆమె తెలిపారు. ఉద్యోగులు తమ సమస్యలపై ఈ గ్రీవెన్స్ లో ధరఖాస్తులను అందజేయవచ్చునని తెలిపారు. అలాగే గత నెలలో జరిగిన ఉద్యోగుల గ్రీవెన్స్లో వినతి పత్రాలను అందజేసిన ఉద్యోగులు సైతం నేడు జరిగే గ్రీవెన్స్ కు హాజరై, తమ అర్జీపై అధికారులు తీసుకున్న చర్యలను సైతం తెలుసు కోవచ్చునని సూచించారు. ఈ గ్రీవెన్స్ కి జిల్లా అధికారులంతా సకాలంలో హాజరు కావాలని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

## జిల్లాస్థాయి యోగ పోటీలకు ఎమ్మెల్యే రాజుకి ఆహ్వానం

**చోడవరం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



ఈనెల 19న చోడవరం ఉషోదయ విద్యాసంస్థల ప్రాంగణంలో చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో 8 సంవత్సరాల పిల్లల నుండి 80 యాళ్ల వృద్ధుల వరకు అనకాపల్లి జిల్లా స్థాయి యోగాసనాలు పోటీలకు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం చోడవరం శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజుని ఆహ్వానించి ఆయన చేతుల మీదుగా పోస్టర్ రిలీజ్ చేసినట్లు ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ పుల్లేటి సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగా శిక్షణ కేంద్రం చైర్మన్ పసుమర్తి శేష అశోక్ చోడవరం టౌన్ టిడిపి అధ్యక్షులు ఎర్రంశెట్టి చిన్న గణేష్ డిఫెన్స్ అకాడమీ పుల్లేటి గణేష్ పాల్గొన్నారు

## వేలాది మందికి ఆకలి తీరుస్తున్న సద్భావ ఫ్రిడ్జ్

**చోడవరం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



ఏడాది క్రితం చోడవరం స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కమ్యూనిటీ ఫ్రిడ్జ్ ద్వారా వేలమందికి ఆకలి తీరుతుందని చోడవరం ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి సాంబశివరావు, సబ్ రిజిస్టర్ గీత లక్ష్మి అన్నారు. సి డి వి ఎం కమ్యూనిటీ ఫౌండేషన్ సద్భావ టీం ఆధ్వర్యంలో గత ఏడాది అక్టోబరు 16న స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో కమ్యూనిటీ ఫ్రిడ్జ్ ఏర్పాటుచేసి ఏడాది పూర్తి అయిన సందర్భంగా గురువారం అక్కడ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఏడాది కాలంలో ఎందరో ఆకలి తీర్చుకున్నారని చెబుతూ నిర్వహకులను సహకరించిన వారందరినీ అభినందించారు. ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజలు తమ ఇళ్లలో జరిగే కార్యక్రమాల భాగంగా ఈ ఫ్రిడ్జ్ ద్వారా కూడా అన్నదానం చేస్తున్నారని ఇది చోడవరం పట్టణంలో ఒక ఆచారంగా మారిందని చెప్పారు. చోడవరం పట్టణంలో నిరుపేదలతో పాటు వివిధ పనులపై వచ్చేవారు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫౌండర్ రాజేష్ ని నిర్వాహక సభ్యులను అభినందిస్తూ నిత్యం ఫ్రిడ్జ్ వద్ద సేవలందిస్తున్న పలువురుని సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## రాజయ్యపేటలో పోలీస్ కవాత్.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్క్ పార్క్ వ్యతిరేక ఉద్యమంలో భాగంగా రాజయ్యపేట గ్రామం వద్ద మత్స్యకారులు పెద్ద ఎత్తున కొనసాగిస్తున్న శాంతియుత ధర్నాలో భాగంగా ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఉండేటట్లు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా పోలీస్ బలగాలు పెద్ద ఎత్తున మోహరించాయి. అన్ని విభాగాలకు చెందిన బలగాలు ఈ ప్రాంతానికి చేరుకున్నాయి. గురువారం ఉదయం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



ఆధ్వర్యంలో ఎడిషన్ ఎస్పి దేవా ప్రసాద్, డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాస్, సీఐ జూరెడ్డి మురళి ల పర్యవేక్షణలో పోలీస్ కవాత్ నిర్వహించారు. ఎన్నడూ చూడని విధంగా వందలాదిమంది పోలీసులు పోలీసు ఉన్నత అధికారులు రాజయ్యపేట గ్రామంలో కనిపించడంతో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. అటు జాతీయ రహదారి మొదలుకొని ఇటు రాజయ్యపేట వరకు పోలీసులు మోహరించారు.

## మానవతా హృదయం చూపించిన డాక్టర్ పైడిశెట్టి సతీష్



కవిటి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త)

ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ పైడిశెట్టి సతీష్ ప్రతి బుధవారం తారక ఎంపోరియం వద్ద ప్రజలకు వైద్య సేవలు అందించడానికి వస్తూ ఉంటారు. ఈ తరుణంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రాంశెట్టి దానమ్మ పరిస్థితి తెలుసుకున్న డాక్టర్ సతీష్ మానవతా దృక్పథంతో ఆమె ఇంటికే వెళ్లి ఉచితంగా వైద్య సేవలు అందించారు. పొల్లయి సతీష్ తదితరులు పాల్గొన్నారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ఆర్థికంగా బలహీనులైన రోగులకు డాక్టర్ సతీష్ అందిస్తున్న సేవలకు స్థానికులు ప్రశంసించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



కవిటి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త)

మండలం ఫ్లై ఓవర్ సమీపంలో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో టెక్కలి మండలంకి చెందిన వాడపల్లి శ్రీను (39) దుర్మరణం చెందారు. పోలీసుల దర్యాప్తు ప్రకారం, శ్రీను గురువారం ఉదయం టెక్కలి నుండి తన బావమరిది పెంద్ర ముకేష్ ఇంటికి ఇచ్ఛాపురం మండలం సంతపేట వెళ్తుండగా, శిలగాం ఫ్లైఓవర్ దాటి జమేదారుపుట్టుగ వద్ద బైక్ అదుపు తప్పి హైవే డివైడర్‌ను ఢీకొట్టింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆయనను తక్షణమే ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు కవిటి ఎస్ఐ వి.రవివర్మ తెలిపారు.

## జీఎస్టీ తగ్గుదల రవాణా రంగానికి ప్రభుత్వం ఇచ్చిన వరం

### -మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ డి.సంజీవరావు



టెక్కలి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

రవాణా మరియు లాజిస్టిక్ రంగానికి ప్రభుత్వం ఇచ్చిన వరం జీఎస్టీ తగ్గింపు అని టెక్కలి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ డి.సంజీవరావు కొనియాడారు. గురువారం స్థానిక కార్ షెడ్ సమీపంలో నిర్వహించిన జీఎస్టీపై అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. తగ్గిన జీఎస్టీ రేట్ల కారణంగా వాహనాలు, వాహనాల విడిభాగాలు, ఉపకరణాలపై ఖర్చులు తగ్గుతాయని వివరించారు. వస్తు రవాణా వాహనాలకు,మూడవ పక్ష బీమా ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. తక్కువ పన్ను చెల్లింపు, సరళీకృత సమ్మతి విధానం ద్వారా, చిన్న ఆపరేటర్లకు నగదు ప్రవాహం, మార్జిన్లు పెంపొందుతాయని తెలిపారు. వేగవంతమైన వాహన అప్ గ్రేడ్లు, మరియు సురక్షితమైన రవాణా కార్యకలాపాలకు అనుమతులు పెంపొందుతాయని వివరించారు. బలమైన టెండర్ పొజిషనింగ్, టెండర్ ప్రక్రియలో బలమైన స్థానం, ఐటిసి ప్రభావం లేనిచోట తక్కువ ధరలు చెప్పగలగడం ఆవిష్కృతమవుతాయని పేర్కొన్నారు. దాదాపు అన్ని వాహన చార్జీలు చాలా మేరకు తగ్గుతాయని, కొన్ని వినియోగదారుల వస్తువులకు జీఎస్టీ పూర్తిగా ఎత్తివేసారని వివరించారు. ఏదేమైనా ఈ జీఎస్టీ తగ్గింపు విధానం రవాణా శాఖకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బగాది శేషగిరిరావుతో సహా రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మన గృహాలు వలే శుభ్రంగా ఉంచుకోవాలి -జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, అక్టోబరు 16 ప్రభాతవార్త:



మన గృహాలు వలే శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. గురువారం శాంతా కళ్యాణ్ అనూరాగ నిలయంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సందర్శించి రూంలో కిచెన్‌ను సందర్శించి రేషన్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ పనిచేసే సిబ్బంది వివరాలు అడిగారు. త్రాగునీరు ఫిల్టర్ పని చేస్తుందా లేదా అడిగి తెలుసుకొని బ్యాటరీ మార్చుతున్నారా లేదా అని అడిగి తెలుకొన్నారు. రూంలలో ఉన్న వృద్ధుల రూంను పరిశీలించి వారి బాగోగుల గూర్చి అడిగారు. ఆరోగ్యం బాగుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వృద్ధుల నుండి ఆశీస్సులు అందుకున్నారు. రూంలో టీవీలు ఒకటి ఏర్పాటు చేయగా మిగిలినవి ఎందుకు పెట్ట లేదని అడుగగా టీవీలు ఉన్నాయని పెట్టాల్సి ఉందని అక్కడ సిబ్బంది వివరించారు. టీవీలు లేకపోతే కలెక్టర్ ఇస్తామన్నారు. అక్కడ ఉన్న హాస్పిటల్ వార్డును సందర్శించి అక్కడ బాగు చేసేందుకు అవసరమైతే నిధులు మంజూరు చేస్తామన్నారు. పిల్లలు గదిని సందర్శించి అక్కడున్న సిబ్బంది నుండి వివరాలను తెలుసుకున్నారు. లోపల శుభ్రంగా ఉంది కాని బయట శుభ్రంగా లేదన్నారు. బయట మీరే ప్రతీ రోజు శుభ్రం చేసుకోవాలని సూచించారు. అక్కడ ఉన్న రూంలన్నింటిని సందర్శించారు. లైట్లు వెలగడం లేదని సిబ్బంది చెప్పగా వెంటనే ఎలక్ట్రికల్ ఎఈకి ఫోన్ చేసి సాయంత్రం నాటికి లైట్లు వెలగాలని ఆదేశించారు.

## శ్రీనవ దుర్గమ్మ ఆలయ హుండీ లెక్కింపు



రాజాం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

రాజాం పాత బస్టాండ్ ఆవరణలో వెలిసియున్న శ్రీ నవ దుర్గమ్మ ఆలయ హుండీ ఆదాయాన్ని గురువారం పోలిపల్లి పైడితల్లమ్మ ఈవో మాధవరావు ఆధ్వర్యంలో లెక్కించారు. 36 రోజులకు గాను లెక్కించగా సుమారుగా 2.79 లక్షలు రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో శ్యామలరావు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ వంశీకులు ధర్మకర్తలు, వానపల్లి నర్సింగరావు, పురోహితులు శ్రీనివాస్ శర్మ, వెంకట్రావు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 180 రూపాయలకే 21 రకాల కూరగాయలు

### గురుకులాల టెండర్‌లో వ్యాపారుల చేతివాటం



సీతంపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త

సీతంపేట ఐటిడిఎ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలు, కళాశాలలు, మినీ గురుకులాలు సంబంధించి కూరగాయలు. బ్రాయిలర్ చికెన్, అరటిపళ్ళు సరఫరాకు సంబంధించి ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశం మందిరంలో పిఓ సూపర్ స్వప్నల్ జగన్నాథ్ ఆదేశాల మేరకు టెండర్లు నిర్వహించారు. ఈ టెండర్ లో 101 మంది టెండర్ దారులు పాల్గొన్నారు. వీరిలో కూరగాయలు సరఫరాకు సంబంధించి టెండర్లు నిర్వహించగా 180 రూపాయలకు 21 రకాలకు చెందిన కూరగాయలను సరఫరా చేయడానికి టెండర్లను దక్కించుకున్నారు. కిలో బంగాళదుంపలు రూ.25లు, ఉల్లి రూ.4లు వంకాయలు రూ.26 లు, దొండకాయలు రూ.18లు, బీరకాయలు రూ.3లు, బెండకాయలు రూ.18లు, టమాటా రూ.4లు, బీట్రూట్ రూ.3 లు, క్యాబేజీ రూ.27 లు, కాలీఫ్లవర్ రూ.3లు పొడుగు చిక్కుడు రూ.3లు, పచ్చిమిర్చి రూ.3లు, అల్లం రూ.3లు, ఆనపకా యలు రూ.20లు, మునగ కాడలు రూ.3లు, ముల్లంగి రూ.3లు, అరటికాయలు రూ.3లు, క్యారెట్ రూ.3లు, పాలకూర రూ.3లు, మెంతికూర రూ.3లు, గోంగూర రూ.3లు చొప్పున సరఫరా చేయడానికి మొత్తంగా 181 రూపాయలకు 21 రకాల కూరగాయలు ఏడాది పొడువునా సరఫరా చేయ డానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. వి.తవిటి రాజు 250 రూపాయల నుంచి 170 రూపాయల వరకు 21 రకాలు కూరగాయలు సరఫరా చేయడానికి టెండర్ దక్కించుకున్నారు. ఏ.వైకుంఠరావు, డి.కృష్ణ, వై.ప్రసాద్ 169 నుంచి 255 వరకు 21 రకాలు చెందిన కూరగాయలు సరఫరా చేయడానికి అంగీకారం కుదుర్చుకున్నారు. అయితే వీరంతా సంబంధిత గురుకుల ప్రిన్సిపాళ్లతో ఒప్పందం కుదుర్చు కొని టెండర్‌దారులకు అనుకూలంగా కూరగాయలు సరఫరా చేసే విధంగా పరోక్ష సహకారం అందించ డానికి అంగీకారం కుదరడంతోనే ప్రతి ఏడాది తక్కువ ధరలకు టెండర్లు వేసి వారికి మార్కెట్‌లో తక్కువ ధరకు లభించే కూరగాయలను సరఫరా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వాస్తవానికి మెనూ ప్రకారం కూరగాయలు అందజేయవలసి ఉన్న ఆదిశగా అందజేయడం లేదని నాణ్యత లేని కూరగాయలు సరఫరా చేస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. వీటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించవలసిన అధికారులు చూచి చూడనట్లు వ్యవహరించడం పరిపాటిగా మారింది. మరో ప్రక్క విద్యార్థులకు వారానికి రెండు రోజులు చికెన్ అందజేస్తున్నారు. స్కిన్‌లెస్ చికెన్ పేపర్ మీద 80 రూపాయలు మైనస్‌కి సరఫరా చేయడానికి టెండర్‌దారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో టెండర్లు నిర్వహణ ధరలు నియంత్రణ కమిటీ అంగీకారం తెలపడంతో టెండర్లు దక్కించుకున్న వారికి కూరగాయల సరఫరాకు అనుమతి పత్రాలను ఐటిడిఏ పిఓ అందజేశారు. మార్కెట్లో కూరగాయల ధరలు అధికంగా ఉన్నప్పటికీ అతి తక్కువ ధరకు టెండర్ దారులు సరఫరా చేస్తామని ముందుకు రావడం దానికి ఐటిడిఏ అధికారులు అంగీకారం తెలపడం అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## మంచినీటి కుళాయిలు ద్వారా బురదనీరు



కోటబొమ్మాళి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

స్థానిక మేజరు పంచాయతీలో గడిచిన వారం రోజులుగా మంచినీటి కుళాయిలు ద్వారా బురదనీరు వస్తుందని కాలనీవాసులు వాపోతున్నారు. ముఖ్యంగా కరణాలవీధి, మంగళవీధి, రెడ్డికవీధి, పొందరవీధిలకు వర్షం పడిన 10 రోజులు వరకు కుళాయిలు ద్వారా బురదనీరు వస్తుందని, కుళాయలు ద్వారా వచ్చిన నీరే మాకు ఆధారమని, దీంతో ఈ నీటినే త్రాగాల్సి వస్తుందని, దీంతో రోగాల బారిన పడాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కుళాయిలు ద్వారా వచ్చిన నీరు గ్రామానికి కూతవేటు దూరంలో ఒక తోటలోని నేలబావి నుంచి వస్తుందని, ఈ యేడాది ఎక్కువ వర్షాలు కురవడంతో బావినీరు మొత్తం బురదమయం కావడంతో అదే నీరు మోటారు నుంచి మంచినీరు బ్యాంకుకు వెళ్ళి కుళాయిల ద్వారా వస్తుందని గ్రామస్థులు తెలిపారు. పంచాయతీ అధికారులు, సిబ్బంది ఆ భావిలో బ్లీచింగ్ చల్లిన పాపాన పోలేదని, మొదటిలో వర్షం కురిసిన రోజు బురదనీరు వచ్చి మరుచటి రోజు నుంచి మంచినీరు వచ్చేదని, ప్రస్తుతం వారం రోజులు గడుస్తున్నా ఇంకా బురదనీరు వస్తుందని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు కుళాయిలు ద్వారా మంచినీటిని అందించాలని వారు కోరుతున్నారు.

## పేదలకు అండగా సీఎం సహాయనిధి -ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ




వీరఘట్టం, అక్టోబర్ 16 ప్రభాతవార్త

నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి ఉంటుందని దీని ద్వారా వారికి ఆర్థిక భరోసా లభిస్తుందని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వీరఘట్టం మండలంకి చెందిన లబ్ధిదారులకి అనారోగ్య కారణముగా, అత్యవసరంగా జరిగిన వైద్య ఖర్చుల సహాయార్థం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేసిన చెక్కులను ఆయన ఈ సందర్భంగా వారికి అందజేశారు. మండలంలోని నడుకూరు గ్రామానికి చెందిన తాడి అశోక్ కుమార్‌కు రూ.89,928ల విలువ గల చెక్కును అందజేశారు. అలాగే చిటపుడివలస గ్రామానికి చెందిన మొనంగి కౌశిక్‌కు రూ.42,000ల విలువ గల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, వీరఘట్టం టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, బల్ల హరిబాబు, తూముల రమేష్, జనసేన జానీ అచ్యుతరావు, కూటమి నాయకులు చింతా ఉమామహేశ్వరరావు, వెలగాడ శ్రీనివాసరావు, పొన్నాడ గొర్లె గౌరునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం వ్యవహారంపై సిబిఐ విచారణ నిర్వహించాలి

### -మద్యం కుంభకోణంపై ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలివైసీపీ యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్

ఆముదాలవలస, అక్టోబర్ 16 (ప్రభాతవార్త)



రాష్ట్రంలో కల్తీ మద్యం వ్యాపారం వ్యవస్థీకృత నేరంగా మారిందని వైసీపీ యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ ఆరోపించారు. గురువారం ఆముదాలవలసలోని తన స్వగృహంలో విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ తంబళ్లపల్లె నుంచి ములకలచెరువు వరకు వ్యాపించిన కల్తీ మద్యం నెట్‌వర్క్ ఐదు జిల్లాలకు విస్తరించి ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టిందన్నారు. కల్తీ మద్యం ఉత్పత్తి, పంపిణీ వ్యవస్థకు కొంతమంది రాజకీయ నాయకుల ప్రమేయం ఉందని ఆయన తీవ్ర విమర్శలు చేశారు. తూర్పు రాయలసీమ నుండి ఉత్తరాంధ్ర వరకు ఆరు కేంద్రాలుగా ముఠా ఏర్పడి బార్‌లు, బెల్ట్ షాపులు, పర్మిట్ రూములు వరకు నకిలీ మద్యం సరఫరా అవుతోందని తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని టీడీపీ పాలనలో ఈ అవినీతి బలపడి ఉందని ఆయన అన్నారు.తంబళ్లపల్లె టీడీపీ మాజీ అభ్యర్థి జై చంద్రరెడ్డి, సురేంద్ర నాయుడు, జనార్ధన్ వంటి వ్యక్తులు ఈ నేర వ్యవస్థ వెనుక ఉన్నారని, వీరిని కాపాడినది ఇప్పటి నాయకత్వమేనని విమర్శించారు. చంద్రబాబు నాయుడు పాలనలో అమరావతి భూకుంభకోణం, సింగపూర్ కంపెనీలకు ఉచిత భూసమర్పణ, మనీ ల్యాండరింగ్ వంటి అంశాలు కూడా ఆయన ప్రస్తావించారు. రాష్ట్రాన్ని అవినీతి, కల్తీ మద్యం కుంభకోణాల అడ్డాగా మార్చిన చంద్రబాబు అంతర్జాతీయ స్థాయి అవినీతి నేతగా గుర్తింపు పొందారని వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ అనుకూల మీడియా వాస్తవాలను వక్రీకరిస్తూ ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తోందని కానీ ప్రజలు ఇప్పుడు అన్ని వాస్తవాలను గ్రహిస్తున్నారన్నారు.

## వరి పైరులో సుడిదోమతో రైతన్న గగ్గోలు



సరుబుజ్జిలి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండలంలో పురుషోత్తపురం, పాలవలస, రొట్టవలస, కొత్తకోట, సరుబుజ్జిలి, ఎరగాం, తెలుగుపెంట ఆయా గ్రామాలలోని వరిపై సుడిదోమ మరియు తెల్లదోమ విస్తారంగా వ్యాపించడంతో దోమ మందులు పిచికారి చేసినా తగ్గడం లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎండలు మెండుగా ఉండటంతో దోమ అభివృద్ధి చెంది వరి పైరును నాశనం చేస్తున్నాయి. దాని కారణంగా దిగుబడి ఎంతో నష్టపోతుందని రైతులు వాపోతున్నారు. మండలంలో సుమారుగా 50 నుండి 60 శాతం వరకు వరిపైరులో దోమ సోకిందని ఆయా గ్రామస్తులు తెలియజేస్తున్నారు. దానిపై ఆయా శాఖల సిబ్బంది చర్యలు తీసుకొని దోమ నివారణ అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి సుడి మరియు తెల్ల దోమలకు బారి నుండి వరి పైరు సంరక్షణ చేసే మందులను రైతులకు తెలియజేయాలని ఆయా గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.


## చిన్నారుల భవిష్యత్తు మార్చేది అంగన్వాడీలు : ఎమ్మెల్యే

కంచిలి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:



అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తు మార్చే కేంద్రాలుగా మారాయని ప్రభుత్వ విప్ ఇచ్చాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ బాబు అన్నారు. గురువారం కంచిలి వ్యవసాయ మార్కెట్ యార్డులో సోంపేట ఐసిడిఎస్ పీవో వసుంధరదేవి ఆధ్వర్యంలో మహాపోషణ 2.0 కార్యక్రమంలో కంచిలి, సోంపేట అంగన్వాడి కార్యకర్తల సమావేశం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన ఎమ్మెల్యే అశోక్ బాబు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో చేరిన చిన్నారులు అప్పటికే అంగన్వాడి కేంద్రం విద్యను అభ్యసించి పాఠశాలలో చేరే సమయంలో తోటి విద్యార్థులు కన్నా ముందుంటున్నారని చెప్పారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలకు బాలింతలకు పోషకాహారం అందిస్తుందని దీనివల్ల పుట్టబోయే బిడ్డలు చక్కని ఆరోగ్యంగా ఉంటున్నారని అన్నారు. కొన్ని దేశాల్లో గర్భిణీలకు పోషకాహారం అందగా పుట్టే బిడ్డలకు అంగవైకల్యం ఏర్పడుతుందని అన్నారు. కానీ భారతదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుచూపుగా అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాలు గర్భిణీ మహిళలకు ఎంతో ఉపయోగ పడుతుందని చెప్పారు. అంగన్వాడీ కార్యకర్తలు బాధ్యతగా ఉద్యోగాలు నిర్వహించాలని చెప్పారు. గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారికి అన్న ప్రసాదం ఎమ్మెల్యే చేతుల మీదుగా చేయించారు. చిన్నారులకు పోషకాహారం సక్రమంగా అందించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి.తిరుమలరావు, ఐసిడిఎస్‌పిఒ వసుంధర దేవి, సోంపేట మండల టిడిపి నాయకుడు జీకే నాయుడు, కంచిలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బంగారు కురయ్యా, మాదిన రామారావు,సూపర్వైజర్లు లక్ష్మి, ఈశ్వరి ధనలక్ష్మి, సోంపేట సూపర్వైజర్లు నాగలక్ష్మి మంగమ్మ సునీత, ఏఎంసీ చైర్మన్ ప్రతినిధి మద్దిల నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నాయకులు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశభక్తి క్రమశిక్షణ ఎన్.సి.సి ధ్యేయం



టెక్కలి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

యువతరంలో దేశభక్తి, క్రమశిక్షణ, అంకితభావం మూర్తిభవించేందుకు ఎన్.సి.సి శిక్షణ తప్పనిసరి అని 14 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ శశాంక్ కుష్వహ అన్నారు. టెక్కలి దరి నౌపడ రైల్వే గేటు వద్ద ప్రణవి డిగ్రీ కళాశాలకు నూతనంగా మంజూరైన ఎన్.సి.సి యూనిట్‌లో అర్హులైన విద్యార్థులతో క్యాడెట్ల ఎంపిక జరిగింది. ఎంపికైన పురుష, మహిళా క్యాడట్లనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆధునిక యుగంలో పెరుగుతున్న సాంకేతిక అభివృద్ధితో మనం పరుగులు తీయాలంటే క్రమశిక్షణ, అంకితభావం అవసరమన్నారు. ఎన్.సి.సి పూర్తి చేసిన క్యాడట్లకు డిఫెన్స్ అధికారులుగానే కాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ఎన్.సి.సి శిక్షణ పొందిన విద్యార్థులు సమాజంలో ఆదర్శవంతులుగా గుర్తింపు పొందుతున్నారన్నారు. ఎన్.సి.సి 14 ఆంధ్ర బెటాలియన్ సుబేధర్ మేజర్ బల్వంత్ సింగ్, సుబేదార్ జితేంద్రకుమార్, సిహెచ్‌ఎం వి.శ్రీరామమూర్తి, రవికృష్ణ, జి.సి.ఐ కె.త్రిషాలి క్యాడట్ల ఎంపిక పూర్తి చేశారు. ప్రణవి డిగ్రీ కళాశాల డైరెక్టర్ పేడాడ చంద్రశేఖర్ ఆజాద్, కళాశాల ప్రిన్సిపాల్ నర్తు కృష్ణారావు, ఎన్.సి.సి శిక్షణాధికారి బి.మల్లేశ్వరరావు, కేర్ టేకర్ కొండల రుక్మంగధరరావు, ఎం.మంజుల, సీనియర్ అధ్యాపకులు రామపాత్రుని రామారావు, జి.కుమారి పాల్గొన్నారు.


## భారీ స్థాయిలో పట్టుబడిన గంజాయ్ -సుమారు 209 కేజీల గంజాయి స్వాధీనం

శ్రీకాకుళం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:



ఈ నెల 15 బుధవారం మధ్యాహ్నం ఎచ్చెర్ల పోలీసు స్టేషన్ ఎస్సైకి వచ్చిన సమాచారం మేరకు ఎచ్చెర్ల డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది మరియు మధ్యవర్తులతో కలసి చిలకపాలెం వద్ద, పొందూరు వైపు నుండి వస్తున్న వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు కారుపై వస్తుండగా గమనించి, ఆపే ప్రయత్నం చేయగా, వారు పారిపోవుటకు ప్రయత్నించగా, వారిని వెంబడించి పట్టుకొని, వారిని ప్రశ్నించగా వారు గంజాయి రవాణా చేస్తున్నట్లు వారు ఒడిషా రాష్ట్రం, కోరాపుట్ జిల్లా, లంపటాపుట్ గ్రామానికి సమరమఠం అలియాస్ డొంబురు అలియాస్ దుమురు అలియాస్ గోపాల్, అలాగే ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గౌరవ్‌ల వద్ద నుంచి 208.790 కేజీల గంజాయిని వశపర్చుకొని, గంజాయిని మీరట్‌లో అప్పగించుటకు గాను, సిమిలిగుడ మీదుగా, పొత్తంగి వద్ద అడ్డుత్రోవ తీసుకొని, సుంకి చెక్‌పోస్ట్ తప్పించి సాలూర్ నుంచి రామభద్రపురం, రాజాం మీదుగా చిలకపాలెం జంక్షన్ వద్దకు వచ్చేసరికి అక్కడ పోలీసులు తనిఖీ చేస్తుండగా పట్టుబడ్డారు. గంజాయి ముఠాను పట్టుకోవడంలో క్రియాశీలకంగా వ్యవరించిన ఈగల్ టీమ్,పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వరరెడ్డి ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.


## కొత్తమ్మతల్లి ఆలయంలో అన్నదానం



కోటబొమ్మాళి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

స్థానిక కొత్తమ్మతల్లి అమ్మవారిని గురువారం భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చే మంగళవారం నుంచి కార్తీక మాసం ప్రారంభం కావడంతో ఈ గురువారం జిల్లా నలుమూలల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కార్యానిర్వాహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ అన్ని ఏర్పాట్లు చేశారు. భోజన సమయంలో అమ్మవారిని దర్శించుకున్న సుమారు 2వేలు మంది భక్తులకు ఆలయం అధికారులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మంచాల వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## సైన్స్ సెమినార్‌లో విజేతలు వీరే



వీరఘట్టం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన సైన్స్ సెమినార్‌లో ఇద్దరు విద్యార్థులు విజేతలుగా నిలిచినట్లు మండల విద్యాశాఖ అధికారులు గౌరు నాయుడు, ఆనందరావులు తెలిపారు. మండల స్థాయిలో 'క్వాంటం యుగం ఆరంభం... అవకాశాలు మరియు పరిమితులు' అనే అంశంపై నిర్వహించిన సైన్స్ సెమినార్‌లో 12 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఇందులో కత్తుల కవిటి హైస్కూల్లో చదువుతున్న జి.చైతన్యకు ప్రథమ స్థానం లభించింది. అలాగే పివిఆర్ పురం ఎంపీయుపి స్కూల్లో 8వ తరగతి చదువుతున్న పి.షర్మిలకు ద్వితీయ స్థానం లభించింది. విజేతలుగా నిలిచిన ఇద్దరు విద్యార్థులు ఈనెల17 న జిల్లా కేంద్రం పార్వతీపురంలో జరుగునున్న జిల్లా స్థాయి పోటీలకు హాజరు కావాలని వారు కోరారు. విద్యార్థులకు గైడ్ టీచర్స్‌గా ఉన్న జి.జేమ్స్ కుమార్, ఎం.సంపత్ కుమార్‌లకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోంబర, బిటివాడ కాంప్లెక్స్ చైర్మన్ సి.హెచ్.రత్నాకరరావు, పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు ఎంఆర్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ డైరెక్టర్ సేవలు మరువలేనివి



జలుమూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

నరసన్నపేట నియోజకవర్గంలోని జలుమూరు మండలంలోని యలమంచిలి ఒక గ్రామీణ ప్రాంతానికి చెందిన జిలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో డైరెక్టర్‌గా జుత్తు సింహాచలం 1972లో యూపీఎస్ ద్వారా గ్రేడ్ వన్ అధికారిగా చెన్నైలో నియమింపబడ్డారని తెలిపారు. అతను సుమారు 35 ఏళ్ల సర్వీస్ చేసారు. 2008లో హైదరాబాదు ట్రైనింగ్ సెంటర్లో పనిచేసి పదవీ విరమణ పొందారు. అప్పటినుండి విద్యార్థులకు 2008లో ఇంగ్లీష్ గ్రామర్ ఎంతో ప్రతిష్టాత్మకమైన డివిడి పుస్తకాలను 500 హైస్కూలుకు అప్పట్లో 9 మండలాలుకు అందజేశారు. నియోజకవర్గంలోని విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ సుమారు 20 సెట్స్‌ను, అదేవిధంగా విద్యార్థులకు పరీక్షల సమయంలో ఎంతో ప్రయోజనకరముగా ఉపయోగపడే 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్‌ను సుమారు 70 సెట్స్‌ను విద్యార్థులకు అందజేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు తెలిపారు. రిటైర్ అయిన డైరెక్టర్‌కు ఇతనికి విద్యపై ఎంత మక్కువ ఉన్నదో ఇది ఒక నిదర్శనంగా తెలుస్తుంది. అదేవిధంగా ఈ మధ్యన కరవంజి గ్రామానికి ఉపయోగపడే లైబ్రరీ పుస్తకాల నిమిత్తము 25 వేల రూపాయల పుస్తకాలను వితరణగా అందజేశారు. అక్కడ అక్కడ ఏపీ మోడల్ స్కూల్, జడ్పీహెచ్ఎస్ స్కూల్, ఎంపీపీ స్కూల్, గ్రామస్తులకు ఉపయోగపడుతుందని సర్పంచ్ నేతాజీకు చెక్కునుని అందజేశారు. ఈ విధమైన దాతృత్వ గుణము ఏ ఒక్కరికో ఉంటుందని పలువురు అంటున్నారు.

## గురుకుల పాఠశాల ఆకస్మిక సందర్శన చేసిన సమన్వయకర్త

కంచిలి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:



శ్రీకాకుళం జిల్లా గురుకుల పాఠశాల/కళాశాలల విద్యా సంస్థలు సమన్వయ కర్త వై.యశోదలక్ష్మి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల భవనాలను తనిఖీ చేశారు. పిల్లలతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకుని కలెక్టర్‌కు వివరిస్తామని చెప్పారు. విద్యార్థుల ప్రమాణాలను పెంచడానికి తగిన సూచనలను టీచర్స్‌కు సూచించారు. భోజనశాలలో పని చేస్తున్న సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

## చీడపీడలపైన అప్రమత్తత అవసరం.. వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త పి.వెంకట్రావు



మెళియాపుట్టి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

మెళియాపుట్టి మండలంలో ఇల్లాయపురం, సుందరాడ, కోసమాల, సిర్యాకండి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి దానకర్ణుడుతో కలిసి క్షేత్ర సందర్శన చేసి రైతులకు పురుగు తెగుళ్లపై అవగాహన కల్పించారు. క్షేత్ర పరిశీలనలో ముఖ్యంగా వరిలో బ్యాక్టీరియల్ ఆకు ఎండు తెగులు, ఆకుమచ్చ తెగులు ఉన్నట్లు గుర్తించారు. వీటి నివారణకు గాను ప్లాంటామైసిన్ 100 గ్రాములు మరియు కార్బన్డజిమ్ 200 గ్రా ఒక ఎకరాకి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. అలాగే కంకినల్లి ఉందని తెలియజేశారు. దీని నివారణకు గాను ప్రొఫెనోఫాస్ 400ఎంఎల్ లేదా స్పైరోమైసిఫిను 120ఎంఎల్ ఒక ఎకరాకి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం ఇల్లయ్యపురం గ్రామంలో నేల ఆరోగ్య సంరక్షణ మరియు పోషక యాజమాన్యం జాతీయ పథకంపైన అవగాహన కల్పించి గిరిజన రైతులకు పీఎస్‌బి మరియు కెఆర్‌బి జీవన ఎరువులను ఉచితంగా అందించారు. మండల వ్యవసాయ అధికారి ఎస్.దానకర్ణుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు షణ్ముఖ నిహారిక క్రాంతి, సర్పంచ్ జనార్ధన కూటమి నాయకులు ఏల్లం నాయుడు, సిరిపురం లక్ష్మినారాయణ మరియు పలువూరు రైతులు పాల్గొన్నారు.

## నివగాంలో ఉచిత వైద్య శిబిరం

కొత్తూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:



కొత్తూరు మండలంలోని వంశధార నదీతీర గ్రామం నివగాంలో శ్రీకాకుళంకు చెందిన కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు, కొత్తూరు మండల వైస్ ఎంపీపీ లోతుగడ్డ తులసి వరప్రసాదరావు ఇరువురి సూచనల మేరకు గురువారం కొత్తూరు మండల టిడిపి ఉపాధ్యక్షులు బిల్లింగి సంజీవరావు మరియు ఎంపిటిసి బిల్లింగి కృష్ణవేణిల ఆధ్వర్యంలో నివగాంలో జిల్లా కేంద్రంలోని శ్రీకాకుళం కిమ్స్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి వందలాదిమంది రోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి హాజరైన వారికి ఈసిజి, గుండె తనిఖీలు, బిపి, షుగర్ వంటి సమస్యలకు తనిఖీలు చేపట్టారు. అలాగే డాక్టర్ సలహా మేరకు నిర్వాహకులు మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ వైద్యాధికారులు,టిడిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు లోతుగడ్డ తులసివరప్రసాదరావు, ఎంపీటీసీలు, సర్పంచులతో పాటు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు గ్రామస్తులు, వైద్య సిబ్బంది తదితరులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజా సేవలో 'పిన్నింటి'




రణస్థలం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

రణస్థలం మండలం రణస్థలం గ్రామం ఎస్సీ కాలనీ అభివృద్ధి చేసి తీరుతానని ఇచ్చిన మాట ప్రకారం సీసీ రోడ్డు పనులను ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజినాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంక శ్యామలరావు, ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ, జనసేన యువ నాయకుడు సువ్వాడ రామారావు, దుర్గాసి శ్రీను, గొర్ల రమణ, పిన్నింటి రమణ, పిన్నింటి పైడితల్లి, అప్పారావు, గోవిందు, ప్రేమకేశ్వరరావు, సీతారాం, గొర్లే గోవింద, రమణ యువత పాల్గొన్నారు.


## మీడియాపై దాడులు ప్రజాస్వామ్యానికి హాని : ఎమ్మెల్సీ రామారావు

కవిటి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:



మీడియాపై పోలీసుల దాడులు ప్రజాస్వామ్యానికి ముప్పు అని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. నకిలీ మద్యం కుంభకోణం బయటపెడుతున్న ఒక పత్రిక కార్యాలయంపై దాడి జరగడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.పత్రిక సంపాదకుడిని నిర్బంధించడం వ్యక్తిగత స్వేచ్ఛకు భంగమని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ఇలాంటి చర్యలను అందరూ ఖండించాలని రామారావు పిలుపునిచ్చారు.

## శ్రీముఖలింగంలో ఉచిత కంటి వైద్య శిబిరం




జలుమూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

మండలంలోని శ్రీముఖలింగంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి వారి క్యాంపు కోఆర్డినేటర్ సిహెచ్ అశ్విని కుమార్ పేర్కొన్నారు. ఈ కంటి ఉచిత శిబిరమునకు 67 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించినట్లు శంకర్ ఫౌండేషన్ వాప్తమోలజిస్ట్ రత్నం రాజు తెలిపారు. అందులో 25 మందికి కేటరాక్ట్ సర్జరీకి ఎంపిక చేశారు. ఇంకా ఇద్దరికీ కంటి కొరకే, ఒకరికి కంటి నరాలకి, ఒకరికి కంటి నల్ల గుడ్డు, ఇద్దరు చిన్న పిల్లలకి రిఫర్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బొంగు దొరబాబు, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నివసించే పేదలకు వైద్య సేవలు చేయాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, సర్జరీకి ఎంపికైన వారందరికీ శంకర్ కంటి ఆసుపత్రి, విశాఖపట్నం బస్సు ద్వారా తీసుకొని వెళ్లి, ఆపరేషన్ చేసిన అనంతరం మళ్లీ అదే బస్సులో తిరిగి తీసుకొని రాబడుననని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కోఆర్డినేటర్ సిహెచ్ అశ్విని కుమార్, వైద్య సిబ్బంది దేవి పాల్గొన్నారు.

## తల్లి పాలే బిడ్డకు శ్రీరామ రక్ష .. 8వ పౌష్టికాహార పక్షోత్సవంలో ఎమ్మెల్యే కోళ్ళ

**లక్కవరపుకోట, అక్టోబర్ 16ప్రభాతవార్త**



ఆరోగ్యవంతమైన మహిళ...శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాదని తల్లి పాలే బిడ్డకు శ్రేష్ఠమని, తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతంగా పిల్లలు ఎదుగుతారని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి తెలిపారు గురువారం లక్కవరపుకోట మండల కేంద్రంలో గల స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 8వ పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమంలోఎమ్మెల్యేముఖ్య అతిధి గా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ అధికారులు మొదటి 100 రోజుల సంరక్షణపై శ్రద్ధ వహించుట పౌష్టికాహార ఆవశ్యకతను గర్భిణీలకు, బాలింతలకు వివరించారు అలాగే బాల్య దశ సంరక్షణ విద్య, శిశు మరియు చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు, స్థానికనికి మద్దతు గ్రామీణ శక్తికి మార్గం, పోషణకు బలమైన పునాది వంటి ప్రధాని అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. బిడ్డ పుట్టిన అర్ధ గంట లోపు ముర్రు పాలు పట్టించాలి.అని అలాగే ఆరు నెలలు వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, రెండు సవంత్సరాల వరకు తల్లితో పాటు బిడ్డకు అదనపు ఆహారం ఇవ్వాలని వారు పేర్కొన్నారు ఎమ్మెల్యే లలిత కుమారి మాట్లాడుతూ తల్లి గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డ సంరక్షణ చూసుకోవాలన్నారు. అనంతరం గర్భిణీలకు కొరకు ఏర్పాటు చేసిన సామూహిక సీమంత కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలు చేయడం సంతోషమనిఆమె అన్నారు. తల్లులు అందరు కూడా రక్తహీనతపై అవగహన తెచ్చుకోవాలని...మన శరీరంలో ఐరన్,కాల్షియమ్ వంటి వాటి మీద జాగ్రత్త వహించాలినిమనకు చౌకగా దొరికె మున గాకుతోట కూర బెల్లం చెక్కీలు వంటి వి విరివిగా వాడాలి అని ఎమ్మెల్యే గర్భిణీ లకు సూచించారు ఈ సందర్భంగా తల్లి పాల పై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థినీలకు బహుమతులు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అప్పారావు, ఐసీడీఎస్ సీడీపీఓ ఉమాదేవి అన్ని సెక్టార్ ల సూపర్ వైసర్లు భాగ్యలక్ష్మి, డాక్టర్ అనిల్ కుమార్,సర్పంచ్ కెర్రు పార్వతి, అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, గర్భిణీలు మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15 వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ లకు ఎంపీపీ వినతి

**లక్కవరపుకోట అక్టోబర్ 16 ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసి మండల అభివృద్ధికి తోడ్పడాలని నూతనంగా విజయనగరం జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన రామ సుందర్ రెడ్డి ని ఎంపీపీ ల సంఘం జిల్లా అధ్యక్షులు గేదెల శ్రీనివాస రావు ఆధ్వర్యం లో జిల్లా లోని ఎంపీపీ లు కోరారు గురువారం కలెక్టర్ ని వారు మర్యాద పూర్వకంగా కలిసి తమ సమస్యల పై మండలాల అభివృద్ధి పై చర్చించి నట్లు విజయనగరంజిల్లా ఎంపీపీల సంగం అధ్యక్షులు ఎల్ కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు తెలిపారు. విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడు నెల్లిమర్ల ఎంపీపీ శ్రీ అంబల్ల శ్రీరాములనాయుడు గంట్యాడ ఎంపీపీ వివిధ మండలాలు చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు, పాల్గొనడం జరిగింది.

## ఉల్లాస్- అక్షరాంధ్ర శిక్షణా కార్యక్రమం

**మక్కువ అక్టోబర్ 16 ప్రభాతవార్త:**



మండల పరిషత్ సమావేశ మందిరం లో ఎంపీడీవో అర్జునరావు అధ్యక్షతన 2 వ రోజు ఉల్లాస్ - అక్షర ఆంధ్రా కార్యక్రమం లో భాగంగా వాలంటీర్ టీచర్ లు 150 మంది కి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ కార్యక్రమం నకు స్వచందంగా సేవాభావం తో ముందుకు వచ్చిన అందరు వీ టీ ల కు అభినందనలు తెలిపిరి అలాగే మన జిల్లా అక్షరాష్యత అభివృద్ధి లో మీ భాగస్వామ్యం చాలా అవసరం అని ఎక్కడ ఐతే అక్షరాష్యత ఎక్కువ ఉంటుంద ని వివరించడం జరిగింది. తదుపరి ఏపీఎం జయకుమార్ శిక్షణ కార్యక్రమం లో భాగంగా ఇందులో పొందు పరిచిన 8 పాఠ్యంసములు మరియు అవి మన నిత్య జీవితం లో మనకు విద్య లేకపోవడం వలన మనము ఎటువంటి అవరోధాలు ఎదురుకుంటున్నాం అలాగే మనము అక్షర జ్ఞానం పొందడం వలన మన కు ఎదురు అయ్యే సమస్యలు ను ఎలా అదిగమించగలం అనేది ఉదాహరణ పూర్వకంగా వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఈఓపి ఆర్ డి సూర్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా సైన్స్ సెమినార్కు ఇద్దరు విద్యార్థులు ఎంపిక..

**చీపురుపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త.**



చీపురుపల్లి మండల విద్యాశాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల స్థాయి సైన్స్ సెమినార్ పోటీలలో చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన జి ఆదిత్య వర్ధన్, పి తనిష్కులు ఎంపికయ్యారు. మండలంలోని పలు ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ సెమినార్ లో పాల్గొన్నప్పటికీ వీరిద్దరు మాత్రమే టాపర్లుగా నిలవడంతో జిల్లా స్థాయి పోటీలకు వీరిని ఎంపిక చేశారు. ఈ మేరకు ఈనెల 27న జిల్లాస్థాయిలో జరగనున్న సైన్స్ సెమినార్ పోటీలలో వీరి పాల్గొననున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు బూసి నాయుడు, విజయ్ కుమార్ లు వివరించారు. మండల స్థాయిలో జరిగిన సైన్స్ సెమినార్ పోటీలకు న్యాయ నిర్ణయాతగా గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లెక్చరర్ ఎస్ వెంకటలక్ష్మి, జడ్పీహెచ్ స్కూల్ పాలవలస ఉపాధ్యాయులు రామకృష్ణ లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లాకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు ఎంఆర్సీ సిబ్బంది విద్యాశాఖ అధికారులు అభినందించి జిల్లా స్థాయి పోటీలలో చీపురుపల్లి మండల ఖ్యాతిని పెంపుడు చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు ఎంఆర్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి సర్కార్ కుట్రను భగ్నం చేద్దాం : మాజీ డి సీఎం

### మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిద్దాం ..మన టార్గెట్ 58 వేలు సంతకాలు సేకరిద్దాం

**సాలూరు అక్టోబర్ 16 ప్రభాతవార్త :**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరంచేయడానికి చూస్తున్న కూటమి సర్కార్ కుట్రను ప్రజలు ఉద్యమంలా వ్యతిరేకించాలని మాజీ డిప్యూటీ సీఎం పీడిక.రాజన్నదొర స్పష్టం చేశారు. గురువారం ఉదయం ఆయన నివాసం వద్ద టౌన్ వైసీపీ శ్రేణులతో సమావేశం ఏర్పాటుచేసి కోటి సంతకాల ప్రజాఉద్యమం కరపత్రం విడుదలచేసి నియోజకవర్గంలో మన టార్గెట్ 58 వేల ప్రజల సంతకాలు సేకరించాలని దిశానిర్దేశం చేసారు.ఆయన మాట్లాడుతూ ప్రతీవార్డులో 9 కమిటీలు వేయడం జరిగిందని అందులో వార్డు కమిటీ ఒకటి అనుబంధ కమిటీలు 8 ఉంటాయని నాలుగు వందల సంతకాలు సేకరించాలని క్లారిటీ ఇచ్చారు. అలాగే చంద్రబాబు సర్కార్ మెడికల్ కాలేజ్ లు ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు తీవ్రంగా వ్యతిరేకించే విధంగా ప్రజలకు స్పష్టం చేసే బాధ్యత వైసీపీ నాయకులు కార్యకర్తలు సీరియస్ గా తీసుకోవాలని క్లియర్ గా చెప్పారు. అంతేకాకుండా ప్రైవేటీకరణ జరిగితే పేద విద్యార్థులకు వైద్యవిద్య అందనంత దూరం అవుతుందని ఫీజులు భరించలేనంత పెరుగు తాయని ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలని స్పష్టం చేశారు.ఎన్నో ఏళ్లగా టిడిపి గవర్నమెంట్ లో తీసుకురాలేని మెడికల్ కాలేజీలు 3 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలు తీసుకురావడం సామాన్య విషయం కాదని ఇది మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఘనతని చెప్పుకొచ్చారు. అలాంటి కొత్త కూటమి సర్కార్ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరంచేస్తే ప్రజలు ఉప్పెనల తిరగబడి కోటి సంతకాల ఉద్యమంలో అందరూ తీవ్రంగా వ్యతిరేకించాలని అందుకే మీ వార్డులో వైసీపీ నాయకులు కార్యకర్తలకు సంతకాల సేకరణకు సహకారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.టౌన్ వైసీపీ ప్రెసిడెంట్ అప్పలనాయుడు, గిరిరఘు,పిరిడి రామకృష్ణ,వార్డు కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరడకి ఘన సన్మానం

**బొబ్బిలి,అక్టోబర్ 16 ప్రభాతవార్త :**



ఏపీ తూర్పు కాపు జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గిరడ అప్పలస్వామి ఎన్నిక కావడంపై తూర్పు కాపు సంఘం సభ్యులు ఘనంగా బొబ్బిలిలో సన్మానించారు. వైస్ చైర్మన్ గా లంక రమేష్ అల్లాడ భాస్కరరావు సెక్రటరీగా కొట్టాడ సురేష్ లకు ఆ సంఘ సభ్యులు సాలువ హ్యాపీ బొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నా వంతు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందజేయుటకు నేను ముందుంటానని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను. మా సంఘం రాష్ట్రస్థాయిలో ఉన్నత స్థితిలో ఉండాలంటే నా యొక్క అభిమతం. తూర్పు కాపులను రాష్ట్రంలో ఉన్నత పదవుల్లో నిలబెట్టేందుకు నేను కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో లంక రమేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు పెద్దింటి మనోజ్ కుమార్ జనసేన నాయకులు ఆయన ఘనంగా సన్మానించారు.

## అగ్ని అస్త్ర కషాయంతో కత్తెర పురుగు నివారణ

**గరివిడి అక్టోబర్ ,16 ప్రభాతవార్త**



అగ్ని అస్త్ర కషాయం మొక్కజొన్న పంటపై ఆశించే కత్తిర పురుగు నివారణ కు ఉపయుక్తంగా నిలుస్తుందని చీపురుపల్లి డివిజన్ ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ పి.వెంకట లక్ష్మీ అన్నారు.రైతులు అగ్ని అస్త్ర కషాయాన్ని వినియోగించుకొని తమ పంటల ను క్రిములు నుండి విముక్తి పరచు కోవాలని కోరారు. మండలం లోని నీలాద్రిపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో అగ్ని అస్త్రం తయారీ విదానాన్ని సహజసిద్ధంగా చూపించారు.50 మంది రైతులకు తయారీ లో శిక్షణ ఇచ్చారు. అగ్ని అస్త్ర కషాయం వలన కలిగే ప్రయోజనాలు ఆమె వివరించారు. కార్యక్రమంలో స్థానిక యూనిట్ ఇంచార్జి ఎ. నారాయణమ్మ,ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు చీడి రామకృష్ణ, ఆరింగి దేవి , సుశిక్షితులైన రైతులు పాల్గొన్నారు.

## మర్గుదొడ్లును ప్రారంభించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్

**కురుపాం, అక్టోబర్15,ప్రభాతవార్త**



కురుపాం మండల కేంద్రంలో ఉన్న గురుకుల పాఠశాల (బాలికల)లో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లు లను గురువారం ప్రభుత్వ విప్ ,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ,జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డితో కలసి గురువారం ప్రారంభించారు. 30 లక్షల రూపాయలతో నాలుగు బ్లాక్ లలో 40 మరుగుదొడ్లను నిర్మించారు. ఇటీవల గురుకుల పాఠశాల విద్యార్థులలు పచ్చకామర్ల వ్యాధి వ్యాపించడంతో పది రోజులు సెలవులను ప్రకటించారు. అనంతరం గురువారం పున ప్రారంభిం చుటకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఆయన పాఠశాలలో మౌలిక సదుపాయాలను గమనించారు. విద్యార్థులకు వెంటనే పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కొండయ్య, ఏఎంసి మాజీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, ఎంపీడీవో ఉమామహేశ్వరి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ సెమినార్కు శ్రీనిది ఎంపిక...

**కురుపాం,అక్టోబర్16 ప్రభాతవార్త.**



మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ సెమినార్ లో స్థానిక ఎపి మోడల్ స్కూల్ లో పదవతరగతి చదువుతున్న నెల్లి శ్రీనిది మొదటి స్థానంలో నిలిచింది. ద్వితీస్థానం ధర్మలక్ష్మీ పురం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్ది పి.నవీన్ కుమార్ సాదించారు మండల స్థాయిలో ప్రధమ స్థాయి సాదించిన శ్రీనిదిని జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ కు శుక్రవారం పార్వతీ పురం పంపనున్నట్లు ఎంఈఓ ఎన్.సత్యనారాయణ తెలిపారు. విజేతలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.శంకర్రావు ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.రామలక్ష్మి ,ఉపాద్యాయులు ,విద్యార్థులు అభినందించారు.

## జిఎస్టి రేట్లు తగ్గింపుపై ప్రజలంతా అవగాహన పెంచుకోవాలి

**కొమరాడ,అక్టోబర్ 16, ప్రభాతవార్త**



జి ఎస్ టి రేట్ల తగ్గింపు పై ప్రజలంతా అవగాహన పెంచుకోవాలని కురుపాం నియోజకవర్గ తెదేపా మహిళా ఉపాధ్యక్షురాలు వప్పంగి లావణ్య లత అన్నారు. గురువారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై నయా గ్రామపంచాయతీ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీఎస్టీ తగ్గింపు పై అవగాహన పెంచుకోవాలని అన్నారు జిఎస్టి తగ్గింపు తెలుసుకోకపోతే వ్యాపారుల నుంచి మోసాలు జరిగే అవకాశం ఉందని కావున ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవగాహనను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జీఎస్టీ తగ్గించడం వల్ల అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.పేద, మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ను ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిందన్నారు .వినియోగదారుల వస్తువులపై జీఎస్టీ 28% నుంచి 18%కి తగ్గించడంతో టీవీలు, ఫ్రిజ్‌లు, ఏసీలు తదితర 375 వస్తువులు ఇప్పుడు మరింత సరసమైన ధరల్లో అందుబాటులోకి రానున్నాయని అన్నారు.ఈ నిర్ణయం మధ్యతరగతి కుటుంబాలకు గృహ సౌకర్యాలను సులభతరం చేయడమే కాకుండా జీవన ప్రమాణాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వసంత ,విఆర్ఓ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## జీఎస్టీ 2.0పై అవగాహన ర్యాలీ : ఎంవిఐ ప్రసాద్

**సాలూరు అక్టోబర్ 16 ప్రభాతవార్త :**



మన్యం జిల్లా డిటీఓ టి. దుర్గాప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ ఆర్టీఓ కార్యాలయం ఎదురుగా గురువారం ఉదయం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జె. వి.ఎస్.ఎస్.ఎస్. ప్రసాద్ ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0 పై ప్రజలకు అవగాహన కల్పించారు. ముందుగా ద్విచక్ర వాహన దారులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీఎస్టీ 2.0 వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని పలు విషయాలు వివరించారు. ప్రజలందరూ దీనిని వినియోగించు కోవాలని కోరారు.ఈ ర్యాలీలో టౌన్ లో ఉన్న ద్విచక్ర వాహనాల షోరూం సిబ్బంది అలాగే ఆర్టీవో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాలిపేటలో చోరీ ......మూడు తులాల బంగారం అపహరణ.....

**గజపతినగరం, అక్టోబర్ 16 (ప్రభాతవార్త)**



మండలంలోని సాలిపేట గ్రామంలో పట్టపగలే చోరీ జరిగింది .ఈ చోరీలో దొంగలు మూడు తులాల బంగారం అపహరించుకుపోయారు. ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు గురువారం అందించిన వివరాలు ప్రకారం, సాలిపేట గ్రామానికి చెందిన రొంగలి శంకర్రావు బుధవారం ఉదయం తన ఇంటికి తాళం వేసుకొని, భార్యతో కలిసి వ్యవసాయ పనుల నిమిత్తం బయటికి వెళ్ళాడు. వ్యవసాయ పనులు ముగించుకుని మళ్లీ మధ్యాహ్నం 12 గంటలకు తన భార్య తో కలిసి ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. దీంతో ఆందోళనకు గురైన శంకర్రావు ఇంటి లోపలికి వెళ్లి చూడగా, బీరువా తలుపులు పగలగొట్టి, అందులో ఉన్న సుమారు మూడు తులాలు బంగారపు వస్తువులు అపహరించకపోయినట్లు గుర్తించాడు. బంగారపు పుస్తెలతాడు, రెండు శతమానాలు దొంగిలించుకుపోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే సంఘటన స్థలికి పోలీసులు వెళ్లి చోరీ జరిగిన తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రతిభ సాధించిన కౌముది విద్యార్థులు..

**శృంగవరపుకోట,అక్టోబర్15, ప్రభాతవార్త**



ఎస్.కోట కౌముది స్కూల్ విద్యార్థులు ఈ-అబ్యాస్ లో మంచి ప్రతిభను సాధించారు.తెలంగాణాలో ఈ-అబ్యాస్ నిర్వహించిన ఆచార్య చాణక్య బిజినెస్ అప్టిట్యూడ్ పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించారు.ఈసందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ శాంతి మోహంతి,ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

## వైద్య కళాశాలలు కాపాడుకునేందుకే కోటి సంతకాలు సేకరణ ఉద్యమంలా చేపట్టాలి

**దత్తిరాజేరు అక్టోబర్ 16 ప్రభాతవార్త**



వైద్య కళాశాలు కాపాడుకునేందుకు గ్రామ కమిటీలతో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య శాసనమండలి ఎమ్మెల్యే పెనుమత్స సురేష్ బాబు వైయస్సార్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు దత్తరాజేరులో మహాదేవ్ ఫణేంద్ర ఇంటి వద్ద వైసిపి మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కార్యకర్తలదేశించి ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్య నందివ్వకుండా కూటమి సర్కారు చేస్తున్న కుటిల రాజకీయాన్ని తిప్పుకొట్టాలని ప్రజా పోరాటంతోనే ప్రభుత్వం దిగి వస్తుందన్నారు ప్రతి గ్రామానికి వెళ్లి వైద్య కళాశాలను కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తుందని ప్రజలకు తెలియజేయాలన్నారు ప్రతి గ్రామానికి ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీలను వేయాలని కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు నవంబర్ 15వ తేదీ నాటికి మండలంలో 12,వేలు జనాభాతో సంతకాల సేకరణ చేపించి పార్టీ కార్యాలయానికి అప్పజెప్పాలని కార్యకర్తలకు తెలిపారు పదహారు నెలల్లో రెండు లక్షల కోట్లు అప్పులు చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని గ్రామ కమిటీల ద్వారా పార్టీ బలోపేతం చేసి స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచులు ఎంపీటీసీలు అన్ని స్థానాలు వైకాపా గెలుస్తుందని దీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు జడ్పిటిసి రౌతు రాజేశ్వరి పార్టీ అధ్యక్షుడు రాపాక కృష్ణార్జున మాజీ జడ్పిటిసి మంత్రి అప్పలనాయుడు వైస్ ఎంపీపీలు మాజీ ఎంపీపీ కంది తిరుపతి నాయుడు సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైన్స్ సెమినార్లో జరజాపుపేట విద్యార్థిని ప్రతిభ

**నెల్లిమర్ల, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



నెల్లిమర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మండల స్థాయి సైన్స్ సెమినార్ పోటీలలో జరజాపు పేట ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రతిభ కనబరిచి బహుమతి సాధించింది . ఆ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఎం. లాస్య సైన్స్ సెమినార్ లో "క్వాంటం యుగం ప్రారంభం - అవకాశాలు మరియు సవాళ్లు" అనే అంశంపై ప్రసంగించి మొదటి బహుమతి సాధించింది.ఈ సెమినార్కు న్యాయనిర్ణేతలుగా మండల విద్యాశాఖాధికారులు, క్లస్టర్ హెచ్ఎంలు, మహాత్మా గాంధీ - జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు వ్యవహరించారు. పాల్గొన్న విద్యార్థుల ప్రదర్శనల్లో, లాస్య యొక్క ప్రదర్శనలో ఉన్న శాస్త్రీయ అవగాహన, ధైర్యంగా చెప్పిన విధానం, స్పష్టమైన వివరణ న్యాయనిర్ణేతలను ఆకట్టుకుంది. ప్రథమ బహుమతి సాధించిన లాస్యకు ఆ పాఠశాల గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్య , ఉపాధ్యాయులు, సమర్థ మార్గదర్శకత్వం అందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాల కీర్తిని పెంచాలని ఆమె పేర్కొన్నారు.

## రామతీర్థం ఆలయాన్ని సందర్శించిన జీయర్ స్వాములు

**నెల్లిమర్ల, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం శ్రీ రామస్వామి వారి దేవస్థానం ను శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ సంపత్ కుమార్ జీయర్ స్వామి, శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ బృందావన జీయర్ స్వామి గురువారం సందర్శించారు. సీతారామచంద్రస్వామిలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారికి వైదిక సిబ్బంది సాదరంగా ఆహ్వానించి దేవాలయం చుట్టూ ప్రదక్షిణ పూర్వకంగా తీసుకుని వచ్చి స్వామివారి సన్నిధిలో విశేష అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గ్రామ ప్రజలు, భక్తులు,అర్చకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ అన్యాయం..మాజీ ఎమ్మెల్యే "బొత్స"

**గజపతినగరం ,అక్టోబర్ 16 (ప్రభాత వార్త)**



జగన్మోహన్ రెడ్డి హయాంలో తీసుకువచ్చిన 17 ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయం అన్యాయమని మాజీ ఎమ్మెల్యే, వైకాపా నేత బొత్స అప్పల నరసయ్య అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నకు వ్యతిరేకంగా చేపడుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ఆయన గురువారం శ్రీకారం చుట్టారు. అప్పల నరసయ్య తొలి సంతకం చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పేదలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో గత తమ ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలను తీసుకువచ్చిందన్నారు. పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్య అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో వైయస్ జగన్మోహన్రెడ్డి ప్రారంభించిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించే ప్రయత్నాలను తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. తమ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నామన్నారు. ప్రజల ఆరోగ్యం-విద్యను కాపాడే లక్ష్యంలో భాగంగా తమ పార్టీ చేపడుతున్న ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తౌడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, మండల సురేష్, బెల్లాన త్రినాధరావు, కే. పైడపునాయుడు, కరణం ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించాలి : ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్

**పార్వతీపురం,అక్టోబర్16, ప్రభాతవార్త:**



ప్రతీ విద్యార్థి ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవాలని జిల్లా ఆర్.బిఎస్.కె అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. రావికోన గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ముందుగా సిక్ రూమ్, సిక్ రిజిస్టర్ తనిఖీ చేశారు. అక్కడ జ్వర లక్షణాలతో ఉన్న విద్యార్థి ఆరోగ్య స్తితి,అందజేస్తున్న చికిత్సా వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు.పూర్తిగా కోలుకునే వరకు నిశితంగా పర్యవేక్షణ చేయాలని వార్డెన్, వైద్య సిబ్బందిని ఆదేశించారు. సిక్ రిజిస్టర్ లో అనారోగ్య సమస్యలు, ప్రారంభ మరియు కోలుకునే తారీఖు,చికిత్సా వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. హాస్టల్ ప్రాంగణం పరిశీలించారు. నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలన్నారు. వైద్య సిబ్బంది విద్యార్థులకు నిర్వహించిన హెల్త్ స్క్రీనింగ్ వివరాలు రికార్డులో పరిశీలించారు. రోగ లక్షణాలు గుర్తించిన వారికి ఖచ్చితంగా నిర్ధారణ జరిపి చికిత్స వెంటనే అందజేయాల న్నారు. ఏ చిన్న ప్రమాదకర స్థితిని గుర్తించినా తక్షణమే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. వైద్య సిబ్బంది ప్రతీ వారం విధిగా వసతి గృహాలను సందర్శించి హెల్త్ స్క్రీనింగ్ జరపాలన్నారు. మెరుగైన ఆరోగ్య సూత్రాలు తెలియజేసి,అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను విద్యార్థులకు వేయించారు. పలు ఆరోగ్య అంశాలపై ఐఈసి తో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆరోగ్యానికి పరిశుభ్రత ప్రధానమని, అలాగే రోగనిరోధకశక్తి వృద్ధి చెందాలని,ఆహారం బాగా తీసుకోవాలని,కాచి చల్లార్చిన లేదా పరిశుభ్రమైన నీరు తప్పనిసరి అని తెలియజేశారు. సిబ్బంది సమన్వయ లోపం లేకుండా విద్యార్థుల ఆరోగ్యంపై పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాలు కె. సింహన్నదొర, సూపర్వైజర్ జయగౌడ్, వార్డెన్ గౌరీశంకర్ , వైద్య సిబ్బంది ఊర్మిళ,భారతి పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే చట్టాల పట్ల అవగాహన ఉండాలి

**కొమరాడ,అక్టోబర్ 16, ప్రభాతవార్త**



విద్యార్థి దశ నుంచే ప్రభుత్వం మనకు కల్పించే హక్కులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కొమరాడ ఐసిడిఎస్ పిఓ జి సుగుణ కుమారి అన్నారు గురువారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కొమరాడ మండలమ్ లో ఉన్న కేజీబీవీ పాఠశాల, కోటిపాము జడ్పీ హైస్కూల్ లలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తమ పాఠ్యాంశాలతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న హక్కులు చట్టాలపై కూడా అవగాహన పెంచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది జిల్లా బాలల సంరక్షణ అధికారి ఏ సత్యనారాయణ కౌన్సిలర్ జి కవిటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన

**నెల్లిమర్ల, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



మండలం లోని సతివాడలో , యూత్ క్లబ్ బెజ్జిపురం ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రజా ప్రతినిధులు అధికారులతో అనుసంధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యూత్ క్లబ్ బజ్జిపురం ఎన్జీవో సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (న్యూఢిల్లీ) సహకారంతో విజయనగరం జిల్లాలో బాలలకు అందుబాటులో న్యాయం కార్యక్రమం ద్వారా బాల్యవివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అంశాలపై ప్రభుత్వ శాఖల సహకారంతో పనిచేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు వివరించారు .ఈ కార్య క్రమంలో గ్రామస్థాయిలో ప్రజలందరికీ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ద్వారా అమలు అవుతున్న పథకాలు, వాటికి గల అర్హతలు, దరఖాస్తు చేసుకునే విధానంపై వివిధ శాఖల నుండి హాజరైన అధికారులతో వివరంగా అవగాహన కల్పించారు. సహాయ కార్మిక శాఖ అధికారి చంద్రశేఖర రావు మాట్లాడుతూ ఈ శ్రమ కార్డ్స్ లేబర్ ఐడి, ఇతర ఇన్సూరెన్సు గూర్చి వాటిని దరఖాస్తు చేసుకునే విధానం గూర్చి వివరించారు. మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ నుండి వన్ స్టాప్ సెంటర్ నుండి హాజరైన నాగమణి పిల్లలకు మహిళలకు ఉన్నటువంటి పథకాలు సేవలు గూర్చి వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లల హక్కుల గురించి మాట్లాడారు. గ్రామపంచాయతీ సెక్రటరీ రాంజీ రావు సచివాలయం ద్వారా పంచాయతీ పరంగా అందే సేవలు గూర్చి, వెలుగు ఏపీఎం ఎస్. సురేష్ కుమార్ ప్రజలకు మహిళలకు సంబంధించిన కార్యక్రమాలు గురించి జెండర్ రిసోర్స్ సెంటర్ గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేవల్ల శ్రీనివాసరావు, యూత్ క్లబ్ బజ్జిపురం ఎన్జీవో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ జి .ఝాన్సీ, కమ్యూనిటీ సోషల్ వర్కర్స్ సిహెచ్. వి. నారాయణమ్మ సిహెచ్.పద్మ, గ్రామ సర్పంచ్ రేవల్ల శ్రీనివాస్, రావు టిడిపి నాయకులు కోరాడ శ్రీను ,జనసేన నాయకులు చింతపల్లి శ్రీనివాసరావు , డాక్టర్ సుమలత, ప్రధానోపాధ్యాయుడు పైడితల్లి, సిసి ఎస్ అప్పలనాయుడు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు సచివాలయ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశా వర్కర్స్, వివో ఏ లు పాల్గొన్నారు.

## దత్తిరాజేరులో టిడిపి నుంచి వైసీపీలోకి 10 కుటుంబాల చేరుక

**దత్తరాజేరు అక్టోబర్ 16 ప్రభాత వార్త**



మండల కేంద్రమైన దత్తిరాజేరు గ్రామంలో టిడిపి కార్యకర్త అయిన పువ్వుల శ్రీనివాసరావు ఆయనతో పాటు మరో 10 కుటుంబాలు వైయస్సార్ పార్టీలోకి చేరారు పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే బొత్సప్పలసయ్య కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు 16 నెలలకే కూటమి ప్రభుత్వంపై విసిగి చెందమన్నారు కూటమి ప్రభుత్వం.ఆనాయకుల పనితీరు సరిగా లేదని జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాల అందావని పేదల పార్టీ వైఎస్ఆర్ పార్టీ పేదలను ఆదుకునే నాయకుడు జగన్మోహన్ రెడ్డికే సాధ్యమన్నారు.

## అతిధి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం..

**గజపతినగరం, అక్టోబర్ 16 (ప్రభాతవార్త)**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ అతిధి అధ్యాపక పోస్టుల నియామకం కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ రావాడ సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కెమిస్ట్రీ సబ్జెక్టుకు సంబంధించిన అభ్యర్థులు తమ విద్యార్హతలతో కూడిన దరఖాస్తును కళాశాలకు ఈ నెల 22వ తేదీ బుధవారం సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని కోరారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలన్నారు. నెట్, స్లేట్, సెట్, పీహెచ్డీ వంటి అదనపు విద్యార్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని పేర్కొన్నారు.

## విజ్జపు సోమరాజు మృతి పట్ల రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సానుభూతి

**విజయనగరం, అక్టోబర్ 16 (ప్రభాతవార్త)**

గంట్యాడ మండలం చంద్రంపేట గడ్డ వద్ద గల్లంతైన విజ్జపు సోమరాజు మృతి పట్ల రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో విజయనగరం నుంచి బొడ్డవర వెళ్లే మార్గంలోని చంద్రంపేట కాజ్ వేని దాటే ప్రయత్నంలో రెండురోజుల క్రితం ఆర్ వసంత గ్రామానికి చెందిన విజ్జపు సోమరాజు గల్లంతైన విషయం తెలిసిందే. ఆయన మృతదేహం నేడు గాలింపు బృందాలు కనుగొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్న మంత్రి శ్రీనివాస్ ఈ సంఘటన జరిగిన నేపథ్యాన్ని,బాధితుడి కుటుంబ వివరాలు గ్రామస్థులకు ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటన జరగటం బాధాకరమని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. సోమరాజు కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని ప్రభుత్వం తరపున అందాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు.

Tera page-8.qxd OK:Tera page-8.qxd 1/1/02 8:13 AM Page 1



# తెర




# డ్యూడ్ ఖచ్చితంగా అందరిని అలరిస్తుంది: ప్రదీప్

లవ్ టుడే, డ్రాగన్‌లతో రెండు వరుస హిట్‌లను అందించిన యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్‌తో దీపావళికి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్‌గా పరిచయంఅవుతున్నారు. 'ప్రేమలు' అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ట్రైలర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అక్టోబర్ 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగామేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈవెంట్ లో హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. హైదరాబాదు నాకు ఇంకో ఫ్యామిలీ. నా సినిమాలన్నీ గొప్పగా ఆదరించారు. మీ అభిమానానికి కృతజ్ఞతలు. మీ కుటుంబంలో ఒకరిగా చూసినందుకు చాలా థాంక్స్. లవ్ టుడే, డ్రాగన్ మీకు నచ్చినట్లయితే ఖచ్చితంగా డ్యూడ్ కూడా నచ్చుతుంది. అదిరిపోయే సినిమా ఇది. మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ మైత్రి మూవీ మేకర్స్‌కి థాంక్యూ. నాకు తెలుగులో ఇంకా ఎక్కువగా కనెక్ట్ అవ్వాలని ఉంటుంది. ఇది నాకు మంచి అవకాశం. మైత్రి మూవీ మేకర్స్ చాలా అద్భుతంగా పే చేస్తారు. ఈ సినిమా కోసం చాలా మంచి పేమెంట్స్ తీసుకున్నాను.)డైరెక్టర్ కీర్తికి థాంక్యూ. చాలా మంచి సినిమా తీశాడు. సినిమా చూసిన తర్వాత అతను ఎంత పెద్ద డైరెక్టర్ అవుతారో మీరే చెప్తారు. సాయి చాలా పెద్ద కంపోజర్ అవుతాడు. ఇప్పటికే తనకి చాలా మంది అభిమానులు ఏర్పడ్డారు. మమిత కి థాంక్యూ. తను అద్భుతమైన ఎనర్జీతో పెర్ఫాం చేశాడు. ఇక్కడికి వచ్చిన డైరెక్టర్స్ అందరికి థాంక్యూ. నికేత్ బొమ్మకి థాంక్యూ. డ్యూడ్ అక్టోబర్ 17న రిలీజ్ అవుతుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది. తెలుగు ఆడియన్స్..ఐలవ్ యు ఫరెవర్. హీరోయిన్ మమిత బైజు మాట్లాడుతూ,. చాలా సంతోషంగా ఉంది. మాము సపోర్ట్ చేయడానికి ఇక్కడికి వచ్చిన అందరికీ థాంక్యు. మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాకి స్ట్రాంగ్ పిల్లర్. మైత్రి మూవీ మేకర్స్ తో కలిసి పనిచేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ప్రదీప్‌తో కలిసి నటించడం చాలా మంచి ఎక్స్పీరియన్స్. డ్యూడ్ సినిమా అక్టోబర్ 17 రిలీజ్ అవుతుంది. తప్పకుండాథియేటర్స్‌లోవాచ్ చేయండి. మూవీ డైరెక్టర్ కీర్తి ఈశ్వరన్ మాట్లాడుతూ, ఇది ఒకగొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. నేను స్క్రిప్ట్ రాసుకుని దర్శకుడు కావాలనుకున్న తర్వాత చెన్నై మొత్తం తిరిగాను. ఫైనల్‌గా ఇక్కడ జూబ్లీహిల్స్ లో నా సినిమా జర్నీ మొదలైంది. నా కలలో కూడా మైత్రి మూవీ మేకర్స్ తో వర్క్ చేస్తానని అనుకోలేదు. తెలుగు దర్శకులంతా వచ్చి మాకు బ్లెస్సింగ్ ఇవ్వడం ఆనందాన్ని ఇచ్చింది. ప్రదీప్ తెలుగుఆడియన్స్ గురించి చాలా ఆలోచిస్తారు. నేను ఈ సినిమా చేస్తున్న క్రమంలో ప్రతిసీన్ చదివి ఇవి ఖచ్చితంగా తెలుగు ఆడియన్స్ కి కనెక్ట్ అవుతుందనే వారు. మమిత చాలా స్వీట్. ఈ సినిమాలో ఒక డిఫరెంట్ మామితని చూస్తారు. అల్లు అర్జున్ గారి ఆర్య, ఈ స్క్రిప్ట్ చేయడానికి నాకు ఇన్స్పిరేషన్ ఇచ్చింది. మ్యూజికల్ సెన్సేషన్ సాయికి థాంక్యూ. అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమాలో బాగుండు పో అనే పాట ఉంది. ఈ సినిమాకు కోర్ కూడా అదే. తెలుగు ఆడియన్స్ మంచి ఎమోషన్స్, జెన్యూన్ ఫిలిం ఇష్టపడతారు. దీపావళి తోపాటుఈ సినిమా సెలబ్రేట్ చేసుకొనేలా వుంటుంది. డైరెక్టర్ హను రాఘవపూడి మాట్లాడుతూ.. మైత్రి మూవీ మేకర్స్‌లో కీర్తి సినిమా చేయడం తన అదృష్టంగా భావిస్తున్నాను. తనకి చాలా మంచి బ్లెస్సింగ్స్ ఉన్నాయి. ఇందులో బూమ్ బూమ్ సాంగ్ మంచి వైబ్ ఇచ్చింది. ఈ సాంగ్ ఒక్కటి చాలు ఈ సినిమా వైబ్ చెప్పడానికి. ప్రదీప్, మమత కెమిస్ట్రీ చాలా అద్భుతంగా ఉంది. టీమ్ అందరికీ కంగ్రాజులేషన్స్. డైరెక్టర్ బుచ్చిబాబు సాన మాట్లాడుతూ, నేను రంగస్థలంలో అసిస్టెంట్ డైరెక్టర్గా వర్క్ చేసినప్పటి నుంచి నవీన్ రవి ఎలా ఉన్నారో ఇప్పుడు అలానే ఉన్నారు. నా ఫస్ట్ ఫిలింకి మైత్రి మూవీ మేకర్స్ దొరకడం అదృష్టం. డ్యూడ్ సినిమా గురించి రవి నవీన్ చెప్పినప్పుడు చాలా ఎక్సైటింగ్ గా అనిపించింది. ఈ సినిమా చాలా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను. ప్రదీప్ కి నేను పెద్ద ఫ్యాన్. ఈ సినిమా హిట్ వైబ్రేషన్ ముందే తెలిసిపోతుంది. ఖచ్చితంగా ఈ సినిమా మీ అందరిని ఎంటర్టైన్ చేస్తుంది. నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా మీద చాలా నమ్మకంగా ఉన్నాము. అక్టోబర్ 17న అందరూ థియేటర్స్‌కి కొచ్చి బ్లెస్ చేయాలని కోరుకుంటున్నాం. మా హీరో ప్రదీప్‌కి డైరెక్టర్ కీర్తికి సాయి మమత నికేత్ టీమ్ అందరికీ థాంక్యూ. సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. సినిమా తప్పకుండా మీ అందరిని అలరిస్తుంది. రామ జోగయ్య శాస్త్రి మాట్లాడుతూ, మైత్రి మూవీ మేకర్స్ హస్తవాసి చాలా మంచిది. ఈ సినిమాతో కీర్తి దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇది చాలా శుభారంభం. డైరెక్టర్ కీర్తి చాలా క్లారిటీ ఉన్న వ్యక్తి. పర్స నల్గా నాతో ఇంట్రాక్ట్ అయ్యి ఈ సినిమా లిరిక్స్ రాయించారు. అది ఆయనకి వర్క్ మీద ఉన్న ఫ్యాషన్. ప్రదీప్, మమత ఇలా చాలా మంచి టీం తో వస్తున్న సినిమా తప్పకుండా మీ అందరిని అలరిస్తుంది. ఈ సినిమాతో ప్రదీప్ హ్యాట్రిక్ కొడతారని నమ్మకం ఉంది. డ్యూడ్ టీంతో పని చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. తప్పకుండా ఈ సినిమా చాలా మంచి విజయాన్ని సాధిస్తుంది. మూవీ యూనిట్ అందరూ పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది .



# 17మిలియన్ వ్యూస్ సాధించిన 'మీసాల పిల్ల' లిరికల్ సాంగ్

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకరవర ప్రసాద్‌ఫస్ట్ సింగిల్ మీసాల పిల్ల మ్యూజిక్ వరల్డ్‌ని షేక్ చేస్తోంది. చిరంజీవి మాస్‌అండ్‌క్లాస్ కాంబినేషన్‌ని ప్రజెంట్ చేసిన ఈ పాట రికార్డుల వర్షం కురిపిస్తోంది. హిట్ మెషీన్ నిల్‌రావిపూడిదర్శకత్వంలో రూపొందు తున్న ఈ మ్యూజికల్ ఫీస్ట్‌లో చిరంజీవి తన యంగ్ ఎనర్జీ, మ్యాజికల్ డ్యాన్స్ మూవ్స్ తో అదరగొట్టారు. నయనతారతో ఆయన కెమిస్ట్రీ స్క్రీన్‌పై చూడముచ్చటగా వ్నుంది. భీమ్ సీసిరోలియో స్వరపరిచిన ఈ పాటలో ఎలక్ట్రానిక్ బీట్స్, సింథ్ సౌండ్స్, ట్రెడిషనల్‌పెర్కషన్ మేళవింపు అద్భుతంగాఉంది. భాస్కరభట్ల




సాహిత్యం చిలిపితనం, సరదా, ఫన్ తో ఆకట్టుకుంది. ఉదిత్‌నారాయణ్ వాయిస్‌లోని నాస్టాల్జిక్ టచ్, శ్వేతామోహన్ వాయిస్ లోని ఎలిగెన్స్ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రిలీజ్ అయిన రెండురోజుల్లోనే మీసాల పిల్ల 17 మిలియన్‌కి పైగా వ్యూస్ సాధించి దేశవ్యాప్తంగా టాప్ ట్రెండ్‌గా కొంసగుతోంది. ఇది చిరంజీవి పాన్‌ఇండియా క్రేజ్‌కి నిదర్శనం. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ, తమ్మిరాజు ఎడిటింగ్, ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్. మీసాల పిల్లఇచ్చిన సూపర్ స్టార్ట్‌తో ఈ సీజన్‌లో మరిన్ని మెగా చార్ట్‌బస్టర్స్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. చిరంజీవి ఎవర్ గ్రీన్ చరిష్మా, సినిమాటిక్ వైబ్ ని సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారురష్మిక మందన్న, రవీంద్ర పుల్లె, అన్‌ఫార్ములా ఫిల్మ్స్ పాన్ ఇండియా ఫిల్మ్ 'మైసా'కి స్టార్ కంపోజర్ జేక్స్ బిజోయ్ మ్యూజిక్‌అందిస్తున్నారు.

# రవీంద్రపులె డైరెక్టర్‌గా అరంగేట్రం చేస్తున్న 'మైసా'

ఇప్పటికే ఆసక్తికరమైన టైటిల్, అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో బజ్‌ను సృష్టించింది. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ మైసాను భారీ బడ్జెట్‌తో పాన్‌ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మేకర్స్ ఒక ఇంట్రస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. బ్లాక్ బస్టర్ సరిపోదా శనివారం ఫేం జేక్స్ బిజోయ్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా జేక్స్ బిజోయ్ ట్రైబల్ వాయిద్యాలతో రీరికార్డింగ్ చేస్తున్న విడియో రిలీజ్ చేశారు. సౌండింగ్



అదిరిపోయింది. మైసా మ్యూజికల్‌గ్రాండ్ స్కేల్‌లో వుండబోతుంది. మైసా గోండ్ తెగల బ్యాక్ డ్రాప్ లో హైఆక్టేన్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోంది. రష్మిక మందన్న ఇంతకు ముందు ఎప్పుడూ చూడని ఇంటెన్స్ అవాతర్‌లో కనిపిస్తుంది. ఈ చిత్రానికి సూర్య 'రెట్రో' సినిమాకి పని చేసిన శ్రేయాస్ పి కృష్ణ డీవోపీగా పని చేస్తున్నారు. యాక్షన్ 'కల్కి 2898 ఏడీ' ఫేమ్ ఆండి లాంగ్ డిజైన్ చేస్తున్నారు. మరిన్ని ఎక్సైటింగ్ అప్‌డేట్స్ మేకర్స్ త్వరలో తెలియజేస్తారు. తారాగణం: రష్మిక మందన్న.

# దీపావళికి 'కాంతార చాప్టర్ 1' కొత్త ట్రైలర్ రిలీజ్

రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో వచ్చిన 'కాంతార చాప్టర్ 1' సినిమా దసరా కానుకగా విడుదలై, బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. ఈ పీరియడ్ యాక్షన్ మూవీ రూ.700 కోట్ల దిశగా పయనిస్తోంది. దీపావళి సందర్భంగా తాజాగా కొత్త ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. సినిమాలోని కీలక ఘట్టాలను ఆవిష్కరించిన ఈ ట్రైలర్ ఆడియన్స్‌ను విశేషంగా ఆకట్టుకుంటోంది కాంతార చాప్టర్ 1 దీపావళి ట్రైలర్..3 నిమిషాల్లో సినిమా మొత్తం చూపించే శారుగా!కన్నడ హీరో రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం కాంతార చాప్టర్ 1 హిట్ మూవీ కాంతారకు ప్రీక్వెల్‌గా రూపొందిన ఈ సినిమా..దసరా కానుకగా థియేటర్లలోకి వచ్చింది. బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లతో బ్లాక్‌బస్టర్ విజయం సాధించింది. రెండో వారం పూర్తి చేసుకోబోతున్న ఈ పీరియడ్ యాక్షన్ మూవీ. రూ.700కోట్లక్లబ్ దిశగా పయనిస్తోంది. దీపావళిని పురస్కరించుకుని చిత్ర బృందం తాజాగా కొత్త ట్రైలర్ ను రిలీజ్ చేసింది.




# వరుణ్ ఎమోషనల్‌వార్, సైకలాజికల్ వైలెన్స్‌ని జనరేట్ చేస్తాడు
## స్టార్ బాయ్ సిద్ధు జొన్నడగడ్డ

మిరాయ్ లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ తెలుసు కదా. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్‌ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తెలుసు కదా అక్టోబర్ 17న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీ రిలీజ్ ఈవెంట్ లో హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, అందరికీ హాయ్. ఈరోజు చాలా బాధగా ఉంది. ఒక ఏడాదిగా చాలా రాడికల్ అండ్ ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్ ప్లే చేస్తున్నాను. ఒక వింత మనిషి బుర్రలో బతుకుతున్నాను. ఎల్లుండి సినిమా రిలీజ్ కాబోతుంది. వరుణ్ అనే క్యారెక్టర్‌కి గుడ్ బై చెప్పేయాలి. నేను ఎందుకు ఆ క్యారెక్టర్ గురించి అంత పర్టికులర్‌గా చెప్తున్నాను అంటే సినిమా చూస్తున్నప్పుడు మీకు అర్థం అవుతుంది. వెరీ ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్. అందుకే లాస్ట్ టైం వరుణ్ లాగా ఉందామను కుంటున్నాను. అందుకే తన దగ్గరికి వెళ్లి తన షర్ట్ కూడా తీసుకొచ్చాను. వరుణ్ నాకు రెండు కండిషన్స్ పెట్టాడు. ఇక్కడున్న ఆడపిల్లలు అందరితో మాట్లాడమన్నాడు. అమ్మాయిలతోనే సృష్టి మొదలైంది. మేము మీ ముందు చాలా నిమిత్త మాత్రులం. మేము ఏదైనా చిన్న తప్పు చేసినా మీరు పెద్దమనసు చేసి క్షమించేయాలి. మీరు గొప్ప మేము గొప్ప అని డిస్కషన్ లేదు. మీరే గొప్ప. మీ వల్ల మేము గొప్ప. ఇప్పుడు బాయ్స్‌తో మాట్లాడదాం. ఎప్పుడైనా ఒక అమ్మాయి మీ మనసు విరగ్గొట్టి వెళ్లిపోతే వెళ్లిపోనివ్వండి. లేదు అలా కాదు ఆమె వెంట పడితే మాత్రం మీ మీద మీకున్న మర్యాద పోతుంది. అబ్బాయిలకి సెల్ఫ్ రెస్పెక్ట్ ఎవరెస్టులో ఉండాలి. మనసు విరుగుతుంది, బాధేస్తుంది. రానివ్వండి. అసలు కథ అక్కడే మొదల వుతుంది. అప్పుడు వరుణ్ లాంటివాడు మీ నుంచి బయటకు వస్తాడు. మన ఎమోషన్స్ మన కంట్రోల్ లో ఉండాలని అర్థమవుతుంది. పవర్ కంట్రోల్ మనసులో మెయింటైన్ అవ్వాలి. ఇంకేమైనా డౌట్లు మిగిలిపోయి ఉంటే అక్టోబర్ 17న థియేటర్స్ కి వచ్చి తెలుసు కదా సినిమా చూడండి. ఈ సినిమాలో వరుణ్ అనే క్యారెక్టర్ ఒక్క చుక్క రక్తం చిందించకుండా ఎమోషనల్ వార్, సైకలాజికల్ వైలెన్స్ ని జనరేట్ చేస్తాడు. అది నా ప్రామిస్ .బెర్ముడా ట్రయాంగిల్ మీద నుంచి షిప్ వెళ్లిన ఎయిర్ క్రాఫ్ట్ వెళ్ళినా దానిలోకి లాగేసుకుంటుంది. తెలుసు కదా కూడా అలాంటి లవ్‌ట్రయాంగిల్. ఈ సినిమా చూసిన వాళ్ళందరినీ కూడా అది లాగేస్తుంది. వరుణ్ క్యారెక్టర్‌కి గుడ్ బై చెప్పడం నిజంగా బాధగా ఉంది. అందరికీ దీపావళి శుభాకాంక్షలు. సినిమా థియేటర్స్ లో చూడండి తప్పకుండా మిమ్మల్ని ఎంటర్టైన్ చేస్తుంది. హీరోయిన్ రాశిఖన్నా మాట్లాడుతూ, తెలుసు కదా నా మనసుకు చాలా దగ్గర సినిమా. చాలా కష్టపడ్డాం. ఇంత అద్భుతమైన క్యారెక్టర్ చేసిన రాసినందుకు నీరజాకి థాంక్యూ. శ్రీనిధి చాలా కష్టపడింది. తన బ్యూటిఫుల్ సోల్. తనతో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్. సిద్ధుకి సినిమా అంటే పిచ్చి. అంతఫ్యాక్షన్ ఉన్న కోస్టార్ ని నేను ఎప్పుడు చూడలేదు. ఈ సినిమా చూసిన తర్వాత మీరు టిల్లును కూడా మర్చిపోతారు. ఈ సినిమా అందరూ చూడాలని కోరుకుంటున్నాన డైరెక్టర్ నీరజకోన మాట్లాడుతూ., విశ్వకి కృతికి థాంక్యూ సో మచ్ ఫస్ట్ టైం డైరెక్టర్ కి వాళ్ళు ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేను ఈ సినిమా ఇంత అద్భుతంగా రావడానికి కారణం మా నిర్మాతలే సిద్ధు లేకుండా ఈ సినిమా ఉండేది కాదు ఈ సినిమాకి తను బ్యాక్ బోన్ నిధి రాశికి థాంక్యూ వాళ్ళిద్దరూ ఈ ప్రాజెక్టుకి రావడం అదృష్టంగా భావిస్తున్నాను ఈ ముగ్గురు సినిమాకి పిల్లర్స్ అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. హర్ష క్యారెక్టర్ మీ అందరిని అలరిస్తుంది డైరెక్టర్ రవికాంత్ మాట్లాడుతూ, ఈ సినిమా చూశాను. చాలా బాగుంది. ఫెంటాస్టిక్. సిద్ధూలో మరో కోణం చూస్తారు. మీరు ఎప్పుడూ అలా చూసి ఉండరు. సిద్ధు ఈ జనరేషన్ స్టార్. అందరు కూడా అద్భుతంగా పెర్ఫాం చేశారు. నీరజాకి ఆల్ ది బెస్ట్. తప్పకుండా సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది. డిఓపి జ్ఞాన శేఖర్ మాట్లాడుతూ, ఈ సినిమా బ్యూటిఫుల్ జర్నీ. ప్రతి మూమెంట్ ని ఎంజాయ్ చేశాం. సిద్ధు నీరజ కృతి రాశి అందరితో పని చేయడం బ్యూటిఫుల్ ఎక్స్పీరియన్స్. తప్పకుండా ఈ సినిమా మిమ్మల్ని అందరిని ఎంటర్టైన్ చేస్తుంది.



# జటాధరకోసం
## గ్లోబ్ ట్రాటర్!

మన టాలీవుడ్ నవ దళపతి సుధీర్ బాబు హీరోగా బాలీవుడ్ హీరోయిన్ సోనాక్షి సిన్హా సాలిడ్ రోల్ లో దర్శకులు వెంకట్ కళ్యాణ్ అలాగే అభిషేక్ జైస్వాల్ లు తెరకెక్కించిన సాలిడ్ చిత్రవే ఊ'జటాధర' ఇది కూడా ప్రస్తుతం కొనసాగుతున్న డివోషనల్ టచ్ సూపర్‌నాచురల్ థ్రిల్లర్ గా తెరకెక్కిస్తుండగా రీసెంట్ గానే ఒకో సాంగ్ ని కూడా మేకర్స్ రిలీజ్ చేస్తూ వచ్చారు. మరి ఈ చిత్రం నుంచి అవైటెడ్ ట్రైలర్ అయితే రిలీజ్ చేసేందుకు రంగం సిద్ధం అయ్యింది. అ యితే ఈ ట్రైలర్ కోసం సూపర్ స్టార్ ది గ్లోబ్ ట్రాటర్ మహేష్ బాబు ముందుకొచ్చారు.

దీనితో అక్టోబర్17న రిలీజ్ చేస్తున్నట్టుగా ఇప్పుడు మేకర్స్ కన్ఫర్మ్ చేయడంతో ఘట్టమనేని ఫ్యాన్స్ లో కొత్త ఉత్సాహం వచ్చింది. ఇక ఈ చిత్రానికి రాయిస్ అండ్ జైన్ - సామ్ లు సంగీతం అందించగా ఉమేష్ కుమార్ బన్సాల్, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రేరణ ఆరోరా, శిల్పా సింఘాల్ మరియు నిఖిల్ నందా లు నిర్మాణం వహించారు. అలాగే ఈ నవంబర్ 7న సినిమా రిలీజ్ కి రాబోతుంది.






# ఆసియాకప్ హీరో యంగ్ క్రికెటర్ తిలక్ వర్మను సత్కరించిన చిరంజీవి,

మెగాస్టార్ చిరంజీవి మన శంకరవర ప్రసాద్ గారు సెట్స్‌లో హిట్ మోషన్ అనిల్ రావిపూడి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారు షూటింగ్ వేగంగా జరుగుతోంది. చిత్రీకరణలో బిజీగాఉన్న చిరంజీవి, ఒక మంచి సందర్భానికి సమయం కేటాయించారు. ఇటీవల ఆసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్‌పై భారత్ ఘనవిజయం సాధించడంలో కీలకపాత్రపోషించిన వ క్రికెటర్ తిలక్ వర్మను మెగాస్టార్‌సన్మానించారు. ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఆడుతూ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో భారత్ విజయంలో కీలకమైన భాగస్వామి అయిన తిలక్ వర్మ ప్రతిభను చిరంజీవి అభినందించారు. తనసహజమైన వినయం, పెద్దమనసుతో చిరంజీవి, తిలక్ వర్మను ఆప్యాయంగా ఆహ్వానించారు. ఆయనకు శాలువా కప్పి, మ్యాచ్‌లోని ఆయన మెమొరబుల్ మూమెంట్ ని ఫ్రేమ్ చేసిన ఫోటోను అందజేశారు. కృషి, క్రమశిక్షణ కేవలం క్రీడలోనే కాకుండా జీవితంలోనూ విజయానికి మార్గదర్శకమని అన్నారు. నయనతార, దర్శకుడ్ను అనిల్ రావిపూడి, నిర్మాతలు సాహు గరపాటి, సుస్మిత కొణిదెల పాల్గొన్నారు. ఇండియన్ సినిమా ఐకాన్ చిరంజీవి చేత సన్మానం పొందడం తిలక్‌వర్మకు ఒకప్రత్యేక క్షణం. దయ, వినయం, సినిమాలకంటే మించి స్ఫూర్తినిచ్చే మెగా వ్యక్తిత్వానికి ఇది మరో అద్భుతమైన ఉదాహరణగా నిలిచింది.

# విజయ్ దేవరకొండ నట విశ్వరూపం
## హైప్ ఎక్కిస్తున్న'విడి 14'డైరెక్టరు




విజయ్ దేవరకొండ విశ్వరూపం చూస్తారు.. హైప్ ఎక్కిస్తున్న జుడీ 14 డైరెక్టర్( రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉన్నారు. కింగ్డమ్ లుక్ కోసం మిగతా సినిమాలను పక్కనపెట్టిన యువ హీరో..ఇటీవలరౌడీ జనార్ధన్ మూవీ షూటింగ్ ప్రారంభించారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో ఈపాన్‌ఇండియామూవీ రూపొందు తోంది. దీని తర్వాత రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి 'విడి 14 'అనే వర్కింగ్ టైటిల్‌తో పిలుచుకుంటున్నారు. తాజాగా ఈ సినిమా గురించి రాహుల్ చెప్పిన మాటలు హైప్ క్రియేట్ చేస్తున్నాయి. బ్రిటీష్ ఇండియా కాలం నేపథ్యంలో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా 'విడి 14 సినిమా రూపొందుతోంది. 19వ శతాబ్దంలో 1854 నుంచి 1878 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతోందని సమాచారం.

భారీ స్థాయిలో ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ను రూపొందించాలని ప్లాన్ చేస్తున్నారు. ఇందులో విజయ్ దేవరకొండ క్యారెక్టర్, ఆయన గెటప్ చాలా కొత్తగా ఉంటాయని టాక్. ఈ సినిమాలో విజయ్ నట విశ్వరూపం చూపించబోతున్నారని రాహుల్ సంకృత్యన్ అంటున్నాడు.